www.andhrajyothy.com
పేజీలు: 14
వెల (Price) : Rs. 6.50
విజయవాడ సిటీ
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHI
సంపుటి (Volume) : 66
సంచిక (Issue) : 210
శనివారం | 15-11-2025

శ్రీ విశ్వావసునామ సంవత్సరం, దక్షిణాయనం, శరదృతువు, కార్తీకమాసం, బహుళపక్షం, తిథి: ఏకాదశి రా.2.38 తదుపరి ద్వాదశి, నక్షత్రం: ఉత్తర రా.11.34 తదుపరి హస్త, వర్జ్యం: శేషం ఉ. 6.57, దుర్ముహూర్తం: ఉ.6.28-7.53, అమృతఘడియలు: మ.3.41-5.28, రాహుకాలం: ఉ. 9.00-10.30, సూర్యోదయం: 6.23, సూర్యాస్తమయం: 5.35

Vijayawada | Hyderabad | Mahabubnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nalgonda | Nizamabad and Bengaluru


బిహార్ విజయంతో ఢిల్లీలో మోదీ సంబరాలు

బిహార్ తీర్పు
(మొత్తం సీట్లు 243)

ఎన్డీయే కూటమి 202	మహాఘట్‌బంధన్ 35	ఇతర పార్టీలు	
బీజేపీ 89.. జేడీయూ 85	ఆర్జేడీ 25	మజ్లిస్	5
ఎల్‌జేపీ 19.. ఇతరులు 9	కాంగ్రెస్ 6.. ఇతరులు 4	బీఎస్పీ	1

డబుల్ ఇంజిన్

బిహార్‌లో ఎన్డీయే ప్రభంజనం

డబుల్ సెంచరీ

- మొత్తం 243 సీట్లకుగాను 202 చోట్ల గెలుపు
- 89 సీట్లతో అతిపెద్ద పార్టీగా బీజేపీ.. జేడీయూకు 85
- మోదీ మ్యాజిక్.. ఫలించిన నితీశ్ అభివృద్ధి మంత్రం
- 'సుశాసన్ బాబు'గా ప్రజల్లో సడలని సదభిప్రాయం
- సంక్షేమ పథకాలతో భారీగా పడ్డ మహిళల ఓట్లు
- ముస్లిం మెజారిటీ ప్రాంతాల్లోనూ బీజేపీ గెలుపు
- మహాగట్‌బంధన్‌కు గట్టి దెబ్బ.. 35 సీట్లకే పరిమితం
- బిహారీలను ఇంకా వీడని 'జంగిల్ రాజ్' భయం
- సీఎంగా మరోసారి నితీశ్‌కుమారే!

బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో డబుల్ ఇంజిన్ సర్కారు దుమ్మురేపింది. మోదీ, నితీశ్ కుమార్ జోడీ అద్భుతం చేసింది. ఎన్నికల్లో ఆరింట ఐదొంతుల సీట్లను సాధించి విజయ దుందుభి మోగించింది! రాష్ట్ర అసెంబ్లీలో 243 స్థానాలుంటే ఎన్డీయే 202 సీట్లలో ఘన విజయం సాధించింది. ఇక్కడ బీజేపీ ఏకంగా 88 శాతం స్ట్రైక్ రేట్‌ను సాధించింది! ఆ పార్టీ 101 సీట్లలో పోటీ చేసి ఏకంగా 89 స్థానాల్లో విజయం సాధిస్తే.. పవన్ కల్యాణ్ తరహాలోనే బిహార్లో చిరాగ్ పాసవాన్ ఫీనిక్స్ పక్షిలా ఎదిగి.. 68% స్ట్రైక్ రేట్‌ను

మిగతా 10వ పేజీలో...

జూబ్లీహిల్స్‌పై కాంగ్రెస్ జెండా

ఉప ఎన్నికలో హస్తం పార్టీ విజయభేరి

- 24,729 ఓట్ల మెజారిటీతో గెలుపొందిన నవీన్ యాదవ్
- హ్యాట్రిక్ కొట్టిన మాగంటి గోపీనాథ్ భార్య సునీత ఓటమి 14
- రాజధానిలో మరో సిట్టింగ్ స్థానాన్ని కోల్పోయిన బీఆర్ఎస్


11

సారీ.. సర్!

- ఓటర్ల జాబితా సవరణపై రాహుల్ గాంధీ పోరాట ప్రభావం శూన్యం!
- ఓటు చోరీ విమర్శల్ని పట్టించుకోని ఓటరు
- రాహుల్ యాత్ర చేసిన అన్ని సీట్లలో ఓటమి!
- ఎన్నికల్లో తొలి నుంచీ అక్రమాలే: రాహుల్
- ఎన్నికల వ్యూహకర్త పీకే పార్టీకి జీరో సీట్లు

కాంగ్రెస్ ఇక ముక్కలే

కాంగ్రెస్ పరాన్నజీవి పార్టీగా మారింది. కూటమి లోని మిత్రపక్షాలను కూడా ముంచుతోంది. ముస్లింలీగ్-మావోయిస్ట్ కాంగ్రెస్‌లా మారింది. కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి విజన్ లేదు. కాంగ్రెస్ నేతలే అధిష్ఠానం విధానాలను వ్యతిరేకిస్తున్నారు. త్వరలో కాంగ్రెస్ మరో సారి ముక్కలు చెక్కలు కాబోతోంది. 2014 నుంచి ఇప్పటివరకు జరిగిన 3 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ కనీసం మూడంకెల సీట్లను సాధించలేకపోయింది. ఈ విజయం ఎన్నికల సంఘంపై ప్రజల నమ్మకాన్ని మరింత పెంచింది. బిహార్ విజయం బెంగాల్‌లో బీజేపీకి మార్గం సుగమం చేసింది. - ప్రధాని మోదీ

పెట్టుబడుల ధమాకా!

తిరుపతి వద్ద స్పేస్ సిటీ, ఓర్వకల్లులో డ్రోన్ సిటీ


దేశంలోనే తొలి స్పేస్ సిటీ, డ్రోన్ సిటీలకు వర్చువల్‌గా శంకుస్థాపన చేస్తున్న కేంద్ర మంత్రి పీయూష్ గోయల్, సీఎం చంద్రబాబు. చిత్రంలో కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర మంత్రులు టీజీ భరత్, జనార్దనరెడ్డి

తొలి రోజు రూ.8,26,668 కోట్ల ఎంవోయూలపై సంతకాలు

- ముందురోజుతో కలిపి రూ.11,91,972 కోట్లకు ఎంవోయూలు
- 13,32,445 లక్షల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు
- ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో 41 ఒప్పందాలు
- మంత్రుల ఆధ్వర్యంలో మరో 324 సంస్థలతో అవగాహన

బ్రూక్‌ఫీల్డ్ లక్ష కోట్ల పెట్టుబడి

3 గిగావాట్ల డేటా సెంటర్
రాష్ట్రవ్యాప్తంగా గ్రీన్ ఎనర్జీ పార్కులు



సింగపూర్ బృందంతో ఒప్పందం చేసుకుంటున్న మంత్రి లోకేశ్, చిత్రంలో సీఎం చంద్రబాబు, సింగపూర్ హోం మంత్రి షణ్ముగం

సమగ్ర కథనాలు 12, 13, 14 పేజీల్లో

అలా ఒప్పందాలు.. ఇలా ఉత్తర్వులు

ఇదీ స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్.. స్పష్టంగా కనిపించిన ప్రభుత్వ విధానం

రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములవుతాం

- యువతలో నైపుణ్యాలు పెంచుతాం.. ఉపాధి అవకాశాలు కల్పిస్తాం
- విశాఖ భాగస్వామ్య సదస్సులో పారిశ్రామిక దిగ్గజాల ప్రకటన
- డేటా సెంటర్లు, ఓడ రేవులు, సిమెంట్ రంగాల్లో భాగస్వామిగా ఉంటాం
- 40 వేల కోట్ల పెట్టుబడులు పెడతాం.. హైపర్ స్కేల్ డేటా సెంటర్: అదానీ
- మేమూ డేటా సెంటర్ పెడతాం.. సోలార్ పవర్‌ప్లాంటు, ఫుడ్ పార్క్ ఏర్పాటుకూ సిద్ధం.. సీఎం చంద్రబాబుతో రిలయన్స్ ప్రతినిధులు

విశాఖపట్నం, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): విశాఖలో శుక్రవారం ప్రారంభమైన సీఐఐ పెట్టుబడిదారుల భాగస్వామ్య సదస్సులో మొదటి రోజు పెట్టుబడుల ప్రవాహం మొదలైంది. రూ.8,26,668 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు 365 కంపెనీలు అవగాహనా ఒప్పందాలు చేసుకున్నాయి. వీటితో

మిగతా 14వ పేజీలో...

పదేళ్లలో ట్రిలియన్ డాలర్లు

ఈ లక్ష్యంతోనే పనిచేస్తాం: సీఎం చంద్రబాబు

- ఒక్కసారి ఎంవోయూ జరిగితే ఆ పరిశ్రమ ఇక మాదే
- రియల్ టైమ్‌లో ప్రారంభింపజేస్తాం.. వేగంగా అనుమతులు
- ఎటువంటి వేధింపులు, ఇబ్బందులూ ఉండవు
- మినరల్స్, మైనింగ్, పోర్టుల రంగాల్లో విస్తృత అవకాశాలు
- లాజిస్టిక్స్, ఏరోస్పేస్, ఆక్వా, పునరుత్పాదక ఇంధనంలోనూ
- 2-3 రోజుల్లో మరో 5 గిగావాట్ల డేటా సెంటర్లకు ఎంవోయూ
- విశాఖలో కొండపై అతి పెద్ద కన్వెన్షన్ సెంటర్
- భాగస్వామ్య సదస్సులో సీఎం ప్రారంభోపన్యాసం



కోకాపేట్ (నియోపోలిస్ మరియు గోల్డెన్ మైల్) వద్ద
బహుళ వినియోగంలో గల జోన్‌లోని ఎన్కంబ్రెన్స్‌లోలేని ప్రధాన భూములను స్వంతం చేసుకొనుటకు HMDA అవకాశం కల్పిస్తోంది.

తెలంగాణ ప్రభుత్వం తరుపున HMDA ఈ-వేలం ద్వారా దిగువ తెలిపిన భూములను "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే" ప్రాతిపదికన విక్రయించుటకు బిడ్స్ కోరుతోంది.

క్ర. సం.	ఆస్తి, ఏరియా వివరాలు	సర్వే నం.	ప్లాట్ నం.	విస్తీర్ణం (ఎకరాల్లో)	భూమి వినియోగం	భౌగోళిక ప్రదేశం	ఎకరాకు సర్కారు ధర రూ.కోట్లలో	ప్రీ-బిడ్ ఇఎండి (ప్రతి ప్లాట్‌కు రూ.కోట్లలో)	ప్రీ-బిడ్ ఇఎండి బిడ్ డాక్యుమెంట్ ఫీజు చెల్లించడానికి చివరితేది	ఈ-వేలం తేది	ప్రీ-బిడ్ సమావేశం తేది మరియు స్థలం
1	నియోపోలిస్ లేఅవుట్-కోకాపేట్ కోకాపేట్ (విలేజ్) గండిపేట్ (మం), రంగారెడ్డి (జిల్లా)	239 & 240	17	4.59	బహుళ వినియోగం జోన్		99.00	5.00	20-11-2025	24-11-2025 ఉ.11.00 నుండి మ. 02.00 గం.	17-11-2025 @ ఉ.11.00 గం. టీ-హబ్ రాయదుర్గ్
			18	5.31							
			15	4.03	బహుళ వినియోగం జోన్		99.00	5.00	24-11-2025	28-11-2025 ఉ.11.00 నుండి మ. 02.00 గం.	
			16	5.03							
			19	4.00	బహుళ వినియోగం జోన్		99.00	5.00	28-11-2025	03-12-2025 ఉ.11.00 నుండి మ. 02.00 గం.	
			20	4.04							
2	గోల్డెన్ మైల్ లేఅవుట్-కోకాపేట్ కోకాపేట్ (విలేజ్) గండిపేట్ (మం), రంగారెడ్డి (జిల్లా)	116 & 117	Site-2	1.98	బహుళ వినియోగం జోన్		70.00	5.00	01-12-2025	05-12-2025 ఉ.11.00 నుండి మ. 02.00 గం.	

సమాచారం కొరకు సంప్రదించండి
సైటు సందర్శనకై 1) శ్రీ అప్పారావు, యస్ఇ/ఇఇ, హెచ్‌యమ్‌డిఏ ఫోన్. 9849909840
2) శ్రీ రవీందర్, డిఇఇ, హెచ్‌యమ్‌డిఏ ఫోన్. 9133059867
విచారణకై 1) కాల్ సెంటర్ @ హెచ్‌యమ్‌డిఏ ఫోన్. 7416835522
2) శ్రీ అమరేందర్, యస్ఏ, హెచ్‌యమ్‌డిఏ ఫోన్. 7601063358
MSTC for e-Auction participation 1) శ్రీ సిద్ధార్థ్ వారధి, మేనేజర్, యంయస్‌టిసి ఫోన్. 8801074754 hydopn1@mstcindia.in
2) శ్రీ సాయి దినేష్ కుమార్, యస్ఏ, యంయస్‌టిసి ఫోన్. 7799570600 hyd@mstcindia.co.in
Transaction advisor CUSHMAN & WAKEFIELD Cushman & Wakefield (India) Pvt.Ltd 1) శ్రీ రోహన్ రవి, అసోసియేట్ డైరెక్టర్ ఫోన్. 89783 69981 rohan.ravi@cushwake.com
2) శ్రీ ప్రభు బి, మేనేజర్ ఫోన్. 99514 88881 prabhu.b@cushwake.com

రిజిస్ట్రేషన్ ఫీజు : రూ. 1,180/- జియస్‌టి (వాపసు రానివి) కలిపి
బిడ్ డాక్యుమెంట్ ఫీజు : రూ. 10లక్షలు + జియస్‌టి (వాపసు రానివి) వేలంలో పాల్గొనుటకు హెచ్‌యమ్‌డిఏకు చెల్లించాలి
ఇతర వివరాలు, ఈ-బ్రోచర్ మరియు నియమ నిబంధనలకోసం లాగ్ ఆన్ చేయండి.
www.hmda.gov.in, www.mstcecommerce.com

చెల్లింపు షెడ్యూలు
1). మొదటి వాయిదా దరావత్తు మినహాయిస్తూ అమ్మకం విలువలో 25% ఆఫర్ లెటర్ జారీ తేది నుండి 7 రోజులలోగా చెల్లించాలి.
2). మిగిలిన అమ్మకం విలువ (దరావత్తు కలుపుకొని) 60 రోజులలోగా చెల్లించాలి.

మెట్రోపాలిటన్ కమీషనర్
హెచ్‌యమ్‌డిఏ



విచారణకు బయల్దేరి.. పట్టాల పక్కన విగతజీవిగా..

'పరకామణి' ఫిర్యాదుదారు సతీశ్‌కుమార్ అనుమానాస్పద మృతి


రైల్వే ట్రాక్ వద్ద సతీశ్ కుమార్ మృతదేహం

- 'రాజీ' కేసులో విచారణ కోసం తిరుపతికి రైల్లో వెళ్తుండగా ఘటన
- తాడిపత్రి సమీపంలో జీఆర్పీ సీఐ సతీశ్ మృతదేహం లభ్యం
- శరీరంపై తీవ్ర గాయాల్లేవు.. కానీ, ముక్కలు ముక్కలైన తల భాగం.. హత్యేనని అనుమానం!
- రైల్లోంచి పడితే శరీరమంతా దెబ్బలుండాలి
- గట్టిగా తలపై బాదినట్టు ఉంది
- సీటీ స్కానింగ్ తర్వాత వైద్యుల అభిప్రాయం

2

ఏంటో.. అలా చనిపోతుంటారు!

- పరిటాల రవి, వివేకా హత్య కేసుల్లోనూ
- సాక్షులు, నిందితుల వరుస మరణాలు
- కీలక వ్యక్తుల అనుమానాస్పద మృతి



మద్యం కేసులో మరో అరెస్ట్

- లిక్కర్ ముడుపులతో అనిల్ చోఖ్రా మనీలాండరింగ్ 2
- రాజ్ కసిరెడ్డికి చెందిన 77.55 కోట్లు వైట్ మనీగా మార్పు

సీఐ సతీశ్‌ది హత్యే

» భూమన, వైవీ ముఠాల పని ఇది: పట్టాభి

(ఆంధ్రజ్యోతి న్యూస్ నెట్‌వర్క్): 'జీఆర్పీఎఫ్ రిజర్వు ఇన్‌స్పెక్టర్ (సీఐ) సతీశ్ కుమార్‌ది ఆత్మహత్య కాదు. కుట్రపూరితంగా హత్య చేశారు' అని అనంతపురం కుమ్మర శాలివాహన సంఘం నాయకులు, బాధితుడి బంధువులు ఆరోపించారు. ఆసుపత్రి వద్ద రాత్రి 7 గంటల సమయంలో వారు ఆందోళన చేశారు. తమకు న్యాయం కావాలని డిమాండ్ చేశారు. పోలీసులు వారించినా, నిరసన కొనసాగించారు. ఆఖరికి పోలీసులు సర్దిచెప్పడంతో ఆందోళన విరమించారు. మరోవైపు మృతుని భార్య మమత, ఇతర కుటుంబ సభ్యులు ఆసుపత్రి ప్రాంగణంలో కన్నీరుమున్నీరుగా విలపిస్తూ కనిపించారు. ఏపీ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కె.పట్టాభిరామ్ విజయవాడలో ఇదే విషయంపై మీడియాతో మాట్లాడారు. 'సతీశ్ కుమార్‌ది ముమ్మాటికీ హత్యే. కీలకమైన కేసుల్లో సాక్షులను చంపిన చరిత్ర వైసీపీ దొంగల ముఠాది. కరుణాకర్ రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి వెనుక ఉన్న దొంగల ముఠా ఈ హత్యకు పాల్పడింది' అని పట్టాభి అన్నారు. కాగా ఇదే అంశంపై బోర్డు సభ్యుడు నన్నూరి నర్సిరెడ్డి ఓ ప్రకటన చేశారు. సతీశ్‌కుమార్ మృతిపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. సతీశ్‌కుమార్ మృతిపై సీబీఐ దర్యాప్తు జరిపించాలని టీటీడీ బోర్డుకు చెందిన మరో సభ్యుడు, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు ప్రభుత్వాన్ని కోరారు. టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య మాట్లాడుతూ, సతీశ్ మరణంపై ఎస్పీ దర్యాప్తు చేపట్టి నిజాలను నిగ్గు తేల్చాలన్నారు.

రవికుమార్‌కు రక్షణ కల్పించాలి: భాను

తిరుపతి(నేరవిభాగం),నవంబరు14(ఆంధ్రజ్యోతి):టీటీడీ పరకామణి కేసులో నిందితుడిగా వున్న రవికుమార్‌కు పోలీసు భద్రత కల్పించాలని టీటీడీ పాలకమండలి సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు శుక్రవారం తిరుపతి పద్మావతి అతిథి గృహంలో సీఐడీ చీఫ్ రవిశంకర్ అయ్యన్నార్‌ను కలిశారు. పరకామణి కేసులో ఫిర్యాదిదారుడు సతీశ్‌కుమార్ మృతిపై చాలా అనుమానాలున్నాయని చెప్పారు. అనంతరం భానుప్రకాష్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. 'కేసు దర్యాప్తు దశలో ఉన్నప్పుడు కీలక వ్యక్తిని పొట్టన పెట్టుకున్నారు. సతీశ్ అప్రూవర్‌గా మారతాడనే అనుమానంతోనే ఈ ఘోరానికి పాల్పడే అవకాశం ఉంది. బాబాయ్ గొడ్డలి పెట్టును గుండె పోటుగా చిత్రీకరించిన మనుషులు ఈ కేసును ఎన్నో మలుపులు తిప్పే అవకాశాలు ఉన్నాయన్నారు.



అప్పినపల్లెవాసులతో రేంజర్ నారాయణ

ఎర్రచందనం అక్రమ రవాణాకు బ్రేక్

» అడ్డుకున్న అప్పినపల్లెవాసులు

» డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అభినందనలు

పలమనేరు, అమరావతి, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): ఎర్రచందనం దుంగలను తరలిస్తున్న కారును గ్రామస్థుల సహకారంతో తిరుపతి ఫ్లయింగ్ స్క్వాడ్ సినీఫక్కీలో పట్టుకుంది. పలమనేరు రేంజర్ నారాయణ కథనం మేరకు.. చిత్తూరు జిల్లా పులిచెర్ల మీదుగా ఎర్రచందనం దుంగలతో ఏపీ02 సీఏ9799 నంబరు కారు వెళ్తున్నట్లు అటవీశాఖ తిరుపతి ఫ్లయింగ్ స్క్వాడ్‌కు శుక్రవారం తెల్లవారుజామున సమాచారం వచ్చింది. దీంతో వారు కారును మరో వాహనంలో వెంబడించారు. కారు తప్పించుకొని పుంగనూరు వైపు వెళ్లడంతో పలమనేరు సీఐ మురళీమోహన్ పలమనేరు-పుంగనూరు రహదారి వెంబడి వున్న గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశారు. దీంతో అప్పినపల్లెలో కారును అడ్డుకోవడానికి గ్రామస్థులు రోడ్డుపై అడ్డంగా మోటారు సైకిళ్లుపెట్టారు. వాటిని ఢీకొట్టి కారు ముందుకు వెళ్లింది. దీంతో గ్రామస్థులు మోటారు సైకిళ్లపై కారును వెంబడించడంతో డ్రైవరు కారును కొంతదూరంలో విడిచిపెట్టి పారిపోయాడు. స్వాధీనం చేసుకొన్న కారును, 10 ఎర్రచందనం దుంగలను తిరుపతి ఫ్లయింగ్ స్క్వాడ్‌కు అప్పగించినట్లు రేంజర్ నారాయణ తెలిపారు.

గ్రామస్థులను మెచ్చుకున్న డిప్యూటీ సీఎం

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్ఫూర్తితోనే ఎర్రచందనాన్ని పట్టుకున్నామని గ్రామస్థులు వెల్లడించారు. పవన్ కల్యాణ్ తీసుకుంటున్న చర్యలకు తమ వంతు సహకారం అందించే ఉద్దేశంతోనే దుంగల దొంగల వాహనాన్ని వెంబడించినట్లు గ్రామస్థులు తెలిపారు. దీనిపై పవన్ 'ఎక్స్' వేదికగా స్పందించారు. ఎర్రచందనం దొంగల ఆట కట్టించే క్రమంలో గ్రామస్థులు చూపిన చొరవ, ధైర్యాన్ని ఆయన మెచ్చుకున్నారు. పోలీస్, అటవీ అధికారులను అభినందించారు.

చిన్నారులకు శుభాకాంక్షలు: పవన్ కల్యాణ్



అమరావతి, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): చిన్నారులందరికీ జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు. కల్మషం లేని మనసులు చిన్నారులకే సొంతమని, మంచి ఆలోచనలు పెంపొందేలా బాలల చుట్టూ ఆరోగ్యకర వాతావరణం ఉండాలన్నారు.

దాబాలో భాస్కర్‌రెడ్డికి రాచమర్యాదలు

» నలుగురు కానిస్టేబుళ్లపై వేటు.. ఏఎస్సైపై చర్యలకు సిఫార్సు

విజయవాడ, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): లండన్‌లో ఉంటూ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కుటుంబ సభ్యులపై సామాజిక మాధ్యమాల్లో అసభ్యకరంగా పోస్టింగ్‌లు పెట్టిన వైసీపీ నేత మాలెంపాటి భాస్కర్‌రెడ్డికి ఎస్కార్ట్ పోలీసులు రాచమర్యాదలు చేసిన విషయం వెలుగులోకి వచ్చింది. ఆయనను జైలుకు తీసుకెళ్లే క్రమంలో ఓ హోటల్‌లో భోజనాలు పెట్టించారు. ఈ ఫొటోలు అధికారులకు చేరడంతో చర్యలు తీసుకున్నారు. నలుగురు పోలీసు కానిస్టేబుళ్లపై సస్పెన్షన్ వేటు వేశారు. ఏఎస్ఐ శ్రీనివాసరావుపై చర్యలు తీసుకునే అంశాన్ని ఏలూరు రేంజ్ ఐజీకి ప్రతిపాదించారు.

కల్తీ నెయ్యి కేసులో సిట్ కస్టడీకి వైవీ సుబ్బారెడ్డి పీఏ


తిరుపతి, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): కల్తీ నెయ్యి కేసులో నెల్లూరు ఏసీబీ కోర్టు నిందితుడు కడూరు చిన్న అప్పన్నను సిట్ కస్టడీకి అనుమతించింది. ఈనెల 17 నుంచి 21 వరకు ఐదు రోజుల కస్టడీకి అప్పగిస్తూ కోర్టు ఇన్‌చార్జి న్యాయాధికారి సరస్వతి శుక్రవారం ఉత్తర్వులు జారీచేశారు. టీటీడీకి కల్తీ నెయ్యి సరఫరా చేసిన కేసులో మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి పీఏ చిన్న అప్పన్న ఏ24 నిందితుడిగా ఉన్న సంగతి తెలిసిందే.

సంజయ్ రిమాండ్ పొడిగింపు

విజయవాడ, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): నిధుల దుర్వినియోగం కేసులో ఐపీఎస్ అధికారి ఎన్.సంజయ్ రిమాండ్‌ను ఏసీబీ కోర్టు పొడిగించింది. రిమాండ్ గడువు ముగియడంతో ఎస్కార్ట్ పోలీసులు ఆయనను శుక్రవారం కోర్టులో హాజరుపరిచారు. సంజయ్‌కు 24 వరకు రిమాండ్‌ను పొడిగిస్తూ కోర్టు ఉత్తర్వులు ఇచ్చింది.

పశు వైద్యుడు కావాలంటే ఐదేళ్ల డిగ్రీ చదవాల్సిందే!

» రాష్ట్ర వెటర్నరీ కౌన్సిల్ చైర్మన్ లక్ష్మయ్య



గుంటూరు సిటీ, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్‌లో పశు వైద్యుడు కావాలంటే పశు వైద్య శాస్త్రంలో ఐదేళ్ల డిగ్రీ ఉండాల్సిందేనని రాష్ట్ర వెటర్నరీ కౌన్సిల్ చైర్మన్ పారా లక్ష్మయ్య స్పష్టం చేశారు. విజయవాడలోని ఏపీ స్టేట్ వెటర్నరీ కౌన్సిల్ కార్యాలయాన్ని శుక్రవారం గుంటూరు కొత్తపేటలోని పశు సంవర్థక శాఖ నూతన భవనంలోకి మార్చారు. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వ హయాంలో తెచ్చిన ప్యారా వెటర్నరీ కౌన్సిల్ చట్టంలో లోపాలు ఉన్నాయని, దానివల్ల విద్యార్థులకు అన్యాయం జరిగే అవకాశం ఉందని అన్నారు.

విచారణకు బయలుదేరి

విగతజీవిగా..



» 'పరకామణి' ఫిర్యాదుదారు సతీశ్‌కుమార్ పట్టాల పక్కన జీఆర్పీ సీఐ

» ఇదే కేసులో విచారణకు గుంతకల్లు నుంచి తిరుపతికి రైల్లో వెళ్తుండగా ఘటన

» తాడిపత్రి సమీపంలో అనుమానాస్పదస్థితిలో మృతదేహం

» సతీశ్‌కుమార్ శరీరంపై తీవ్ర గాయాల్లేవు

» కానీ, ముక్కలు ముక్కలైన తల భాగం

» ఇది ప్రమాదం కాదు.. హత్యే!

» గట్టిగా తలపై బాదినట్టు ఉంది

» సీటీ స్కానింగ్ తరువాత వైద్యుల అభిప్రాయం

» మృతిపై అనుమానాలున్నాయి పోలీసులకు భార్య ఫిర్యాదు

తాడిపత్రి, గుంతకల్లు, అనంతపురం క్రైమ్/పత్తికొండ, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): తిరుమల పరకామణిలో చోరీ వ్యవహారంలో ఫిర్యాదుదారు, అనంతపురం జిల్లా గుంతకల్లు రైల్వే డివిజన్ జీఆర్పీ సీఐ వై.సతీశ్‌కుమార్(45) అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. తాడిపత్రి మండలం కోమలి గ్రామ సమీపంలో రైల్వేట్రాక్ వద్ద శుక్రవారం ఉదయం ఆయన మృతదేహం కనిపించింది. పరకామణి కేసులో విచారణకు తిరుపతికి బయలుదేరి వెళుతుండగా ఈ ఘటన జరిగింది. రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌లో గుంతకల్లు నుంచి గురువారం రాత్రి ఆయన బయలుదేరారు. ఏ1 బోగీలో 29వ బెర్తును రిజర్వు చేసుకున్నారు. తాడిపత్రి సమీపంలోని జుటూరు-కోమలి స్టేషన్ల మధ్య అర్ధరాత్రి దాటిన తరువాత (శుక్రవారం తెల్లవారుజాము 1.45 గంటల సమయంలో) రైలు నుంచి కింద పడిపోయినట్లు భావిస్తున్నారు. ఇది ప్రమాదమా... హత్యనా... ఆత్మహత్యనా.. అన్నది తెలియాల్సి ఉంది. శుక్రవారం ఉదయం 9.30 ప్రాంతంలో ఓ రైల్వే పాయింట్స్‌మన్ పట్టాల పక్కన సతీశ్‌కుమార్ మృతదేహాన్ని చూసి ఉన్నతాధికారులకు సమాచారమిచ్చారు. జేబులో ఐడెంటిటీ కార్డు ఆధారంగా మృతి చెందింది జీఆర్పీ సీఐ సతీశ్‌కుమార్‌గా జీఆర్పీ పోలీసులు గుర్తించారు. డీఐజీ షిమోషి, ఎస్పీ జగదీశ్ ఇతర అధికారులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. డాగ్ స్క్వాడ్, క్లూస్ టీంలను రంగంలోకి దింపి ఆధారాలను సేకరించారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

ముక్కలుచెక్కలుగా పుర్రె..!

సతీశ్‌కుమార్ మృతదేహంపై తీవ్ర గాయాలు లేవు. తల అంతర్భాగం (పుర్రె) మాత్రం పీసులు పీసులయింది. కదిలే రైలు నుంచి కిందపడితే శరీరంలోని ఇతర భాగాలకూ గాయాలు కావాలి. కానీ శరీరంపై గాయాలు లేకపోగా.. తల మాత్రం ముక్కలైంది. దీంతో ఇది హత్యే అయి ఉంటుందని వైద్యులు అనుమానిస్తున్నారు. మృతదేహానికి సీటీ స్కాన్ అనంతరం వైద్యులు ఈ అభిప్రాయానికి వచ్చినట్లు విశ్వసనీయంగా తెలిసింది. రూ.వందల కోట్ల పరకామణి స్కామ్‌లో కీలక ఆధారంగా ఉన్న ఆయన అనూహ్యంగా మృతి చెందడంతో లోతైన దర్యాప్తునకు పోలీస్‌శాఖ సిద్ధమైంది. పంచనామా తర్వాత మధ్యాహ్నం 3 గంటలకు మృతదేహానికి ఇతర పరీక్షలు, పోస్టుమార్టం కోసం అనంతపురం జిల్లా ప్రభుత్వాస్పత్రికి తరలించారు. సాయంత్రం తర్వాత సీటీ స్కాన్ చేశారు. విశ్వసనీయ సమాచారం మేరకు, తల భాగం ఛిద్రమైనట్లు వైద్యులు గుర్తించారు. హత్య చేసేందుకు తలపై గట్టిగా బాదినందుకే పుర్రె ముక్కలై ఉంటుందని అనుమానం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. తర్వాత మృతదేహానికి పోస్టుమార్టం పూర్తిచేశారు. సతీశ్‌ది హత్య అంటూ ఆయన బంధువులు, కుమ్మర శాలివాహన సంఘం నాయకులు ఆసుపత్రి వద్ద ఆందోళనకు దిగారు.

పేదరికం నుంచి పోలీసుగా ఎదిగి..

కర్నూలు జిల్లా పత్తికొండ పట్టణానికి చెందిన బ్రహ్మయ్య, చిదంబరమ్మల పెద్దకుమారుడు సతీశ్ కుమార్. పుట్టినప్పటినుంచీ పేదరికాన్ని చూస్తూ పెరిగిన సతీశ్.. తిరుపతి ఎస్వీ యూనివర్సిటీలో పీజీ చేశారు. 2008లో కానిస్టేబుల్‌గా ఎంపికై ఆదోనిలో పోస్టింగు పొందారు. 2012లో ఎస్ఐగా ఎంపికయ్యారు. 2013లో చిత్తూరు జిల్లాలో ఎస్ఐగా చేరారు. మూడేళ్ల పాటు వివిధ ప్రాంతాల్లో చేసిన తరువాత, టీటీడీ ఏవీఎస్వోగా తొమ్మిదేళ్ల పాటు విధులు నిర్వహించారు. ఆ సమయంలోనే పరకామణి చోరీ ఘటనలో ఫిర్యాదు చేశారు. ఏవీఎస్వో హోదాలోనే 2023 జూన్‌లో తిరుచానూరుకు బదిలీ అయ్యారు. ఈ ఏడాది మే నెలాఖరున చిత్తూరు ఏఆర్‌కు వచ్చారు. మూడు నెలల కిందట డిప్యుటేషన్‌పై గుంతకల్లు రైల్వే సీఐగా బదిలీ అయ్యారు. ప్రస్తుతం గుంతకల్లులోనే నివాసం ఉంటున్నారు. కర్నూలుకు చెందిన కానిస్టేబుల్ కుమార్తె మమతతో పదేళ్ల క్రితం వివాహమైంది. వీరికి కుమార్తె లోహితాక్ష(6), కుమారుడు తారా సతీశ్(3) ఉన్నారు.

కఠినంగా శిక్షించాలి: చిదంబరమ్మ, తల్లి

"ఎవరి మనసునూ నొప్పించని మనస్తత్వం నా కుమారుడిది. పోలీసయ్యాక కూడా అలాగే ఉన్నాడు. ఉద్యోగం, కుటుంబం, మిత్రులు తప్ప వేరే లోకం తెలియదు. అలాంటివాడిని అన్యాయంగా చంపేశారు. నాకు కడుపు కోత మిగిల్చిన వారిని ప్రభుత్వం కఠినంగా శిక్షించాలి"

అనుమానాలెన్నో..

» ఒత్తిడిలో ఉన్నారంటున్న సన్నిహితులు

» పరకామణి చోరీ కేసులో ఫిర్యాదీ సతీశ్

» లోక్ అదాలత్‌లో రాజీ చేసుకున్నదీ ఆయనే

» ఉన్నతస్థాయి ఒత్తిళ్లతోనే ఆ నిర్ణయం

తిరుపతి, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): సతీశ్ కుమార్ మృతిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పరకామణి కేసులో నిందితుడు రవికుమార్‌పై ఫిర్యాదు చేసింది, లోక్ అదాలత్‌లో కేసును రాజీ చేసుకున్నది సతీశే. రూ.వంద కోట్ల పరకామణి స్కామ్ కేసులో ఆయనే కీలక వ్యక్తి. సీఐడీ విచారణ కొలిక్కి రావాలంటే సతీశ్ వెల్లడించే వివరాలే కీలకం. ఈ నేపథ్యంలో తిరుపతిలో జరిగే సీఐడీ విచారణకు హాజరయ్యేందుకు బయల్దేరి మార్గమధ్యంలో మరణించడం అనుమానాలకు దారితీస్తోంది. పరకామణి కేసుకు సంబంధించి రెండు సందర్భాల్లో సతీశ్ తీవ్ర ఒత్తిడికి లోనయ్యారని సన్నిహితులు చెబుతున్నారు. రవికుమార్‌ను కాపాడేందుకు కేసును రాజీ చేసుకోవాలంటూ సతీశ్‌పై తీవ్ర ఒత్తిళ్లు వచ్చినట్టు సమాచారం. టీటీడీ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ విభాగంలో ఏవీఎస్వో అంటే సీఐ స్థాయి అధికారి. పరకామణి చోరీ వంటి ఘటనలో కోర్టులో రాజీ చేసుకునే సాహసం ఆ స్థాయి అధికారి చేసే అవకాశమే లేదు. ఉన్నతాధికారుల అనుమతి లేకుండా చేయలేరు. కీలక వ్యక్తుల ఒత్తిళ్లతోనే సతీశ్ కోర్టులో కేసును రాజీ చేసుకున్నట్టు సమాచారం. మరోవైపు.. ప్రమాదవశాత్తూ రైల్లో నుంచి సతీశ్ జారిపడి చనిపోయే అవకాశాలు తక్కువనే భావిస్తున్నారు. ఈనెల 10న సతీశ్‌ను సిట్ విచారించింది. మరోసారి సీఐడీ విచారణకు బయల్దేరిన సతీశ్.. దానికి మానసికంగా సిద్ధపడే ఉంటారన్న వాదన వినిపిస్తోంది. అలాంటి వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడాల్సిన అవసరం ఉండదని చెబుతున్నారు. పరకామణి కేసుతో ముడిపడిన వ్యక్తులంతా రాజకీయంగా, ఆర్థికంగా బలమైన వారు. సతీశ్ నోరు తెరిచి కేసు రాజీకి ఒత్తిడి చేసింది ఫలానా వారని చెబితే ఆ వ్యక్తులు ఈ కేసులో నిందితులుగా మారే అవకాశముంది. అలాంటి వ్యక్తుల ఒత్తిడిని తట్టుకోలేక అఘాయిత్యానికి పాల్పడి ఉంటారా అన్న అనుమానాలూ వ్యక్తమవుతున్నాయి. పరకామణి కేసుతో ముడిపడిన బలమైన వ్యక్తులు తాము తప్పించుకునేందుకు హత్య చేయించి ఉండొచ్చన్న ప్రచారం కూడా జరుగుతోంది. కాగా, సతీశ్ భార్య మమత, తన బంధువులు జీఆర్పీ పోలీసులను కలిసి సతీశ్‌కుమార్ మరణంపై అనుమానాలు ఉన్నాయంటూ లిఖితపూర్వక ఫిర్యాదు ఇచ్చారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు.

లోకం తీరు



కొనసాగిన చలి తీవ్రత

» జి.మాడుగులలో 6 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత

» 17, 18 తేదీల్లో అక్కడక్కడా భారీ వర్షాలు

విశాఖపట్నం, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): కోస్తా, రాయలసీమల్లో శుక్రవారం అనేక చోట్ల చలి తీవ్రత కొనసాగింది. తెలంగాణకు ఆనుకుని ఉన్న కోస్తా, ఉత్తరాంధ్రలోని పలు ప్రాంతాల్లో దట్టంగా మంచు కురిసింది. అల్లూరి జిల్లాలోని జి.మాడుగులలో ఆరు డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. శ్రీలంక సమీపాన నైరుతి బంగాళాఖాతంలో ఆవరించిన ఉపరితల ఆవర్తనం రెండు రోజుల్లో తమిళనాడు వైపు రానుందని, దీని ప్రభావంతో 17, 18 తేదీల్లో రాయలసీమ, దక్షిణ కోస్తాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

ఆస్తులు విడుదల చేయండి.. గ్యారెంటీలు సమర్పిస్తాం

» తెలంగాణ హైకోర్టులో జగన్ కంపెనీల పిటిషన్లు.. తీర్పు రిజర్వు

హైదరాబాద్, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): అక్రమాస్తుల కేసుల్లో సీబీఐ కోర్టులో డిపాజిట్ చేసిన ఆస్తుల పత్రాలు విడుదల చేయాలని కోరుతూ మాజీ సీఎం జగన్‌కు చెందిన కంపెనీలు జగతి పబ్లికేషన్స్, జనని ఇన్‌ఫ్రా, ఇందిరా టెలివిజన్ మధ్యంతర పిటిషన్లపై తెలంగాణ హైకోర్టు శుక్రవారం తీర్పు రిజర్వు చేసింది. నాంపల్లి సీబీఐ కోర్టు ఆదేశాల మేరకు రూ.1.28 కోట్ల విలువకు తగిన విధంగా 2012లో రేవాన్ ఇన్‌ఫ్రా టైటిల్ డీడ్స్‌ను అప్పట్లో సీబీఐ కోర్టులో డిపాజిట్ చేశారు. వాటిని విడుదల చేయాలని.. అప్పట్లో సీబీఐ కోర్టు ఆదేశించిన విధంగా రూ.1.28 కోట్ల ఫిక్స్‌డ్ డిపాజిట్లు లేదా బ్యాంకు గ్యారెంటీలు ఇప్పుడు సమర్పిస్తామని జగన్ కంపెనీలు పేర్కొంటున్నాయి. ఈ వాదనను సీబీఐ వ్యతిరేకించింది. వాదనలు విన్న జస్టిస్ జె.శ్రీనివాసరావు ధర్మాసనం.. తీర్పును రిజర్వు చేసింది.

ఏంటో.. అలా చనిపోతుంటారు!

పరిటాల రవి, వివేకానంద హత్య కేసుల్లో సాక్షులు, నిందితుల వరుస మరణాలు

కీలక వ్యక్తులు అనుమానాస్పద మృతి

రవి కేసులో జగన్‌పై ఆరోపణలు

వివేకా కేసులో అవినాశ్ కుటుంబంపై..

తాజాగా తిరుమల పరకామణి కేసులో సతీశ్‌కుమార్ అనుమానాస్పద మృతి

(అమరావతి-ఆంధ్రజ్యోతి)

రెండు దశాబ్దాల క్రితం సంచలనం సృష్టించిన టీడీపీ నేత, మాజీ మంత్రి పరిటాల రవి హత్య కేసులోనూ, 2019 ఎన్నికల ముందు జరిగిన మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి సోదరుడు, జగన్ బాబాయ్ వివేకానందరెడ్డి హత్య కేసులోనూ కీలక సాక్షులు, నిందితులు వరుసగా అనుమానాస్పద రీతిలో మరణించారు. అనంతపురం టీడీపీ ఆఫీసులో పరిటాల రవిపై కాల్పులు జరిపిన పటోళ్ల శ్రీనివాస రెడ్డి అలియాస్ మొద్దు శీను అదే అనంతపురం జిల్లా జైలులో హత్యకు గురయ్యాడు. పరిటాల హత్యకు ముందు పలుమార్లు రెక్కీ నిర్వహించిన వ్యక్తులు పులివెందులకు చెందినవారు కావడం.. పులివెందులలో రవిపై కేసు పెట్టించి అక్కడికి రప్పించే ప్రయత్నం చేయడం.. వైఎస్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పోలీసు అధికారులతో పరిటాల రవిని పదే పదే తనిఖీల పేరుతో ఇబ్బందులకు గురి చేయడం వెనుక జగన్ ఉన్నారంటూ అప్పట్లో ఆరోపణలు బలంగా వినిపించాయి. ఆ తర్వాత 2019 మార్చి 15న వివేకానంద రెడ్డి పులివెందులలో సొంత ఇంట్లోనే దారుణహత్యకు గురయ్యారు. అయితే జగన్ మీడియాలో గుండెపోటుతో మరణించినట్లు తొలుత ప్రచారం చేశారు. ఇల్లంతా రక్తం ఉన్నా ఆనవాళ్లు లేకుండా కడిగేసి.. వివేకా నుదుటిపై గొడ్డలి వేట్లు లోతుగా ఉన్నా కనపడకుండా కుట్లు వేయించి హడావుడిగా అంతిమ సంస్కారాలకు సిద్ధమయ్యారు. వివేకానంద రెడ్డి కుమార్తె డాక్టర్ సునీత తండ్రి ఒంటిపై గాయాలను చూసి అనుమానం వ్యక్తం చేయడంతో అర్ధరాత్రి జరిగిన హత్య వెలుగులోకి వచ్చింది. అప్పటి ఎన్నికల్లో లబ్ధిపొందేందుకు జగన్ తన సొంత మీడియాలో 'నారాసుర రక్తచరిత్ర' అంటూ కల్పిత కథనాన్ని వండి వార్చారు. సానుభూతితో ఎన్నికల్లో విజయం సాధించి తర్వాత కేసును నీరుగార్చే ప్రయత్నం చేశారు. ఈ కేసులో జగన్ సోదరుడు, ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి, ఆయన తండ్రిపై తీవ్ర ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఈ రెండు కేసుల్లోనూ కీలక సాక్షులు, నిందితులు అనుమానాస్పదరీతిలో మరణించారు. గత జగన్ ప్రభుత్వంలో తిరుమల పరకామణిలో డబ్బులు లెక్కిస్తూ కాజేసిన రవికుమార్‌ను పట్టుకున్న నాటి టీటీడీ విజిలెన్స్ ఏవీఎస్వో సతీశ్ కుమార్ ఇప్పుడు అనుమానాస్పదరీతిలో మరణించారు.

వివేకా కేసులో మరణాలు

- వివేకానంద రెడ్డి హత్య జరిగిన రోజు అదే ఇంటి వరండాలో ఉన్న కీలక సాక్షి వాచ్‌మన్ రంగన్న కొన్ని నెలల క్రితం అనారోగ్యంతో ఆసుపత్రి పాలై మరణించాడు. సీబీఐ విచారించిన సాక్షుల్లో వాంగ్మూలం ఇచ్చినవారిలో రంగన్న చాలా కీలకం.
- వివేకా హత్య కేసులో కటికరెడ్డి శ్రీనివాసులురెడ్డి అనుమానితుడు. 2019 సెప్టెంబరులో విషపుగుళికలు మింగి ఆత్మహత్య చేసుకున్నాడు.
- వివేకా మరణవార్త వేకువజామున తెలియగా, కాస్త ఆలస్యంగా జగన్ దంపతులు హైదరాబాద్ నుంచి కారులో పులివెందుల బయలు దేరారు. ఆ కారు నడిపిన డ్రైవర్ లక్ష్మీనారాయణను సీబీఐ విచారించింది. కారు నడుపుతున్న సమయంలో జగన్ దంపతులు ఏం మాట్లాడుకున్నారనేది గుర్తున్న వరకు వెల్లడించిన ఆయన.. 2019 డిసెంబరులో అనారోగ్య కారణాలతో మృతిచెందాడు.
- వివేకా హత్య కేసు ప్రధాన సాక్షుల్లో ఒకరైన కల్లూరు గంగాధర్ రెడ్డి 2022 జూన్‌లో అనారోగ్యంతో మృతి చెందాడు. హత్య చేస్తే ఎంపీ అవినాశ్ రెడ్డి 10 కోట్లు ఇస్తారని చెప్పారని సీబీఐకి చెప్పిన కొద్ది రోజులకే అతడు చనిపోయాడు.
- వివేకా హత్య కేసు కీలక సాక్షుల్లో డాక్టర్ వైఎస్ అభిషేక్ రెడ్డి ఒకరు. వివేకాది దారుణమైన హత్య అంటూ మొదట చెప్పింది ఆయనే. జగన్‌కు సోదరుడు అవుతారు. 30ఏళ్లకే తీవ్ర అనారోగ్యంతో ఆయన మరణించారు. ఆ అనారోగ్యం ఏమిటనేది ఇప్పటికీ వైఎస్ కుటుంబం బయటపెట్టలేదు.
- వివేకా మృతదేహానికి కట్లుకట్టిన జగన్ మామ గంగిరెడ్డి అకస్మాత్తుగా మరణించారు. అనారోగ్యంతో చనిపోయారని చెప్పారు. అయితే తల కింద రక్తంమరకలు ఉండటంతో మిస్టరీగా మారింది.

పరిటాల రవి కేసులో..

- టీడీపీ నేత, మాజీ మంత్రి పరిటాల రవి హత్య కేసులో రెండో నిందితుడు మొద్దు శీనును 2008 నవంబరు 9న అనంతపురం జిల్లా జైల్లో హత్య చేశారు. అప్రూవర్‌గా మారుతానని చెప్పిన శీనుతో పాటు జైలు గదిలో ఉన్న మరో ఖైదీ ఓంప్రకాశ్ అతడ్ని సిమెంట్ డంబెల్‌తో కొట్టిచంపాడు. ఆ తర్వాత జగన్ ప్రభుత్వంలో ఓం ప్రకాశ్ అనారోగ్యంతో చనిపోయాడు.
- పరిటాల రవి హత్య కేసులో నిందితుడు మద్దెలచెరువు సూరిని 2011 జనవరి 3న హైదరాబాద్ యూసఫ్‌గూడలో చంపారు. బెయిల్‌పై ఏడాదికే బయటకొచ్చిన సూరిని అతని అనుచరుడైన భాను కిరణ్ కాల్చిచంపాడు.
- పరిటాల రవి హత్యకు ఆయుధాలు సమకూర్చాడని, ప్రత్యక్షంగా కాల్పుల ఘటనలో పాల్గొన్నాడని ఆరోపణలున్న గ్యాంగ్‌స్టర్ అజీజ్‌రెడ్డిని 2008 మే 1న రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో ఎన్‌కౌంటర్ చేశారు.
- పరిటాల కేసు దర్యాప్తు సీబీఐ చేతికి వెళ్లాక మృతదేహానికి రీపోస్టుమార్టం చేసిన బృందంలో ఉన్న మల్లికార్జున రైల్లోంచి దూకి మరణించారు.
- జైలు వైద్యుడు డాక్టర్ సాంబశివరావు సూరికి సెల్‌ఫోన్లు అందించేవారని, వాటి ద్వారా మాట్లాడే పరిటాల హత్యకు సూరి పథకం వేశారనే ఆరోపణలున్నాయి. రవి హత్య జరిగిన కొన్నాళ్లకే సాంబశివరావు రైల్లోంచి దూకి ఆత్మహత్య చేసుకున్నారు.

మద్యం కేసులో మరో అరెస్ట్

» లిక్కర్ ముడుపులతో అనిల్ చోఖ్రా మనీలాండరింగ్

» ముంబైలో అదుపులోకి తీసుకున్న సిట్ అధికారులు.. నేడు బెజవాడకు..



అనిల్ చోఖ్రా

అమరావతి, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): జగన్ హయాంలో జరిగిన భారీ లిక్కర్ స్కామ్ కేసులో సిట్ అధికారులు ముంబైకి చెందిన అనిల్ చోఖ్రాను అరెస్టు చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు రాజ్ కసిరెడ్డికి చెందిన రూ.77.55 కోట్లను డొల్ల కంపెనీల ద్వారా తరలించిన ఆయన్ను ఈ నెల 13న అదుపులోకి తీసుకున్నారు. ఇప్పటికే రెండుసార్లు మనీలాండరింగ్ కేసుల్లో అరెస్టయి బెయిలుపై ఉన్న చోఖ్రా... డొల్ల కంపెనీలు సృష్టించి నల్ల డబ్బును తెల్లగా మారుస్తుంటాడు. బినామీల పేరుతో ముంబైలో క్రిపటి ఎంటర్‌ప్రైజెస్, నైస్‌నా మల్టీ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఓల్విక్ మల్టీ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్, విశాల్ ఎంటర్‌ప్రైజెస్ అంటూ నాలుగు డొల్ల కంపెనీలు సృష్టించాడు. ఎటువంటి వ్యాపారాలు చేయకుండానే రూ.వేల కోట్ల లావాదేవీలు నిర్వహించే అయన రాజ్ కసిరెడ్డి ద్వారా అందిన సొమ్మును తొలుత ఈ నాలుగు షెల్ కంపెనీల ఖాతాల్లోకి జమచేసి మరో 32 ఖాతాలకు లేయరింగ్ చేసినట్లు సిట్ గుర్తించింది. చోఖ్రా మనీలాండరింగ్‌కు పాల్పడుతున్నట్లు గుర్తించిన ఈడీ 2017లో, 2021లో రెండు వేర్వేరు కేసుల్లో అరెస్టు చేసి జైలుకు పంపింది. బెయిలుపై బయటికి వచ్చిన ఆయన్ను వైసీపీ నేతలు సంప్రదించారు. లిక్కర్ సొమ్మును వైట్‌గా మార్చేందుకు సహకారం కోరారు. వారినుంచి దండిగా కమీషన్ ముట్టడంతో చోఖ్రా తన అనుచరుల పేరుతో ఉన్న డొల్ల కంపెనీల జాబితా ఇచ్చాడు. అందులో నాలుగు కంపెనీల ఖాతాలు వాడుకుని రూ.77.55కోట్ల లావాదేవీలు జరిపారు. కేసు దర్యాప్తులో భాగంగా కూపీలాగిన సిట్‌అధికారులు ఎవరెవరితో,ఎప్పుడెప్పుడు సంప్రదింపులు జరిపాడో.. మొత్తం టెక్నాలజీ సహకారంతో వెలికితీశారు. చోఖ్రాను 49వ నిందితుడిగా చేర్చారు. శనివారం ఆయనను విజయవాడ ఏసీబీకోర్టులో ప్రవేశపెట్టనున్నారు.

నోరు విప్పని కి'లేడీ'!

» అరుణను 50 ప్రశ్నలు అడిగిన పోలీసులు

» ఒక్కరోజే సాగిన విచారణ.. ముగిసిన కస్టడీ



కోర్టుకు హాజరవుతున్న అరుణ

విజయవాడ, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): నెల్లూరుకు చెందిన కి'లేడీ' డాన్ నిడిగుంటి అరుణ పోలీసు విచారణకు ఏమాత్రం సహకరించలేదు. ఎన్ని ప్రశ్నలువేసినా 'తెలియదు' అని సమాధానం మాత్రమే వచ్చింది. పోలీసుశాఖలో ఎస్ఐ, మహిళా శిశు సంక్షేమశాఖలో అంగన్వాడీ కార్యకర్త పోస్టు ఇప్పిస్తానని విజయవాడకు చెందిన వృద్ధుడు వాసిరెడ్డి రమేశ్‌బాబు నుంచి రూ.25 లక్షలు ఆమె వసూలు చేశారు. వైసీపీ హయాంలో జరిగిన ఈ వ్యవహారంలో వివరాలను రాబట్టేందుకు అరుణను రెండురోజులపాటు పోలీసులు కస్టడీకి తీసుకున్నారు. ఒంగోలు జైల్లో ఉన్న ఆమెను గురు,శుక్రవారాల్లో విచారించడానికి కోర్టు అనుమతించింది. గురువారం అరుణను తీసుకొచ్చేసరికి సాయంత్రం కావడంతో విచారణ సాధ్యంకాలేదు. దీంతో శుక్రవారం ఒక్కరోజే విచారించారు. పోలీసులు ఆమెకు మొత్తం 50 ప్రశ్నలు సంధించారు. వాటిలో ఏఒక్క ప్రశ్నకు సరిగ్గా సమాధానం ఇవ్వలేదని తెలిసింది. విచారణ అనంతరం అరుణను కోర్టులో హాజరుపరిచి, ఒంగోలు జైలుకు తరలించారు.

ప్రభుత్వ ఉద్యోగాల్లో ట్రాన్స్‌జెండర్లకు రిజర్వేషన్లు

» 6 నెలల్లో కల్పించాలని హైకోర్టు కీలక ఆదేశాలు

అమరావతి, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): ట్రాన్స్‌జెండర్లకు రిజర్వేషన్ల విషయంలో హైకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ ఉద్యోగాల్లో వారికి ఆరు నెలల్లో రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ప్రస్తుత కేసులో ట్రాన్స్‌జెండర్ అయిన పిటిషనర్‌ను స్కూల్ అసిస్టెంట్ పోస్టుకు పరిగణనలోకి తీసుకోవాలని పేర్కొంది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.విజయ్ ఇటీవల తీర్పు ఇచ్చారు. ఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడేనికి చెందిన ట్రాన్స్‌జెండర్ కె.రేఖ ఇటీవల నిర్వహించిన మెగా డీఎస్సీలో స్కూల్ అసిస్టెంట్, టీజీటీ హిందీ పోస్టులకు దరఖాస్తు చేశారు. జిల్లాలో 671వ ర్యాంకు సాధించారు. అయితే ట్రాన్స్‌జెండర్లకు ఎలాంటి పోస్టులు నోటిఫై చేయకపోవడంతో అధికారులు ఆమెను పరిగణనలోకి తీసుకోలేదు. దీనిపై రేఖ హైకోర్టును ఆశ్రయించారు. ఈ వ్యాజ్యంపై ఇటీవల న్యాయమూర్తి తుది విచారణ జరిపారు. పిటిషనర్ తరఫు న్యాయవాది ఎం.సాల్మన్‌రాజు వాదనలు వినిపిస్తూ... రాష్ట్రవ్యాప్తంగా 16వేల టీచర్ పోస్టుల భర్తీ కోసం ప్రభుత్వం 2025లో ఇచ్చిన నోటిఫికేషన్‌లో ట్రాన్స్‌జెండర్లకు పోస్టులు కేటాయించలేదని, ఇది నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకి విరుద్ధమని పేర్కొన్నారు. ప్రభుత్వ న్యాయవాది గుర్రం రామచంద్రరావు వాదనలు వినిపిస్తూ... ట్రాన్స్‌జెండర్లకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పన ప్రభుత్వ విధానపరమైన నిర్ణయమని, అది లేనప్పుడు రిక్రూట్‌మెంట్‌ను తప్పుపట్టడానికి వీల్లేదన్నారు. ఇరువైపుల వాదనలు పరిగణనలోకి తీసుకున్న న్యాయమూర్తి..ప్రభుత్వ ఉద్యోగాల్లో ట్రాన్స్‌జెండర్లకు ఆరు నెలల్లో రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వాన్ని ఆదేశించారు. 'దేశంలోని అత్యంత వెనుకబడిన వర్గాల్లో ట్రాన్స్‌జెండర్ల సమాజం ఒకటి. కేంద్రం ట్రాన్స్‌జెండర్ల హక్కుల పరిరక్షణ చట్టం-2019 తీసుకొచ్చింది. అయినప్పటికీ విద్య,ఉద్యోగ అవకాశాల్లో రాష్ట్ర ప్రభుత్వాలు వారికి ఎలాంటి రిజర్వేషన్ కల్పించడం లేదు. వీరి అభ్యున్నతికి చర్యలు తీసుకోవాల్సిన రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంది. ఉద్యోగాల్లో వారికి అవకాశాల కల్పనకు ప్రభుత్వం నుంచి నిర్దిష్ట చర్య అవసరం' అని తీర్పులో న్యాయమూర్తి పేర్కొన్నారు.



శ్రీశైలంలో వైభవంగా కోటి దీపోత్సవం

శ్రీశైల క్షేత్రంలో కోటి దీపోత్సవాన్ని శుక్రవారం వైభవంగా నిర్వహించారు. మల్లన్న క్షేత్రంలో ఈ కోటి దీపోత్సవాన్ని నిర్వహించడం ఇదే తొలిసారి. భక్తులు భారీగా తరలిరావడంతో శ్రీగిరి వరినరాలు కిక్కిరిసిపోయాయి. శ్రీశైల క్షేత్రం.. కోటిదీపోత్సవ విశేషం గురించి మాడుగుల నాగఫణిశర్మ వివరించారు. - ఆంధ్రజ్యోతి, శ్రీశైలం

రేపు విజయవాడకు సుప్రీం చీఫ్ జస్టిస్

'75 ఏళ్ల రాజ్యాంగం'పై ముఖ్య అతిథిగా ప్రసంగం

మంగళగిరి, అమరావతి, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ ఆదివారం విజయవాడకు రానున్నారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఏపీ హైకోర్టు న్యాయవాదుల సంఘం మంగళగిరిలోని సీకే కన్వెన్షన్‌లో నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమానికి సీజేఐ గవాయ్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు. 'ఇండియా అండ్ ద లివింగ్ ఇండియన్ కాన్‌స్టిట్యూషన్ ఎట్ 75 ఇయర్స్' అనే అంశంపై ఆయన ప్రసంగించనున్నారు. ఉదయం 11 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభం కానుంది. కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, హైకోర్టు న్యాయమూర్తులు, రాష్ట్ర అడ్వొకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్, న్యాయవాదులు పాల్గొంటారు. సీజేఐ పర్యటన నేపథ్యంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి, సెషన్ జడ్జి బీసాయి కల్యాణ చక్రవర్తి, హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చిదంబరం, గుంటూరు జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా, ఎస్పీ వకుల్ జిందాల్ గురువారం సీకే కన్వెన్షన్‌లో ఏర్పాట్లను శుక్రవారం పరిశీలించారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. జేసీ అశుతోష్ శ్రీవాస్తవ, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహా తదితరులు పాల్గొన్నారు.



తిరుచానూరు ఆలయం వద్ద జస్టిస్ బీఆర్ గవాయ్‌కు స్వాగతం పలుకుతున్న టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్

పద్మావతి అమ్మవారి సేవలో జస్టిస్ బీఆర్ గవాయ్

తిరుచానూరులోని పద్మావతి అమ్మవారిని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ శుక్రవారం రాత్రి దర్శించుకున్నారు. అనంతరం ఆయన తిరుమల వెళ్లారు. - తిరుచానూరు

SRI RUPESWARA, CHENNAKESAVA ANJANEYA SWAMY TEMPLE
RUPANAGUDI (V), Uyyalawada (M), Nandyala District.
e-Procurement Tender
NIT.NO.P/COE/1140/2025 Dt: 03.10.2025
E.Tenders are invited through the e-Procurement portal for **Reconstruction of Temple.** Interested bidders may visit the official website **www.apeprocurement.gov.in** for detailed information, eligibility criteria, and submission guidelines.
Executive Officer

బాల సాహిత్య పురస్కారం అందుకున్న గంగిశెట్టి



కేంద్ర సాహిత్య అకాడమీ అధ్యక్షుడు మాధవ్ కౌశిక్ నుంచి పురస్కారం అందుకుంటున్న గంగిశెట్టి శివకుమార్

న్యూఢిల్లీ, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): నెల్లూరుకు చెందిన బాలల సాహితీవేత్త, రిటైర్డు ఉపాధ్యాయులు డాక్టర్ గంగిశెట్టి శివకుమార్ 2025 బాల సాహిత్య పురస్కారం అందుకున్నారు. తెలుగులో ఆయన రాసిన 'కబుర్ల దేవత' పుస్తకాన్ని 2025 బాల సాహిత్య పురస్కారానికి ఎంపిక చేసినట్లు కేంద్ర సాహిత్య అకాడమీ ఈ ఏడాది జూన్‌లో ప్రకటించింది. ఇందులో భాగంగా శుక్రవారం, బాలల దినోత్సవం సందర్భంగా ఇక్కడి త్రివేణి కళా సంగమంలో జరిగిన పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమంలో కేంద్ర సాహిత్య అకాడమీ అధ్యక్షుడు మాధవ్ కౌశిక్.. శివకుమార్‌కు పురస్కారాన్ని అందజేశారు. 'కబుర్ల దేవత' పుస్తకం పిల్లల్లో మానవతా విలువలు, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించే 36 కథల సంకలనం. వినోదాత్మకంగా కూడా ఉంటుంది. ఈ ఏడాది వివిధ భాషలకు చెందిన 24 మంది రచయితలకు బాలసాహిత్య పురస్కారాలను అందజేశారు.

మ్యాజిక్ డ్రైయిన్ ఆలోచన అద్భుతం

- దేశమంతా అమలు చేస్తే పారిశుధ్యం మెరుగు
- రాష్ట్ర పర్యటనలో ఛత్తీస్‌గఢ్ అధికారులు
- ఏపీ 'ఉపాధి' నుంచి చాలా నేర్చుకున్నామని వెల్లడి



రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులతో ఛత్తీస్‌గఢ్ బృందం

అమరావతి, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధి హామీ పథకం అమలు తీరు చాలా బాగుందని, ఇక్కడ కొత్తగా అమలు చేస్తున్న మ్యాజిక్ డ్రెయిన్‌ల ఆలోచన అద్భుతమని ఛత్తీస్‌గఢ్ అధికారుల బృందం ప్రశంసించింది. ఈ బృందంలోని 19 మంది అధికారులు రెండు రోజుల పాటు అన్నమయ్య జిల్లాల్లోని పలు గ్రామ పంచాయతీల్లో పర్యటించి ఉపాధి పథకం కింద జరుగుతున్న పనులను పరిశీలించారు. శుక్రవారం తాడేపల్లి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ కమిషనర్ కృష్ణతేజను కలిసి పర్యటన అనుభవాలను వివరించారు. అనంతరం కమిషనర్ కార్యాలయ అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఛత్తీస్‌గఢ్ గ్రామీణాభివృద్ధిశాఖ జాయింట్ కమిషనర్ రామ్‌దస్ శ్రీవాస్ మాట్లాడుతూ రెండు రోజుల ఏపీ పర్యటన తమకు ఎన్నో కొత్త విషయాలు నేర్పించిందన్నారు. సాంకేతిక అంశాలను నేర్చుకున్నామని, క్లార్ట్ యాప్ అమలు తీరుతెన్నులను పరిశీలించామని, క్షేత్రస్థాయి సిబ్బందితో భేటీ అయి అనేక విషయాలు తెలుసుకున్నామని తెలిపారు. వివిధ విభాగాల్లో ఆంధ్రప్రదేశ్ ఉపాధి పథకం అమల్లో ఆదర్శంగా ఉందన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ మస్తిష్కం నుంచి వచ్చిన మ్యాజిక్ డ్రెయిన్ ఒక అద్భుతమని, దానిని దేశమంతా అమలుపరిస్తే గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపడుతుందని అభిప్రాయపడ్డారు. బృందంలోని మరో సభ్యుడు మనీశ్‌కుమార్ మాట్లాడుతూ ఛత్తీస్‌గఢ్‌లోని గిరిజన ప్రాంతాల్లో పండ్ల తోట పెంపకం, రీచార్జ్ నిర్మాణాలు చేపడతామని, ఈ పనులు చేపట్టడంలో సాంకేతిక సహకారమివ్వాలని కోరారు. ఏపీ ఉపాధి హామీ పథకం డైరెక్టర్ షణ్ముఖ్‌కుమార్ వివిధ విభాగాల గురించి వివరిస్తూ మహిళా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఉపముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఇప్పటి వరకు 25 వేల పశువుల షెడ్ల నిర్మాణం పూర్తి చేశామని, పశువుల దాహార్తిని తీర్చేందుకు 15 వేల నీటి తొట్టెలను నిర్మించామని తెలిపారు. పనులపై నిఘా కోసం ప్రత్యేకంగా విజిలెన్స్, క్వాలిటీ కంట్రోల్, సామాజిక తనిఖీ వంటి ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ శివప్రసాద్, జాయింట్ కమిషనర్ సునీత, మెంబర్ సెక్రటరీ మద్దిలేటి.. ఉపాధి పథకంలో వివిధ విభాగాల గురించి వివరించారు.

టీటీడీ అన్నప్రసాదం ట్రస్టుకు రూ.కోటి విరాళం

తిరుమల: టీటీడీ ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు శుక్రవారం రూ.కోటి విరాళంగా అందింది. విజయవాడకు చెందిన మోనిష్ వెంకట సత్యప్రకాష్ తరఫున భూషణ్ టీటీడీ ఛైర్మన్‌కు విరాళం డీడీని అందజేశారు.

SRI ESWARA VEERABHADRA SWAMY TEMPLE
MADDURU (V), Pamulapadu (M), Nandyala District.
e-Procurement Tender
NIT.NO.P/COE/1314/2025 Dt: 31.10.2025
E.Tenders are invited through the e-Procurement portal for **Reconstruction of Temple.** Interested bidders may visit the official website **www.apeprocurement.gov.in** for detailed information, eligibility criteria, and submission guidelines.
Executive Officer

AN INVESTOR EDUCATION AND AWARENESS INITIATIVE
Do join us to learn more about Mutual Funds.
Date and Venue:
Tuesday, 18th November 2025; 6:00 p.m. onwards.
at PVR Inox Cinemas, 3rd Floor, Lepl Icon, Patamata, Vijayawada, Adhra Pradesh.
For registration, please contact: Pavan Kumar Jayavaram, Mobile : 94949 99864.
Registration is compulsory. The registration time will be from 9:30 a.m. to 5:00 p.m.
No walk-ins will be allowed.
HDFC MUTUAL FUND
An Investor Education and Awareness Initiative
Mutual Fund investments are subject to market risks, read all scheme related documents carefully.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ
టెండరు ప్రకటన
No.EAGLE/ELECTRONICS/2025-26/005 టెండరు ఐడి నం: 863987
ఎలైట్ యాంటీ-నార్కోటిక్స్ గ్రూప్ ఫర్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్ (EAGLE), ఆంధ్రప్రదేశ్, మంగళగిరి కొరకు ఎంటర్‌ప్రైజ్-గ్రేడ్ సర్వర్లు, NAS మరియు నెక్స్ట్-జెన్ ఫైర్‌వాల్ సిస్టమ్స్ కోసం టెండర్లు కోరబడుచున్నవి. టెండరు వివరాలు https://tender.apeprocurement.gov.inలో 13.11.2025 సా. 07.30 గం. నుండి 27.11.2025 సా.5.00 గం. వరకు లభిస్తాయి. సంప్రదించు వ్యక్తి: DSP, Tech, EAGLE, AP, Mangalagiri, ఫోన్: 8686068888
సం/- ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, EAGLE, AP, మంగళగిరి
DIPR RO No.18050/CL/ADVT/1/1/2021-22, తేది:14.11.2025

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
గ్రామీణ నీటిసరఫరా మరియు పారిశుద్ధ్యశాఖ
నెం.టి/93 నుండి 106/2025-26, ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు తేది: 11.11.2025
పల్నాడు జిల్లా పరిధిలోని యస్.డి.యస్. గ్రాంట్ నందు మంజూరు కాబడిన **2** పనులకు మరియు యస్.బి.యం(జి) గ్రాంట్ నందు మంజూరు కాబడిన **12** పనులకు ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. అంచనా విలువ **రూ.100.00 లక్షలు.** టెండరు ది.18.11.2025 నుండి **www.eprocurement.gov.in** నందు చూడగలరు.
సం/- కార్యనిర్వాహక ఇంజనీరు, గ్రా.నీ.స & పారిశుద్ధ్య విభాగము, నరసరావుపేట
DIPR RO No.18054/CL/ADVT/1/1/2021-22, Dt: 14.11.2025

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పంచాయతీరాజ్ శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
ఎన్ఐటి నెం. 08-15/2025-26 తేది: 19.09.2025
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని పంచాయతీరాజ్ డివిజను, కావలి పరిధిలోని 7 పనుల అంచనా విలువ మొత్తము రూ.**232.75** లక్షలతో 15th Finance Commission గ్రాంటు నందు ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. ఇ-షెడ్యూల్ ఫారంలో టెండరు డాక్యుమెంట్ లభ్యత : తేది 19.11.2025 ఉ.3.00 గం.ల నుండి 03.12.2025 ఉ.3.30 గం.ల వరకు. తదుపరి వివరాలకు ఈ కార్యాలయం నుంచి పొందవచ్చును. ఫోన్: 7815800519.
సం/- కార్యనిర్వాహక ఇంజనీరు, పంచాయతీరాజ్ డివిజన్, కావలి
DIPR R.O.No.18055/CL/ADVT/1/1/2021-22, Dt: 14.11.2025

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ జోధ్‌పూర్
(జాతీయ ప్రాముఖ్యత సంస్థ, విద్యా మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం)
NH 62, నగౌర్ రోడ్, కర్వార్, జోధ్‌పూర్, రాజస్థాన్ - 342030
ప్రకటన నం.IITJ/OR(NF)/2025-26/62
రిజిస్ట్రార్ ఉద్యోగం కొరకు నియామకం
టెన్యూర్/డిప్యుటేషన్ ప్రాతిపదికన రిజిస్ట్రార్ ఉద్యోగం కొరకు అర్హతగల భారత పౌరుల నుండి ఆన్‌లైన్ దరఖాస్తులు కోరబడుచున్నవి. ఆన్‌లైన్ దరఖాస్తు దాఖలు **17 నవంబర్, 2025** నుండి ప్రారంభమవుతుంది మరియు **08 డిసెంబర్, 2025**న ముగుస్తుంది
సవివరమైన ప్రకటన మరియు ఆన్‌లైన్ దరఖాస్తు ఫారం సంస్థ వెబ్‌సైట్ - **www.iitj.ac.in** లో లభిస్తుంది.
సం/- రిజిస్ట్రార్ (Offg.)
cbc21305/12/0005/2526

भारतीय कपास निगम लिमिटेड
THE COTTON CORPORATION OF INDIA LTD.
(A Government of India Undertaking)
Branch Office: Kapas Bhavan, 4/2, Ashok Nagar, P.B.227, Guntur-522002, AP
Tele.No.0863-2233472, Fax No.0863-2357472, E-mail:guntur@cotcorp.com
Website: www.cotcorp.org.in, Ministry Website: www.ministryoftextiles.gov.in
పత్తి రైతులకు విజ్ఞప్తి
ప్రస్తుత పత్తి సీజన్ **2025-26** కొరకు పత్తి కొనుగోలు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా **(CCI)** ద్వారా ప్రారంభించబడింది. పత్తి రైతుల హక్కులను రక్షించడానికి కార్పొరేషన్ తన పరిధిలో ఉన్న జిల్లాల్లో మొత్తం **30** కొనుగోలు కేంద్రాలను తెరిచింది.
నాణ్యతా ప్రమాణాల ప్రకారం, పత్తిలో తేమ శాతం **8%** మించకపోతే, రైతులకు పూర్తి కనీస మద్దతు ధర **(MSP)** ఇవ్వబడుతుంది. అయితే, తేమ శాతం **8%** కంటే ఎక్కువగా **12%** వరకు ఉన్నచో **8%** పైగా ఉన్న తేమకు **MSP** రేటు తగ్గించి చెల్లించబడును.
అందువలన, కార్పొరేషన్ పత్తి రైతులను ఆరబెట్టిన పత్తి మాత్రమే కేంద్రాలకు తీసుకురావాలని విజ్ఞప్తి చేస్తుంది, తద్వారా అధిక తేమ వలన **Deduction** (తగ్గింపు) ఉండదు. ఎలాంటి పరిస్థితులలోనైనా, పత్తిలో తేమ శాతం **12%** మించకూడదు. ఏదైనా సహాయం అవసరమైతే, రైతులు కార్పొరేషన్ శాఖ కార్యాలయం గుంటూరు ను **WhatsApp** హెల్ప్‌లైన్ నంబర్ **7659954529** ద్వారా సంప్రదించవచ్చు.
బ్రాంచ్ మేనేజర్

పది పరీక్షలకు 100 రోజుల ప్రణాళిక

- డిసెంబరు 6 నుంచి మార్చి 15 వరకు

అమరావతి, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేసేందుకు పాఠశాల విద్యాశాఖ 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక ప్రకటించింది. డిసెంబరు 6 నుంచి మార్చి 15 వరకు యాక్షన్ ప్లాన్ అమలుకు షెడ్యూలు రూపొందించింది. దీని ప్రకారం.. ప్రతి రోజూ ఉదయం 8 నుంచి 9 గంటల వరకు రోజుకో పాఠ్యాంశంపై రెమిడియల్ తరగతులు నిర్వహిస్తారు. 9.15 నుంచి 4గంటల వరకు నాలుగు పాఠ్యాంశాలపై తరగతులు నిర్వహిస్తారు. సాయంత్రం పాఠశాల పనివేళల అనంతరం 4 నుంచి 5 గంటల వరకు రోజుకో పాఠ్యాంశంపై అసెస్‌మెంట్ తరగతి నిర్వహిస్తారు. జనవరి 5 నుంచి ఫార్మేటివ్ అసెస్‌మెంట్-3 పరీక్షలు జరుగుతాయి. సంక్రాంతి సెలవుల్లో రోజుకు నాలుగు సబ్జెక్టులు విద్యార్థులు చదవాలి. ఫిబ్రవరి 26 నుంచి ప్రీఫైనల్ పరీక్షలు, మార్చి 2 నుంచి గ్రాండ్ టెస్ట్ నిర్వహిస్తారు. మార్చి 16 నుంచి పబ్లిక్ పరీక్షలు ప్రారంభమవుతాయి. కాగా, పది పరీక్షల షెడ్యూలు ప్రకటించాల్సి ఉంది. వంద రోజుల యాక్షన్ ప్లాన్‌లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేకంగా దృష్టి పెట్టనున్నారు.

ఉద్యోగ నియామక ప్రకటన 01/2025
కేంద్రీయ విద్యాలయ సంఘటన్ మరియు నవోదయ విద్యాలయ సమితిలో వివిధ బోధన మరియు బోధనేతర ఉద్యోగాల కొరకు నియామకం
కేంద్రీయ విద్యాలయ సంఘటన్ (KVS) మరియు నవోదయ విద్యాలయ సమితి (NVS) తరఫున సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (CBSE) డైరెక్ట్ బేసిస్ శాశ్వత ప్రాతిపదికన (KVS) మరియు (NVS)లో వివిధ బోధన మరియు బోధనేతర ఉద్యోగాల నియామకం కొరకు అర్హతగల భారత పౌరుల నుండి ఆన్‌లైన్ దరఖాస్తులు కోరుతోంది. ఈ నియామకానికి సంబంధించి సవివరమైన ప్రకటన, దరఖాస్తు విధానం మరియు ఇతర ప్రామాణిక సమాచారం కొరకు అభ్యర్థులు వరుసగా CBSE, KVS మరియు NVS అధికారిక వెబ్‌సైట్లు అనగా https://www.cbse.gov.in/, https://kvsangathan.nic.in/ మరియు https://navodaya.gov.in మాత్రమే దర్శించాలని సూచించడమైనది. ఆన్‌లైన్ దరఖాస్తు దాఖలు కొరకు పోర్టల్ 14 నవంబర్ 2025న ప్రారంభమవుతుంది మరియు ఆన్‌లైన్ దరఖాస్తు దాఖలుకు చివరి తేది 04 డిసెంబర్ 2025.
డైరెక్టర్ (CTET), CBSE

రాష్ట్రంలో 'క్యాన్సర్ అట్లాస్'

- పూర్తయితే మెరుగైన వైద్య సదుపాయాలు
- ఎన్సీడీ 4.0 ద్వారా క్యాన్సర్ స్క్రీనింగ్: నోరి దత్తాత్రేయుడు

అమరావతి, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): క్యాన్సర్ కేసుల నమోదుకు నిర్దేశించిన 'క్యాన్సర్ అట్లాస్' కార్యక్రమం త్వరలో పూర్తవుతుందని ప్రముఖ క్యాన్సర్ వ్యాధి నిపుణులు, ప్రభుత్వ సలహాదారు డాక్టర్ నోరి దత్తాత్రేయుడు వెల్లడించారు. మంగళగిరిలోని ఆరోగ్య శాఖ కమిషనర్ కార్యాలయంలో శుక్రవారం క్యాన్సర్ డిసీజ్ బర్డన్‌పై సలహా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో క్యాన్సర్ కేసులు నమోదును నూరు శాతం పూర్తి చేస్తే.. ఆ అట్లాస్‌లో వచ్చిన వాస్తవ అంకెల ఆధారంగా ప్రజల్లో అవగాహన పెంచేందుకు, ముందస్తు జాగ్రత్తలు తీసుకునేందుకు, వైద్య సదుపాయాలు మెరుగుపరిచేందుకు వీలవుతుంది. ఈ అట్లాస్‌ను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసి సీఎం చంద్రబాబు, మంత్రి సత్యకుమార్‌కు అందచేస్తాం. ప్రభుత్వ, ప్రయివేటు ఆసుపత్రుల్లోనే కాకుండా ఎన్సీడీ 4.0 ద్వారా వచ్చే సమాచారాన్నీ క్రోడీకరించి అట్లాస్ తయారుచేస్తాం. ముఖ్యంగా ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ ద్వారా చికిత్స పొందుతున్న వారి వివరాల వల్ల ఆయా ప్రాంతాల్లోని పరిస్థితులుపై ఓ స్పష్టత వస్తుంది. బాధితులు చికిత్స ఎక్కడ పొందినా అందుకు సంబంధించిన సమాచారం కూడా సిబ్బందికి అందేలా చర్యలు ఉండాలి. గ్రామాల నుంచి క్యాన్సర్ వ్యాధి పరీక్షల కోసం వస్తున్న వారికి ప్రివెంటివ్ అంకాలజీ యూనిట్లలో ఉండే వారు ప్రాధాన్యమివ్వాలి' అని డాక్టర్ నోరి సూచించారు. క్యాన్సర్ వ్యాధులకు చికిత్స అందించే ప్రైవేటు వైద్యులతో ప్రత్యేకంగా ఓ సదస్సు నిర్వహిస్తున్నామని ఆరోగ్యశాఖ కమిషనర్ వీరపాండియన్ తెలిపారు. పట్టణాల్లో క్యాన్సర్ కేసులు ఎక్కువగా ఉన్నాయని వైద్య సేవ ట్రస్ట్ సీఈవో దినేశ్ కుమార్ తెలిపారు. ట్రస్ట్ ప్రారంభం నుంచి 3.29 లక్షల మందికి చికిత్స అందించగా రూ.4,616 కోట్ల వరకూ ప్రభుత్వం ఖర్చు పెట్టిందన్నారు.

12 మంది 'డిజిటల్' నిందితుల అరెస్టు

కడప క్రైం, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): డిజిటల్ అరెస్టు పేరిట బెదిరించి డబ్బులు దోచుకుంటున్న 12 మంది సైబర్ ముఠా సభ్యులను పులివెందుల పోలీసులు అరెస్టు చేశారు. శుక్రవారం కడపలో ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ విలేకరులకు నిందితుల వివరాలు వెల్లడించారు. 7 నెలల క్రితం నిందితులు వేంపల్లెకు చెందిన రిటైర్డ్ ఎంఈవో వీరారెడ్డికి వీడియోకాల్ చేసి ఆయన పేరుతో ఉన్న సిమ్ ద్వారా మహిళల అక్రమ రవాణా జరుగుతోందంటూ ఢిల్లీలో కేసు నమోదుతో పాటు ఫేక్ సుప్రీంకోర్టు కాపీలు వాట్సప్ ద్వారా పంపించి డిజిటల్ అరెస్టు పేరుతో బెదిరించారు. ఈ అరెస్టును తాత్కాలికంగా వాయిదా వేసేందుకు డబ్బు చెల్లించాలని చెప్పడంతో వారి మాటలకు భయపడిన వీరారెడ్డి తన అకౌంటులోని డబ్బు పంపించారు. అలా దాదాపు ఏడు నెలల నుంచి లక్షల్లో డబ్బులు వసూలు చేశారు. చివరికి వీరారెడ్డి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో వీరారెడ్డి వద్ద డబ్బులు వసూలు చేసేందుకు నిందితులు వేంపల్లెకు వచ్చినట్లు సమాచారం రావడంతో 12 మంది అంతర్రాష్ట్ర ముఠా సభ్యులను శుక్రవారం పులివెందుల డీఎస్పీ ఆధ్వర్యంలో అరెస్టు చేశారు.

సత్యజిత్ రే ఫిల్మ్ & టెలివిజన్ ఇనిస్టిట్యూట్, కోల్‌కతా
డిస్టింక్ట్ కేటగిరీ క్రింద విశ్వవిద్యాలయంగా పరిగణించబడుతుంది
(సమాచార & ప్రసారాల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం క్రింద)
E.M. బైపాస్ రోడ్, పంచసాయర్, కోల్‌కతా- 700094.
ఎంప్లాయిమెంట్ నోటీస్
ఫిల్మ్ & టెలివిజన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా, జొల్లాంగ్-రాజ్, జోట్, జిల్లా-పపుంపరే, అరుణాచల్ ప్రదేశ్‌లో డిప్యుటేషన్ ప్రాతిపదికన రిజిస్ట్రార్ మరియు డిప్యుటేషన్‌పై (సంక్షిప్త కాలపరిమితి కాంట్రాక్టు కలుపుకుని) క్యాంపస్ డైరెక్టర్ పోస్టులకు నియామకం కొరకు భారత పౌరుల నుండి దరఖాస్తులను సత్యజిత్ రే ఫిల్మ్ & టెలివిజన్ ఇనిస్టిట్యూట్, కోల్‌కతా వారు కోరుతున్నారు.

క్ర.సం.	ఉద్యోగం పేరు	ఉద్యోగాల సంఖ్య	పే స్కేల్
1)	క్యాంపస్ డైరెక్టర్	01 (ఒకటి)	పే లెవెల్ - 13 (రూ.123100/- - రూ.215900/-)
2)	రిజిస్ట్రార్	01 (ఒకటి)	పే లెవెల్ - 11 (రూ.67700/- - రూ.208700/-)

వివరాల కొరకు లాగాన్ కాగలరు: www.srfti.ac.in
CBC 22107/12/0018/2526



ఆంధ్రజ్యోతి
▲ తమసోమా జ్యోతిర్గమయ

మహిళా ఓటరు మహత్యం

'పల్టీస్ సే తీస్, నరేంద్ర ఔర్ నితీశ్' అన్న ఎన్డీయే నినాదాన్ని బిహార్ ప్రజలు నిజం చేశారు. ఎంతగా అంటే, ఎన్నికల సర్వేలకు, ఎగ్జిట్ పోల్స్‌కు అందనంత. ఈ సర్వేలన్నీ అంచనావేసిన కనిష్ఠసంఖ్యకు మరో వందసీట్లు ఎక్కువే బిహారీలు ఎన్డీయేకు ఇచ్చారు. మహాగఠ్బంధన్‌కు దాని కనిష్ఠంలో సగం కోతపెట్టారు. నితీశ్ మళ్ళీ ముఖ్యమంత్రి అవుతారా? అన్న చర్చ ఎప్పటిలాగానే సాగుతోంది. నితీశ్ పార్టీకంటే బీజేపీ ఓ గుప్పెడు సీట్లు ఎక్కువ తెచ్చుకోవడం, చెరో నూటొక్కస్థానాలకూ పోటీపడినా, బీజేపీ స్ట్రైక్‌రేట్ ఎక్కువగా ఉండటం వల్ల ఈ చర్చ సహజం. బీజేపీ పెద్దలు ఎన్నో నోర్లు సవినయంగా నితీశ్ నాయకత్వంలోనే తాము నడుస్తున్నామని చెప్పుకున్నా, రాష్ట్రాన్ని స్వయంగా ఏలాలన్న ఉత్సాహం రాష్ట్రస్థాయి నాయకులకు ఉండటం వారితో కొన్ని అనవసరపు వ్యాఖ్యలు చేయిస్తోంది. గతంలో, దీనికి సగం స్థానాలున్న నితీశ్‌ను గద్దెమీదే ఉంచిన బీజేపీ, ఈమారు కేంద్రంలో ఊతాన్ని కూడా ఇస్తున్న స్థితిలో కొత్త విన్యాసాలేమీ జరగకపోవచ్చు. నితీశ్ ఇమేజ్‌తో పోటీపడగల నేత బిహార్‌లో లేకపోవడం బీజేపీకి పెద్ద లోటు.

సమీపగతంలోనే పలుమార్లు ప్లేట్లు ఫిరాయించిన నితీశ్‌ను బిహారీలు ఇంతగా నెత్తినపెట్టుకోవడం ఆశ్చర్యం. ఒకే ఒక్క సారి ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తి ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఇరవైయేళ్ళుగా అధికారంలో కొనసాగడం విశేషం. యాదవేతర ఓబీసీ కులాలు, మహాదళితులు, పస్మండా ముస్లింలకు ఆయన ఆధిపత్య కులాలనుంచి తమను కాపాడగల నాయకుడు. బీజేపీతో చేయి కలిపిన ముస్లిం పరిరక్షకుడు. అగ్రకులాల దృష్టిలో ఆయన హిందుత్వవాది. శాంతిభద్రతల పరిరక్షకుడనీ, మహిళాపక్షపాతి అనీ పేరుంది. దీనికితోడు, సరిగ్గా ఎన్నికలు ప్రకటించిన నాడే దాదాపు కోటి నలభైలక్షలమంది మహిళలకు వారి బ్యాంక్ ఎకౌంట్లలో నేరుగా పదివేల రూపాయలు పడటంతో ఇక తిరుగులేకపోయింది. తాను మళ్ళీ రాగానే ప్రతీ మహిళకూ మొత్తం మూడులక్షలు ముట్టేట్టు చూస్తానని నితీశ్ హామీ ఇచ్చారు. నెలకు ఆరువేలరూపాయల సగటు ఆదాయం కూడా లేని రాష్ట్రంలో ఈ భారీ మనీట్రాన్స్‌ఫర్ మహిళలను ఎంత ప్రభావితం చేసిందో కళకళలాడిన ఆ పోలింగ్ బూత్‌లు ఎప్పుడో స్పష్టంచేశాయి. తాము అధికారంలోకి వచ్చిన ఇరవైరోజుల్లోనే ప్రతీ కుటుంబానికీ ఓ సర్కారీ కొలువు ఇస్తానన్న ఆర్జేడీ అధినేత తేజస్వి హామీ కూడా ఈ నమ్మకం ముందు వమ్ము అయింది.

రాహుల్‌గాంధీకి బిహార్ ఫలితాలు పెద్ద పరాభవం. ఎన్నికలసంఘం తొలిగా ప్రయోగించిన 'సర్' ప్రభావం ఏ మేరకన్న చర్చ అటుంచితే, పోటీచేసిన స్థానాల్లో పదోవంతు మాత్రమే కాంగ్రెస్ గెలుచుకుంది. రాహుల్ ఓట్‌చోరీ ఆరోపణలు, ఓట్ అధికారయాత్రలు జనాన్ని ఆకర్షించాయి కానీ, ఓటు వేయించలేకపోయాయి. అంబానీ, అదానీల ఆవాహన వారికి పట్టలేదు. నితీశ్, మోదీలమీద చేయాల్సిన యుద్ధం ఎన్నికల సంఘం మీదకు మళ్లిపోవడంతో ప్రజలకు విషయం ఎక్కలేదు, ఫలితం దక్కలేదు. బీజేపీకి సంస్థాగతంగా ఉన్న అనేక బలాలు, బాహువులు బిహార్‌లో కాంగ్రెస్‌కు లేకపోవడం పెద్ద దెబ్బ. పదిహేనేళ్ళలో ఎన్నడూ లేనంత ఘోర పరాజయం పొందిన ఆర్జేడీపని ఇక సరి అంటున్నవారికి, తనకు బీజేపీ, జేడీయూలకంటే ఎక్కువ ఓట్లు వచ్చిన విషయాన్ని తేజస్వి సగర్వంగా గుర్తుచేయవచ్చు. ఓటువాటా తనకూ తగ్గలేదని కాంగ్రెస్ సైతం చెప్పుకోవచ్చు.

కులాన్ని కాదు, కొత్త ఆలోచనలను, విధానాలను దృష్టిలో పెట్టుకొని ఓటువేయండి అంటూ, చదువు, ఉద్యోగం, వలసలు ప్రధాన ఎజెండాగా, ఆయా రంగాల్లో పేరున్న ప్రముఖులను అభ్యర్థులుగా నిలబెట్టిన ప్రశాంత్ కిశోర్ సర్వేలు ఊహించినకంటే ఘోరంగా చతికిలబడిపోయారు. ఆయన పార్టీ ప్రవేశం వల్ల, ప్రత్యక్షంగా గఠ్బంధన్‌కు నష్టం జరిగి, ఎన్డీయేకు పరోక్షంగా లబ్ధిచేకూరిందని ఓ వాదన. తనకుమారుడి పట్టాభిషేకం చూడాలన్న లాలూ కల నెరవేరలేదు. నితీశ్ అనారోగ్యం మీద అధిక ప్రచారం జరిగినా, కొంత వాస్తవమూ లేకపోలేదు. ప్రస్తుతానికి గద్దె నెక్కినా, ఒకటి రెండేళ్ళలో మిత్రపక్షానికి అప్పగించాల్సిందే. బిహార్ ఫలితాలు మోదీకి కదనోత్సాహాన్ని కలిగించాయి. సమరశంఖాన్ని పూరించి, బెంగాల్ మీద తక్షణమే దండయాత్ర ప్రకటించగల శక్తినిచ్చాయి.

ప్రతిపక్షాన్ని ఎన్నుకోని బిహార్ ఓటర్లు!

బిహార్ అసెంబ్లీ ఎన్నికలలో ప్రజల తీర్పు వెలువడింది. ఓటర్ల మనసులో మాట ఆ తీర్పులో ప్రతిబింబించింది. అధికార కూటమికి 202 సీట్లు లభించగా ప్రతిపక్ష కూటమి మహాగఠ్‌బంధన్‌కు 35 సీట్లు మాత్రమే లభించాయి. ఈ ప్రజాతీర్పును సమస్త భారత పౌరులూ అంగీకరించి తీరాలి. రాబోయే కొత్త ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి ఎవరైనప్పటికీ మన శుభాకాంక్షలు. ఆ మాటకొస్తే మన శుభాకాంక్షలు, శుభాభినందనలకు బిహార్ ప్రజలే మరింత ఎక్కువగా యోగ్యులు.

బిహార్ ఎన్నికల వార్తలు, ఎన్నికల పరిణామాల విశ్లేషణలు, కథనాలు నివేదించడంలో మీడియా తన విధ్యుక్త ధర్మ నిర్వహణను గర్వకారణంగా నిర్వర్తించలేదు. కొన్ని మీడియా సంస్థలు– దినపత్రికలు, టెలివిజన్ చానెల్స్– తొలుత కొంచెం భిన్న మార్గాన్ని అనుసరించినప్పటికీ అంతిమంగా గుంపులో గోవిందయ్యలే అయ్యాయి. క్షేత్ర స్థాయిలో వార్తలు సేకరించే విలేఖర్లు ముక్తకంఠంతో మాట్లాడారు: కులాభిమానాల ప్రాతిపదికన ప్రజలు ఓటు వేస్తారు; నితీశ్ కుమార్‌కు నష్టదాయకమయ్యేలా ప్రభుత్వ వ్యతిరేకత లేదు; తేజస్వి యాదవ్ ఎన్నికల ప్రచారానికి కొత్త శక్తినిచ్చారు కానీ, తన ఆకర్షణ శక్తిని రాష్ట్రీయ జనతాదళ్ సంప్రదాయక ఓటు బ్యాంకు పరిధి ఆవలకు విస్తరింపజేయలేకపోయారు; జన్ సురాజ్ నాయకుడు ప్రశాంత్ కిశోర్ కొత్త భావాలు తీసుకువచ్చారు. అయితే ఓటర్లు ఆయన్ను కొత్తగా రంగంలోకి వచ్చిన నాయకుడుగా, నాయకత్వ సామర్థ్యాలు పరీక్షింపబడని వ్యక్తిగా మాత్రమే పరిగణించారు. సరే, నరేంద్ర మోదీ ఓటర్లతో మమేకమవడం, ఓటర్లు ఆయన ఆకర్షణ శక్తిలో సమ్మిళితమవడం గురించి ప్రత్యేకంగా చెప్పేదేముంది? రాహుల్‌గాంధీ ఎంతకూ ఓట్ చోరీ, నిరుద్యోగిత అంశాలకే పరిమితమయ్యారు. చెప్పుకోదగిన ఇతర విపక్ష నాయకుల తీరుతెన్నులూ ప్రభావశీలంగా లేవు. ఎన్నికల ఫలితాలు మీడియా ముక్తఘోషను సమర్థించాయి. ఏకైక కొత్త విషయం దస్ హజారీ (రూ. 10,000) నగదు బదిలీ. ప్రతి కుటుంబంలోనూ ఒక మహిళకు పోలింగ్ ముందు, పోలింగ్ కాలంలోను, పోలింగ్ అనంతరం ఈ నగదు బదిలీ చేశారు.



■ పి. చిదంబరం

'పళని' పలుకు

బిహార్ ప్రజల జ్ఞాపకశక్తి చాలా సుదీర్ఘమైనదిగా కనిపిస్తోంది. పదిహేను సంవత్సరాల లాలూ ప్రసాద్ యాదవ్, ఆయన భార్య ప్రభుత్వాల పాలన (1990–2005)ను బాగా గుర్తుచేసుకున్నారు. అయితే ఆ ప్రభుత్వాన్ని ప్రజలు దించివేసినప్పుడు 16 సంవత్సరాల ప్రాయం కూడా లేని తేజస్వి యాదవ్‌నే అనేక అనర్థాలకు బాధ్యుడిని చేశారు! ఇరవై సంవత్సరాల నితీశ్ కుమార్ ప్రభుత్వ పాలనను కూడా గుర్తు చేసుకున్నారు. అయితే అనేక రంగాలలో నితీశ్ పాలనా వైఫల్యంపై వారికి ఎటువంటి నిరసన లేదు!

బిహార్ పేద రాష్ట్రమా? అంతులేకుండా నిరుద్యోగం తాండవిస్తున్న రాష్ట్రమా? ఉపాధిని వెతుక్కుంటూ కోట్లాది బిహారీలు ఇతర రాష్ట్రాలకు వలసపోతున్నారా? రాష్ట్ర జనాభాలో అత్యధికులను అష్టదారిద్ర్యాలు కుంగదీస్తున్నాయా? విద్యావసతులు నాసిరకంగా ఉన్నాయా? ఆరోగ్య భద్రత సదుపాయాలు ఆందోళన కలిగిస్తున్నాయా? 'మద్య నిషేధం' ఉన్నప్పటికీ రకరకాల మద్యం స్వేచ్ఛగా అందుబాటులో ఉండడం లేదూ? ఈ ప్రశ్నలలో ప్రతి ఒక్కదానికీ 'అవును' అనేదే సరైన, స్పష్టమైన సమాధానం. ఈ అసెంబ్లీ ఎన్నికలలో బిహారీలు ఓటు వేసిన తీరుతెన్నులకు ఎవరూ సహేతుకమైన వివరణ ఇవ్వలేకపోతున్నారు. సంజాయిషీ ఎవరు చెబుతారు? పాత్రికేయ ప్రముఖుడు ఒకరు తన కాలమ్‌లో నర్మగర్భంగా ఇలా వ్యాఖ్యానించారు: 'బిహార్ నిన్నగాక మొన్న ఆలోచించినదాన్నే ఈ రోజు కూడా ఆలోచిస్తున్నది'. అది నిజమే కావచ్చు గానీ తాజా ఓటింగ్ తీరు తెన్నులకు సమంజసమైన కారణాలు బహుశా ఎన్నికల అనంతర సర్వేలలో వెల్లడయ్యే అవకాశమున్నది.



ఎన్నికలలో విజయం సాధిస్తున్న ఒక పార్టీ లేదా కూటమి తమ సంస్థాగత సామర్థ్యం కారణంగానే గెలుపును దక్కించుకుంటుంది. ఓటర్లను పోలింగ్ బూత్‌కు తీసుకువచ్చేలా కార్యకర్తలను పురిగొల్పకపోతే ప్రయోజనమేముంది? బిహార్‌లో భారతీయ జనతాపార్టీకి, జనతాదళ్ (యునైటెడ్) పార్టీకి అటువంటి సంస్థాగత దన్ను ఉన్నదని అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు తిరుగులేని రీతిలో రుజువు చేశాయి.

సమస్త బిహారీల సహాయ సహకారాలతో మహాత్మాగాంధీ చరిత్రాత్మకంగా నిర్వహించిన చంపారన్ ఉద్యమ రోజుల స్ఫూర్తిని మళ్లీ ఆవాహన చేసుకోవాలని వర్తమాన బిహారీలకు విజ్ఞప్తి చేస్తున్నాను. అర్హతలు లేని ఉపాధ్యాయులను, గ్రంథాలయాలు, ప్రయోగశాలలు లేని పాఠశాలలు, కళాశాలలను, ఎగ్జామ్ పేపర్స్ లీక్‌ను, పరీక్షలలో మూకుమ్మడి కాపీయింగ్‌ను, పరీక్షల ఫలితాలను కొంత మందికి అనుకూలంగా తారుమారు చేయడాన్ని, విలువలేని డిగ్రీలను, ప్రభుత్వోద్యోగాల రిక్రూట్‌మెంట్ ప్రహసనాలను బిహార్ విద్యార్థులు, యువజనులు ఇంకెంత మాత్రం సహించకూడదు.

బిహార్ ప్రజలను ఒక ప్రత్యామ్నాయ దార్శనికతతో ఉత్తేజితులను చేయడంలోను, మార్పునకై ఒక ప్రగాఢ ఆకాంక్షను వారి మనసుల్లో నెలకొల్పడంలోనూ ప్రతిపక్ష రాజకీయ పార్టీలు విఫలమయ్యాయి. ప్రశాంత్ కిశోర్ కొంతమేరకు ఇలా చేశారు గానీ ఆయన బరువు బాధ్యతలు చాలా పెద్దవి. వాటిని నిర్వర్తించడంలో ఎదురైన అనేక ప్రతిబంధకాలతో ప్రశాంత్ సతమతమయ్యారు. ఓటమికి ప్రధాన ప్రతిపక్షాలదే బాధ్యత. అపార ఆర్థిక వనరులు ఉంటే సరిపోదు. ఓటర్ల వద్దకు లక్షలాది కార్యకర్తలను పంపే సంస్థాగత సామర్థ్యముండాలి. ఎన్నికలలో విజయం లభించేది పార్టీ నాయకులు, అభ్యర్థులతో కాకుండా పార్టీ సంస్థాగత పటిష్ఠత, దీక్షాదక్షులైన కార్యకర్తల వల్లే అన్న సత్యాన్ని గుర్తించాలి. ఎన్నికలలో విజయం సాధిస్తున్న ఒక పార్టీ లేదా కూటమి తమ సంస్థాగత సామర్థ్యం కారణంగానే గెలుపును దక్కించుకుంటున్నాయి. ఓటర్లను పోలింగ్ బూత్‌కు తీసుకువచ్చేలా కార్యకర్తలను పురిగొల్పకపోతే ప్రయోజనమేముంది? బిహార్‌లో భారతీయ జనతాపార్టీకి, జనతాదళ్ (యునైటెడ్) పార్టీకి అటువంటి సంస్థాగత దన్ను ఉన్నదని అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు తిరుగులేని రీతిలో రుజువు చేశాయి.

బిహార్ ఎన్నికలలో భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) సంశయాస్పద పాత్ర పోషించింది. ఎన్నికలు సమీపించిన తరుణంలో బిహార్‌లో మాత్రమే ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమాన్ని చేపట్టింది. పోలింగ్ శాతం పెరుగుదలకు పాక్షిక కారణం ఓటర్ జాబితాలలో మొత్తం ఓట్లు తగ్గిపోవడమే. ఇది 'సర్' మహత్మ్యమే సుమా! పోలింగ్ తేదీలు ప్రకటించడానికి పది రోజుల ముందు 'ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన'ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. దీనిపై ఈసీఐ దృష్టి పెట్టలేదు. పోలింగ్ తేదీలు ప్రకటించడానికి ముందు ప్రారంభమైన నగదు బదిలీ (ప్రతి కుటుంబంలోను ఒక్కో మహిళకు రూ. 10 వేల చొప్పున) ఎన్నికల ప్రచార సమయంలోనూ కొనసాగింది. ఈసీఐ ఏ దశలోను ఇందుకు అభ్యంతరం చెప్పలేదు. రూ.10వేల నగదు బదిలీ ఓటర్లకు లంచంగా ఇవ్వడమే, సందేహం లేదు. మరి తమిళనాడులో సంక్షేమ పథకాల విషయమై ఈసీఐ ఎలా భిన్నంగా వ్యవహరించిందో చూడండి: రైతులకు నగదు మద్దతు పథకం మార్చి 2003లో ప్రారంభమయింది. 2004లో లోక్‌సభ ఎన్నికల తేదీలను ప్రకటించగానే ఆ పథకం అమలును నిలిపివేశారు. ఉచిత కలర్ టీవీ పథకం 2006 నుంచి అమల్లో ఉన్నది. 2011లో అసెంబ్లీ ఎన్నికల ప్రకటన వెలువడగానే ఉచిత కలర్ టీవీల పంపిణీని నిలిపివేశారు. బిహార్‌లో కూడా భారత ఎన్నికల సంఘం పక్షపాత ప్రవర్తన స్పష్టంగా కనిపించింది. ఈసీఐ ఎంతగా నియమ విరుద్ధంగా వ్యవహరించినప్పటికీ అధికార కూటమి ఎన్డీఏ ప్రశస్త విజయాన్ని సాధించిందని ఒప్పుకుని తీరాలి.

అధికార కూటమి అనేక హామీలు ఇచ్చింది. కొత్త ప్రభుత్వం ఆ వాగ్దానాలు అన్నిటినీ నెరవేరుస్తుందా? రాబోయే అయిదేళ్లలో ప్రభుత్వం తన నిర్ణయాలు, చర్యలకు జవాబుదారీ వహించేలా ఎవరు పూచీపడతారు? ఈ విషయం గురించే నేను మరింత ఎక్కువగా ఆందోళన చెందుతున్నాను. బిహార్ ప్రజలు తమ రాష్ట్ర శాసనసభలో ఒక శక్తిమంతమైన ప్రతిపక్షం ఉండేలా ఓటు వేయలేదు. పర్యవసానంగా ప్రజలే ప్రతిపక్షంగా వ్యవహరించాల్సిన అగత్యమేర్పడింది. ఓటు వేయడంతోనే తమ బాధ్యత తీరిపోయిందని ప్రజలు భావించకూడదు. ప్రతిపక్షంగా వ్యవహరించడమనేది ఒక బృహత్తర బాధ్యత. ఓటు హక్కును వినియోగించుకోవడం కంటే సమున్నతమైన కర్తవ్యమది.

(వ్యాసకర్త కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు)


నెహ్రూతో జరగని ఓ మాటా మంతీ!

అమెరికన్ యువ రాజకీయవేత్త ఒకరు ఇటీవల జవాహర్‌లాల్ నెహ్రూ పేరును, ఆయన మాటలను స్ఫూర్తిదాయకంగా ప్రస్తావించారు. దశాబ్దాల క్రితం నెహ్రూ గురించి మరో యువ అమెరికన్ భావాలు, అభిప్రాయాలు జ్ఞాపకం చేసుకోవడం సందర్భోచితమే కాకుండా ఉపయోగకరంగానూ ఉంటుంది. ఈ యువ అమెరికన్ డాక్టర్ మార్టిన్ లూథర్ కింగ్. 1950వ దశకం తొలినాళ్లలో డాక్టోరల్ విద్యార్థిగా గాంధీ, భారత స్వాతంత్ర్యోద్యమం గురించిన పుస్తకాలను కింగ్ ఆబగా చదివారు. ఈ అధ్యయనాల సందర్భంగా గాంధీ సహచరుడు, ఆయన వారసుడు జవహర్‌లాల్ నెహ్రూ మానవీయ వ్యక్తిత్వం, మేధా ఔన్నత్యం ఆయనకు పరిచయమయ్యాయి. నెహ్రూ ఆత్మకథ, ఇతర పుస్తకాలు కూడా కింగ్ చదివారు. 1958 నవంబర్‌లో, మూడుపదుల వయసు కూడా లేని కింగ్ కొత్తగా ప్రచురితమైన తన పుస్తకం 'Stride Toward Freedom' ప్రతినొకదాన్ని భారత ప్రధానమంత్రికి పంపించారు. అమెరికా పౌర హక్కుల ఉద్యమంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించిన 'మోంట్ గోమెరీ బస్ బాయ్‌కాట్' సంఘటన పూర్వాపరాల గురించి కింగ్ పుస్తకం విపులంగా వివరించింది. నెహ్రూకు పంపిన ప్రతిపై కింగ్ ఇలా రాశారు: 'విముక్తి ఉద్యమాల పట్ల మీ శ్రద్ధాసక్తులకు, అణగారిన ప్రజల పట్ల మీ మానవతావాద దృక్పథానికి, భారతదేశ స్వాతంత్ర్యానికి మీరు చేసిన మహోన్నత పోరాటం ద్వారా నాకూ, మోంట్ గోమెరీలోని యాభై వేలమంది నీగ్రోలకు మీరు ఇచ్చిన స్ఫూర్తికి కృతజ్ఞతగా'. కింగ్ సహృదయతకు నెహ్రూ వెన్వెంటనే ప్రతిస్పందించారు. కింగ్‌కు రాసిన లేఖలో ఇలా పేర్కొన్నారు: 'అమెరికాలో జాతి వివక్షను రూపుమాపేందుకు మీరు చేస్తున్న కృషి నాకు చాలా కాలం నుంచీ ఆసక్తిదాయకంగా ఉన్నది. ముఖ్యంగా మీరు మీ ఉద్యమాన్ని నిర్వహిస్తోన్న పద్ధతి నాకు మరింత ఉత్సుకత కలిగిస్తోంది. మీ కృషిపై మరింత మెరుగైన అవగాహనకు రావడానికి మీ పుస్తకం నాకు తోడ్పడుతుందనడంలో సందేహం లేదు. మీరు త్వరలో భారత్ పర్యటనకు రానున్నారని తెలిసింది. న్యూఢిల్లీలో మిమ్ములను కలుసుకునేందుకు నేను సదా ఎదురుచూస్తుంటాను.'

కాకా కలేల్కర్, రాజకుమారి అమృత్ కౌర్ మొదలైన గాంధీజీ సహచరుల ఆహ్వానం మేరకు భారత్‌లో కింగ్ పర్యటించారు. తన సతీమణి కొరెట్టాతో పాటు 1959 ఫిబ్రవరి 10న ఆయన న్యూఢిల్లీకి వచ్చారు. విమానాశ్రయంలో దిగగానే తనను కలవవచ్చిన విలేఖర్లకు ఆయన ముందుగా సిద్ధం చేసుకున్న ఒక ప్రకటనను చదివి విన్పించారు: 'స్నేహితుల్లారా, చాలాకాలంగా మీ మహోన్నత ప్రియధాత్రిని సందర్శించేందుకు ఎదురుచూస్తున్నాను. ఇతర దేశాలకు నేను ఒక పర్యాటకుడిగా మాత్రమే వెళతాను. అయితే భారత్‌కు మాత్రం ఒక యాత్రికుడిగా వచ్చాను. ఎందుకంటే భారత్ అంటే నాకు గాంధీ భూమి. ఆయన సార్వకాలిక మహాత్ముడు. నాకు భారత్ అంటే పండిట్ నెహ్రూ కూడా. ఆయన రాజనీతిజ్ఞత, మేధా వ్యక్తిత్వం ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుతి పొందుతున్నాయి'.

ఫిబ్రవరి 13న తీన్‌మూర్తి భవన్‌లో విందుకు కింగ్‌ను నెహ్రూ ఆహ్వానించారు. బోస్టన్ విశ్వవిద్యాలయంలో కింగ్ పేపర్స్‌ను నేను అధ్యయనం చేస్తుండగా టైప్ చేసిన ఒక డాక్యుమెంట్ నా దృష్టికి వచ్చింది. నెహ్రూతో భేటీలో కింగ్ ప్రస్తావించదలుచుకున్న విషయాల వివరాలు అందులో ఉన్నాయి. ఇవీ ఆ అంశాలు: (1) దేశీయ సమస్యలకు మాత్రమే కాకుండా అంతర్జాతీయ సంబంధాలలోనూ అహింసాయుతమైన సామాజిక పరివర్తనకు దోహదం చేసే గాంధేయ సూత్రాల ప్రస్తుత ప్రాధాన్యం, ప్రాసంగికత ఏమిటి?; (2) భారత ప్రజల సంక్షేమాన్ని ఇతోధికం చేసేందుకు ప్రస్తుతం జరుగుతున్న కృషిలో గాంధేయ పద్ధతుల ప్రాముఖ్యత, సామాజిక ప్రయోజనమేమిటి? గాంధేయ పద్ధతులలో ఎటువంటి మార్పులు అవసరం? దేశ రక్షణ, పారిశ్రామికీకరణతో అవి ఘర్షిస్తున్నాయా? (3) ప్రజాస్వామ్యాన్ని ప్రజలు తిరస్కరించనవసరం లేకుండా ఒక ప్రజాస్వామ్య దేశం తన ప్రజల శ్రేయస్సును వేగవంతంగా సాధించగలదా? ప్రజా సంక్షేమ సాధనలో చైనా లేదా భారత్ మార్గాలలో ఏది ఆదర్శవంతమైనది? ఆఫ్రికా ఏ మార్గంలో ముందుకు సాగాలి?; (4) భారత ప్రజలు, అమెరికాలోని నల్లజాతి ప్రజల మధ్య స్నేహ సంబంధాలను మరింతగా దృఢతరం చేయడమెలా? వంటివి. జ్ఞాపకానికి రాసుకున్న ఆ పత్రంపై కింగ్ సంతకం లేదు. అయితే అది తప్పకుండా ఆయన రాసుకున్నదే అయివుంటుంది. విందులో అతిథులు చాలామంది ఉండడం వల్ల నెహ్రూ–కింగ్ మధ్య వ్యక్తిగత భేటీకి ఆస్కారం లేకపోయింది.

కింగ్ దంపతులు మూడు వారాల పాటు దేశ వ్యాప్తంగా పర్యటించారు. కలకత్తా, పట్నా, మద్రాసు, బొంబాయి ప్రాంతాలను సందర్శించి విద్యావేత్తలు, ప్రజాహిత క్రియాశీలురు, గాంధేయవాదులతో సంభాషణలు జరిపారు. సబర్మతి, సేవాగ్రామ్ ఆశ్రమాలను సందర్శించి, గాంధీ స్మృతికి ఘనంగా నివాళులర్పించారు. కింగ్ దంపతులు ఢిల్లీకి తిరిగివచ్చిన తరువాత 'గాంధీ పీస్ ఫౌండేషన్' ఛైర్మన్ జి.రామచంద్రన్ వారి గౌరవార్థం విందు ఇచ్చారు. ఆ విందుకు ప్రధాని నెహ్రూను కూడా ఆహ్వానించారు. అయితే ఆ రోజున తాను రాజధానిలో ఉండలేక పోతున్నందుకు విచారం వ్యక్తం చేస్తూ శ్వేత, నల్లజాతి ప్రజల మధ్య సామరస్యానికి డాక్టర్ మార్టిన్ లూథర్‌కింగ్ ప్రశస్త కృషికి గాను ఆయనను అభినందించేందుకు ఆరాటపడుతున్నానని, కింగ్ దంపతులను కలుసుకోవడం తనకు అమిత ఆనందాన్నిస్తున్నదని రామచంద్రన్‌కు రాసిన లేఖలో నెహ్రూ పేర్కొన్నారు.





■ రామచంద్ర గుహ

గతానుగతం

అమెరికాకు తిరిగివెళ్లిన తరువాత మార్టిన్ లూథర్‌కింగ్‌ను విశేష ప్రజాదరణ ఉన్న కెనడియన్ టీవీ కార్యక్రమం 'ఫ్రంట్ పేజ్ ఛాలెంజ్'లో ఇంటర్వ్యూ చేశారు. 'గాంధీకి మీరు ఏ విధంగా రుణపడి ఉన్నారని' ప్రశ్నించగా 'భారతీయ మహానాయకుడు తనకు నిస్సందేహంగా ఒక గొప్ప స్ఫూర్తి అని, అయితే జీసస్ నుంచి కూడా ఉత్తేజం పొందానని' కింగ్ చెప్పారు. 'మానవ హుందా కోసం జరిగే ఏ పోరాటంలోనైనా ప్రేమ, అహింస నియమబద్ధమైన ఆదర్శాలుగా ఉండాలనే నిర్ణయానికి వచ్చేందుకు గాంధీ, జీసస్‌ల బోధనలు తనకు ఆలంబన అయ్యాయని కింగ్ వివరించారు. ఆ సంభాషణ తరువాత నెహ్రూ వైపు మళ్లింది. 'నెహ్రూ సైతం అహింసా వాదియేనా' అని కెనడియన్ ప్రశ్నకారుడు ఆశ్చర్యం వ్యక్తం చేయగా కింగ్ ఇలా సమాధానమిచ్చారు: 'స్వాతంత్ర్య పోరాటంలో హింసాత్మక పద్ధతులు అనైతికమూ, ఆచరణ సాధ్యం కానివి అని నెహ్రూ విశ్వసించారు. అయితే అన్ని పరిస్థితులలోను అహింసకు కట్టుబడి ఉండాలన్న గురువు గాంధీతో నెహ్రూ విభేదించారు. దేశ అంతర్గత వ్యవహారాలలో అహింస అనుసరణీయమని, అంతర్జాతీయ ఘర్షణల విషయానికి వస్తే ఏ దేశమైనా విధిగా సైన్యాన్ని నిర్వహించుకోవలసి ఉంటుందని నెహ్రూ గట్టిగా భావిస్తారు.'

భారతీయ రాజనీతిజ్ఞుడి పట్ల మార్టిన్ లూథర్ కింగ్‌కు అపార గౌరవం ఉన్నదని, యువ అమెరికన్ పౌర హక్కుల యోధుడిని నెహ్రూ అమితంగా అభిమానించారని నేను చేసిన ఉటంకింపులు స్పష్టం చేస్తున్నాయి. ఇక ఇప్పుడు ఆ ఇరువురి మధ్య జరగని సంభాషణ విషయానికి మళ్లీ వద్దాం. నెహ్రూతో భేటీలో కింగ్ ప్రస్తావించదలుచుకున్న అంశాలు ఆయన నైతిక, రాజకీయ మేధస్సును వెల్లడిస్తాయి. ఆయన తన జ్ఞాపకానికి రాసుకున్న నాలుగు ప్రధాన ప్రశ్నలను పరిశీలించండి. మొదటిది, దేశీయ వ్యవహారాలు, అంతర్జాతీయ సంబంధాలలో అహింస ప్రాధాన్యమేమిటి? రెండోది, భారతదేశ సామాజిక, ఆర్థిక అభివృద్ధిలో గాంధేయ పద్ధతులు, ఆదర్శాలు ఉపయుక్తమైనవేనా? మూడోది, ప్రజలను కుంగదీస్తున్న పేదరికాన్ని నిర్మూలించడంలో వలసపాలన నుంచి కొత్తగా స్వాతంత్ర్యం పొందిన ఆసియా, ఆఫ్రికా దేశాలకు ప్రజాస్వామ్య పాలన లేక నిరంకుశ పాలనా విధానంలో ఏది సరైనది? నాల్గవది, సమస్త భారతీయులు, అమెరికాలోని నల్లజాతి ప్రజలు తమ మధ్య స్నేహ సంబంధాలను ఎలా పటిష్ఠం చేసుకోగలరు?

> అహింస ప్రాధాన్యం, గాంధేయ ఆదర్శాల ఉపయుక్తత, ప్రజాస్వామ్య, నిరంకుశపాలనా విధానాలలో ఏది ఆసియా, ఆఫ్రికా దేశాలకు సరైనది? భారతీయులు, అమెరికాలోని నల్ల జాతి ప్రజల మధ్య స్నేహ సంబంధాలను దృఢతరం చేయడమెలా? అన్న అంశాలపై జవహర్‌లాల్ నెహ్రూతో మార్టిన్ లూథర్‌కింగ్ చర్చించదలుచుకున్నారు. అనివార్య కారణాల వల్ల ఆ ఇరువురి మధ్య వ్యక్తిగత సమావేశం జరగనేలేదు. ఆ భేటీ జరిగి ఉంటే అది కలకాలం గుర్తుండిపోయే సమాలోచనగా చరిత్రలో స్ఫూర్తిదాయకంగా నిలిచిపోయేది.

1954 ఫిబ్రవరిలో జవహర్‌లాల్ నెహ్రూతో కింగ్ చర్చించదలుచుకున్న ప్రశ్నలు సమకాలీన ఔచిత్యాన్నే కాకుండా కాలాతీత ప్రాధాన్యాన్ని కూడా కలిగి ఉన్నాయనడంలో సందేహం లేదు. 2025లో సైతం సామాజిక, రాజకీయ వివాదాల పరిష్కారంలో అహింసాత్మక పద్ధతుల పాత్ర, ప్రజాస్వామిక, నిరంకుశ పాలనా విధానాల ఆవశ్యకతపై వైవిధ్య వాదనలు, గాంధేయ ఆర్థిక (ఇప్పుడు ప్రత్యేకించి పర్యావరణ) భావాల ప్రాసంగికత, భారత్–అమెరికా సంబంధాల వర్తమానమూ, భవిష్యత్తు మొదలైనవి విశేష స్థాయిలో చర్చనీయాంశాలుగా ఉన్నాయి.

ఈ ప్రశ్నలపై నెహ్రూ, కింగ్ మధ్య సుదీర్ఘ సంభాషణ జరిగి ఉంటే అది కలకాలం గుర్తుండిపోయే, అసాధారణ సమాలోచనగా చరిత్రలో స్ఫూర్తిదాయకంగా ఉండిపోయేది. ఇరువురూ చరిత్ర, రాజకీయ సిద్ధాంతంలో నిరంతర ఆసక్తి, భావోద్వేగ ఉత్సుకత ఉన్నవారే. ఇరువురూ మహా చదువరులే కాకుండా తమ భావాలు, అభిప్రాయాలు సూటిగా, స్పష్టంగా, స్ఫుటంగా వ్యక్తీకరించగల ప్రజ్ఞాపాటవాలు ఉన్నవారే. ఆ మహోన్నత రాజనీతిజ్ఞుడు, మహా మానవతాయోధుడి మధ్య భేటీ జరిగి ఉంటే!! చైనాలో ఏకపార్టీ పాలన కంటే భారతదేశ బహుళ పార్టీ ప్రజాస్వామ్యానికి అనుకూలంగా నెహ్రూ ఎలా వాదించేవారు? నెహ్రూ అనుసరిస్తున్న ఆర్థిక విధానాలను కింగ్ ప్రశ్నించేవారా? పెట్టుబడి అస్తుబిస్తుగాను, శ్రమ శక్తి అపారంగాను ఉన్న భారతీయ సమాజంలో గాంధేయ సూత్రాలకు విరుద్ధంగా భారీ పారిశ్రామికీకరణకు ప్రాధాన్యమివ్వడం అవివేకమని కింగ్ బహుశా సూచించేవారేమో? భారత్–అమెరికా సంబంధాల గతాన్ని వారు ఎలా చూసేవారు? వాటి భవిష్యత్తు ఎలా ఉండాలని వారు కోరుకునేవారు? రాజకీయాలతో పాటు వ్యక్తిగత విషయాలమీద కూడా సంభాషణ జరిగి ఉంటే ప్రణయం, పెళ్లి, కుటుంబ బాంధవ్యాలపై ఇరువురూ తమ భావాలు, అభిప్రాయాలు పరస్పరం పంచుకునేవారేమో? ఈ ప్రశ్నలకు సంభావ్య సమాధానాలు ఆశ్చర్యకరంగానూ ఆలోచింపచేసేవిగానూ ఉండేవి కావూ?

(వ్యాసకర్త చరిత్రకారుడు)

బిర్సాముండా స్ఫూర్తితో ఉద్యమించాలి


భారతదేశ చరిత్రలో ఆధిపత్యం, అణచివేతకు వ్యతిరేకంగా భూమి, భుక్తి, విముక్తి కోసం ఆయుధం పట్టి ఉద్యమాలకు ఊపిరి లూదారు ఆదివాసీలు. అనేక పోరాటాలకు పురుడుపోశారు. మేడారం కేంద్రంగా సమ్మక్క సారక్క పోరాటం, బిహార్ కొండలలో పహాడీయుల తిరుగుబాటు, 'జల్, జంగిల్, జమీన్' కోసం జోడేఘాట్ కేంద్రంగా కొమురం భీమ్ పోరాటం, 1836–1860 వరకు రాంజీ నాయకత్వంలో తెల్లదొరలు, నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ఆదివాసీలు ఉద్యమించారు. స్వాతంత్ర్య సంగ్రామంలో సమరశంఖం పూరించారు. తమ అస్తిత్వం కోసం ఆదివాసీలు చేసిన పోరాటాలు ఘనమైనవి. అలాంటి గొప్ప పోరాటాలను చేసిన ఆదివాసీల ఆరాధ్య నాయకుడు బిర్సాముండా. భారతదేశ స్వాతంత్ర్య సంగ్రామంలో బిర్సా చరిత్ర ఒక ప్రధాన ఘట్టం.

జార్ఖండ్ రాష్ట్రంలోని రాంచీ సమీపంలో గల ఉలిహాట్ ప్రాంతంలో 1875 నవంబర్ 15న బిర్సాముండా జన్మించాడు. తండ్రి సుగుణా ముండా, తల్లి కర్మిహాట్. 'ముండా' అనేది ఆ రాష్ట్రంలోని అతి ప్రాచీనమైన ఆదివాసీ తెగ కాగా, పుట్టిన రోజును బట్టి బిర్సా అనే పేరును ఆయనకు పెట్టారు. బిర్సా చిన్నతనం నుంచే ధైర్య సాహసాలు కలిగినవాడు. ఆయన బాల్యమంతా కడు పేదరికంలోనే గడిచింది. ఆదివాసీలపై జరుగుతున్న అణచివేతలు, అవమానాలను చూసి సహించలేకపోయాడు. ప్రారంభంలో ఆదివాసీ ప్రాంతాలు 'గోండ్వానా రాజ్యాలు'గా స్వేచ్ఛగా విలసిల్లినా, ఆంగ్లేయుల రాకతో ఆదివాసీ రాజ్యాలు విచ్ఛిన్నమయ్యాయని గ్రహించాడు. అగ్రవర్ణాల దోపిడీపై గళమెత్తాడు. వడ్డీ వ్యాపారుల దోపిడీని ప్రశ్నించాడు. 'ముండా' ఆదివాసీలకు ప్రాథమిక హక్కులు కావాలని 'జల్, జంగిల్, జమీన్' కోసం విల్లంబులతో అడవి మార్గం పట్టాడు.

19వ శతాబ్దపు చివరి రోజుల్లో బిహార్, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో బ్రిటిషు వారికి వ్యతిరేకంగా జరిగిన 'మిలినేరియన్' ఉద్యమానికి బిర్సాముండా నాయకత్వం వహించాడు. పోరాటాన్ని ఉధృతంగా ముందుకు నడిపించాడు. ఆ ఉద్యమ సమయంలోనే బ్రిటిషు సేనలు దొంగచాటుగా బిర్సాను బంధించాయి. ఆయన్ను రాంచీలో జైలులో ఉంచి బ్రిటిషువారు చిత్రహింసలకు గురిచేశారు. 1900 జూన్ 9న ఆ జైలులోనే బిర్సాముండాను కాల్చి చంపారు. చనిపోయే నాటికి ఆయన వయసు కేవలం 25 సంవత్సరాలు!

ఆదివాసీలపై అణచివేతకు, తెల్లదొరల అకృత్యాలకు, వలసవాదానికి, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడిన యోధుడు బిర్సాముండా.

> నూనూగు మీసాల ప్రాయంలోనే ఆత్మగౌరవ, అస్తిత్వ ఉద్యమాలకు ఉగ్గుపాలు పోసిన ఆదివాసీ పోరాట యోధుడు బిర్సాముండా. ఆయన పోరాటస్ఫూర్తితో ఇప్పటి ఆదివాసీ యువతరం తమ హక్కుల కోసం నేటి పాలకవర్గాలపై సమరశంఖం పూరించాలి. ఆ పోరాటానికి సమాజంలోని మేధావులు, విప్లవ సంఘాలు ఆదివాసీలకు అండగా నిలవాలి.



నేటి ఆదివాసీ యువతరానికి ఆయన ఒక మార్గదర్శి, దిక్సూచి. బిర్సాముండా జ్ఞాపకార్థం, గౌరవార్థం మనదేశ పార్లమెంట్ సెంట్రల్ హాల్లో ఆయన చిత్రపటం ఉంచారు. భారతదేశంలో ఈ విధంగా గౌరవం, సత్కారాన్ని పొందిన ఏకైక ఆదివాసీ నాయకుడు బిర్సాముండా. తమ రాష్ట్రంలోని ఒక విమానాశ్రయానికి బిర్సాముండా పేరు పెట్టుకుని జార్ఖండ్ రాష్ట్ర ప్రభుత్వం ఆయన్ను గౌరవించింది. ఆ రాష్ట్రంలోని చాలా ప్రదేశాల పేర్లు, వ్యక్తుల పేర్లు కూడా బిర్సా పేరుతో ముడిపడి ఉంటాయి. ఇది ఆయనకు లభించిన గౌరవం. కానీ నేడు జార్ఖండ్ రాష్ట్రంలో 'ముండా ఆదివాసీ తెగ' అంతరించిపోయే స్థితిలో ఉంది. అస్తిత్వపు అంచున కొట్టుమిట్టాడుతోంది. నేటి పాలకవర్గం సామ్రాజ్యవాద అభివృద్ధి నమూనాతో ఆదివాసీ సమాజాన్ని అంతం చేస్తున్నది. పలు రాష్ట్రాల్లోనూ ఇప్పటికే పరిశ్రమల పేరిట, ప్రాజెక్టుల పేరిట కొన్ని లక్షల ఆదివాసీ కుటుంబాలవారు నిర్వాసితులయ్యారు.

ఆదివాసీ ప్రాంతాల్లో ఖనిజ సంపద, సహజ వనరులపై విదేశీ సామ్రాజ్యవాద బహుళజాతి కంపెనీలు కన్నేశాయి. ఎనిమిది దశాబ్దాల స్వాతంత్ర్య భారతంలో కొన్ని ఆదివాసీ తెగలు ఇప్పటికే కానరాక, మరికొన్ని కనుమరుగు అయ్యే పరిస్థితి నెలకొంది. కేంద్ర గిరిజన సంక్షేమశాఖ లెక్కల ప్రకారమే చూస్తే.. దేశంలోని దాదాపు 570 గిరిజన తెగలలో అత్యంత వెనుకబడి, ఏ కోశానా అభివృద్ధికి నోచుకోని తెగలు 75 వరకూ ఉన్నాయి! వాటిలో 19 తెగల ఆదివాసీ జనాభా వెయ్యి కంటే తక్కువే. ఇది ఒక్క రాష్ట్రం పరిస్థితే కాదు, దేశంలో ఆదివాసీలు విస్తరించి ఉన్న 19 రాష్ట్రాల్లోని తెగలన్నిటి పరిస్థితి కూడా. మరో వైపు, అడవుల్లోని బాక్సైట్ నిక్షేపాల మీద బహుళజాతి పరిశ్రమలనే డేగలు వాలితే... ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ నష్టపోతున్నది ఆదివాసీలే. ఈ దేశంలోని ఆదివాసీ బతుకులను బుగ్గిపాలు చేస్తున్నది సర్కారేనన్న సత్యం ప్రస్తుత సమాజానికి తెలియనిది కాదు.

ఈ నేపథ్యంలో దళారీ పాలకవర్గాలకు వ్యతిరేకంగా 'ముండా' ఆదివాసీ పోరాట యోధుడు 'బిర్సాముండా' ఉద్యమస్ఫూర్తిని పుణికిపుచ్చుకుని సామ్రాజ్యవాద పాలకవర్గాలకు వ్యతిరేకంగా మేధావులు, ఆదివాసీ విద్యావంతులు, ఆదివాసీ సంఘాలు, ప్రజాసంఘాలు, విప్లవ సంస్థలు ఆదివాసీలకు అండగా నిలవాలి. వారిని చైతన్యవంతం చేస్తూ ఆదివాసుల ప్రజాస్వామిక హక్కుల కోసం పోరాడాల్సిన తరుణమిది. అప్పుడే బిర్సాముండా ఆత్మకు శాంతి చేకూరుతుంది. ఆయన కలలుగన్న స్వరాజ్యం నెరవేరుతుంది.

■ పూకె రామకృష్ణ దొర
ఆదివాసీ జర్నలిస్ట్ అసోసియేషన్

(నేడు బిర్సాముండా 150వ జయంతి)

सत्यमेव जयते
जनजातीय कार्य मंत्रालय
Ministry of Tribal Affairs
Government of India

150th
Birth Anniversary Year of Bhagwan Birsa Munda
JANJATIYA GAURAV VARSH

ధర్తీ ఆబా అజరామర స్ఫూర్తికి వందనం

శౌర్యం దిశా నిర్దేశకత్వం కలిగిన భగవాన్ బిర్సా ముండా 150వ జయంతిని పురస్కరించుకుని వారికి జాతి కృతజ్ఞతాపూర్వక నివాళి ఘటిస్తోంది



జన్‌జాతీయ గౌరవ్ దివస్

సందర్భాన

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

ద్వారా

రూ.7700 కోట్ల విలువైన వివిధ గిరిజనాభివృద్ధి కార్యక్రమాల కొరకు శంకుస్థాపన మరియు జాతికి అంకితం

15 నవంబర్ 2025, | మ.2.00 గం.లకు. దేడియాపాడ, నర్మద, గుజరాత్

అభివృద్ధి ప్రాజెక్టుల ప్రారంభం

- **1 లక్ష** పక్కా గృహాల ప్రవేశ ఉత్సవం- గిరిజన కుటుంబాలకు గౌరవప్రదాయకమైన గృహనిర్మాణానికి హామీనిస్తూ.
- **10,000** క్రియాత్మక కుటుంబ పంపు నీటి కనెక్షన్- గిరిజన కుటుంబాలకు పరిశుభ్రమైన త్రాగునీటిని అందించుట.
- **228** మల్టీపర్పస్ సెంటర్స్ (MPCs)- జీవనోపాధి తరమును, శిక్షణ మరియు అభివృద్ధిని అందించుట.
- **42** ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ (EMRS)- గిరిజన విద్యార్థుల కొరకు నాణ్యమైన విద్యను అందించుట.
- అస్సాం మెడికల్ కాలేజ్, దిబ్రుగా వద్ద **01** కాంపిటెన్స్ సెంటర్- గిరిజన ప్రాంతాలకు నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ.

నూతన కార్యక్రమాలకు శంకుస్థాపన కార్యక్రమం

- 6 కిమీల వంతెనలతో కలుపుకుని **748 కిమీ**ల రోడ్ కనెక్టివిటీ- మారుమూల గిరిజన ప్రాంతాలకు అనుసంధానత పటిష్టపరుచుట.
- **190** ఆశ్రమ పాఠశాల హాస్టళ్లు- మారుమూల గిరిజన ప్రాంతాలలో సమీకృత విద్య మరియు పోషణ.
- **50** ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ (EMRS)- విద్య ద్వారా గిరిజన విద్యార్థులకు సాధికారత కల్పన.
- **14** ట్రైబల్ మల్టీ మార్కెటింగ్ సెంటర్స్ (TMMCs)- విస్తృతంగా మార్కెట్లకు గిరిజన ఉత్పత్తులను చేర్చుట.

ప్రధానమంత్రి నాయకత్వం క్రింద 11 సంవత్సరాల గిరిజనాభివృద్ధి

గిరిజన సంక్షేమం కోసం నిబద్ధత:
11.5+ కోట్ల గిరిజన ప్రజలకు లబ్ధి చేకూరుస్తూ గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ యొక్క **13,000 + కోట్ల** బడ్జెట్.

అటవీ హక్కు చట్టం:
232 లక్షల ఎకరాలు కవర్ చేస్తూ, **9.52+ లక్షల** వ్యక్తులు, **97,000+** కమ్యూనిటీ అటవీ హక్కుల టైటిళ్లు పంపిణీ చేయబడినవి.

జీవనోపాధి & పరిశ్రమలు:
MSP క్రింద **87** మైనర్ అటవీ ఉత్పత్తులు, **4030 +** వన్ ధన్ వికాస్ కేంద్రాల ద్వారా **12 లక్షలకు** పైగా గిరిజన పారిశ్రామిక వేత్తలకు లబ్ధి.

విద్య:
497 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో **1.5 లక్షలకు** పైగా గిరిజన విద్యార్థుల నమోదు.

5 స్కాలర్‌షిప్ పథకాల ద్వారా **30 లక్షలకు** పైగా గిరిజన విద్యార్థులకు లబ్ధి.

క్షేత్ర స్థాయిలో మూలాల్లోకి చేరుతున్న పాలన:
58,000+ విలేజ్ యాక్షన్ ప్లాన్, మరియు **56,000+** ఆది సేవా కేంద్రాల ద్వారా గిరిజన గ్రామాల సంక్షేమం అభివృద్ధి, **20 లక్షలకు** పైగా ఆది కర్మయోగిల పటిష్టపరుచుట.

లక్ష్యం కలిగిన ఫ్లాగ్‌షిప్ మిషన్లు:
పీఎం-జన్‌మన్ పథకం క్రింద 2.24 లక్షలకు పైగా పక్కా ఇళ్లతో **47 లక్షలకుపైగా పీవీటీజీల** జనాభాకు లబ్ధి.
7600లకు పైగా గ్రామాలకు పైప్ వేయబడిన నీటి సరఫరా కల్పన.
1.32 + లక్షల గిరిజన కుటుంబాలకు విద్యుత్ ఏర్పాట్లు.
820 కిమీలకు పైగా రోడ్ అనుసంధానత.

ధర్తీ ఆబా జన్‌జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ క్రింద
6.22 లక్షలకు పైగా పక్కా ఇళ్లతో
63,000లకు పైగా గిరిజన గ్రామాలకు లబ్ధి
26,800లకు పైగా గ్రామాలకు పైప్డ్ నీటి సరఫరా ఏర్పాటు.
17,000లకు పైగా కుటుంబాలకు విద్యుత్ సౌకర్యాల ఏర్పాటు.
3300లకు పైగా గ్రామాలకు మొబైల్ కనెక్టివిటీ.

నేషనల్ సికిల్ సెల్ అనీమియా ఎలిమినేషన్ మిషన్ క్రింద **6.5 + కోట్ల** గిరిజన ప్రజలకు లబ్ధి.

CBC 43101/13/0028/2526

DD న్యూస్‌లో ప్రత్యక్ష ప్రసారం | #JanjatiyaGauravVarsh #Birsa150

బిజినెస్

విజయవాడ ● శనివారం 15 నవంబరు 2025

manepally Jewellers Pvt. Ltd. trusted legacy since 1870
MANEPALLY DIGITAL GOLD APP
Ph: 99120 10888

బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)	24 క్యారెట్లు	22 క్యారెట్లు	కేజీ వెండి
హైదరాబాద్	1,27,850 ▲	1,17,200 ▲	1,83,100 ▲
విజయవాడ	1,29,000 ▼	1,21,000 ▼	1,64,400 ▼
విశాఖపట్నం	1,28,610 ▼	1,17,150 ▲	1,83,100 ▲
రాజమండ్రి	1,27,850 ▼	1,17,200 ▼	1,65,000 ▼
ప్రొద్దుటూరు	1,27,000 ▲	1,16,840 ▲	1,64,500 ▼
ముంబై	1,24,794 ▼	1,14,311 ▼	1,59,367 ▼

అందరికీ పెన్షన్ మా లక్ష్యం

వృద్ధాప్యాని కల్లా సంపన్నులు కావాలి

పీఎఫ్ఆర్‌డీఏ చైర్‌పర్సన్ రామన్



హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): సంఘటిత, అసంఘటిత రంగాల్లో పనిచేసే అందరికీ పెన్షన్ సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకురావటమే తమ లక్ష్యమని పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ (పీఎఫ్ఆర్‌డీఏ) చైర్‌పర్సన్ ఎస్ రామన్ తెలిపారు. ఇందుకోసం 'వృద్ధాప్యం సమీపించే లోపే ధనవంతులు కండి' అనే నినాదంతో పనిచేస్తున్నట్టు ప్రకటించారు. నేషనల్ పెన్షన్ సిస్టమ్ (ఎన్‌పీఎస్) ఎంపవరింగ్ కార్పొరేట్స్, ఎనేబిలింగ్ భారత్ అనే అంశంపై జరిగిన ఒక సదస్సులో ఆయన ఈ విషయం ప్రకటించారు. దేశంలో 55 కోట్ల మంది ఉద్యోగుల్లో సంఘటిత రంగంలో పనిచేస్తున్న 10 కోట్ల మంది ఉద్యోగులకు మాత్రమే ప్రస్తుతం పెన్షన్ సదుపాయం ఉందన్నారు. 20-40 సంవత్సరాల మధ్య వయసు ఉన్న సంఘటిత రంగంలోని ఉద్యోగుల్లోనూ చాలా మందికి పెన్షన్ పథకాలపై సరైన అవగాహన లేదన్నారు. ప్రతి ఒక్కరూ బ్యాంకు ఖాతా తెరిచేటప్పుడే తమ రిటైర్మెంట్ జీవితానికి ఆర్థిక చేయూత ఇచ్చే పెన్షన్ ఫండ్ ఖాతా కూడా ప్రారంభించాలని రామన్ కోరారు.

నెలకు రూ.3,000 పెట్టుబడితో పెన్షన్ ఫండ్ ఖాతా ప్రారంభించి ఏటా 2-3 శాతం పెంచుకుంటూ పోతే ఏటా సగటున 9.2 శాతం రాబడులు పొందవచ్చన్నారు. ఇప్పుడు అందుబాటులో ఉన్న టెక్నాలజీ సాయంతో మొబైల్ ఫోన్ ద్వారా రెండు మూడు నిమిషాల్లోనే పెన్షన్ ఫండ్ ఖాతా ఓపెన్ చేయవచ్చన్నారు. పెన్షన్ ఫండ్ ఖాతా చెల్లింపులూ అంతే ఈజీగా చేయవచ్చని పీఎఫ్ఆర్‌డీఏ చైర్‌పర్సన్ రామన్ తెలిపారు.

ఎగుమతి ఆదాయాలు 15 నెలల్లో తెచ్చుకోవచ్చు

అమెరికా సుంకాల నేపథ్యంలో ఆర్‌బీఐ ఊరట



ముంబై: ఎగుమతిదారులకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) భారీ ఊరట కల్పించింది. ఎగుమతుల ద్వారా వచ్చిన ఆదాయాలను వారు 15 నెలల్లోగా దేశానికి తెచ్చుకోవచ్చంటూ నిబంధన సడలించింది. ఇప్పటి వరకు ఈ గడువు 9 నెలలే ఉండేది. భారతీయ ఎగుమతులపై అమెరికా ఆగస్టు నుంచి సుంకాలు 50 శాతానికి పెంచిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో ఎగుమతిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిగణనలోకి తీసుకుని ఆర్‌బీఐ ఈ సడలింపు ఇచ్చింది. విదేశీ మారక ద్రవ్య నిర్వహణ (వస్తుసేవల ఎగుమతులు) నిబంధనలకు సవరణలు చేయడంతో ఆర్‌బీఐ కూడా తన నిబంధనల్లో తగు మార్పులు చేసింది. విదేశీ మారక ద్రవ్య నిర్వహణ (వస్తు సేవల ఎగుమతులు) (రెండో సవరణ) నిబంధనలు, 2025 పేరిట ఆర్‌బీఐ రీజినల్ డైరెక్టర్ రోహిత్.పి.దాస్ నవంబరు 13వ తేదీతో గెజిట్ నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ నోటిఫికేషన్ గెజిట్‌లో అధికారికంగా ప్రచురించిన తేదీ నుంచి ఈ కొత్త నిబంధన అమలులోకి వస్తుందని ఆర్‌బీఐ తెలిపింది. గతంలో కొవిడ్ సమయంలో కూడా 2020 సంవత్సరంలో ఎగుమతిదారులకు ఇలాంటి సడలింపు ఇచ్చారు. ఎగుమతిదారులకు ప్రయోజనం చేకూర్చే లక్ష్యంతో బుధవారం నాటి సమావేశంలో కేంద్ర క్యాబినెట్ రూ.45,000 కోట్ల విలువ గల రెండు పథకాలకు ఆమోదముద్ర వేసిన విషయం విదితమే.

కేంద్ర బ్యాంక్ ప్రకటనలు సమతూకంగా ఉండాలి

కేంద్ర బ్యాంక్ చేసే ప్రకటనలు పారదర్శకత, గోప్యత రెండింటి మధ్య సమతూకంగా ఉండాలని ఆర్‌బీఐ డిప్యూటీ గవర్నర్ శిరీష్ చంద్ర ముర్ము సూచించారు. సీసెన్ సెంటర్, ఆర్‌బీఐ ఉమ్మడిగా నిర్వహించిన కేంద్ర బ్యాంక్ అకౌంటింగ్ విధానాల అంతర్జాతీయ సదస్సులో ప్రధానోపన్యాసం చేస్తూ కేంద్ర బ్యాంకుల ప్రధాన బాధ్యత ద్రవ్య విధానం, ఆర్థిక స్థిరత్వం నెలకొల్పడమే అయినప్పటికీ అవి జారీ చేసే ఆదేశాలు విభిన్న అధికార పరిధుల్లో ఉంటాయని ఆయన తెలిపారు. అయితే కేంద్ర బ్యాంకులకు ప్రపంచవ్యాప్తంగా వర్తించే అకౌంటింగ్ ప్రమాణం ఒక్కటీ లేదని, అందువల్ల కేంద్ర బ్యాంకులు అనుసరించే ప్రమాణాల్లో నిర్దిష్ట స్వభావం, లోతు, ప్రాధాన్యత ఉండాలని ముర్ము సూచించారు.

రూ.1,000లోపు ఉత్పత్తులకు జీరో కమీషన్

ప్రకటించిన ఫ్లిప్‌కార్ట్

న్యూఢిల్లీ: దేశీయ ఈ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్. రూ.1,000 లోపు ఉత్పత్తులకు జీరో కమీషన్ మోడల్‌ను ప్రవేశపెట్టింది. ఫ్లిప్‌కార్ట్‌కు చెందిన హైపర్ వాల్యూ ప్లాట్‌ఫామ్ షాప్సీకామ్‌లోనైతే ధరతో సంబంధం లేకుండా అన్ని ఉత్పత్తులకు జీరో కమీషన్ మోడల్ వర్తిస్తుంది. ఈ మోడల్‌లో భాగంగా తమ ప్లాట్‌ఫామ్‌లో రూ.1,000 లోపు ఉత్పత్తులను లిస్ట్ చేసే అర్హులైన విక్రేతల నుంచి ఎలాంటి కమీషన్ వసూలు చేయబోమని ఫ్లిప్‌కార్ట్ స్పష్టం చేసింది. సూక్ష్మ, చిన్న, మధ్య స్థాయి పరిశ్రమల (ఎంఎస్ఎంఈ)ను ప్రోత్సహించడమే దీని ముఖ్యోద్దేశమని తెలిపింది. తద్వారా కస్టమర్లకు అందుబాటు ధరల్లో ఉత్పత్తులు లభిస్తాయని, విక్రేతలకు వ్యాపార వ్యయం తగ్గుతుందని శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఫ్లిప్‌కార్ట్ పేర్కొంది.

నష్టాల్లోకి జీవీకే పవర్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): దివాలా ప్రక్రియలో ఉన్న జీవీకే పవర్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (జీవీకేపీఐఎల్) సెప్టెంబరుతో ముగిసిన రెండో త్రైమాసికంలో కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన రూ.121 కోట్ల నికర నష్టాలను ప్రకటించింది. గత ఏడాది ఇదే త్రైమాసికంలో కంపెనీ రూ.811.19 కోట్ల లాభాన్ని నమోదు చేసింది. సమీక్షా త్రైమాసికంలో మొత్తం ఆదాయం రూ.412.80 కోట్ల నుంచి ఏకంగా రూ.1.32 కోట్లకు పడిపోయింది. దివాలా ప్రక్రియలో భాగంగా బ్యాంకులు/రుణదాతల ద్వారా సంస్థకు చెందిన వివిధ రుణ ఖాతాలను నిరర్థక ఆస్తులుగా ప్రకటించటంతో పాటు రుణాల రీపేమెంట్స్, వడ్డీల్లో జాప్యం వంటి వాటి కారణంగా నష్టాలను ప్రకటించాల్సి వచ్చిందని కంపెనీ పేర్కొంది.

తగ్గిన నాట్కో లాభం

క్యూ2లో 518 కోట్లుగా నమోదు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): నాట్కో ఫార్మా. సెప్టెంబరుతో ముగిసిన త్రైమాసికం (క్యూ2)లో కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన రూ.517.90 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. గత ఏడాది ఇదే కాలం (రూ.676.50 కోట్లు)తో పోల్చితే లాభం 23.44 శాతం తగ్గింది. ఆర్ అండ్ డీ వ్యయాలు పెరిగిపోవటంతో పాటు వన్ టైమ్ ఎంప్లాయీ బోనస్ పనితీరుపై ప్రభావం చూపించిందని కంపెనీ తెలిపింది. త్రైమాసిక సమీక్షా కాలంలో కంపెనీ మొత్తం ఆదాయం రూ.1,434.90 కోట్ల నుంచి రూ.1,463 కోట్లకు పెరిగింది. ఈ కాలంలో మొత్తం వ్యయాలు రూ.616.70 కోట్ల నుంచి రూ.849.30 కోట్లకు పెరిగినట్లు నాట్కో వెల్లడించింది. సెప్టెంబరు త్రైమాసికంలో ఫార్ములేషన్స్ ఎగుమతుల ఆదాయం రూ.1,147 కోట్లు, దేశీయ ఫార్ములేషన్స్ ఆదాయం రూ.105.40 కోట్లుగా ఉండగా ఏపీఐ విభాగం రెవెన్యూ రూ.53.9 కోట్లుగా ఉంది. కాగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి గాను రూ.2 ముఖ విలువ కలిగిన ప్రతి షేరుకు రూ.1.50 రెండో మధ్యంతర డివిడెండ్‌ను కంపెనీ ప్రకటించింది.

రూ.532 కోట్లతో శ్రీసిటీ ప్లాంట్ విస్తరణ

బాల్ కార్పొరేషన్

న్యూఢిల్లీ: అమెరికాకు చెందిన సస్టేనబుల్ అల్యూమినియం ప్యాకేజింగ్ రంగంలో కార్యకలాపాలు సాగించే బాల్ కార్పొరేషన్.. ఆంధ్రప్రదేశ్, శ్రీసిటీలోని తమ ప్లాంట్ ఉత్పత్తి సామర్థ్యాల విస్తరణపై దృష్టి పెట్టింది. 6 కోట్ల డాలర్ల (రూ.532.5 కోట్లు) వ్యయంతో ఆ ప్లాంట్‌ను విస్తరించనున్నట్టు ప్రకటించింది. ఆసియాలో అమిత వేగంగా వృద్ధి చెందుతున్న వినియోగ మార్కెట్లో పెరుగుతున్న అవసరాలు తీర్చేందుకు, ప్రాంతీయ సరఫరా వ్యవస్థను పటిష్ఠం చేసేందుకు ఈ పెట్టుబడి ఉపయోగపడుతుందని కంపెనీ తెలిపింది. 2024లో బాల్ కార్పొరేషన్ 5.5 కోట్ల (రూ.488 కోట్లు) వ్యయంతో మహారాష్ట్రలోని తలోజాలో క్యాన్ల తయారీ ప్లాంట్ ఏర్పాటు చేసింది. భారత్‌లో అల్యూమినియం ప్యాకేజింగ్‌ను ఎంచుకుంటున్న ప్రజలు, బ్రాండ్ల సంఖ్య నానాటికీ పెరుగుతున్న నేపథ్యంలో మరిన్ని పెట్టుబడి అవకాశాల కోసం కూడా అన్వేషిస్తున్నట్టు కంపెనీ ప్రెసిడెంట్ (ఈఎంఈఏ, ఆసియా) మాండీ గ్రూ తెలిపారు. తలోజా, శ్రీసిటీ ప్లాంట్ల ద్వారా ఈ కంపెనీ దేశీయ, ప్రపంచ మార్కెట్ల కోసం 185 ఎంఎల్, 250 ఎంఎల్, 330 ఎంఎల్, 500 ఎంఎల్ క్యాన్లు తయారుచేస్తోంది.

చివర్లో కొనుగోళ్లతో లాభాల్లోకి..

84 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్

ముంబై: వారాంతం ట్రేడింగ్‌లో స్టాక్ మార్కెట్ సూచీలు రోజంతా నష్టాల్లో కొనసాగినప్పటికీ, ఆఖరి అరగంటలో కొనుగోళ్లు భారీగా పుంజుకోవడంతో స్వల్ప లాభాలతో ముగిశాయి. బిహార్ ఎన్నికల్లో ఎన్‌డీఏ భారీ విజయం సాధించడం ఇందుకు ఒకింత దోహదపడింది. గురువారం ముగింపు స్థాయితో పోలిస్తే, శుక్రవారం 449.35 పాయింట్ల నష్టంతో ప్రారంభమైన సెన్సెక్స్.. ఎఫ్ఎంసీజీ, బ్యాంకింగ్, టెలికాం స్టాక్స్‌లో కొనుగోళ్లతో 84.11 పాయింట్ల లాభంతో 84,562.78 వద్ద స్థిరపడింది.

నిఫ్టీ కూడా 138.35 పాయింట్ల నష్టంతో ట్రేడింగ్ ఆరంభించినప్పటికీ, చివరికి 30.90 పాయింట్ల వృద్ధితో 25,910.05 వద్ద క్లోజైంది. సూచీలు లాభపడటం వరుసగా ఇది నాలుగో రోజు. సెన్సెక్స్‌లోని 30 నమోదిత కంపెనీల్లో 19 లాభపడ్డాయి.

- ఢిల్లీ మార్కెట్లో 99.9 శాతం స్వచ్ఛత బంగారం 10 గ్రాముల రేటు రూ.1,500 తగ్గి రూ.1,29,400కు జారుకుంది. కిలో వెండి రూ.4,200 తగ్గి రూ.1,64,800కు జారుకుంది. ఇంటర్నేషనల్ మార్కెట్లో ఔన్స్ (31.10 గ్రాములు) గోల్డ్ రేటు దాదాపు ఒక శాతం తగ్గి 4,137 డాలర్లకు దిగిరాగా.. సిల్వర్ 52.03 డాలర్లకు పరిమితమైంది.

21న కోటక్ బ్యాంక్ షేర్ల విభజనపై నిర్ణయం: దేశంలో మూడో అతిపెద్ద ప్రైవేట్ బ్యాంకింగ్ సంస్థ కోటక్ మహీంద్రా బ్యాంక్ షేర్లను విభజించనుంది. ఈ ప్రతిపాదనపై 21న జరగనున్న సమావేశంలో తమ బోర్డు నిర్ణయం తీసుకోనుందని బ్యాంక్ వెల్లడించింది. 15 ఏళ్ల క్రితం (2010లో) ఈ బ్యాంక్ ఒక షేరును రెండుగా విభజించింది.

శరత్ ఇండస్ట్రీస్ లాభంలో 54% వృద్ధి

న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు కేంద్రంగా రొయ్యల సాగు, ఎగుమతి, దాణా వ్యాపారాలను నిర్వహిస్తున్న శరత్ ఇండస్ట్రీస్ సెప్టెంబరుతో ముగిసిన త్రైమాసికంలో రూ.149.73 కోట్ల ఆదాయంపై రూ.5.74 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. గత ఏడాది ఇదే కాలం (రూ.3.73 కోట్లు)తో పోల్చితే లాభం 54 శాతం వృద్ధి చెందింది. కొత్త ప్రాంతాలకు విస్తరించటం, కొత్త మార్కెట్లలో ఉత్పత్తులను విడుదల చేయటం ఎంతగానో కలిసివచ్చిందని కంపెనీ పేర్కొంది. అమెరికా సుంకాల ప్రభావం గణనీయంగా ఉండటంతో రష్యా, చైనా వంటి మార్కెట్లకు కొత్త ఉత్పత్తులను విడుదల చేయటం కలిసి వచ్చిందని కంపెనీ ఈడీ శరత్ రెడ్డి తెలిపారు. అమెరికా సుంకాల ప్రభావం ఉన్నప్పటికీ ఆ దేశానికి ఎగుమతులు కొనసాగుతూనే ఉన్నాయని ఆయన చెప్పారు.

27 నెలల కనిష్ఠానికి టోకు ద్రవ్యోల్బణం

ఫారం గేటు అమ్మకం ధరలు (వెక్ 100 గుడ్లు) — 15వ తేదీ



హైదరాబాద్	605	విజయవాడ	625
వరంగల్	607	గోదావరి	615
చిత్తూరు	653	విశాఖపట్నం	600
		డజను గుడ్లు రూ.	84

ఫామ్‌గేట్ ధర — వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్



హైదరాబాద్	112	విజయవాడ	111
వరంగల్	112	గుంటూరు	115
కరీంనగర్	112	ఒంగోలు	115
మహబూబ్‌నగర్	112	చిత్తూరు	117
కర్నూలు	112	నెల్లూరు	122
విశాఖపట్నం	110	అనంతపురం	122
గోదావరి	111		

న్యూఢిల్లీ: పప్పులు, కూరగాయలు వంటి నిత్యావసర వస్తువుల ధరలు తగ్గడంతో అక్టోబరు నెలలో టోకు ద్రవ్యోల్బణం 27 నెలల కనిష్ఠ స్థాయి మైనస్ (-) 1.21 శాతానికి దిగి వచ్చింది. సెప్టెంబరు నెలలో ఇది 0.13% ఉండగా గత ఏడాది అక్టోబరులో 2.75% ఉంది. ఉల్లి, బంగాళాదుంప, కూరగాయలు, పప్పుల ధరలు తగ్గడంతో ఆహార వస్తువుల విభాగంలో ధరల తగ్గుదల రేటు 8.31% ఉంది. కూరగాయల ధరలు 34.97% మేరకు తగ్గాయి. తయారీ వస్తువుల విభాగంలో సైతం ధరల తగ్గుదల 1.54% ఉంది.

స్పోర్ట్స్

ధీరజ్ పసిడి పట్టాడు..

అంకిత, రికర్వ్ పురుషుల జట్టుకు స్వర్ణాలు

ఆసియా ఆర్చరీ చాంపియన్‌షిప్



ధీరజ్

ఢాకా: ఆసియా ఆర్చరీ చాంపియన్‌షిప్‌లో చివరిరోజు భారత రికర్వ్ ఆర్చర్లు అదరహో అనిపించారు. శుక్రవారం ముగిసిన ఈ పోటీల్లో మూడు స్వర్ణాలు సహా ఓ రజతం, కాంస్యం సాధించారు. ఇక, స్వర్ణం నెగ్గిన వాళ్లలో ధీరజ్ బొమ్మదేవర కూడా ఉండడం విశేషం. పురుషుల వ్యక్తిగత రికర్వ్ ఈవెంట్ ఫైనల్లో విజయవాడ ఆర్చర్ ధీరజ్ 6-2తో భారత్‌కే చెందిన రాహుల్‌ను ఓడించి పసిడి పట్టేశాడు. దీంతో ఈ విభాగంలో స్వర్ణం, రజతం భారత్ ఖాతాలోకే చేరాయి. ఇక, మహిళల వ్యక్తిగత రికర్వ్ తుదిపోరులో భారత ఆర్చర్ అంకితా భకత్ 7-3తో సుహేన్ (కొరియా)ను చిత్తుచేసి స్వర్ణం దక్కించుకుంది. ఇదే విభాగం కాంస్యం పోరులో భారత అమ్మాయి సంగీత షూటాఫ్‌లో 6-5తో సహచర ఆర్చర్, దీపికా కుమారిపై నెగ్గి పతకం అందుకుంది. ఇక, పురుషుల రికర్వ్ టీమ్ ఈవెంట్ ఫైనల్లో యశ్‌దీప్, అతాను దాస్, రాహుల్‌లతో కూడిన భారత త్రయం 5-4తో కొరియాను ఓడించి 18 ఏళ్ల తర్వాత తొలిసారి పసిడి పతకం సొంతం చేసుకుంది. రికర్వ్ టీమ్‌లో భారత పురుషుల జట్టు చివరిసారిగా 2007లో విజేతగా నిలిచింది. ఇక, ఈసారి భారత్ 6 స్వర్ణాలు, 3 రజతాలు, ఓ కాంస్యంతో కలిపి మొత్తం 10 పతకాలతో అగ్రస్థానం అందుకొంది.

ఇషా కంచు మోత

వ్యక్తిగత విభాగంలో తొలి పతకం

షూటింగ్ ప్రపంచ చాంపియన్‌షిప్



కైరో (ఈజిప్టు): తెలుగు షూటర్ ఇషా సింగ్ ప్రపంచ చాంపియన్‌షిప్‌లో తొలి వ్యక్తిగత పతకం సాధించింది. మహిళల 25 మీటర్ల పిస్టల్ వ్యక్తిగత విభాగంలో ఇషా కాంస్యం సాధించింది. ఫైనల్లో ఇషా 30 పాయింట్లు స్కోరు చేసి మూడో స్థానంలో నిలిచింది. చైనా షూటర్ యావో కియాన్ గ్జున్ (38) రజతం దక్కించుకోగా, కొరియాకు చెందిన ఒలింపిక్ చాంపియన్ యాంగ్ జిన్ (40) స్వర్ణం కొల్లగొట్టింది. కాగా, హైదరాబాద్ షూటర్ ఇషాకు ఈ ప్రపంచ చాంపియన్‌షిప్‌లో ఇది మూడో పతకం కావడం విశేషం. ఇప్పటికే ఆమె 10 మీటర్ల ఎయిర్ పిస్టల్‌లో మిక్స్‌డ్ టీమ్‌తో పాటు మహిళల టీమ్ ఈవెంట్‌లో రజతాలు నెగ్గింది. ఇషాకిది ఓవరాల్‌గా ఐదో ప్రపంచ చాంపియన్‌షిప్ పతకం. 2023లో బాకు వేదికగా జరిగిన టోర్నీలో మహిళల టీమ్, మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్లలో ఇషా స్వర్ణాలు అందుకుంది. కాగా, ఈ టోర్నీలో భారత్ మూడు స్వర్ణాలు, ఐదు రజతాలు, నాలుగు కాంస్యాలతో మూడో స్థానంలో ఉంది. 10 స్వర్ణాలతో చైనా టాప్‌లో, 6 స్వర్ణాలతో కొరియా రెండో స్థానంలో కొనసాగుతున్నాయి.

వైభవ్ విధ్వంసం

- 32 బంతుల్లో శతకం
- భారత్ 'ఎ' భారీ విజయం

యూఏఈతో టీ20



1 — 35 అంతకన్నా తక్కువ బంతుల్లోనే రెండు టీ20 సెంచరీలు బాదిన ఏకైక బ్యాటర్‌గా వైభవ్. ఈ ఏడాది ఐపీఎల్‌లో తను రాజస్థాన్ తరఫున 35 బంతుల్లో శతకం సాధించాడు.

దోహా: ఆసియాకప్ రైజింగ్ స్టార్స్‌లో భాగంగా యూఏఈతో జరిగిన రెండో టీ20లో టీనేజ్ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీ ఏకంగా 32 బంతుల్లోనే సెంచరీ బాదేశాడు. మొత్తంగా 42 బంతులు ఎదుర్కొన్న 14 ఏళ్ల వైభవ్ 11 ఫోర్లు, 15 సిక్సర్లతో 144 పరుగులు సాధించాడు. అతడి ధాటికి భారత్ 'ఎ' 148 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. శుక్రవారం జరిగిన ఈ మ్యాచ్‌లో ముందుగా భారత్ 'ఎ' 20 ఓవర్లలో 297/4 స్కోరు సాధించింది. 16 బంతుల్లోనే హాఫ్ సెంచరీ చేసిన వైభవ్ మరో 16 బంతుల్లో శతకం సాధించాడు. భారీ ఛేదనలో యూఏఈ 20 ఓవర్లలో 149/7 స్కోరుకే పరిమితమైంది.

అర్జున్, హరి గేమ్‌లు డ్రా

పనాజి (గోవా): ఫిడే ప్రపంచ కప్‌లో ఐదో రౌండ్‌ను అర్జున్, హరికృష్ణ డ్రాలతో మొదలుపెట్టారు. శుక్రవారం జరిగిన ఐదో రౌండ్ తొలి గేమ్‌లో అరోనియన్ (అమెరికా)తో అర్జున్.. మెక్సికోకు చెందిన జోస్ మార్టినెజ్‌తో హరికృష్ణ పాయింట్ పంచుకున్నారు.

సెమీస్‌లో లక్ష్య సేన్

కుమమోటో: భారత స్టార్ షట్లర్ లక్ష్య సేన్ జపాన్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీలో సెమీఫైనల్‌కు చేరుకున్నాడు. లక్ష్య క్వార్టర్స్‌లో మాజీ వరల్డ్ చాంపియన్ లో కీన్ యూ (సింగపూర్)పై 21-13, 21-17తో గెలుపొందాడు.

బుమ్రా ధాటికి విలవిల

ఐదు వికెట్లతో అదుర్స్

దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్ 159 ఆలౌట్

భారత్ మొదటి ఇన్నింగ్స్ 37/1


కుల్దీప్ (2/36)
బుమ్రా (5/27)

కోల్‌కతా: ప్రఖ్యాత ఈడెన్ గార్డెన్స్‌లో భారత బౌలర్లు చెలరేగారు. ముఖ్యంగా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా (5/27) ధాటికి వరల్డ్ టెస్టు చాంపియన్ సౌతాఫ్రికా విలవిల్లాడింది. శుక్రవారం ఆరంభమైన ఈ తొలి టెస్టులో ఇతర బౌలర్లు కూడా ప్రభావం చూపడంతో సఫారీలు తమ తొలి ఇన్నింగ్స్‌లో 55 ఓవర్లే ఆడి కేవలం 159 పరుగులకు కుప్పకూలారు. ఓపెనర్ మార్‌క్రమ్ (31), ముల్డర్ (24), జోర్జి (24), రికెల్టన్ (23) పర్వాలేదనిపించారు. పేసర్ సిరాజ్, స్పిన్నర్ కుల్దీప్‌లకు రెండేసి వికెట్లు దక్కాయి. ఆ తర్వాత బరిలోకి దిగిన భారత్ ఆట ముగిసే సమయానికి తొలి ఇన్నింగ్స్‌లో 20 ఓవర్లలో వికెట్ నష్టానికి 37 రన్స్ చేసింది. పిచ్ బౌలర్లకు సహకరించడంతో భారత్‌కు కూడా పరుగులు రావడం కష్టంగా మారింది. జైస్వాల్ (12) ఏడో ఓవర్‌లో వెనుదిరిగాడు. మరో ఓపెనర్ రాహుల్ (59 బంతుల్లో 13 బ్యాటింగ్), వన్‌డౌన్ బ్యాటర్ సుందర్ (38 బంతుల్లో 6 బ్యాటింగ్) జాగ్రత్తగా ఆడగా, వెలుతురులేమితో మ్యాచ్‌ను 15 ఓవర్లు ముందుగానే ముగించారు. సాయి సుదర్శన్‌ను పక్కనబెట్టి ఆల్‌రౌండర్ అక్షర్‌ను తీసుకోవడంతో భారత జట్టు నలుగురు స్పిన్నర్లతో బరిలోకి దిగినట్టయ్యింది.

ఆరంభం బాగున్నా..: టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన సౌతాఫ్రికా ఇన్నింగ్స్ ధాటిగానే ఆరంభమైంది. ముందుగా ఓపెనర్ రికెల్టన్ వన్డే తరహాలో ఆడేస్తూ బౌలర్లపై ఒత్తిడి పెంచాడు. మార్‌క్రమ్ మాత్రం ఖాతా తెరిచేందుకు 23 బంతులు తీసుకున్నాడు. కానీ ఆ తర్వాత బౌండరీలతో జోరు చూపాడు. అక్షర్‌ను లక్ష్యం చేసుకుని ఎదురుదాడికి దిగాడు. వీరి ధాటికి తొలి పది ఓవర్లలోనే స్కోరు 57కి చేరింది. ఈ క్రమంలో 2008 తర్వాత భారత్‌లో తొలి వికెట్‌కు 50+ భాగస్వామ్యం అందించగలిగారు. అటు పేసర్ బుమ్రా మాత్రం కొత్త బంతితో బౌన్స్‌ను రాబట్టి రన్స్‌ను కట్టడి చేయగలిగాడు. వికెట్లను లక్ష్యం చేసుకుని బంతులు విసిరిన బుమ్రా ప్రయత్నం 11వ ఓవర్‌లో ఫలించింది. ఓ చక్కటి లెంగ్త్ బాల్‌తో రికెల్టన్‌ను బౌల్డ్ చేశాడు. తన తర్వాతి ఓవర్‌లోనే ఎక్స్‌ట్రా బౌన్స్‌తో మార్‌క్రమ్‌ను కూడా దెబ్బతీశాడు. కుడివైపుకు డైవ్ చేస్తూ కీపర్ పంత్ సూపర్ క్యాచ్ తీసుకున్నాడు. అటు స్పిన్నర్ కుల్దీప్ తన రెండో ఓవర్‌లోనే కెప్టెన్ బవుమా (3)ను అవుట్ చేశాడు. అనంతరం ముల్డర్, డి జోర్జి ఓపిగ్గా ఆడి 105/3 స్కోరు దగ్గర తొలి సెషన్‌ను ముగించారు.

బౌలర్ల హవా: రెండో సెషన్‌లో భారత బౌలర్లు మరింత జెంబేలెత్తించారు. చక్కగా కుదురుకున్న ముల్డర్‌ను కుల్దీప్, జోర్జిని బుమ్రా స్వల్ప వ్యవధిలోనే పెవిలియన్‌కు చేర్చారు. దీంతో 120/5 స్కోరుతో జట్టు కష్టాల్లో పడింది. ఈ దశలో స్టబ్స్ కాస్త పోరాటం చూపినా.. మరో ఎండ్‌లో అతడికి సహకారం కరువైంది. బంతి పాతదిగా మారాక సిరాజ్ 45వ ఓవర్‌లో వెరీన్ (16), యాన్సెన్ (0)ల వికెట్లు తీయగా.. టీ బ్రేక్‌కు ముందు ఓవర్‌లో బాష్ (3)ను అక్షర్ అవుట్ చేశాడు. దీంతో ఈ సెషన్‌లో ఏకంగా ఐదు వికెట్లు కోల్పోయిన దక్షిణాఫ్రికా 49 పరుగులు మాత్రమే జోడించింది. ఇక ఆఖరి సెషన్ మూడో ఓవర్‌లోనే బుమ్రా మిగిలిన రెండు వికెట్లను పడగొట్టి కెరీర్‌లో 16వ సారి ఐదు వికెట్ల మైలురాయిని అందుకున్నాడు.

సాయి సుదర్శన్‌కు చోటేది:కుంబ్లే

బ్యాటర్ సాయి సుదర్శన్‌కు జట్టులో చోటు కల్పించకపోవడాన్ని మాజీ కెప్టెన్ అనిల్ కుంబ్లే తప్పుపట్టాడు. ఏకంగా ఆరుగురు ఎడమచేతి వాటం ఆటగాళ్లను ఆడించడాన్ని కూడా ప్రశ్నించాడు. టీమిండియా చరిత్రలో గతంలో ఎప్పుడూ ఇలా ఆరుగురు లెఫ్టాండర్లను ఆడించలేదు.

స్కోరుబోర్డు

దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్: మార్‌క్రమ్ (సి) పంత్ (బి) బుమ్రా 31, రికెల్టన్ (బి) బుమ్రా 23, ముల్డర్ (ఎల్బీ) కుల్దీప్ 24, బవుమా (సి) జురెల్ (బి) కుల్దీప్ 3, జోర్జి (ఎల్బీ) బుమ్రా 24, స్టబ్స్ (నాటౌట్) 15, వెరీన్ (ఎల్బీ) సిరాజ్ 16, యాన్సెన్ (బి) సిరాజ్ 0, బాష్ (ఎల్బీ) అక్షర్ 3, హార్మర్ (బి) బుమ్రా 5, కేశవ్ (ఎల్బీ) బుమ్రా 0; **ఎక్స్‌ట్రాలు: 15, మొత్తం: 55 ఓవర్లలో 159 ఆలౌట్. వికెట్ల పతనం:** 1-57, 2-62, 3-71, 4-114, 5-120, 6-146, 7-147, 8-154, 9-159, 10-159; **బౌలింగ్:** బుమ్రా 14-5-27-5, సిరాజ్ 12-0-47-2, అక్షర్ 6-2-21-1, కుల్దీప్ 14-1-36-2, జడేజా 8-2-13-0, సుందర్ 1-0-3-0.

భారత్ తొలి ఇన్నింగ్స్: జైస్వాల్ (బి) యాన్సెన్ 12, రాహుల్ (బ్యాటింగ్) 13, సుందర్ (బ్యాటింగ్) 6; **ఎక్స్‌ట్రాలు: 6; మొత్తం: 20 ఓవర్లలో 37/1. వికెట్ పతనం:** 1-18; **బౌలింగ్:** యాన్సెన్ 6-2-11-1, ముల్డర్ 5-1-15-0, కేశవ్ 5-1-8-0, బాష్ 3-2-1-0, హార్మర్ 1-1-0-0.

అమన్, నేహాపై సస్పెన్షన్ ఎత్తివేత

న్యూఢిల్లీ: ఈ ఏడాది రెండు అంతర్జాతీయ చాంపియన్‌షిప్స్‌లలో అధిక బరువుతో అనర్హత వేటుకు గురైన ఒలింపిక్ పతక విజేత అమన్ సెహ్రావత్, జూనియర్ మహిళా రెజ్లర్ నేహా సాంగ్వాన్‌లపై విధించిన సస్పెన్షన్‌ను భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ) ఎత్తివేసింది. తొలి తప్పిదం కావడంతో పాటు రెజ్లర్లు ఇచ్చిన వివరణతో సంతృప్తి చెందిన డబ్ల్యూఎఫ్ఐ.. వాళ్లిద్దరిపై సస్పెన్షన్ ఎత్తివేసింది.

ఐర్లాండ్‌పై బంగ్లా ఇన్నింగ్స్ విజయం

సిల్హెట్: రెండు టెస్టుల సిరీస్‌లో భాగంగా జరిగిన తొలి మ్యాచ్‌లో ఐర్లాండ్‌పై బంగ్లాదేశ్ ఇన్నింగ్స్ 47 పరుగులతో గెలిచింది. ఓవర్‌నైట్ స్కోరు 86/5తో శుక్రవారం రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన ఐర్లాండ్ 254 పరుగులకు ఆలౌటై భారీ ఓటమిని మూటగట్టుకుంది. తొలి ఇన్నింగ్స్‌లో ఐర్లాండ్ 286, బంగ్లా 587/8 (డిక్లేర్) రన్స్ చేశాయి.

అతను మరుగుజ్జు కదా..

బవుమాపై బుమ్రా కామెంట్

కోల్‌కతా టెస్టులో శుక్రవారం తొలి రోజు ఆటలో దక్షిణాఫ్రికా కెప్టెన్ బవుమాను భారత పేసర్ బుమ్రా మరుగుజ్జుతో పోల్చడం చర్చనీయాంశమైంది. బుమ్రా తన ఏడో ఓవర్‌లో వేసిన బంతి బవుమా ప్యాడ్లను తాకింది. దీంతో భారత్ ఎల్బీకి అప్పీల్ చేయగా అంపైర్ తిరస్కరించాడు. అయితే బంతి ఎత్తులో వెళ్లిందా? అనే విషయమై కీపర్ పంత్‌తో చర్చించగా.. అతను కూడా రివ్యూకు నిరాకరించాడు. దీంతో బౌలింగ్ చేసేందుకు వెనక్కి వెళుతూ 'క్రీజులో ఉన్నది మరుగుజ్జు కదా..' అని బుమ్రా అనడం మైక్ స్టంప్‌లో వినిపించింది. మరోవైపు ఈ ఘటనపై సఫారీ జట్టు బ్యాటింగ్ కోచ్ ప్రిన్స్ స్పందిస్తూ.. 'ఈ వ్యవహారంపై జట్టులో ఎలాంటి చర్చా జరగలేదు. ఇలా జరగడమైతే ఇదే తొలిసారి' అని అన్నాడు.





ఇంటిగ్రేటెడ్ భవనానికి వేసిన వెళ్లే ఫ్లై ఓవర్

ఇంటిగ్రేటెడ్ ఇంద్రభవనం

అహో.. ఇంద్ర భవనాన్ని తలదన్నేలా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సిద్ధమవుతోంది విజయవాడ ఎయిర్‌పోర్టు నూతన ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ భవనం. స్టీల్, గ్లాస్ స్ట్రక్చర్‌తో అందంగా ముస్తాబవుతున్న ఈ భవనం పనులు ఇప్పటికే 80 శాతం పూర్తికాగా, మార్చి నాటికి ఆ 20 శాతం కూడా పూర్తిచేసి అందుబాటులోకి తెస్తారు.

స్టీల్, గ్లాస్ స్ట్రక్చర్‌తో సిద్ధమవుతున్న విజయవాడ ఎయిర్‌పోర్టు

నూతన ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ బిల్డింగ్ పనులు 80 శాతం పూర్తి

- మార్చికి అందుబాటులోకి రానున్న అందాల భవనం
- ఏటీసీ టవర్, కాంప్లెక్స్, అప్రాన్లతో అత్యాధునికంగా..
- గ్రాండ్ ఎంట్రన్స్, మినీ ఫ్లైఓవర్ పనులు పూర్తి
- టెర్మినల్ స్ట్రక్చర్, స్టీల్ ఫిట్టింగ్ పనులు కూడా..
- శరవేగంగా గ్లాస్ ఫిట్టింగ్, ఇంటీరియర్ వర్క్



ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ బిల్డింగ్

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : విజయవాడ విమానాశ్రయ నూతన ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ బిల్డింగ్ గ్లాస్, స్టీల్ స్ట్రక్చర్‌తో అందంగా ముస్తాబవుతోంది. ప్రస్తుతం పనులు తుదిదశలో ఉన్నాయి. 80 శాతం పనులు పూర్తికాగా, మార్చి నాటికి మిగిలిన 20 శాతం పనులు కూడా పూర్తి చేస్తారు. ఇంటీరియర్ పనులు ఎక్కువగా ఉండటం వల్ల ఈ నాలుగు నెలల సమయం పడుతుంది.

రూ.40 కోట్లతో అనుబంధ పనులు

ఇంటిగ్రేటెడ్ టెర్మినల్‌కు అనుబంధంగా రూ.40 కోట్లతో నిర్మించిన ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ) టవర్, ఏటీసీ కాంప్లెక్స్‌లు అందుబాటులోకి వచ్చాయి. అంతకంటే మిగతా 8లో..



జ్యోతి సురేఖ

మన బంగారాలు

- ఏషియన్ ఆర్చరీ చాంపియన్‌షిప్‌లో బెజవాడ క్రీడాకారుల సత్తా
- రెండు రోజులు జ్యోతి సురేఖ, ధీరజ్ వరుస విజయాలు.. స్వర్ణ పతకాలు

విజయవాడ స్పోర్ట్స్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : ఏషియన్ ఆర్చరీ చాంపియన్‌షిప్-2025లో నగర క్రీడాకారులు సత్తా చాటారు. గురువారం నాటి మహిళల వ్యక్తిగత విభాగంలో జ్యోతి సురేఖ, శుక్రవారం నాటి పురుషుల వ్యక్తిగత రికర్వ్ ఈవెంట్ ఫైనల్‌లో ధీరజ్ బొమ్మదేవర ఘనవిజయం సాధించి స్వర్ణ పతకాలు పొందారు. వీరిద్దరినీ శాప్ చైర్మన్ రవి నాయుడు శుక్రవారం అభినందించారు. ఈ విజయాలు రాష్ట్రంలోని యువ క్రీడాకారులకు ప్రేరణ అని, మరిన్ని విజయాలతో దేశానికి కీర్తి తీసుకురావాలన్నారు.

బుసబుసలుపై గుసగుసలు



వివాదాస్పదంగా జలవనరుల శాఖలోని కాంట్రాక్టర్ వ్యవహారం

- ఉన్నతాధికారుల అండతోనే చెలరేగిపోయాడంటున్న ఉద్యోగులు
- కాంట్రాక్టర్ కోసం ప్రత్యేకంగా పొరుగు సెక్షన్ నుంచి ఇంజనీర్లు
- సీఎంవోకు, జలవనరుల శాఖ మంత్రి వద్దకు చేరిన వ్యవహారం

(ఆంధ్రజ్యోతి-విజయవాడ) : జలవనరుల శాఖలోని కృష్ణాడెల్టా సిస్టం (కేడీఎస్)లో ఓ కాంట్రాక్టర్ బుసలుకొట్టడం వెనుక ఉన్నతాధికారుల అండ ఉన్నట్టు తెలుస్తోంది. కొద్దిరోజుల క్రితం ఆ కాంట్రాక్టర్ కేడీఎస్ కార్యాలయంలో చీఫ్ ఇంజనీర్ చాంబర్‌లో ఏఈ, జేఈలను నోటికొచ్చినట్టుగా దూషించిన విషయం తెలిసిందే. దీనిపై ఇంజనీర్ల అసోసియేషన్ ఆగ్రహంగా ఉంది. జరిగిన ఘటనను అసోసియేషన్ ప్రతినిధులు సీఎంపేషీకి, జలవనరుల మిగతా 8లో..

అంతా 'ప్రత్యేకం'

కృష్ణాజిల్లాలో జలవనరుల శాఖ టెండర్లు పిలిచే పనులను ప్యాకేజీలుగా విభజిస్తారు. వాటికి ఆ విధంగానే టెండర్లు పిలుస్తారు. ఏ సెక్షన్ పరిధిలో పనులు చేపడితే.. వాటిని ఎగ్జిక్యూట్ చేసే అధికారం ఆ కార్యాలయం డీఈ, ఏఈలకు ఉంటుంది. జలవనరుల శాఖ పనులు చేసే కాంట్రాక్టర్లందరిది ఒక ఎత్తయితే, ఈ వివాదాస్పద కాంట్రాక్టర్ మాత్రం అందుకు భిన్నం. ఈ కాంట్రాక్టర్ కోసం ఉన్నతాధికారులు ప్రత్యేకంగా డీఈ, ఏఈలను పొరుగు సెక్షన్ నుంచి తీసుకొచ్చేవారు. లజ్జబండ, పెదలంక మేజర్ డ్రెయిన్లలో పూడికతీత పనులకు సంబంధించిన ఎగ్జిక్యూషన్‌ను ఆ సెక్షన్ ఇంజనీర్లు చేయకపోవడం గమనార్హం. ఆ ఇంజనీర్లను ఈ బాధ్యతలను తప్పించి కాంట్రాక్టర్‌కు అనుకూలంగా ఉండే ఇంజనీర్లకు ఇన్‌చార్జి బాధ్యతలను అప్పగించారు. జలవనరుల శాఖలో ఉన్నతాధికారులు ఈ కాంట్రాక్టర్ సేవలో ఏవిధంగా తరించారో చెప్పడానికి ఇదే ప్రత్యక్ష నిదర్శనమని ఆ శాఖ వర్గాలు చెబుతున్నాయి.

దళితులపై పోలీసుల దౌర్జన్యం

- ద్విచక్ర వాహనాన్ని ట్రాక్టర్ ఢీకొట్టడంతో యువకుడు మృతి
- ట్రాక్టర్ డ్రైవర్‌ను అరెస్టు చేయాలంటూ మృతుడి బంధువుల ఆందోళన
- బలవంతంగా ఈడ్చేసిన సీఐ చంద్రశేఖర్, సర్కిల్ పరిధిలోని ఎస్‌ఐలు
- మృతుడి తండ్రిపైనా ప్రతాపం.. మైలవరంలో ఉద్రిక్త పరిస్థితి

అనిగండ్లపాడుకు కదిలొచ్చిన అధికారులు

- ఆంధ్రజ్యోతి కథనానికి కలెక్టర్ లక్ష్మీశ స్పందన
- తడిసిన ధాన్యం కొనుగోలుకు ఆర్డీవో హామీ.. రైతుల హర్షం

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

8

రైతుకు ఆర్థిక దన్ను సహకార సంస్థలే

- సహకార భారతి రాష్ట్ర అధ్యక్షుడు రఘునాథ్

నేడే చలో సింగపూర్



ఐదేళ్ల తర్వాత విజయవాడ-సింగపూర్ విమానానికి శ్రీకారం

- నేటి ఉదయం 7.45కు రాక, 10.30కు తిరుగు ప్రయాణం
- ప్రతివారం మంగళ, గురు, శనివారాల్లో అందుబాటులోకి..

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : సింగపూర్ విమానం కల నెరవేరనుంది. విజయవాడ నుంచి సింగపూర్‌కు రెండో అంతర్జాతీయ విమాన సర్వీసు శనివారం నుంచి ప్రారంభంకానుంది. ఉదయం 7.25 గంటలకు సింగపూర్ నుంచి ఇండిగో విమానం 145 మంది ప్రయాణికులతో ఇక్కడికి రానుంది. తిరిగి 10.30 గంటలకు 120 మంది ప్రయాణికులతో సింగపూర్ వెళ్లనుంది. మొత్తం 180 సీటింగ్ మిగతా 8లో..

ఫిట్‌నెస్ టెస్ట్.. ఫీజులు కట్

- ప్రభుత్వానికి చెందాల్సిన మొత్తం ఎవరి జేబుల్లోకి..?
- వాహన యజమానులపై భారం.. ఆందోళన

ఉమ్మడి కృష్ణాలోని ఏటీఎస్ కేంద్రాల్లో గందరగోళం

- వాహనాల ఫిట్‌నెస్ తిరస్కరణకు గురైనా ఫీజులు కట్
- లోపాలు సరిచేసుకుని వెళ్లిన రెండోసారీ వసూలు

ఫిట్‌నెస్ టెస్టుల కోసం ఉమ్మడి కృష్ణాజిల్లాలోని ఆటోమేటిక్ టెస్టింగ్ స్టేషన్ (ఏటీఎస్)కు వెళ్తున్న వాహన యజమానులకు ఫీజుల మోత మోగుతోంది. ఏదైనా కారణాల వల్ల లోపాలు ఉండి వాటిని సరిదిద్దాల్సి వస్తే తాత్కాలికంగా తిరస్కరిస్తున్నారు. ఇలా తిరస్కరించిన వాటికి సంబంధించి వాహన యజమానులు చెల్లించిన ఫీజులు కూడా మినహాయించుకుంటున్నారు. లోపాలను సరిదిద్దుకుని రెండోసారి ఫిట్‌నెస్‌కు వెళ్తే.. మళ్లీ ఫీజులు అడుగుతున్నారు. ఇలా ప్రతిసారీ ఫీజులు కట్టడం అనేది వాహన యజమానులకు భారంగా మారుతోంది.

- (ఆంధ్రజ్యోతి, విజయవాడ)



నున్నలోని ఏటీఎస్

గతంలో.. : జిల్లాలోని వాహనాల ఫిట్‌నెస్ కోసం గతంలో మాన్యువల్ విధానం అమల్లో ఉండేది. వాహనాల ఫిట్‌నెస్ సందర్భంలో ఇన్‌స్పెక్టర్లు గుర్తించిన లోపాలను యజమానులు సరిచేసుకునేవారు. వాహన స్థితిగతులను బట్టి రెండు, మూడుసార్లు కూడా వచ్చేవారు. ఎన్నిసార్లు వచ్చినా ఒక్కసారి చెల్లించిన ఫీజు కొనసాగుతూ ఉండేది. అదనంగా దరఖాస్తు చేసిన ప్రతిసారీ అపరాధ రుసుము మాత్రమే చెల్లించేవారు.

ప్రస్తుతం : కొత్తగా ఏటీఎస్ కేంద్రాలు వచ్చాక.. వాహనాల్లో లోపాలను గుర్తిస్తే, వాటిని సరిచేసుకున్నాక మరోసారి రమ్మంటున్నారు. రెండోసారి వెళ్లేటప్పుడు మళ్లీ ఫీజును చెల్లించాలని చెబుతున్నారు. ఆన్‌లైన్ పోర్టల్‌లో బ్యాలెన్స్‌గా ఉండాల్సిన ఫీజును మినహాయించుకుంటున్నారు. దీంతో వాహన యజమానులు మళ్లీ ఫీజులను చెల్లించాల్సి వస్తోంది. రెండోసారి కూడా లోపాలు కనిపిస్తే మూడోసారీ అదే పరిస్థితి. ఇలా ప్రతిసారీ ఫీజులను కట్టడం వాహన యజమానులకు తలకుమించిన భారంగా మారుతోంది. తమ దగ్గర అన్యాయంగా ఫీజులను వసూలు చేస్తున్నారని వారంతా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మిగతా 8లో..

కలపాల స్వరాజ్యం, ఆకుల యేసయ్య (ఫైల్)



సరదా వెంటే విషాదం

గుమ్మడిదూరులో గోడ కూలి ఇద్దరు మృతి

సరదాగా కూర్చుని మాటలు చెప్పుకొంటుండగా ఘటన

పెనుగంచిప్రోలు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : వారంతా బంధువులు.. పైగా పక్కపక్క ఇళ్లు కలిగినవారు.. ఉదయమంతా కష్టపడతారు.. కలిసికట్టుగా కబుర్లు చెప్పుకొంటారు. ఆ కబుర్లే వారిని మృత్యుదారిలోకి తీసుకెళ్లాయి. రోజూ మాదిరిగా సరదాగా ఇంటి వద్ద కూర్చుని మాటలు చెప్పుకొంటున్న వారిపై ప్రహరీ కూలి ఇద్దరు మృతిచెందగా, మరొకరికి గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన సమాచారం ప్రకారం.. మండలంలోని గుమ్మడిదూరు గ్రామంలోని దళితవాడలో ఓ ఇంటి ప్రహరీ కూలి కలపాల స్వరాజ్యం (65), ఆకుల యేసయ్య (45) మిగతా 8లో..

సీసీఐ దోపిడీ

ప్రజాప్రతినిధుల పర్యవేక్షణా లేమిని అసరా చేసుకుని కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) అధికారులు అన్నదాతలతో ఆటలాడుతున్నారు. దళారులను అడ్డుపెట్టుకుని దోచుకుంటున్నారు. రవాణా టెండర్లను సాకుగా చూపి ఈ దోపిడీకి తెరతీస్తున్నారు.

దళారులను అడ్డుపెట్టుకుని రైతులపై దగా

- కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసినా ప్రారంభం కాని కొనుగోళ్లు
- రవాణా టెండర్లను అడ్డుపెట్టుకుని దళారులకు దారులు
- చేసేదేమీ లేక తక్కువకు పంటను అమ్ముకుంటున్న రైతులు
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు.. అన్నదాతల ఆవేదన

నందిగామ, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : అకాల వర్షాలు, వరదలతో దెబ్బతిన్న పత్తి రైతును ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం చొరవతో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) పత్తి కొనుగోళ్లకు ముందుకొచ్చింది. నెల నుంచి మార్కెట్‌లోకి వచ్చినట్టు భావన కలిగించేలా ప్రకటనలు చేస్తున్న సీసీఐ ఇటీవల జిల్లాలో మొత్తం ఆరుచోట్ల మార్కెట్ యార్డుల్లో తన కేంద్రాలను ఏర్పాటుచేసింది. జగ్గయ్యపేట, నందిగామ, కంచికచర్ల, మైలవరం, ఏ.కొండూరు, గంపలగూడెంలో ప్రారంభించాక సీసీఐ అధికారులు కొనుగోళ్లు మాత్రం జరపట్లేదు. సీసీ అధికారుల మాటలు నమ్మిన ప్రజాప్రతినిధులు ఎవరూ దళారులను ఆశ్రయించొద్దని, కిలో పత్తి ఉన్నా సీసీఐ కేంద్రాల్లో అమ్ముకుని లబ్ధి పొందాలని సూచించారు. అంతర్గత అజెండాతో ఉన్న సీసీఐ అధికారులు కేవలం ప్రజాప్రతినిధుల దృష్టి మరల్చేందుకే కొనుగోలు కేంద్రాలు మిగతా 8లో..



గ్రామాల్లో పత్తి కొనుగోలు చేసి కాటాలు వేస్తున్న దళారులు

బదిలీల భయం

కమిషనరేట్ పరిధిలో ఇన్‌స్పెక్టర్ల కంగారు

- సిఫార్సు లేఖలతో సిద్ధమవుతున్న కొందరు
- ఉన్న సీటును కాపాడుకోవడానికి ఇంకొందరు
- ఆ ఏడు స్టేషన్లపైనే ఎక్కువగా గురి

పోలీసు కమిషనరేట్ పరిధిలోని కొందరు ఇన్‌స్పెక్టర్లలో కంగారు మొదలు కాగా, మరికొంతమంది ఇన్‌స్పెక్టర్లలో ఆత్రుత పెరిగిపోతోంది. రెండేళ్ల సమయం ముంచుకొస్తుండటంతో బదిలీల గందరగోళంలో పడ్డారు. కుర్చీని పదిలం చేసుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారు.



(ఆంధ్రజ్యోతి-విజయవాడ) : పోలీసు కమిషనరేట్‌లో పనిచేస్తున్న ఇన్‌స్పెక్టర్లకు రెండేళ్ల గడువు దగ్గర పడుతోంది. సాధారణంగా ఇన్‌స్పెక్టర్లు, ఎస్‌ఐలను రెండు, మూడేళ్లకు బదిలీ చేస్తారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని పోలీస్‌స్టేషన్లకు కొత్త ఇన్‌స్పెక్టర్లు వచ్చారు. సామాజిక సమీకరణాలను పరిగణనలోకి తీసుకుని ఇన్‌స్పెక్టర్లకు స్టేషన్లను కేటాయించారు. రెండేళ్ల కాలం పూర్తయ్యాక మార్పు చేయాలన్న యోచనలో అధికారులు ఉన్నారు. ఈ నేపథ్యంలో పోస్టింగ్‌ల కోసం ఎదురుచూస్తున్న వారిలో ఆత్రుత పెరుగుతోంది. సంబంధిత ప్రజాప్రతినిధుల మిగతా 8లో..

IN THE COURT OF IV ADDI JUNIOR CIVIL JUDGE : VIJAYAWADA

O.S No. 1400 OF 2023

Between :
Canara Bank (Erstwhile Syndicate Bank), Gandhinagar Branch, Vijayawada, Andhra Pradesh, Rep by its Chief Manager ... Plaintiff
AND
1. M/s Venkata Sri Sai Metal Stores Rep by its prop : Uppala Venkateswara Rao, 2. Uppala Vyomalatha ... Defendants
To:
Defendant No.1: M/s Venkata Sri Sai Metal Stores Rep by its prop : Uppala Venkateswara Rao, W/o Ramanjaneyulu, aged about 45 years, D.No.11/49/246, Ground Floor, Sivalayam Street, Vijayawada, Andhra Pradesh-520001.
Defendant No.2: Uppala Vyomalatha, W/o Venkateswara Rao, Aged about 39 years, D.No.76-1-13/3, HB Colony, Bhavanipuram, Vijayawada, Andhra Pradesh-520012.

పై నెంబర్ దావాలో ఇద్దరు ప్రతివాదులు అయిన మీరు పై దావా నెంబర్ 1400/2023 [illegible] ఈ పేపర్ ప్రకటన ద్వారా పై దావా సంగతులు తెలియ [illegible] పై కోర్టు వారు [illegible] కావున ది: 20/11/2025 ఉదయం గం. 10-30 ని. లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని లేదా మీ న్యాయవాది ద్వారా గాని [illegible]
వాయిదా తేది.20/11/2025 (శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

B. SURYANARAYANA KUMAR, B.Com; BL;
B. SAI KRISHNA KARTHIK, MBA, LLB
ADVOCATES, BSNK Law Associates
D.No:32-15-104, Flat No: 01,
Moghalrajpuram, Vijayawada-10
Cell No.9848017859, 8185954019


మిల్క్ ఫ్యాక్టరీలో మాట్లాడుతున్న సహకార భారతి రాష్ట్ర అధ్యక్షుడు రఘునాథ్, మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు

రైతుకు ఆర్థిక దన్ను సహకార సంస్థలే

● సహకార భారతి రాష్ట్ర అధ్యక్షుడు రఘునాథ్

చిట్టినగర్, నవంబరు 14(ఆంధ్రజ్యోతి) : సహకార సంస్థలతోనే రైతుల ఆర్థిక స్వావలంబన సాధ్యమని సహకార భారతి రాష్ట్ర అధ్యక్షుడు యడ్లపాటి రఘునాథ్ అన్నారు. 72వ అఖిల భారత సహకార వారోత్సవాలు శుక్రవారం చిట్టినగర్ పాలఫ్యాక్టరీలో ఘనంగా నిర్వహించారు. తొలుత సహకార జెండాను ఆయన ఆవిష్కరించారు. నిజమైన సహకార భావాలతో నడిచే సంస్థలో వారోత్సవాలను ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉన్నారు. సహకార రంగంలో సంస్థలు ఎలా అభివృద్ధి చెందుతాయో, సభ్యులు ఎలా లాభపడతారో, రైతుల ఆర్థిక స్థితి ఎలా మెరుగుపడుతుందో నిరూపించిన సహకార సంస్థ కృష్ణా మిల్క్ యూనియన్ అని కొనియాడారు. యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు మాట్లాడుతూ సమష్టి కృషి, పారదర్శకత వంటి విలువలతో సహకార వ్యవస్థ బలపడుతుందన్నారు. యూనియన్ ఎండీ కొల్లి ఈశ్వరబాబు, అఖిల భారతి సహ సంపర్క్ ప్రముఖ్ అడ్డూరి శ్రీనివాసరావు, సహకార భారతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నగ్సర్తి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రాజీలేని పోరాటంతోనే ప్రయోజనాలు

● ఏపీఎన్‌జీజీవో విజయవాడ నగర అధ్యక్షుడు ప్రసాద్

విజయవాడ సిటీ, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : ఉద్యోగుల హక్కుల కోసం ఎపీఎన్‌జీజీవో రాజీలేని పోరాటం చేస్తోందని, ఫలితంగానే అనేక ప్రయోజనాలను పొందగలుగుతున్నారని ఏపీ ఎన్‌జీజీవో నగర అధ్యక్షుడు సి.వి.ఆర్.ప్రసాద్ అన్నారు. విజయవాడలోని ఆర్ అండ్ బీ కార్యాలయంలో శుక్రవారం ఆయన సంఘం సభ్యత్వ నమోదు నిర్వహించారు. ప్రసాద్ మాట్లాడుతూ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి డి.వి.రమణ నాయకత్వంలో ఉద్యోగుల ప్రయోజనాలను కాపాడటమే ధ్యేయంగా సంఘం పని చేస్తుందన్నారు. సంఘం తీసుకొచ్చిన ఒత్తిడితోనే ఒక విడత కరువు భత్యం మంజూరు జరిగిందని గుర్తు చేశారు. 60 రోజుల్లో హెల్త్ కార్డు సేవలు ఉద్యోగులకు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. సంఘం ప్రతినిధులు ఎస్‌కే నజీరుద్దీన్, వేమూరి ప్రసాద్, బి.సతీష్‌కుమార్, కె.శివలీల, కె.శివశంకర్ పాల్గొన్నారు.

రైల్వే డీసీఎంగా కమలాకరబాబు



రైల్వేస్టేషన్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): విజయవాడ డివిజన్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ (డీసీఎం)గా కె.కమలాకర బాబు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గుంటూరు డివిజన్‌లో అత్యున్నత సేవలందిస్తూ ఆయన ఇక్కడ డీసీఎంగా బాధ్యతలు చేపట్టారు. ప్రయాణికుల సౌకర్యాలు, సరుకు రవాణా కార్యకలాపాలు బలోపేతం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. విజయవాడ డివిజన్‌లో వాణిజ్య కలాపాలను, ప్రయాణికుల కేంద్రీకృత సేవలను మెరుగుపరచడానికి కృషి చేస్తానని కమలాకరబాబు తెలిపారు.


అనిగండ్లపాడులో ధాన్యాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడుతున్న ఆర్డీవో బాలకృష్ణ, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ సతీష్

అనిగండ్లపాడుకు కదిలొచ్చిన అధికారులు

● ఆంధ్రజ్యోతి కథనానికి కలెక్టర్ లక్ష్మీశ స్పందన
● తడిసిన ధాన్యం కొనుగోలుకు ఆర్డీవో హామీ

[ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్]

పెనుగంచిప్రోలు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : మా ధాన్యం కొనండి మహాప్రభో శీర్షికన ఆంధ్రజ్యోతిలో శుక్రవారం ప్రచురితమైన కథనానికి కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ స్పందించారు. ఆర్డీవో బాలకృష్ణ, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ టి.వి.సతీష్, తహసీల్దార్ శాంతిలక్ష్మి, మండల వ్యవసాయాధికారి రామసుబ్బారెడ్డి శుక్రవారం అనిగండ్లపాడు వెళ్లి రైతులను కల్లాల వద్ద కలుసుకొని వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. ఆర్డీవో బాలకృష్ణ మాట్లాడుతూ ధాన్యం అమ్మే విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా తక్షణమే తన దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. అనిగండ్లపాడులో తడిసిన ధాన్యాన్ని పెనుగంచిప్రోలు సొసైటీ ద్వారా కొనుగోలు చేసేందుకు దగ్గరుండి ఏర్పాట్లు పర్యవేక్షించారు. సమస్యను వెలుగులోకి తీసుకువచ్చిన ఆంధ్రజ్యోతికి, కలెక్టర్ లక్ష్మీశకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

నామినేటెడ్ పదవులిచ్చి న్యాయం చేయాలి

వన్‌టౌన్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : తమ సామాజిక వర్గానికి నామినేటెడ్ పదవులు ఇచ్చి సముచిత స్థానం కల్పించాలని మాల సామాజికవర్గం నాయకులు కోరారు. ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షుడు, నెట్టెం రఘురామ్‌ను సీనియర్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. తమ సామాజిక వర్గానికి తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. ఎస్సీలోని ఒక సామాజిక వర్గానికే ప్రాధాన్యత ఇస్తూ, వారినే పార్టీ పదవుల్లో ప్రభుత్వ నామినేటెడ్ పదవుల్లో నియమిస్తున్నారని ఆరోపించారు. దీనివల్ల మాల సామాజిక వర్గానికి అన్యాయం జరుగుతోందన్నారు. ప్రభుత్వం నామినేటెడ్ పదవులతో పాటు పార్టీ పదవులు, ఎస్సీసెల్ అధ్యక్ష పదవులు కేటాయించాలని కోరారు. కామా దేవరాజ్, కొట్టేటి హనుమంతరావు, రెంటపల్లి శ్యామ్, జి.వి.నరసింహారావు, దాసరి జయరాజు, బెజ్జం జయపాల్, మద్దాల రుక్మిణీబాయమ్మ, కె.వి.నరసింహారావు, దారా బాబూరావు, మైలపల్లి రాజు, బడుగు వెంకన్న, జమిళ్ల సురేష్, తిరువూరు ప్రేమరాజు, డేవిడ్ రాజు, తదితరులు ఉన్నారు.

దళితులపై పోలీసుల దౌర్జన్యం

» ట్రాక్టర్ ఢీకొని యువకుడి మృతి
» న్యాయం కోరుతూ పోలీస్ స్టేషన్ ఎదుట మృతుడి కుటుంబీకుల ఆందోళన
» బలవంతంగా వాహనంలోకి ఎక్కించిన పోలీసులు
» ఎస్సై హామీతో ఆందోళన విరమణ


ఆందోళనకారులను లాగేస్తున్న సీఐ చంద్రశేఖర్, ఎస్సైలు

మైలవరం/మైలవరం రూరల్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : రోడ్డు ప్రమాదంలో కొడుకును కోల్పోయిన బాధలో వున్న తల్లిదండ్రులు, బంధువులపై సీఐ దాష్టీకానికి దిగడం ఉద్రిక్తతకు దారితీసింది.

ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలంలోని గణపవరం గ్రామ సమీపంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. జికొండూరు మండలం కోడూరు గ్రామ శివారు కె.కండ్రిక గ్రామానికి చెందిన మిక్కిలి సమీర్ (20), పాపారావు (45) అడిసెక్కలం పెయింటింగ్ పనికి ద్విచక్ర వాహనంపై వెళుతున్నారు. ఈ క్రమంలో చంద్రాల గ్రామానికి చెందిన ట్రాక్టర్ గణపవరం గ్రామ సమీపంలో బైక్‌ను ఢీకొట్టడంతో సమీర్ మృతి చెందగా.. తీవ్రంగా గాయపడిన పాపారావును మైలవరం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఉదయం ప్రమాదం జరిగితే సాయంత్రం వరకు ట్రాక్టర్ డ్రైవర్‌ను పోలీసులు అరెస్టు చేయలేందటూ స్టేషన్ ఎదుట రహదారిపై బాధిత తల్లిదండ్రులు, బంధువులు బైఠాయించి పెద్దఎత్తున ఆందోళన చేపట్టారు. వాహనాలు రోడ్డుపై నిలిచిపోవడంతో సీఐ దాడి చంద్రశేఖర్ ఆందోళనకారులను బలవంతంగా పోలీసు వాహనాల్లోకి ఎక్కించడంతో ఉద్రిక్తతకు దారి తీసింది. దళితులనే చులకన భావంతో సీఐ తమపై అమానుషంగా వ్యవహరించారని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులు, పోలీసుల మధ్య వాగ్వాదం చోటు చేసుకోవడంతో ట్రాక్టర్ డ్రైవర్‌పై కేసు కట్టి అరెస్టు చేస్తామని ఎస్సై సుధాకర్ హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. తమపై అమానుషంగా ప్రవర్తించిన సీఐ చంద్రశేఖర్‌పై చర్యలు తీసుకోవాలని మృతుడి బంధువులు డిమాండ్ చేశారు.

బాలల హక్కుల పరిరక్షణలో ప్రభుత్వాలు విఫలం


మాట్లాడుతున్న సుక్కిందర్ మహేసరి

గాంధీనగర్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : బాలల హక్కులను పరిరక్షించలేని స్థితిలో ప్రభుత్వాలు ఉన్నాయని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జాతీయ ప్రధానకార్యదర్శి సుక్కిందర్ మహేసరి విమర్శించారు. బాలలు ఉండాల్సింది పనిలోకాదు.. బడిలో అన్నారు. సంఘం రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర బాల సమ్మేళనం స్థానిక దాసరిభవన్‌లో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాలలకు సరైన విద్య, వైద్యం, పౌష్టికాహారం అందించి, బాల కార్మిక రహిత దేశంగా తయారైనప్పుడే బాలల దినోత్సవానికి సంపూర్ణ అర్థమన్నారు. ప్రముఖ మానసిక వైద్యురాలు మానస ఆయోధ్య మాట్లాడుతూ, పేదరికంతో బాలకార్మికులుగా మారి పిన్నవయస్సులోనే అనారోగ్యం, చెడు వ్యసనాల బారిన పడి వేలాది మంది పిల్లల భవిష్యత్ నాశనం అవుతుందన్నారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యుగంధర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి పరుచూరి రాజేంద్రబాబు, ఉపాధ్యక్షుడు లంకా గోవిందరాజులు, దోనేపూడి శంకర్, మహిళా సమాఖ్య ఆర్గనైజింగ్ కార్యదర్శి పంచదార్ల దుర్గాంబ తదితరులు పాల్గొన్నారు.

మహిళా భాగస్వామ్యంతోనే సమ్మిళిత వృద్ధి

కలెక్టరేట్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : మహిళలు భద్రతా భావాన్ని కలిగి వుండి వారి భాగస్వామ్యాన్ని మెరుగుపరిస్తే అక్కడ ఆర్థిక సాధికారత, సమ్మిళిత వృద్ధి జరుగుతుందని వాసవ్య మహిళా మండలి అధ్యక్షురాలు బి.కీర్తి అన్నారు. మహిళలపై లైంగిక వేధింపులు-నియమాలపై అమరావతి అభివృద్ధి సంస్థ (ఏడీసీ) ఉద్యోగులకు, సిబ్బందికి శుక్రవారం ఏడీసీ కార్యాలయంలో అవగాహన సదస్సు జరిగింది. పనిచేసేచోట సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడమే లైంగిక వేధింపుల నివారణ, నిషేదం, పరిష్కార చట్టం లక్ష్యం అన్నారు. స్త్రీ లైంగిక వేధింపులకు గురైతే పోష్ చట్టం రక్షణ కవచంలా నిలుస్తుందన్నారు. ఏడీసీ జనరల్ మేనేజర్ కె.శ్రీహరి, ఏడీసీ చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ ఎల్.ఎస్.వి.భావన్నారాయణ, ఐసీసీ కమిటీ ప్రిసైడింగ్ ఆఫీసర్ వాజీ ఫణిశ్రీ, ఐసీసీ సభ్యులు పాల్గొన్నారు.

బదిలీల భయం

(7వ పేజీ తరువాయి)

వద్దకు వెళ్లి సిఫార్సు లేఖలను తెచ్చుకుం టున్నారు. ముందుగా అధికారులను కలిసి మనసులోని కోరికను కాగితాలపై పెట్టి విజ్ఞాపనలు ఇస్తున్నారు.

నగరానికే పోటీ

పోస్టింగ్ కోసం ఎదురుచూస్తున్న ఇన్‌స్పెక్టర్లు విజయవాడలో పనిచేయడానికే ఎక్కువ ఆసక్తి చూపిస్తున్నట్టు తెలుస్తోంది. నగరంలో ఏడు పోలీస్‌స్టేషన్లను ఎంపిక చేసుకుని ఆ స్థానాల్లో కూర్చోవడానికి ప్రయత్నాలు ప్రారంభించారు. పశ్చిమ డివిజన్‌లో రెండు పోలీస్‌స్టేషన్లు, దక్షిణ డివిజన్‌లో మూడు, సెంట్రల్ డివిజన్‌లో ఒకటి, ఉత్తర డివిజన్‌లో ఒక పోలీస్‌స్టేషన్‌కు ఎక్కువగా పోటీ పడుతున్నారు. పోస్టింగ్‌ల కోసం ఎదురుచూస్తున్న ఇన్‌స్పెక్టర్లతో పాటు వివిధ విభాగాల్లో పనిచేస్తున్న ఇన్‌స్పెక్టర్లూ ఈ ప్రయత్నాలు ప్రారంభించారు. వారంలో రెండు, మూడుసార్లు సంబంధిత ప్రజాప్రతినిధుల ఇళ్లకు వెళ్లి తమ మనసులో మాటను విన్నవిస్తున్నారు. ప్రస్తుతానికి ఎలాంటి బదిలీలు లేనందున సమయం వచ్చినప్పుడు ఆలోచిద్దామని ప్రజాప్రతినిధులు చెబుతున్నారు. పోస్టింగ్‌ల కోసం ప్రయత్నాలు చేస్తున్న వారంతా రూరల్ వైపు కన్నెత్తి చూడట్లేదు. తిరువూరు, నందిగామ డివిజన్లలోని పోలీసు స్టేషన్లను మాత్రం కోరుకోవట్లేదు. ముఖ్యంగా జగ్గయ్యపేట, నందిగామ నియోజకవర్గాల్లో ఉన్న పీఎస్‌ల మాట ఎత్తట్లేదు. విజయవాడ నుంచి అక్కడికి వెళ్లడానికి ఇష్టపడట్లేదు. అక్కడ పనిచేస్తున్న ఇన్‌స్పెక్టర్లు, ఎస్‌ఐలు, సిబ్బంది మాత్రం విజయవాడ రావడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. దీనికి ప్రధాన కారణం జిల్లాల పునర్విభజన. ప్రభుత్వం చేపట్టిన జిల్లాల పునర్విభజన జోరుగా ముందుకు సాగుతోంది. దీనిలో భాగంగా అమరావతి జిల్లా ఏర్పడితే ఎన్టీఆర్ జిల్లాలోని జగ్గయ్యపేట, నందిగామ నియోజకవర్గాలు అందులోకి వెళ్తాయన్న ప్రచారం నడుస్తోంది. ఇదే కనుక జరిగితే తిరిగి విజయవాడ పోలీసు కమిషనరేట్‌కు రావడం కష్టమన్న భావనలో అక్కడ పనిచేస్తున్న సిబ్బంది ఉన్నారు. మొత్తంగా కమిషనరేట్‌లో బదిలీలపై జోరుగా చర్చ సాగుతోంది. పోస్టింగ్‌ల కోసం ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు. ఉన్న స్థానాలను పదిలం చేసుకునే పనిలో కొంత మంది ఉన్నారు.

'గోవిందుడు' ఆగమనం?

ఇంతకుముందు విజయవాడ కమిషనరేట్‌లో, తర్వాత కృష్ణాజిల్లాలో పని చేసి అనేక ఆరోపణలను మూటకట్టుకున్న ఓ 'గోవిందుడు' మాత్రం తిరిగి కమిషనరేట్‌కు రావడానికి విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. ఓ ప్రముఖ జ్యూయెలరీ కంపెనీ అధినేత ద్వారా డీజీపీ కార్యాలయంలో ఉన్నతాధికారులకు సిఫార్సులు చేయించుకున్నట్టు తెలిసింది. వైసీపీ హయాంలో కృష్ణాజిల్లాలోని గన్నవరం డివిజన్‌లో పనిచేసినప్పుడు ఆయనపై పలు ఆరోపణలు వచ్చాయి. ముఖ్యంగా గంజాయి బ్యాచ్ విజయవాడ సరిహద్దులో చెలరేగిపోయింది. గ్యాంగ్‌వార్‌లో నిందితులుగా ఉన్న వారంతా గంజాయి బ్యాచ్‌లను తయారు చేశారు. ఓ ఇంట్లో పనిచేసే అమ్మాయిని దారుణంగా హింసించి హత్యచేస్తే దాన్ని అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. దీనిపై బంధువులు, స్థానికులు ఆందోళన చేయడంతో అప్పటి ఎస్పీ స్పందించి ఆయన్ను వీఆర్‌కు పంపారు. ఇంతకుముందు విజయవాడలో పనిచేసినప్పుడు ఓ మహిళ విషయంలోనూ ఆయనపై అభియోగాలు వచ్చాయి. ఇప్పుడు ఆయన కన్ను కమిషనరేట్‌పై పడింది. విజయవాడలో ఏదో ఒక స్టేషన్ గడప ఎక్కాలని ఆరాట పడుతున్నారు.

సీసీఐ దోపిడీ

(7వ పేజీ తరువాయి)

ఏర్పాటు చేశారు. కానీ, దళారుల సహకారంతో పత్తిని తక్కువ ధరకు కొనుగోలు చేయించి సీసీఐ అధికారులు లబ్ధి పొందుతున్నారు.

బాధ్యతారాహిత్యమైన ప్రకటనలు

కొనుగోలు కేంద్రాల్లో పత్తి కొనుగోళ్లు చేపట్టకపోవడంపై సీసీఐ అధికారులు హాస్యాస్పదమైన సమాధానాలు చెబుతున్నారు. కేంద్రాల వద్ద కొన్న పత్తిని గుంటూరులోని మిల్లుల వద్దకు రవాణా చేసేందుకు ట్రాన్స్‌పోర్టు కాంట్రాక్ట్‌కు టెండర్లు పిలిచామని, ఇంకా పూర్తికానందున ఇక్కడ పత్తి కొనలేకపోతున్నామంటున్నారు. ఒకటి రెండు రోజుల్లో పూర్తి చేయాల్సిన ఈ ప్రక్రియను ఉద్దేశపూర్వకంగానే జాప్యం చేస్తున్నారు. కాలయాపన చేస్తూ రైతులను అసహనానికి గురిచేసి దళారులను ఆశ్రయించేలా చేస్తున్నారు. దళారుల నుంచి పత్తి కొనడం ద్వారా ట్రాన్స్‌పోర్టు కిరాయిలు దోచుకుంటున్నారు. ఇప్పటికే రైతుల వద్ద ఉన్న పత్తికి దళారులు రూ.4 వేల నుంచి రూ.5 వేల ధర ఇచ్చి దోచేస్తున్నారు. రవాణా కిరాయిలు నిర్ణయించి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసే సమయానికి రైతుల వద్ద కిలో పత్తి కూడా ఉండే పరిస్థితి లేకుండాపోయింది.

పాలకుల పర్యవేక్షణాలేమి

పాలకులు పత్తి రైతు సమస్యలపై దృష్టి సారించలేకపోతున్నారు. ఇటీవల 'ఆంధ్రజ్యోతి' కథనంపై స్పందించిన ప్రభుత్వవిప్ తంగిరాల సౌమ్య గురువారం సీసీఐ బయ్యర్‌ను పిలిపించారు. యార్డుల్లో రోజువారీ కొనుగోళ్లు జరపాలని సూచించారు. దీనిపై సీసీఐ అధికారులు పాత పాటే పాడారు. ట్రాన్స్‌పోర్ట్ టెండర్లు పూర్తయ్యాకే కొంటామని సమాధానం ఇచ్చి వెళ్లిపోయారు. నిర్దిష్టమైన తేదీ చెప్పలేదు.

లేఖకు స్పందన ఏదీ..?

మొంథా తుఫాను కారణంగా పత్తి పంట పూర్తిగా దెబ్బతినడంతో పాటు దిగుబడులు, నాణ్యత తగ్గాయి. దీంతో కూటమి ప్రభుత్వం సీసీఐకి, కేంద్రానికి లేఖ రాసింది. ఈ ఏడాది రాష్ట్రంలోని పత్తిని నాణ్యతతో సంబంధం లేకుండా పూర్తి మద్దతు ధరతో కొనాలని వ్యవసాయ శాఖా మంత్రి పక్షం రోజుల క్రితమే లేఖ రాశారు. కానీ, ఇంతవరకు స్పందన లేదు. రాష్ట్ర ప్రభుత్వం కలగజేసుకుని తమ పంటకు క్వింటాకు రూ.3 వేల చొప్పున ప్రోత్సాహకం ఇవ్వాలని రైతులు కోరుతున్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో ధర క్షీణించినప్పుడు రూ.500 చొప్పున ప్రోత్సాహకం ఇచ్చారని, ఇప్పుడు జరిగిన నష్టం ఎక్కువ కనుక రూ.3 వేల చొప్పున ఇచ్చి ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ఇంటిగ్రేటెడ్ ఇంద్రభవనం

(7వ పేజీ తరువాయి)

ముందే నూతన ఆప్రాన్ సిద్ధమైంది. భారీ విమానాలను పార్కింగ్ చేయటానికి వీలైన ఆప్రాన్ పనులు ఇంతకు ముందే పూర్తయ్యాయి. గ్రాండ్ ఎంట్రన్స్ పనులు కూడా 95 శాతం మేర పూర్తయ్యాయి. గ్రాండ్ ఎంట్రన్స్ నుంచి నూతన టెర్మినల్‌కు చేరుకోవటానికి శంషాబాద్ తరహాలోనే మినీ ఫ్లైఓవర్ ఎయిర్‌పోర్టుకు అభిముఖంగా అనుసంధానమై ఉంటుంది. ఈ పనులు కూడా 90 శాతం పూర్తయ్యాయి. వాహనాలు నేరుగా టెర్మినల్‌కు చేరుకుని రెండోవైపు నుంచి దిగి వెళ్లిపోతాయి. ప్రధాన టెర్మినల్ భవనం స్ట్రక్చర్ పూర్తికాగా, స్టీల్ అండ్ గ్లాస్ విధానంలో టెర్మినల్‌ను తీర్చిదిద్దాల్సి ఉంటుంది. ఈ పనులు వేగంగా జరుగుతున్నాయి.

శరవేగంగా..

దేశీయ టెర్మినల్, ఇంటర్నేషనల్ టెర్మినల్ అవసరాలకు అనుగుణంగా లోపల చాంబర్లను ఏర్పాటు చేస్తున్నారు. ఆపీసర్ల కార్యాలయాలు, గెస్ట్‌హౌస్, అరైవల్, డిపార్చర్, కస్టమ్స్, సెక్యూరిటీ, ఇమ్మిగ్రేషన్, కమర్షియల్ తదితర బ్లాక్‌లను చేపట్టేందుకు సిద్ధమవుతున్నారు. టెర్మినల్‌లో సెంట్రలైజ్డ్ ఏసీ, పర్యావరణహితంగా ఉండేలా విద్యుత్ వ్యవస్థలను ఏర్పాటు చేయనున్నారు. కన్వేయర్ బెల్ట్ వంటివి ఇంకా ఏర్పాటు చేయాల్సి ఉంది. వెయిటింగ్ ఏరియాలను ఇప్పటికే నిర్దేశించి ఆ దిశగా పనులు చేపడుతున్నారు. టెర్మినల్ వెనుక వైపు నుంచి మూడు ఏరో బ్రిడ్జిలను నిర్మిస్తున్నారు. ఈ పనులు సివిల్ నిర్మాణాల వరకు 90 శాతం పూర్తయ్యాయి. కాంక్రీట్ స్ట్రక్చర్ వరకు గ్లాస్‌ను అమర్చాల్సి ఉంటుంది. దీనికి అనుబంధంగా విమానాలకు అనుసంధానం చేసే కదిలే ఏరో బ్రిడ్జి భాగాలను సిద్ధం చేశారు. విమానం పార్కింగ్ చేశాక ప్రధాన డోర్‌కు అనుసంధానం చేస్తారు. ప్రయాణికులు ఏరో బ్రిడ్జిల మీదుగా నేరుగా విమానంలోకి వెళ్లిపోవచ్చు. టెర్మినల్ లుక్ కనిపించేలా ఇంకా డిజైన్లు చేపట్టలేదు. ఈనెల మూడో వారంలో ఈ పనులు చేపట్టే అవకాశం ఉంది. గార్డెనింగ్ ఏరియాను సిద్ధం చేస్తున్నారు. అంతర్గత రోడ్ల నిర్మాణాన్ని ఇప్పటికే చేపట్టారు. కార్ పార్కింగ్ ఏరియానూ సిద్ధం చేశారు. ఈ ఏరియా అంతటికీ సోలార్ రూఫ్‌ను ఏర్పాటు చేయటం విశేషం.

ఫీజులు కట్

(7వ పేజీ తరువాయి)

ఫీజుల వసూలు ఇలా..

రవాణా వాహనాలైన లారీలు, బస్సులు వేటికైనా ఫిట్‌నెస్ పరీక్షల కోసం రూ.1,320 చెల్లించాలి. ఈ ఫీజులో అనేక కాంపోనెంట్స్ ఉంటాయి. ఫీజుగా రూ.920, వినియోగదారుడి రుసుముగా రూ.200 చెల్లించాలి. మిగిలిన మొత్తం చిన్నచిన్న కాంపోనెంట్స్‌కు పోతుంది. వాహన యజమాని నిర్ణీత సమయంలో కనుక ఫిట్‌నెస్ చేయించుకోకపోతే జరిమానాలను అదనంగా చెల్లించాలి. రోజుకు రూ.10 చొప్పున ఏడాదికి రూ.3,600 అదనంగా జరిమానా చెల్లించాల్సి ఉంటుంది.

ఎవరి జేబుల్లోకి..?

వినియోగదారుల నుంచి కట్టించుకున్న ఫీజులు ప్రభుత్వానికి చెందాలి. అయితే, ఈ ఫీజులను ఏటీఎస్ కేంద్రాలు మినహాయించుకుంటున్నాయన్న ఆరోపణలు వస్తున్నాయి. వాస్తవానికి ఏటీఎస్ కేంద్రాలు వినియోగదారుల రుసుమునే తీసుకోవాలి. అలాకాకుండా, ప్రభుత్వానికి చెల్లించే ఫీజులను ఎలా వసూలు చేసుకుంటారన్నది అంతుచిక్కట్లేదు. రవాణా శాఖ అధికారులకు తెలిసే ఇది జరుగుతుందా? తెలియకుండా జరుగుతుందా? అన్నది ప్రశ్నార్థకంగా ఉంది. సహజంగా ఫీజులు ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుంది. సర్వీసు రుసుములే నిర్వాహక సంస్థలు తీసుకోవాలి. ఏటీఎస్ కేంద్రాలకు ప్రభుత్వ ఫీజులను కూడా మినహాయించేసుకోమని రవాణా శాఖ అధికారులు లైసెన్స్ ఇచ్చేశారా..? అన్నది తేలాలి.

వాహన యజమానులపై భారం

లోపాలను సరిచేసుకుని ఫిట్‌నెస్ పరీక్షలకు వచ్చే ప్రతిసారీ కొత్తగా ఫీజులు చెల్లించాల్సి రావటం వాహన యజమానులకు భారంగా మారుతోంది. తాము మెషీన్లపై వాహనాలను పరీక్షిస్తున్నామని ఏటీఎస్ కేంద్రాల నిర్వాహకులు చెబుతున్నారు. ఇది వాస్తవమే అయినా.. వారు ఇస్తున్న సర్వీసుకు మాత్రమే నిర్దేశించిన చార్జీ వసూలు చేసుకోవాలి కానీ, ప్రభుత్వానికి చెల్లించే ఫీజులు ఎలా మినహాయించుకుంటారన్నది ప్రశ్న. ఉమ్మడి కృష్ణాజిల్లాలోని రెండు ఏటీఎస్ కేంద్రాలకు రోజుకు 200 వరకు వాహనాలు వస్తున్నాయి

నేడే చలో సింగపూర్

(7వ పేజీ తరువాయి)

సామర్థ్యం కలిగిన విమానాన్ని ఇండిగో విమానయాన సంస్థ నడుపుతోంది. వారంలో మూడు రోజులు అంటే.. ప్రతి మంగళ, గురు, శనివారాల్లో ఈ సర్వీసులు నడుస్తాయి. విజయవాడ నుంచి సింగపూర్‌కు వెళ్లే విమాన సర్వీసును కిందటి వైసీపీ ప్రభుత్వ హయాంలో రద్దు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రవాసీయుల కోరిక మేరకు సింగపూర్‌కు విమానం నడిపేందుకు సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు ద్వారా ఈ ప్రయత్నాలు చేపట్టారు. వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ (వీజీఎఫ్) విధానం లేకుండానే నేరుగా విజయవాడ నుంచి సింగపూర్‌కు విమాన సర్వీసు నడపటానికి ఇండిగో ముందుకొచ్చింది.

దుర్గమ్మ సన్నిధిలో సినీదర్శకుడు హరీష్ శంకర్



ఇంద్రకీలాద్రి : కనకదుర్గమ్మను శుక్రవారం ప్రముఖ సినీదర్శకుడు హరీష్ శంకర్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఉద్యోగులు ఆయనకు అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం అమ్మవారి శేషవస్త్రం, లడ్డూ ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న ఉస్తాద్ భగత్‌సింగ్ చిత్రం వచ్చే ఏడాది వేసవిలో విడుదల కానున్నట్టు చెప్పారు. సినిమా విజయవంతం కావాలని అమ్మవారిని వేడుకున్నట్టు తెలిపారు.

ఈవో శీనానాయక్ ఆకస్మిక తనిఖీలు

ఇంద్రకీలాద్రి, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : ఈవో శీనానాయక్ ఘాట్ రోడ్ పరిసరాల్లోని భక్తుల ఏర్పాట్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. దివ్యాంగుడైన భక్తుడిని పలుకరించగా.. తాను నర్సీపట్నం నుంచి భార్యతో కలిసి వచ్చానని, ఇంకా దర్శనం కాలేదని తెలిపాడు. దీనిపై స్పందించిన ఈవో వారికి తక్షణ దర్శనం కల్పించి ఉచిత ప్రసాదం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

బుడమేరు రెగ్యులేటర్ నిర్వహణకు రూ.24.30 లక్షలు

అమరావతి, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : బుడమేరు డివిజన్ వెలగలేరు వద్ద హెడ్‌రెగ్యులేటర్ యాజమాన్య నిర్వహణకోసం రూ.24.30లక్షలు మంజూరు చేస్తూ జలవనరులశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి.సాయిప్రసాద్ ఉత్తర్వులు జారీచేశారు. ఈ నిధులను ఈ ఆర్థిక సంవత్సరంలోనే వ్యయం చేయాలని కృష్ణాడెల్టా సిస్టమ్ చీఫ్ ఇంజనీర్‌ను ఆదేశించారు.

దేశ చరిత్రలో జీఎస్టీ ఒక ముఖ్యమైన మార్పు

» మలినేని రాజయ్య



మొగల్రాజపురం, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : జీఎస్టీ అనేది పన్నుల రంగంలో దేశ చరిత్రలో అత్యంత ముఖ్యమైన మార్పు అని ఆంధ్రాఛాంబర్ ఆఫ్ కామర్స్ విజయవాడ చాప్టర్ చైర్మన్ మలినేని రాజయ్య చెప్పారు. జీఎస్టీ-2.0 అవగాహన కార్యక్రమాన్ని మొగల్రాజపురం ఆంధ్రాఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత దేశంలో జీఎస్టీ ఒక విప్లవాత్మక అంశమని పారిశ్రామిక రంగంలో ఒక మార్పు అని చెప్పారు. ఇ ఇన్‌వాయిసింగ్, రియల్‌టైమ్ సమ్మతి నుంచి ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ హేతుబద్ధీకరణ వంటి వాటిలో పారిశ్రామిక వేత్తలు అవగాహన కలిగిఉండాలని చెప్పారు. వివిధ వ్యాపార పరిశ్రమల నిర్వాహకులు పాల్గొన్నారు.

పాడి రైతుల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేసిన జానకి రామయ్య : చలసాని



గన్నవరం, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : పాడి రైతుల అభ్యున్నతే లక్ష్యంగా మండవ జానకి రామయ్య విశేష కృషి చేశారని విజయడెయిరి చైర్మన్ చలసాని ఆంజనేయులు అన్నారు. స్థానిక విజయ పశువుల దాణా కర్మాగారంలో కృష్ణామిల్క్ యూనియన్ మాజీ చైర్మన్ మండవ జానకిరామయ్య సంతాప సభ శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా చలసాని మాట్లాడుతూ, 27ఏళ్ల పాటు చైర్మన్‌గా ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని విజయడెయిరీని అభివృద్ధి బాటలోకి తెచ్చారన్నారు. పాలకవర్గ సభ్యులు దాసరి వెంకట బాలవర్ధనరావు, చలసాని చక్రపాణి, పాలడుగు నాని, పలగాని కొండలరావు, మద్దుకూరి వెంకటలక్ష్మి, ఫీడ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీ పదవికి వనజాక్షి రాజీనామా!

విస్సన్నపేట : విస్సన్నపేట ఎంపీపీ పిల్లి మెర్సీవనజాక్షి తన పదవికి రాజీనామా చేయనున్నట్టు శుక్రవారం ప్రకటించారు. వ్యక్తిగత కారణాలతోనే రాజీనామా చేస్తున్నానన్నారు. మండల పరిషత్ ఎన్నికల్లో విస్సన్నపేట ఎంపీపీ పదవిని ఎస్సీ జనరల్‌కు కేటాయించగా అనూహ్యంగా వనజాక్షి సీనియర్స్‌ను పక్కకు నెట్టి ఎంపీపీ పదవిని పొందారు. ఐదేళ్ల పదవీ కాలంలో ఆమె రెండున్నరేళ్లు ఉంటారని, మిగిలిన రెండున్నరేళ్లు మరొకరు ఎంపీపీ అయ్యే ఒప్పందంతో అప్పటి ఎమ్మెల్యే కె.రక్షణనిధి ప్రకటించారు. ఒప్పందం ప్రకారం రెండున్నరేళ్ల తర్వాత వనజాక్షి పదవికి రాజీనామా చేయలేదు. ఎట్టకేలకు పార్టీ ఆదేశాలతో ఆమె తన పదవికి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాసు, ఏఎంసీ మాజీ చైర్మన్ మద్దిరెడ్డి సూర్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

ఏపీ ప్రభుత్వ వైద్యుల సంఘం నూతన కార్యవర్గం

ప్రభుత్వాసుపత్రి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైద్యుల సంఘం(జీడీపీఏపీ) అధ్యక్ష, కార్యదర్శులుగా డాక్టర్ ఎస్.జ్వలిత, డాక్టర్ పి.అనీల్‌కుమార్ ఎన్నికయ్యారు. సిద్ధార్థ కళాశాల ప్రాంగణంలో శుక్రవారం జరిగిన ఎన్నికల్లో నూతన కార్యవర్గాన్నిఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూనియన్ ఉపాధ్యక్షులుగా డాక్టర్లు జి.మహేష్, ఎ.శ్రీనివాసరావు, చిత్ర, కోశాధికారిగా పీవీ దుర్గారాణి, కార్యవర్గసభ్యులుగా డాక్టర్లు నూరుల్లా, శ్రీధర్, సరళ, మహేష్, ఇందిరాప్రియదర్శిని, గిరీష్, బాట్టిశ్యామ్‌కుమార్, కరుణావతి ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా డాక్టర్ ఎం.జగన్మోహనరావు, పరిశీలకులుగా టి.స్వరూప్‌కాంత్ వ్యవహరించారు.

రబీలో ఆరుతడి పంటలే వేయండి

అమరావతి, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): రబీ కాలంలో కృష్ణా డెల్టా పరిధిలో ఆరుతడి పంటలు మాత్రమే వేయాలని రైతులకు కృష్ణా డెల్టా సిస్టమ్ చీఫ్ ఇంజనీర్ సూచించారు. నాగార్జునసాగర్‌లో నీటి నిల్వలు తక్కువగా ఉన్నందున వరి పంటకు ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలను సాగు చేయాలన్నారు. మొత్తంగా 228 టీఎంసీల కృష్ణా జలాలకుగాను ప్రస్తుతం 158 టీఎంసీలు మాత్రమే ఉన్నాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో నదీ ప్రవాహం తగ్గితే.. వరి పంటకు సాగునీరు అందే పరిస్థితి ఉండదని హెచ్చరించారు.

వివాహిత హత్యకేసులో భర్త అరెస్టు

వన్‌టౌన్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : భార్యను కిరాతకంగా హత్యచేసిన భర్తను శుక్రవారం సూర్యారావుపేట పోలీసులు అరెస్టు చేశారు. కృష్ణాజిల్లా నూజివీడు హజరయ్యపేటకు చెందిన మట్టికొయ్య సరస్వతి సూర్యారావుపేటలోని విన్స్ ఆసుపత్రిలో నర్సుగా పనిచేస్తున్నది. దుర్గాఅగ్రహారంలో ఉంటూ భవానీపురంలోని శ్రేయస్ హాస్పటల్‌లో థియేటర్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్న ఆమె భర్త దీపాల విజయ్ గొడవల కారణంగా వేర్వేరుగా ఉంటున్నారు. విడాకుల కేసు నడుస్తున్నది. ఈ క్రమంలో గురువారం మధ్యాహ్నం సూర్యారావుపేటలో ఆసుపత్రిలో విధులు ముగించుకుని ఇంటికి బయల్దేరిన సరస్వతిని విజయ్ కత్తితో పొడిచి హత్యచేశాడు. పోలీసులు విజయ్‌ను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. అతడి నుంచి రెండు పదునైన ఆయుధాలు, బైక్ స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించింది.

బుసబుసలుపై గుసగుసలు

(7వ పేజీ తరువాయి)

శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్టు సమాచారం.

ఆ అధికారి అండతోనేనా?

ఆ కాంట్రాక్టర్.. జలవనరుల శాఖలో టెండర్లు దక్కించుకుని కాంట్రాక్ట్ పనులు చేయడం వరకు బాగానే ఉన్నా, సదరు శాఖ పనుల్లో జోక్యం చేసుకుని వ్యవహారాలు చక్కబెట్టినట్టు ఆరోపణలు ఉన్నాయి. వైసీపీ హయాంలో ఈ శాఖలోని అన్ని డివిజన్లలో ఈ కాంట్రాక్టర్ పెత్తనం చెలాయించాడు. ఇప్పటికీ అదే పరిస్థితి నడుస్తోంది. దీనికి ప్రధాన కారణం కొంతమంది ఉన్నతాధికారులు, రిటైర్డ్ అధికారుల అండేనని తెలుస్తోంది. ఉద్యోగ విరమణ చేసి, ప్రస్తుతం ఈ శాఖలో పనిచేస్తున్న ఎస్ఈ.. ఈ కాంట్రాక్టర్‌కు సహకరిస్తున్నట్టు ఉద్యోగవర్గాలు చెబుతున్నాయి. ఈ కాంట్రాక్టర్ సమర్పించిన రివైజ్డ్ ఎస్టిమేట్స్‌ను ఆమోదించనందుకు ఒక డీఈ, ఏఈని రేంజ్ కాని రేంజ్‌కు బదిలీ చేయించాడు. ఉన్నతాధికారులతో సంబంధాలకు ఇదే నిదర్శనమని ఉద్యోగులు చెబుతున్నారు. ఈ రెండు బదిలీలకు తానే కారణమని, తాను చెప్పినట్టు చేయని ఇంజనీర్లకు ఇదే పరిస్థితి ఎదురవుతుందని ఇంజనీర్లను బెదిరిస్తున్నాడు.

సరదా వెంటే విషాదం

(7వ పేజీ తరువాయి)


మృతిచెందగా, కోయిల తిరుపతమ్మకు తీవ్ర గాయాలయ్యాయి. రోజూ మాదిరిగా సరదాగా కూర్చుని మాట్లాడుకుంటుండగా, గోడ ఒక్కసారిగా పడిపోయింది. ఈ ఘటనలో స్వరాజ్యం అక్కడికక్కడే మృతిచెందగా, యేసయ్యను నందిగామ ప్రభుత్వాసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతిచెందాడు. గాయాలపాలైన కోయిల తిరుపతమ్మను తొలుత నందిగామ ప్రభుత్వాసుపత్రికి, మెరుగైన వైద్యం కోసం విజయవాడ తరలించారు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ శాంతిలక్ష్మి, ఎస్ఐ ఎంఎస్‌కే అర్జున, పీఎస్ఐ గిరిసాయి సంఘటనాస్థలికి చేరుకుని వివరాలు సేకరించారు. స్వరాజ్యం, యేసయ్య మృతదేహాలకు నందిగామలో పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించారు. స్వరాజ్యానికి ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. యేసయ్యకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఇద్దరి మృతితో దళితవాడలో విషాద ఛాయలు అలముకున్నాయి. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ అర్జున తెలిపారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	130,139, 150
చికెన్ విత్ స్కిన్	250
చికెన్ స్కిన్‌లెస్	260

నెక్ కోడిగుడ్డు ధర (100)
విజయవాడ జోన్ రైతు ధర రూ. 600

రహదారి భద్రతపై అవగాహన



బెంజిసర్కిల్: వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని ట్రాఫిక్ డీసీపీ షరీన్ బేగం తెలిపారు. శుక్రవారం బెంజిసర్కిల్ సమీపంలోని చైతన్య కళాశాలలో రహదారి భద్రత, నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తొలుత కళాశాల నుంచి బెంజిసర్కిల్ మీదుగా ఎన్టీఆర్ సర్కిల్ వరకు రహదారి భద్రతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వాడకూడదని ట్రిపుల్ రైడింగ్, ర్యాష్ డ్రైవింగ్ చేయకూడదని సూచించారు.



తాటికొండ సుబ్బారావు పాఠశాలలో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు



నలంద ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో షైన్ ఆనంద శరణాలయంలో చాపలు అందజేత



బెజవాడ బార్ అసోసియేషన్‌లో...



డీవీజీకేపీ పాఠశాలలో పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు

ఘనంగా బాలల దినోత్సవం

తూర్పు నియోజకవర్గంలోని పలు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల్లో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పించారు. విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

రాణిగారితోట, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): బాలల దినోత్సవాన్ని రాణిగారి తోటలోని తాటికొండ సుబ్బారావు ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. దేశ మొదటి ప్రధానమంత్రి పండిట్ నెహ్రూ చిత్రపటానికి ఉపాధ్యాయులు నివాళులర్పించారు. విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించి వారికి మిఠాయిలు పంచారు. అనంతరం విద్యార్థులకు పలు సాంస్కృతిక, ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బసవేశ్వరరావు, లక్ష్మణరావు పాల్గొన్నారు. **లబ్బీపేట:** నలంద డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో చినకాకానిలోని షైన్ ఆనంద శరణాలయంలో బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వి.వెంకటేశ్వరరావు, 50మంది విద్యార్థులు పాల్గొన్నారు.

కృష్ణలంక: కృష్ణలంక సుధాకర్స్ ఐడియల్ స్కూల్‌లో జరిగిన ఆటలు, వక్తృత్వ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్లను ఉపాధ్యాయులు శుక్రవారం అందజేశారు. ఛైర్మన్ సుధాకరరెడ్డి, ప్రిన్సిపాల్ రామకోటేశ్వరరావు కరస్పాండెంట్ దేవినేని వరలక్ష్మి, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

బెజవాడ బార్‌లో...

విజయవాడ లీగల్: బెజవాడ బార్ అసోసియేషన్‌లో బాలల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ముందుగా బాల సదన్ నుంచి వచ్చిన బాలలకు వ్యాసరచన, వక్తృత్వపోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా న్యాయవాది అయ్యప్ప చిన్నారులకు డ్రాయింగ్ బుక్స్, కలర్ పెన్సిల్స్, ఆట వస్తువులను బహూకరించారు. బాల సదన్‌కు రెండు టేబుల్ ఫ్యాన్లు, పిల్లల పాల కోసం ఐదు లీటర్ల హాట్ ఫ్లాస్కులు బహూకరించారు. ఈ పోటీలకు న్యాయవాది దిట్టకవి రామ్‌చంద్, నకీ బ్ అహ్మద్, సప్పా రమేష్‌లు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో బెజవాడ బార్ అధ్యక్షుడు ఏకే బాషా, న్యాయవాదులు, జాయింట్ సెక్రటరీ జి.వరాహలక్ష్మి, పాల్గొన్నారు.

వీపీ సిద్ధార్థ పబ్లిక్‌స్కూల్‌లో..

మొగల్రాజపురం: స్థానిక వీపీ సిద్ధార్థ పబ్లిక్‌స్కూల్‌లో నెహ్రూ చిత్రపటానికి నివాళులు అర్పించి జ్యోతి వెలిగించారు. అనంతరం తరగతిలో ప్రతిభ చూపిన, నూరు శాతం హాజరు ఉన్న సబ్జెక్ట్ టాపర్స్‌కు బహుమతి ప్రదానం చేశారు. ఉపాధ్యాయుల హాస్యరూపకం, నృత్య ప్రదర్శనలకు విద్యార్థులు కేరింతలు కొట్టారు. విద్యార్థుల క్రికెట్ టీమ్‌తో ఉపాధ్యాయుల టీమ్ పోటీ పడ్డారు. అసెంబ్లీని ఉపాధ్యాయులే విద్యార్థుల వలే నిర్వహించారు. ప్రిన్సిపాల్ మేడా సీతారామయ్య పాల్గొన్నారు.

భారతీనగర్: గుణదల దాసరి వెంకట గిరిధర్‌కుమార్ అవంతి నగర పాలక పాఠశాల(డీవీజీకేపీ)లో ప్రధానోపాధ్యాయులు సిహెచ్ మురళీకృష్ణ ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి నగర తూర్పు మండల విద్యాశాఖ అధికారి విజయలక్ష్మి, లయన్స్ క్లబ్ ప్రతినిధులు జాస్తి ప్రసాద్, రంగా శ్రీనివాస, డాక్టర్ చండీక పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. విద్యార్థులకు మిఠాయిలు పంచారు. ఏసీబీసీ కాలనీ రేగుల అనురాధ ఎలిమెంటరీ స్కూల్లో ప్రధానోపాధ్యాయులు పి. వెంకయ్య ఆధ్వర్యంలో నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు.



రేగుల అనురాధ వీఎంసీ పాఠశాలలో నెహ్రూ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఉపాధ్యాయులు



కృష్ణలంక సుధాకర్స్ ఐడియల్ స్కూల్‌లో విజేతలతో పాఠశాల ఉపాధ్యాయులు, యాజమాన్యం

20వ డివిజన్‌లో ఫ్రైడే డ్రై డే

కృష్ణలంక, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : 20వ డివిజన్‌లోని ఇందిరా కాలనీ క్రాస్ రోడ్డు, కృష్ణలంక ప్రాంతాల్లో వీఎంసీ సిబ్బంది ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. దోమల వల్ల కలిగే వ్యాధుల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలు తమ ఇళ్లలో ఉన్న నీటి నిల్వలను శుభ్రం చేస్తూ ప్రతి ఫ్రైడే, డ్రైడే నిర్వహించాలని, వారికి అవగాహన కల్పిస్తూ దోమలు పెరగకుండా యాంటీ లార్వా ఆపరేషన్లు నిర్వహించారు. బయాలజిస్ట్ కామేశ్వరరావు, హెల్త్ అసిస్టెంట్ బలరామ్ సింగ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, మలేరియా సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

భారతీనగర్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : రింగ్‌రోడ్డు సెక్షన్ పరిధిలోని విద్యుత్‌లైన్ల మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ నిలిపివేయనున్నట్లు గుణదల సబ్‌స్టేషన్ కార్యనిర్వాహక ఇంజనీర్ పి.హరిబాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రఘుగార్డెన్ రోడ్డు, మౌలానా స్ట్రీట్, పప్పుల మిల్లు రోడ్డు, పండరీపురం 1 నుంచి 9 రోడ్లు, కరివేపాకు తోట పరిసర ప్రాంతాల్లో విద్యుత్ నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

సాఫ్ట్ టెన్నిస్ విజేతలకు అభినందనలు



విద్యార్థినులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

విజయవాడ కల్చరల్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): శ్రీ దుర్గామల్లేశ్వర సిద్ధార్థ మహిళా జూనియర్ కళాశాలలో సీనియర్ ఇంటర్ విద్యార్థిని ఎస్.లీలామృత, జూనియర్ ఇంటర్ విద్యార్థిని ఎస్.గీతికలు శ్రీకాకుళంలో నవంబరు 11 నుంచి 13 వరకు జరిగిన ఎస్‌జీఎఫ్ అండర్-19 సాఫ్ట్ టెన్నిస్ కృష్ణాజిల్లా మహిళా టీమ్‌లో మొదటిస్థానంలో నిలిచారు. వీరిలో లీలామృత నేషనల్‌కి సెలక్ట్ కావడం చాలా సంతోషంగా వుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.పద్మజ తెలిపారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు వీరిని అభినందించారు.

20న జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ప్రదర్శన

మొగల్రాజపురం, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 20 న జరిగే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ తూర్పు సిటీ ఆధ్వర్యంలో ఏడో డివిజన్‌లో శుక్రవారం పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు వి. గురుమూర్తి, కార్యదర్శి వీబీ రాజు, పట మట ముర హరి, మురారి, కార్మికులు పాల్గొన్నారు.

VEERAMACHANENI PADDAYYA
SIDDHARTHA PUBLIC SCHOOL
Moghalrajapuram, Vijayawada. Ph: 866-2471678, website: www.vpspsvja.ac.in
Affiliated to Central Board of Secondary Education, New Delhi)
Sponsored by: Siddhartha Academy of General & Technical Education, Vijayawada-10

ADMISSION NOTIFICATION
BALAVATIKA – II (Lower Kinder Garten)

Applications are invited from eligible candidates for admission to BALAVATIKA- II (Lower Kinder Garten) for the coming academic year 2026-2027 in Veeramachaneni Paddayya Siddhartha Public School, Moghalrajapuram, Vijayawada-520010. Application forms, along with the Prospectus, can be had from the School Office in person on payment of Rs.200/- or by post on payment of Rs.250/- on all working days. **Applications are issued up to 24-11-2025 between 9.30 AM and 12.00 Noon.**

The children who have completed 3 years of age (as on 01.04.2026 but not above 5 years (i.e.. born between 01.04.2021 and 31.03.2023 are only eligible for admission into BALAVATIKA- II (LKG). The School is affiliated to Central Board of Secondary Education, New Delhi and runs Classes from L.K.G. to XII.

Filled-in application forms, with all necessary enclosures, may be submitted in the office of the School between 2.30 PM and 4.30 PM on all working days and between 9.30 AM and 12:00 Noon on Saturdays.

The last date for receipt of filled-in application forms is 4.00 PM on 29th November 2025.

Vijayawada,
Dt. 14-11-2025
Sd/- P.LAKSHMANA RAO
SECRETARY

సాంకేతిక పరిజ్ఞానాన్ని అలవర్చుకోవాలి

● కేయూ విశ్రాంత ప్రొఫెసర్ ఎంవీ బసవేశ్వర రావు



మాట్లాడుతున్న కృష్ణా విశ్వవిద్యాలయం విశ్రాంత ప్రొఫెసర్ ఎంవీ బసవేశ్వర రావు

గుణదల, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): విద్యార్థి దశనుంచే ప్రతి ఒక్కరూ సాంకేతికతను అందిపుచ్చుకుంటేనే భవిష్యత్ ఉంటుందని కృష్ణా విశ్వవిద్యాలయం విశ్రాంత ప్రొఫెసర్ ఎంవీ బసవేశ్వర రావు తెలిపారు. స్థానిక ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీకళాశాలలో శుక్రవారం వృక్షశాస్త్ర, రసాయన శాస్త్ర జాతీయ సదస్సు ప్రారంభ కార్యక్రమం జరిగింది. రెండు రోజులపాటు జరగనున్న ఈ కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుంచి పలు కళాశాలల అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ రంగంలో రాణించాలన్నా ఏఐ, ఎంఎల్ వంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని అలవర్చుకుంటేనే భవిష్యత్ ఉంటుందని తెలిపారు. పట్టుదల, పోటీతత్వం అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. 100కి పైగా పరిశోధనా పత్రాలు సమర్పణ జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఆర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.భాగ్యలక్ష్మి, వృక్షశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ జి.స్వప్న, జీవరసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ సయ్యద్ వజహ తహసీన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు తెలుసుకునేందుకే ప్రజాదర్బార్

ఎమ్మెల్యే గద్దె

భారతీనగర్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): సామాన్య ప్రజల సమస్యలను ప్రజాప్రతినిధులు, అధికారులు నేరుగా తెలుసుకునేందుకు ప్రజాదర్బార్‌ను కూటమి ప్రభుత్వం నిర్వహిస్తోందని, దీని ద్వారా ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరిస్తామని తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ తెలిపారు. శుక్రవారం తూర్పు ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే గద్దె ప్రజాదర్బార్‌ను నిర్వహించారు. ప్రజల నుంచి వచ్చిన 200 అర్జీలను తీసుకొని వారి సమస్యలను పరిష్కరించాల్సిందిగా ఆయా విభాగాల అధికారులను ఎమ్మెల్యే కోరారు. ఇదే కార్యక్రమంలో ముగ్గురికి ఆర్థిక సహాయాన్ని గద్దె అందజేశారు. మెగా గ్రీవెన్స్‌లో ప్రజలు తెలియజేసిన ప్రతి సమస్యను అధికారులు ఆన్‌లైన్ చేస్తారని, ఆన్‌లైన్ ద్వారా ప్రతి సమస్య ముఖ్యమంత్రికి చేరుతుందని తెలిపారు. మెగా గ్రీవెన్స్ సెల్ కోసం ప్రభుత్వం అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో ప్రత్యేకంగా ఒక సచివాలయాన్ని ఏర్పాటు చేసిందన్నారు. త్వరలో అన్ని డివిజన్లలోనూ ఈ గ్రీవెన్స్ డే నిర్వహిస్తామని, స్థానికంగా ఉన్న సమస్యలను ఆ డివిజన్ కార్యాలయంలోనే ఫిర్యాదు చేస్తే వెంటనే పరిష్కరించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్, సర్కిల్-3 డీఎస్ఎస్ శ్రీనివాస్, తూర్పు మండల తహసీల్దార్ రోహిణి దేవి, స్వర్ణాంధ్ర విజన్ విజయవాడ యూనిట్ యంగ్ ప్రొఫెషనల్ ఎం.దుర్గా శాంతి, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, కార్పొరేషన్ల ఛైర్మన్లు, కార్పొరేటర్లు, పార్టీ డివిజన్ ప్రెసిడెంట్లు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



ప్రజాదర్బార్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

డ్రెయినేజీల నిర్మాణానికి రూ.80కోట్లు కేటాయింపు

తూర్పులో డ్రెయినేజీ వ్యవస్థను మెరుగుపరచడం, కొత్త డ్రెయినేజీల నిర్మాణానికి రూ.80కోట్లను కేటాయించామని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ తెలిపారు. తూర్పు పరిధిలోని 3వ డివిజన్ నాగార్జున నగర్, మహానాడు రోడ్డు, జెమిని భవన్ వెనుక ప్రాంతాల్లో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ శుక్రవారం పర్యటించారు. ఈ డివిజన్‌లో రోడ్డు, డ్రెయినేజీ నిర్మాణానికి ఎమ్మెల్యే గద్దె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరెన్సీనగర్ ఏరియాలో, పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్డులో, మదర్‌థెరెస్సా జంక్షన్ దగ్గర, బెంజిసర్కిల్ దగ్గర మురుగునీరు, వర్షం నీటిని మళ్లించేందుకు డ్రెయిన్ల నిర్మాణానికి వివిధ ప్యాకేజీల రూపంలో మొత్తం రూ.80కోట్లు కేటాయించామన్నారు. ఈ డివిజన్‌ను తాను దత్తత తీసుకున్నానని అందువల్ల ఈ డివిజన్‌లోని ప్రతి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

20, 21, 22 డివిజన్లకు

టీడీపీ అధ్యక్షులుగా శ్రీను, అప్పన్న, అన్నారావు



కొర్రా అప్పన్న, 21వ డివిజన్



పెద్ది అన్నారావు, 22వ డివిజన్



గళ్లా శ్రీను, 20వ డివిజన్

కృష్ణలంక, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): కృష్ణలంక 20, 21, 22 డివిజన్లకు టీడీపీ డివిజన్ అధ్యక్షులుగా గళ్లా శ్రీను, కొర్రా అప్పన్న, పెద్ది అన్నారావులను నియమిస్తూ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన 20వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు గళ్లా శ్రీను మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన మోటేపల్లి చిన్నా, ఎమ్మెల్యే గద్దెలకు కృతజ్ఞతలు తెలియజేశారు. 21వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు కొర్రా అప్పన్న మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన వేములపల్లి రంగారావు, రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి గొరిపర్తి నామేశ్వరరావు, ఎమ్మెల్యే గద్దెలకు కృతజ్ఞతలు తెలియజేశారు. 22వ డివిజన్ అధ్యక్షుడు పెద్ది అన్నారావు మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే గద్దె, డివిజన్ పార్టీ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసే కూటమి అభ్యర్థులెవరైనా సరే వారి గెలుపునకు కృషి చేస్తామని తెలిపారు.

సెంటు స్థలం పేరుతో జేబులు నింపుకొన్న జగన్

● శొంఠి శివరామ ప్రసాద్‌గౌడ్ విమర్శ

వన్‌టౌన్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): జగన్ రెడ్డి అబద్ధాలను వండి వార్చడంలో తనకు తానే సాటి అని రాష్ట్ర గౌడ వెల్ఫేర్, డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి శివరామ ప్రసాద్‌గౌడ్ ఎద్దేవా చేశారు. టీడీపీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సెంటు స్థలం పేరుతో జగన్ రెడ్డి, వైసీపీ నాయకులు ఊరి చివర, చెరువుల దగ్గర, శ్మశానాలు దగ్గర పేదలకు ఇచ్చి, అది కూడా వేల కోట్ల రూపాయలు స్కామ్ చేసి జేబులు నింపుకున్నారని విమర్శించారు. సెంటు స్థలం పేరుతో జగన్‌రెడ్డి పట్టా ఇచ్చాడు కానీ, స్థలం ఎక్కడుందో తెలియక రాష్ట్ర ప్రజలు గందరగోళానికి గురయ్యారన్నారు. స్కామ్‌లు చేసి ప్రభుత్వ సొమ్మును కాజేయడంలో జగన్ రెడ్డి పీహెచ్‌డీ చేశాడని ఎద్దేవా చేశారు. బీసీ గౌడ సాధికారిక జిల్లా కన్వీనర్ పామర్తి కిషోర్ బాబు, తాడిశెట్టి ప్రసాద్, వీరంకి కుటుంబరావు, ఎస్.నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిని అనూషకు అభినందనలు



అనూషను అభినందిస్తున్న అకాడమీ సెక్రటరీ లక్ష్మణరావు, తదితరులు

మొగల్రాజపురం, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): ఆసియా క్రీడలలో సాఫ్ట్ టెన్నిస్ పోటీలలో పీబీ సిద్ధార్థ ఎంబీఏ ప్రథమ సంవత్సర విద్యార్థి ఎస్. అనూష పలు విభాగాల్లో పతకాలు సాధించడం అభినందనీయం అని సిద్ధార్థ అకాడమీ కార్యదర్శి పాలడుగు లక్ష్మణరావు తెలిపారు. శుక్రవారం కళాశాల నిర్వహించిన అభినందన కార్యక్రమం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల గ్రేటర్ నోయిడాలో నిర్వహించిన రెండో ఇండియన్ ఇంటర్నేషనల్ సాఫ్ట్ టెన్నిస్‌లో రజత పతకం, మొదటి దక్షిణాసియా పోటీల్లో టీం ఈవెంట్‌లో స్వర్ణం, వ్యక్తిగత ఈవెంట్‌లో రజితం సాధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమీ అధ్యక్షుడు మలినేని రాజయ్య, కన్వీనర్ నిమ్మగడ్డ లలిత్‌ప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్, డైరెక్టర్ వేమూరి బాబూరావు, డీన్ ఆచార్య రాజేష్, క్రీడా విభాగాధిపతి డాక్టర్ టీపీబీ కృష్ణారెడ్డి అనూషను అభినందించారు.

స్వచ్ఛ తాహి సేవలో ఆల్ ఇండియా సర్వీసెస్ ట్రైనీలు



కార్పొరేషన్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): ఆటోనగర్, అజిత్‌సింగ్ నగర్, పటమట రెల్లీ కాలనీ తదితర ప్రాంతాల్లో శుక్రవారం జరిగిన స్వచ్ఛ తాహి సేవ కార్యక్రమంలో ఆల్ ఇండియా సర్వీసెస్ ట్రైనీ ఆఫీసర్లు పాల్గొన్నారు. నగరపాలక సంస్థ ఇన్‌చార్జి కమిషనర్ డాక్టర్ డి.చంద్రశేఖర్‌తో కలిసి వారు పర్యటించారు. శ్రమదానం చేసి, స్వయం సహాయక బృందాల వ్యాపార కేంద్రాలను సందర్శించారు. రాగ మిత్ర మహిళా సమాఖ్యలోని కె. రాజకుమారి చేస్తున్న విస్తరాకుల వ్యాపారం, వి.యామినీ రాణి చేస్తున్న వాటర్ ప్లాంట్ వ్యాపారాలను పరిశీలించి వారితో మాట్లాడారు. పటమటలోని అన్న క్యాంటీన్‌ను సందర్శించారు. అనంతరం అజిత్‌సింగ్‌నగర్‌లోని గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్ పరిశీలించారు. ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ, వీధి కుక్కలకు బర్త్‌కంట్రోల్ ఆపరేషన్లు, సంపదను సృష్టించే అజిత్‌సింగ్‌నగర్ గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్లోని వివిధ ప్లాంట్ల గురించి తెలుసుకున్నారు. కార్యక్రమంలో చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు, చీఫ్ ఇంజనీర్ ఇన్‌చార్జి పి.సత్యకుమారి, జోనల్ కమిషనర్ కె. ప్రభుదాస్, ప్రాజెక్ట్ ఆఫీసర్ పి. వెంకటనారాయణ, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి. సోమశేఖర్ రెడ్డి, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసరు పాల్గొన్నారు.

NAVRANG A/c
నేడే చూడండి
లవ్ OTP
తెలుగు రోజూ 1 ఆట
11-30AM
GRAND GALA 2ND WEEK
PREDATOR BADLANDS
తెలుగు 3డీ - రోజూ 3 ఆటలు
3-00PM, 6-45PM, 9-45PM
ONLINE TICKETS AVAILABLE IN "BOOK MY SHOW"

నేడే చూడండి
RAM CINEMAS
4K DIGITAL LASER, DOLBY ATMOS
(FORMERLY RAMGOPAL THEATRE)
GUNADALA, VIJAYAWADA
కాంత
తెలుగు రోజూ 4 ఆటలు : 11-20AM, 2-45PM, 6-30PM, 10-00PM
శివ
తెలుగు రోజూ 2 ఆటలు : 11-45 AM, 6-45PM
జిగ్రీస్
తెలుగు రోజూ 2 ఆటలు : 2-45PM, 9-45PM
BOOK YOUR TICKETS IN "BOOK MY SHOW"

నేడే చూడండి
అప్సర సినిమా
రోజూ : 2 ఆటలు
11-30AM, 6-30PM
రోజూ : 2 ఆటలు
2-30PM, 9-45PM
www.bookmyshow.com

Capital CINEMAS 4K
TRENDSET MALL, BENZ CIRCLE
Book Online Tickets: Paytm TICKETNEW
NOW SHOWING
SHIVA - TELUGU : 8:00 AM,11:00 AM,1:55 PM, 4:50 PM,7:45 PM, 10:45 PM
KAANTHA - TELUGU : 8:00 AM,9:00 AM, 11:00 AM,12:10 PM,2:00 PM, 3:20 PM,6:00 PM, 6:30 PM,8:00 PM,9:40 PM, 11:00 PM
JURASSIC WORLD REBIRTH - TELUGU 9:45 AM,10:00 AM,10:10 AM,10:40 AM,10:50 AM
DEMON SLAYER KIMETSU NO YAIBA THE - (TEL) 12:40 PM,12:50 PM,1:00 PM
THE GIRLFRIEND (U/A) - TELUGU 1:40 PM,4:30 PM,7:40 PM,10:40 PM
JIGRIS - TELUGU : 2:00 PM,7:00 PM,1:00 AM
SPIDER-MAN 2 - ENGLISH 4:00 PM
DE DE PYAAR DE 2 - HINDI : 4:10 PM, 7:20 PM, 10:20 PM
THE RUNNING MAN (A)- ENGLISH 4:40 PM,7:30 PM, 10:30 PM
GATHA VAIBHAVAM - TELUGU 5:00 PM
SPIDER-MAN 3 - ENGLISH 10:00 PM
JATADHARA - TELUGU 10:55 PM
SANTHANA PRAPTHIRASTHU - TELUGU 8:00 PM

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

GOLD FINANCE
» బంగారం కొనబడును, బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు తీసుకుంటాం. (స్పాట్ క్యాష్) సంప్ర : 88024 89999
AJB-259767

DISTANCE EDUCATION
» శ్రీనివాస డిస్టెన్స్ ఎడ్యుకేషన్: 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్శిటీ ద్వారా BA, B.Com, B.Sc., M.Com, MBA, MCA. ✆ 99493 08940
AJB-235793

స్థలం అమ్మకం
» విజయవాడ, ఏలూరు రోడ్డుకు ఆనుకొని SRR కాలేజీ ప్రక్కన 480 చ.గ. స్థలం, పడమర ఫేస్ అమ్మకమునకు కలదు. సంప్ర సెల్ : 93999 96959, 93934 75164
AJB-259810

TO-LET COMMERCIAL
» విజయవాడ BRTS రోడ్ ఉత్తర ఫేసింగ్ 1st & 2nd ఫ్లోర్, 3620 sft. ఆఫీసులకు, బ్యాంక్‌లకు అద్దెకు ఇవ్వబడును. సంప్ర : సెల్ : 93999 96959, 93934 75164
AJB-259811

LEASE (OR) RENT
» 2.75 Acres Comm Land Suitable for School or College or Warehouse, Off NH 205, 15 Mts from Tirupati. Cont : 9445253860
AJG-267409

BUILDING FOR SALE
» విజయవాడ, గవర్నర్‌పేట, పొలసత్తివారి వీధి, డోర్ నెం.27-31-3లో గల 156 గజాల స్థలములో ఉన్న జి+3 బిల్డింగ్ అమ్మకమునకు కలదు. 4 కార్ల పార్కింగ్ సౌకర్యం కలదు. ✆ 99481 14455
AJB-259809

FOR SALE
» VJA గాంధీనగర్, అలంకార్ హోటల్ ఎదురుగా-2 షాపులు, నంది పూస్, మెట్రో షాపు శైలజా థియేటర్ రోడ్డు, రవి పునుగులు ఎదురుగా 2 షాపులు అమ్మబడును. సెల్ : 86606 77987
AJB-341

FLAT FOR SALE
» విజయవాడ బందరు రోడ్ బస్ టెర్మినల్ వద్ద, వసిష్ఠ ఎన్‌క్లేవ్‌లో E/F 3BHK సూపర్ డీలక్స్ ఫ్లాట్ 2050 sft అమ్మకం. UDS 60.5 sq.yards సెల్ : 98663 09134
AJB-235947
» విజయవాడ, కుమ్మరిపాలెం సెంటర్‌లో, లోటస్ బెకెండ్ అపార్టుమెంట్ 5th ఫ్లోర్‌లో, తూర్పు ఫేస్ 2 BHK ఫ్లాట్ అమ్మకం. ఫుల్లీ ఫర్నిష్డ్. సెల్ : 94401 75561
AJB-1550

PLOT FOR SALE
» రాయనపాడు రవి కల్పతరు వెంచర్‌లో, తూర్పు ఫేసింగ్, 3 ప్రక్క ప్రక్క 570 చ.గజాలు ప్లాట్స్ అమ్మకం. వివరాలకు సంప్ర. సెల్ : 94401 75561
AJB-1549

SERVICES
» దోమలు రాకుండా అల్యూమినియం మెష్ డోర్లు, విండోస్ చేయబడును. కానూరు, న్యూ ఆటోనగర్, విజయవాడ సంప్ర: 89853 55799
AJB-500

WANTED
» Kotak నూతన బ్యాంక్ నందు పనిచేయుటకు Rretired, VRS teachers మరియు గృహిణులు కావలెను. అర్హత: SSC To PG. సంప్రదించండి: సెల్: 99660 13779
AJB-235792

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నిర్వహించబడిన /క్లెయిమ్స్‌కు, ఎట్టి వ్యవహారిక మోసాలకు ప్రకటనదారునితో జరుపుబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం
REAL ESTATE | SITUATION VACANT | TO LET | AUTOMOTIVE | COMPUTERS | HEALTH CARE | EDUCATION | ENTERTAINMENT
రూ. 290/-
కలర్ 30% EXTRA
1 టౌన్ : 99854 09286, పటమట : 99854 11868,
ఎం.జి.రోడ్, గొల్లపూడి : 99854 85777
మధురానగర్, ఎస్.ఎన్.పురం, గాంధీనగర్ : 99854 11733,
గన్నవరం, కంకిపాడు : 99854 11733, 99854 09240

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కోసం సంప్రదించాల్సిన నెంబర్లు
✆ 99854 11868, 99854 85777

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావాల్సిన వారు ఈ కింది నెంబర్లను సంప్రదించగలరు
✆ సర్క్యులేషన్ మేనేజర్ 9985411604,
డీజీఎం : 9885821929, జీఎం : 99854 11234

నితీశే సీఎం?



» మరోసారి ఆయనకే పగ్గాలు ఖాయమంటున్న ఎన్డీయే వర్గాలు

» కేంద్రంలో ప్రభుత్వ మనుగడకు జేడీయూ ఎంపీలే కీలకం

న్యూఢిల్లీ, నవంబరు 14: బిహార్‌లో బీజేపీకి జేడీయూ కన్నా ఎక్కువ సీట్లు వచ్చినా.. అధికారంలో కొనసాగడానికి గతంలోలాగా జేడీయూ అవసరం అంతగా లేకపోయినా.. ఈసారి కూడా నీతీశే సీఎం అయ్యే అవకాశం ఉందని, ఆయన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మోదీ హాజరవుతారని ఎన్డీయే వర్గాలు చెబుతున్నాయి. బీజేపీ నేత రామ్ కృపాల్ యాదవ్, ఎల్జేపీ ఎంపీ శాంభవి చౌదరి, హిందుస్థానీ అవామ్ మోర్చా నేత జితన్ రామ్ మాంఝీ వంటివారు నీతీశే సీఎం అవుతారని, అందులో సందేహం లేదని తేల్చిచెబుతున్నారు. మహిళలు, దళితులు, అత్యంత వెనుకబడిన వర్గాల్లో (ఈబీసీలు) నీతీశ్‌కున్న పట్టు.. ప్రస్తుత ఘన విజయంలో ఆయా వర్గాల పాత్ర నేపథ్యంలో.. బీజేపీ ఆయన్ను కాదని మరొకరిని సీఎంగా చేయలేదని ఎన్డీయే వర్గాలు పేర్కొంటున్నట్లు తెలుస్తోంది. వీటన్నింటికీ మించి.. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వంలో జేడీయూ ఎంపీలు అత్యంత కీలకం. బీజేపీ, టీడీపీ తర్వాత అత్యధికంగా ఎంపీలు ఉన్నది ఆ పార్టీకే. ఆ కోణంలో కూడా బీజేపీ తప్పనిసరి పరిస్థితుల్లో నీతీశ్‌కు సీఎం పీఠం అప్పజెప్పక తప్పదని రాజకీయ నిపుణులు గుర్తుచేస్తున్నారు. అయితే.. ఐదేళ్లూ నీతీశ్ ఆ పదవిలో ఉండకపోవచ్చని.. బీజేపీకి వరుసగా రెండు ఎన్నికల్లో జేడీయూ కన్నా ఎక్కువ స్థానాలు వచ్చిన నేపథ్యంలో ఒకటి-రెండేళ్లు మాత్రమే ఆయన్ను సీఎంగా ఉండనిచ్చి, తర్వాత తమ పార్టీ నేతను సీఎంగా చేయడానికి బీజేపీ ప్రయత్నిస్తుందని కొందరు అంచనా వేస్తున్నారు. నీతీశ్‌కుమార్ ఆరోగ్య పరిస్థితి సరిగ్గా లేదని.. జేడీయూలోనే కొందరు నేతలు ఆయన ప్రభుత్వాన్ని నడపడానికి అవసరమైనంత ఫిట్‌గా లేరని భావిస్తున్నట్లు సమాచారం. దీన్ని సాకుగా చూపి బీజేపీ తమ పార్టీకి చెందిన నేతను ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోబెట్టే ప్రయత్నం చేయొచ్చని విశ్లేషిస్తున్నారు.

నితీశ్ సీఎం అయితే.. పదోసారి!

గిట్టనివాళ్ల దృష్టిలో నీతీశ్ కుమార్.. పదే పదే జట్టును మార్చే 'పల్టూ రామ్'! దశాబ్దాల తరబడి సాగిన ఆటవిక పాలనలో మగ్గిన బిహార్ ప్రజలకు మాత్రం.. ఆయన అభివృద్ధి రుచి చూపిన 'సుశాసన్ బాబు'! అందుకే ఆయన ఎన్నిసార్లు రాజకీయ పిల్లిమొగ్గలు వేసినా.. ఒకసారి బీజేపీతో, మరొకసారి ఆర్జేడీతో.. మళ్లీ అంతలోనే బీజేపీతో కలిసి రాజకీయం చేసినా.. బిహార్ ప్రజల దృష్టిలో మాత్రం ఆయన పరపతి ఏ మాత్రం తగ్గలేదు. 2000 సంవత్సరంలో తొలిసారి సీఎం పదవిని చేపట్టి.. అందులో కేవలం వారం రోజులే(2000 మార్చి 3 నుంచి మార్చి 10 దాకా) ఉన్న నీతీశ్.. సభలో తన పార్టీకి తగిన మెజారిటీ లేకపోవడంతో రాజీనామా చేశారు. 2005లో మరోసారి సీఎం అయ్యి ఐదేళ్లూ పాలించారు. 2010 నవంబరు నుంచి 2014 మే దాకా మూడోసారి సీఎంగా వ్యవహరించారు. ఆ ఏడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో జేడీయూకి కేవలం 2 సీట్లే రావడంతో సీఎం పదవికి రాజీనామా చేసి జితన్ రామ్ మాంఝీని ముఖ్యమంత్రిని చేశారు. మళ్లీ 2015 ఫిబ్రవరిలో ఆయన్ను తప్పించి తానే సీఎం అయ్యారు. ఆ ఏడాదిలో బిహార్ అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో జనతా పరివార్ అలయన్స్ గ్రూప్ తరఫున సీఎంగా పాలనాపగ్గాలు చేపట్టారు. 2017 దాకా ఆ కూటమి తరఫునే సీఎంగా ఉన్న నీతీశ్.. 2017 జూలై నుంచి 2020 నవంబరు దాకా బీజేపీతో కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేసి సీఎంగా ఉన్నారు. మళ్లీ 2020లో బీజేపీతో కలిసి పోటీ చేసి ఆ ఏడాది నవంబరులో ఏడోసారి సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు. 2022లో ఎన్డీయే కూటమిని వదిలి మహాగఠ్బంధన్‌తో జట్టుకట్టి.. ఆ ఏడాది ఆగస్టులో ఎనిమిదోసారి సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు. మళ్లీ 2024 జనవరిలో ఎన్డీయేతో చేతులు కలిపి మరోసారి సీఎం అయ్యారు. అలా ఇప్పటికి తొమ్మిదిసార్లు ఆయన సీఎం అయ్యారు. ఇప్పుడు మరోసారి ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపడితే.. పదోసారి ఆ పదవిని చేపట్టినట్టు అవుతుంది. నీతీశ్ విషయంలో మరో రికార్డు ఏంటంటే.. ఇప్పటికి దాదాపు 20 ఏళ్లపాటు బిహార్‌కు సీఎంగా వ్యవహరించిన ఆయన ఆ రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికైంది రెండుసార్లే. 1985లో ఒకసారి.. 1995లో మరోసారి ఆయన ఎమ్మెల్యే అయ్యారు. కానీ తొలిసారి సీఎం అయింది 2000లో. అప్పట్నుంచీ ఇప్పటిదాకా.. తొమ్మిదిసార్లూ ఆయన విధాన పరిషత్తు (శాసనమండలి) సభ్యుడుగానే సీఎం పదవి చేపట్టారు.

ఇదిగో రూ.10వేలు..

» ఎన్నికలకు కాస్త ముందు సీఎం నితీశ్ ఎత్తుగడ

» సీఎం మహిళా రోజ్‌గార్ యోజన కింద 2.72 కోట్ల మహిళల ఖాతాలో డబ్బులు వేసిన నితీశ్

పట్నా, నవంబరు 14: "నేను సీఎంగా గెలిస్తే ఈ పథకం అమలు చేస్తానని హామీ ఇస్తున్నా" అనడం వేరు.. "ఇదిగో హామీ ఇస్తున్నాను.. అమలు కూడా చేస్తున్నాను" అని చెప్పడం వేరు! ఇందులో రెండో మాటను చెప్పి.. ఓటర్ల మనసు కొల్లగొట్టింది ఎన్డీయే సీఎం అభ్యర్థి నితీశ్ కుమార్! ఇదే బిహార్‌లో ఎన్డీయేను అధికారం నిలబెట్టుకునేలా చేసింది. అప్పటికి బిహార్‌లో ఎన్నికల హడావుడి మొదలై.. వేడి రాజుకుంటోంది. షెడ్యూల్ మాత్రం ఇంకా విడుదల కాలేదు.. తమను గెలిపిస్తే.. 'మై బహిన్ సమ్మాన్ యోజన' అనే పథకం కింద అర్హులైన మహిళలకు ప్రతినెలా రూ.2,500 ఇస్తామని మహాగఠ్‌బంధన్ తరఫు సీఎం అభ్యర్థి తేజస్వీ యాదవ్ ప్రకటించారు. నితీశ్ వెంటనే పావులు కదిపారు. మహిళలూ ఈ డబ్బుతో స్వయం ఉపాధి పొందండి అంటూ 'ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన' పథకాన్ని తెరపైకి తెచ్చారు. బిహార్ వ్యాప్తంగా 2.72 కోట్ల మహిళల ఖాతాల్లో రూ.10వేల చొప్పున డబ్బులు వేశారు. ఆ తర్వాత కొన్ని రోజులకే కేంద్రం.. బిహార్ ఎన్నికల షెడ్యూల్‌ను ఖరారు చేసింది. నితీశ్ ఈ ఒక్క ఎత్తుగడే ఎన్నికల వార్‌ను వన్‌సైడ్ చేసేసింది. ఇండీ కూటమి.. 'ఇంటికో ప్రభుత్వ ఉద్యోగం ఇస్తాం' అని ఆర్భాటంగా ప్రకటించింది. అయితే ఈ హామీని ఆర్జేడీ మద్దతుదారులే నమ్మలేదంటూ బాగా ప్రచారం జరిగింది. తేజస్వీ మరో హామీ గుప్పించారు. గృహ వినియోగం కోసం అర్హులైన కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు ఇస్తామని హామీ ఇచ్చారు. నితీశ్ ఇక్కడ వ్యూహాత్మకంగా పావులు కదిపారు. తాను మళ్లీ అధికారంలోకొస్తే 125 యూనిట్ల చొప్పున ఉచితంగా విద్యుత్తు ఇస్తానని చెప్పారు.

కాంగ్రెస్ ఇక ముక్కలే

» కాంగ్రెస్ పరాన్నజీవి పార్టీగా మారింది

» బిహార్ విజయోత్సవ సభలో ప్రధాని మోదీ వ్యాఖ్యలు




న్యూఢిల్లీ, నవంబరు 14: కాంగ్రెస్ పార్టీ పరాన్నజీవిగా మారిందని, త్వరలో ముక్కలు కాబోతోందని ప్రధాని మోదీ చెప్పారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే ఘన విజయం సాధించడంతో ఢిల్లీ బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన విజయోత్సవ సభలో మోదీ ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ ముస్లింలీగ్-మావోయిస్ట్ కాంగ్రెస్‌లా మారిందన్నారు. కాంగ్రెస్ నకరాత్మక అజెండాతో ఆ పార్టీతో జతకట్టిన పార్టీలన్నింటినీ ముంచుతోందని, జాగ్రత్తగా ఉండాలని ఆయా పార్టీల నేతలకు సూచించారు. కాంగ్రెస్ నేతలే ఆ పార్టీ అధిష్ఠాన విధానాలను వ్యతిరేకిస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ త్వరలో మరోసారి ముక్కలు కాబోతుందన్నారు. 2014 నుంచి ఇప్పటివరకు జరిగిన 3లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కనీసం మూడంకెల సీట్లను సాధించలేకపోయిందని మోదీ ఎద్దేవా చేశారు. తుష్టీకరణ రాజకీయలను, అబద్ధాలను తిరస్కరించి బిహార్ ఓటర్లు సుపరిపాలనకు పట్టం కట్టారని చెప్పారు. విపక్షాల ఎంవై(ముస్లిం-యాదవ్) సూత్రం మతపరమైనదని, అయితే ఎన్డీయే ఎంవై ఫార్ములా సామాజిక సంక్షేమం, న్యాయాన్ని సాధించేదన్నారు. తాజా విజయంతో బిహార్ మహిళలు, యువత ఎన్డీయేకు కొత్త ఫార్ములా ఇచ్చారని మో దీ చెప్పారు. బిహార్‌లో ఇక ఎప్పటికీ జంగిల్‌రాజ్ ప్రభుత్వం తిరిగి రాదన్నారు. ఈ విజయం పశ్చిమబెంగాల్‌లో బీజేపీ విజయానికి మార్గం సుగమం చేసిందన్న ప్రధాని.. బెంగాల్‌లో జంగిల్‌రాజ్‌ను తొలగిస్తామన్నారు.

డబుల్ ఇంజన్ సెంచరీ

(మొదటి పేజీ తరువాయి)

సాధించారు! గత ఎన్నికల్లో కేవలం ఒక్క సీటుకే పరిమితమైన ఆయన.. ఈసారి 28 సీట్లలో పోటీ చేసి 19 స్థానాల్లో తన పార్టీని గెలిపించారు. ఇక, సీఎం నితీశ్ కుమార్ నేతృత్వంలోని జేడీయూ కూడా 101 సీట్లలో పోటీ చేసి 85 స్థానాల్లో గెలుపును సొంతం చేసుకుంది. ప్రధాని మోదీ చరిష్మా, సుశాసన్‌బాబుగా నితీశ్‌కుమార్‌కు ఉన్న పేరు, కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్డీయే డబుల్ ఇంజన్ సర్కారుతో అభివృద్ధి అనే నినాదాలు కూటమికి ఘన విజయం కట్టబెట్టాయి. బిహార్లో కాంగ్రెస్, ఆర్జేడీ కూటమి తుడిచిపెట్టుకుపోయింది! గత అసెంబ్లీ ఎన్నికల్లో 110 సీట్లు సాధించిన ఆ కూటమి ఈసారి అందులో మూడోవంతు(35)కే పరిమితమైంది! శకునం చెప్పే బల్లి కుడితిలో పడినట్లు.. మోదీ, జగన్, మమత, స్టాలిన్ తదితరులను గెలిపించానని చెప్పుకొన్న ప్రశాంత్ కిశోర్ వ్యూహాలు సొంత రాష్ట్రం బిహార్లో పని చేయలేదు! జన సురాజ్ పేరిట పార్టీ పెట్టి.. పాదయాత్ర చేసి.. ఎన్నికల బరిలోకి దిగిన ఆయనను బిహారీలు ఏమాత్రం పట్టించుకోలేదు! ఆయన పార్టీ అభ్యర్థులు సోదిలో కూడా లేకపోవడమే ఇందుకు నిదర్శనం! వెరసి, అసెంబ్లీ ఎన్నికల్లో బిహారీలు ఎన్డీయేకు పట్టం కట్టారు. తేజస్వి ఇచ్చిన అలవిమాలిన హామీల కంటే నితీశ్ కుమార్ సుపరిపాలనకే ఓటేశారు. నిజానికి, కాంగ్రెస్, ఆర్జేడీ నేతృత్వంలోని మహా గఠ్ బంధన్ కూటమి ప్రధానంగా 'ముస్లిం-యాదవ్' ఓటు బ్యాంకును నమ్ముకుంది. వారి మద్దతుతో ఎన్నికలను గట్టెక్కవచ్చని భావించింది. కానీ, ముస్లిం, బీసీల ఓట్లు చీలిపోవడం ఆ పార్టీకి అశనిపాతమైంది. అదే సమయంలో, ఎన్డీయే మాత్రం మహిళలు, అత్యంత వెనకబడిన వర్గాలను ఆకర్షించింది. మహిళలకు ప్రత్యేకంగా పథకాలను అమలు చేయడమే కాదు.. ఎన్నికలకు కొద్ది రోజుల ముందు 'ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన' పేరిట దాదాపు 1.4 కోట్ల మందికి రూ.10 వేల చొప్పున పంపిణీ చేసింది. అంతేనా.. ఐదేళ్లుగా మద్య పాన నిషేధాన్ని సమర్థంగా అమలు చేస్తున్నారు. దాంతో, పోలింగ్ రోజు ఓటు వేయడానికి మహిళలు పోటెత్తారు. పురుషుల కంటే దాదాపు పది శాతం అదనంగా ఓటేశారు. ఎన్డీయే కూటమి విజయంలో ఇది కీలకంగా చెప్పవచ్చు. అలాగే, అత్యంత వెనుకబడిన వర్గాలు (ఈబీసీ), ఇతర వెనకబడిన వర్గాలు (ఓబీసీ) కూడా నితీశ్‌కే జైకొట్టారు. ఒకప్పుడు జంగిల్ రాజ్‌గా పిలిచే బిహార్‌కు రోడ్లు, పరిశ్రమలు తదితర మౌలిక సదుపాయాలు తీసుకొచ్చారు. ఇక, అగ్ర వర్గాలను బీజేపీ ఆకర్షిస్తే.. దళితులను చిరాగ్ పాసవాన్ నేతృత్వంలోని ఎల్జేపీ ఆకర్షించింది. ఇలా కూటమిలోని వివిధ పార్టీలు దళితులు, అగ్ర వర్గాలు, బీసీలు, మహిళలు తదితరులను ఆకర్షించడం ద్వారా ఎన్డీయే విజయ బావుటా ఎగరేసింది. ఎన్డీయే ఇప్పటికే హరియాణా, మహారాష్ట్ర, ఢిల్లీల్లో ఘన విజయాలు నమోదు చేసింది. ఇప్పుడు బిహార్లో గెలిచి బెంగాల్ దిశగా పయనిస్తోంది. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే విజయం సాధించడం వెనక చిరాగ్ పాసవాన్ కూడా కీలక పాత్ర పోషించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం ఒకే ఒక స్థానంలో గెలిచిన ఆయన పార్టీ ఈసారి ఏకంగా 28 స్థానాల్లో పోటీ చేసి 19 సీట్లలో విజయం సాధించింది. దళితులను ఎన్డీయే వైపు ఆకర్షించడంలో క్రియాశీల పాత్ర పోషించింది. ఎన్డీయే కూటమిలోని హెచ్ఏఎంఎస్ 5, ఆర్ఎల్ఎం 4 సాధించాయి. ఇక, కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల ఎజెండాగా ప్రజలకు సంబంధించిన అంశాన్ని ఎత్తుకోవడంలో ఘోరంగా విఫలమైంది. ఓటు చోరీ పేరిట హడావుడి చేసింది. ఓట్ అధికార యాత్ర పేరిట రాహుల్ గాంధీ విస్తృతంగా ప్రచారమూ చేశారు. రిజర్వేషన్లకు 50% పరిమితిని ఎత్తేస్తామని హామీ ఇచ్చారు. కానీ, ఆ పార్టీని ప్రజలు అస్సలు పట్టించుకోలేదు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సింగిల్ డిజిట్ (6)కే పరిమితం కావడం గమనార్హం. 'సర్' ప్రభావిత నియోజకవర్గాల్లోనూ ఎన్డీయేనే విజయం సాధించడం ఇక్కడ విశేషం. ఇక, తేజస్వి అధికారంలోకి వస్తే మళ్లీ జంగిల్ రాజ్ వస్తుందని ప్రజలు భయపడ్డారు. ఆ భయం ఓట్ల రూపంలో సుస్పష్టంగా కనిపించింది. 34 సీట్లకే పరిమితమైన మహా గఠ్ బంధన్ కూటమిలో జేడీయూ 25, కాంగ్రెస్ 6, సీపీఐ ఎంఎల్ 2, సీపీఐ 1 స్థానంలో మాత్రమే గెలిచాయి. ఇక ఏ కూటమిలోనూ లేని ఎంఐఎం 5 సీట్లు, బీఎస్పీ, ఐఐపీ ఒక్కో సీటు సాధించాయి. ఇక, బిహార్ ఎన్నికల్లో గేమ్ చేంజర్‌గా చెప్పుకొన్న ప్రశాంత్ కిశోర్ పార్టీ జన సురాజ్ మొత్తం 243 స్థానాల్లోనూ బరిలోకి దిగింది. కనీసం ఒక్కటంటే ఒక్క సీటు కూడా గెలుచుకోలేకపోయింది. గెలవడం మాట అటుంచితే.. ఎన్నికల్లో ఆ పార్టీ అసలు ప్రభావమే చూపించలేకపోయింది. 'మాకు వస్తే పది లోపు సీట్లు వస్తాయి. లేకపోతే 150 పైన వస్తాయి' అని ప్రశాంత్ కిశోర్ ఎన్నికల ముందు చెప్పారు. కానీ, అరంగేట్రంతోనే ప్రజలు డకౌట్ చేసి పంపించారు. ఇక, గత అసెంబ్లీ ఎన్నికల్లో ఐదు సీట్లను గెలిచిన మజ్లిస్.. ఈ ఎన్నికల్లోనూ వాటిని నిలబెట్టుకుంది. ఏ కూటమిలోనూ చేరకుండా విడిగా 29 సీట్లలో పోటీ చేసిన ఎంఐఎం.. ముస్లింల ప్రాబల్యం ఎక్కువగా ఉన్న సీమాంచల్‌లో ప్రభావం చూపింది.



విజయోత్సవ సభలో మోదీని సన్మానిస్తున్న రాజ్‌నాథ్, అమిత్ షా, జేపీ నడ్డా

ఓటర్లకు కృతజ్ఞతలు

బిహార్ సీఎం నితీశ్ కుమార్

బిహార్ ఓటర్లకు, ప్రధాని మోదీకి, ఎన్డీయే నాయకులకు సీఎం నితీశ్ కృతజ్ఞతలు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి భారీ విజయం అనంతరం 'ఎక్స్' వేదికగా ఆయన స్పందించారు. 'అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు మాకు అఖండ మెజార్టీని అందించి మా ప్రభుత్వంపై విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఓటర్లందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ప్రధాని మోదీ మద్దతుకు ధన్యవాదాలు. ఎన్నికల్లో ఎన్డీయే కూటమి పూర్తి స్థాయిలో ఐక్యతను ప్రదర్శించి భారీ విజయాన్ని అందుకుంది. ఎన్డీయే కూటమిలోని భాగస్వాములైన చిరాగ్ పాసవాన్, జితన్‌రామ్ మాంఝీ, ఉపేంద్ర కుష్వాహాలకు కృతజ్ఞతలు. మీ అందరి సహకారంతో బిహార్ మరింత అభివృద్ధి చెందబోతోంది' అని నితీశ్ కుమార్ పేర్కొన్నారు.

బిహార్ ఫలితాలు నిజంగా ఆశ్చర్యకరం

న్యూఢిల్లీ, నవంబరు 14: బిహార్ ఎన్నికల ఫలితాలు నిజంగా ఆశ్చర్యం కలిగించాయని కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. ఈ ఎన్నికల ప్రక్రియలో మొదటి నుంచీ అక్రమాలు జరిగాయని, ఇలాంటి పరిస్థితుల్లో విజయం సాధించలేకపోయామని అభిప్రాయపడ్డారు. ఈ మేరకు హిందీ బాషలో ఎక్స్‌లో పోస్టు పెట్టారు. "మహాగఠ్‌బంధన్‌పై విశ్వాసం ఉంచిన లక్షలాది మంది ఓటర్లకు కృతజ్ఞతలు. బిహార్ ఎన్నికల ఫలితాలు నిజంగా ఆశ్చర్యం కలిగిస్తున్నాయి. మొదటి నుంచీ అన్యాయంగా జరుగుతున్న ఈ ఎన్నికల్లో విజయం సాధించలేకపోయాం. రాజ్యాంగం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాటాన్ని కొనసాగిస్తాం. ఫలితాలపై కాంగ్రెస్, ఇండియా కూటమి లోతైన విశ్లేషణ జరుపుతుంది" అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

ఎన్డీఏ సుపరిపాలనకు ఆమోదం

» కేంద్ర హోంమంత్రి అమిత్ షా

పట్నా/న్యూఢిల్లీ, నవంబరు 14: ఎన్డీఏ ప్రభుత్వ అభివృద్ధి మోడల్, సుపరిపాలనకు బిహార్ ప్రజలు ఆమోదముద్ర వేశారని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అన్నారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించటంపై ఆయన హర్షం వ్యక్తంచేస్తూ శుక్రవారం ఎక్స్‌లో వరుస ట్వీట్లు చేశారు. 'బిహారీలు వేసిన ప్రతి ఓటు దేశభద్రతకు ముప్పుగా మారిన చొరబాటుదారులకు వ్యతిరేకంగా ప్రధాని మోదీ అనుసరిస్తున్న విధానాలపై విశ్వాసాన్ని ప్రతిబింబిస్తోంది. చొరబాటుదారులకు మద్దతిస్తున్న వారిని బిహారీలు తిరస్కరించారు. ఈ అద్భుత మెజారిటీ ఎన్డీఏ సుపరిపాలనకు బిహారీల ఆమోదముద్ర. ఓటుబ్యాంకు రాజకీయాల కోసం చొరబాటుదారులకు కొమ్ముకాస్తున్న వారికి బిహారీలు తగిన బుద్ధి చెప్పారు' అని విమర్శించారు.

ఎస్ఐఆర్ కుట్ర బయటపడింది

» ఎస్పీ అధినేత అఖిలేశ్ యాదవ్

న్యూఢిల్లీ, నవంబరు 14: బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఎస్ఐఆర్ కుట్రను బయటపెట్టాయని సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ అన్నారు. ఇతర రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ ఆట చెల్లదని శుక్రవారం ట్వీట్ చేశారు. 'ఇకపై వారి(బీజేపీ) ఆటలు సాగనివ్వం. సీసీటీవీల మాదిరిగా మా పీడీఏ(వెనుకబడిన, దళిత, మైనార్టీ వర్గాలు) కాపలాదారులు అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ, బీజేపీ కుట్రలను తిప్పికొడతారు. పశ్చిమబెంగాల్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్ వంటి ఏ రాష్ట్రంలోనూ ఇలాంటి ఎన్నికల కుట్రలను సాగనివ్వం' అని పేర్కొన్నారు. ఎన్నికల ఫలితాలు క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులను ప్రతిబింబించటం లేదని సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ ప్రధాన కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్య అన్నారు. బిహార్ ఎన్నికలు ఎన్డీఏ, మహాఘట్‌బంధన్ మధ్య జరగలేదని.. ఇది దేశ ప్రజలు, సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ మధ్య ప్రత్యక్ష పోరాటం' అని కాంగ్రెస్ నేత పవన్ ఖేరా అన్నారు.

ఎగ్జిట్‌పోల్స్ అంచనాలను మించిన ఎన్డీయే

న్యూఢిల్లీ, నవంబరు 14: బిహార్ ఎన్నికల్లో 202 స్థానాలు గెలుపొందిన ఎన్డీయే కూటమి ఎగ్జిట్‌పోల్స్ అంచనాలను మించిన విజయం సాధించింది. బిహార్ అసెంబ్లీలో 243 స్థానాలు ఉండగా.. రెండో విడత పోలింగ్ ముగిసిన తర్వాత ఎగ్జిట్‌పోల్ సంస్థలు తమ అంచనాలను వెలువరించాయి. ఎన్డీయే కూటమి కనిష్ఠంగా 120 సీట్లు, అత్యధికంగా 172 స్థానాల్లో విజయం సాధిస్తుందని మెజార్టీ సంస్థలు అంచనా వేశాయి. కానీ ఎన్డీయే కూటమి ఆ అంచనాలను మించి తిరుగులేని విజయాన్ని దక్కించుకుంది. ముఖ్యంగా పోల్ డైరీ అనే సంస్థ వెలువరించిన అంచనాకు చాలా దగ్గరగా ఎన్నికల ఫలితం వెలువడింది. ఎన్డీయేకు అత్యధికంగా 209 సీట్లు వచ్చే అవకాశముందని పోల్ డైరీ అంచనా వేయగా కూటమి ఆ మార్కుకు చాలా దగ్గరగా వచ్చింది. అదే సమయంలో మహాగఠ్‌బంధన్(ఎంజీబీ) 32-49 స్థానాల్లో గెలుస్తుందని పోల్ డైరీ అంచనా వేయగా.. శుక్రవారం నాటి ఫలితాల్లో మహాగఠ్ బంధన్ 35 స్థానాలకు పరిమితమైంది. కాగా, ఎన్నికల ఫలితంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా అంచనాను కూడా ఎన్డీయే కూటమి దాటేసింది. అమిత్ షా బిహార్‌లో ఎన్డీయే కూటమి 160కి పైగా స్థానాల్లో గెలుస్తుందని చెప్పారు.

ఎగ్జిట్ పోల్స్

సంస్థ	ఎన్డీయే	ఎంజీబీ
చాణక్య స్ట్రాటజీస్	130-138	100-108
దైనిక్ భాస్కర్	145-160	73-91
మ్యాట్రిజ్	147-167	70-90
పీ-మార్క్	142-162	80-98
పీపుల్స్ పల్స్	133-159	75-101
పీపుల్స్ ఇన్‌సైట్	133-148	87-102
పోల్ డైరీ	184-209	32-49
అసలు ఫలితం	202	35

5 ఎన్డీయే విజయానికి మెట్లు



పట్నాలో బీజేపీ శ్రేణుల సంబరాలు

సంక్షేమ పథకాలతో.. భారీగా పడ్డ మహిళల ఓట్లు

న్యూఢిల్లీ, నవంబరు 14: సాధారణంగా ఐదేళ్లపాటు పరిపాలించిన ప్రభుత్వంపై ప్రజల్లో ఎంతో కొంత వ్యతిరేకత ఉంటుంది! అలాంటిది 2014-15 నడుమ కొంతకాలం తప్ప 2005 నుంచి దాదాపు రెండు దశాబ్దాలపాటు (కూటములు మారుతూ) నితీశే అధికారంలో ఉన్నా.. ఆయన ప్రభుత్వంపై వ్యతిరేకత ఎందుకు రాలేదు? అంటే.. అందుకు ఐదు ప్రధాన కారణాలు ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు! అవేంటంటే..

సాఫీగా సీట్ల సర్దుబాటు: ఎన్నికలకు చాలా కాలం ముందే ఎన్డీయే కూటమి పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు సాఫీగా జరిగిపోయింది.

మహిళలు-ఈబీసీల ఓట్లు: ఈ ఎన్నికల్లో ఎన్డీయే కూటమికి మహిళలు, అత్యంత వెనుకబడిన వర్గాల ఓట్లు పెద్ద ఎత్తున పడ్డాయి. రాష్ట్రవ్యాప్తంగా చూస్తే ఈ ఎన్నికల్లో పురుషులతో (62.8%) పోలిస్తే ఓటేసిన మహిళల శాతం (71.6%) దాదాపు 9 శాతం ఎక్కువ. ఏడు జిల్లాల్లో ఆ తేడా దాదాపు 14% ఉంచి 20% దాకా కూడా ఉండడం గమనార్హం. వీటిలో ఎక్కువ శాతం ఎన్డీయే కూటమి అభ్యర్థులకే పడ్డాయి. ముఖ్యంగా.. ఎన్నికలకు ముందు ఆగస్టు 29న నితీశ్ సర్కారు ప్రకటించిన 'ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన'ను గేమ్ చేంజర్‌గా చెప్పొచ్చు. ఆ పథకం కింద.. ప్రతి కుటుంబంలో ఒక మహిళకు వ్యాపారం చేసుకోవడానికి సీడ్‌మనీ కింద రూ.10 వేలు చొప్పున పంపిణీ చేశారు. 1.4 కోట్ల మంది బిహారీ మహిళలకు ఈ సొమ్ము సరిగ్గా ఎన్నికలకు ముందు అందింది. అలాగే.. బాలికలకు ఉచిత విద్య, సైకిళ్లు, యూనిఫారాల వంటి పథకాలు, వితంతు పించన్ల పెంపు వంటి పథకాలతో మహిళల ఓట్లు పెద్ద ఎత్తున ఎన్డీయేకి పడ్డాయి.

ఎంవై వర్సెస్ ఎంఈ: ముస్లింలు, యాదవుల(ఎంవై) ఓట్లపై కాంగ్రెస్, ఆర్జేడీ కూటమి గట్టిగా నమ్మకం పెట్టుకుంటే.. వారికి దీటుగా ఎన్డీయే కూటమి ఎంఈ(మహిళలు-ఈబీసీలు) మంత్రాన్ని పఠించింది. బీజేపీ ఒకవైపు సంప్రదాయ అగ్రకులాలవారి ఓట్లపై దృష్టి సారించగా.. జేడీయూ కుర్మీలు, ఈబీసీల ఓట్లపై దృష్టి సారించింది (బిహార్‌లో ఈ రెండు వర్గాల ఓట్లే 36% దాకా ఉంటాయి). మరోవైపు.. కూటమిలోని లోక్‌జనశక్తి, రాష్ట్రీయ లోక్ మోర్చా, హిందుస్థానీ అవామ్ మోర్చా పార్టీలు దళితులు, వెనుకబడిన వర్గాల ఓట్లను రాబట్టడంలో కీలకపాత్ర పోషించాయి. సీమాంచల్ ప్రాంతంలో ముస్లింల ఓట్లు అత్యధికంగా మజ్లిస్ పార్టీకే పడ్డాయి. ముస్లిం ఓట్లలో చీలిక.. మహాగఠ్‌బంధన్‌కు బలమైన పట్టున్న ప్రాంతాల్లో కూడా ఓటమికి కారణమైంది. ఆర్జేడీకి కోర్ ఓట్ బ్యాంకు అయిన యాదవుల ఓట్లు సైతం ఈసారి చీలి.. కొందరు ఎన్డీయేవైపు మొగ్గుచూపినట్టు సమాచారం.

తొలగని జంగిల్‌రాజ్ భయం: బిహార్ ఓటర్లలో చాలామందికి.. ఒకప్పటి జంగిల్ రాజ్ భయం ఇంకా తొలగిపోలేదు. బిహారీలనగానే ఇతర ప్రాంతాల్లో ఒకప్పుడు చిన్నచూపు చూసే పరిస్థితి ఉండేదని.. నితీశ్ పాలనతో ఆ మరక పోయి, బిహార్‌ను గౌరవంగా చూస్తున్నారనే భావన చాలా మంది బిహారీల్లో ఉంది. అందుకే.. అధికారం కోసం ఎవరితోనైనా అంటకాగే 'పల్టూరామ్' అనే అపప్రథ బిహార్ సీఎం నితీశ్ కుమార్‌పై ఉన్నప్పటికీ ఓటర్లు దాన్ని పట్టించుకోలేదు.

మోదీ మ్యాజిక్

ఎప్పటిలాగానే ఈసారి కూడా బిహార్‌లో మోదీ మ్యాజిక్ కొనసాగింది. ఆయన సభలు, సంక్షేమ పథకాలు.. తటస్థంగా ఉన్న ఓటర్లను ఎన్డీయే వైపు సంఘటితం చేయడంలో కీలక పాత్ర పోషించాయి. బిహార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన 13 బహిరంగ సభల్లో పాల్గొన్నారు. పట్నాలో భారీ రోడ్‌షో నిర్వహించారు. చొరబాటుదారులకు ఆర్జేడీ-కాంగ్రెస్ మద్దతు ఉందని.. ఆ పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు ప్రజాధనాన్ని దోచుకుతిన్నాయని, ఆటవిక పాలన కొనసాగించాయని పదేపదే గుర్తుచేశారు. రాష్ట్రంలోని పెద్దలందరూ ఆర్జేడీ పాలనలో సాగిన అరాచకాల గురించి ఈ తరం యువతకు తెలపాలని పిలుపునిచ్చారు. దీనిపై విస్తృతంగా జరిగిన చర్చ ఓటర్లపై బాగా ప్రభావం చూపింది.

ఫలించిన ఎన్డీయే వ్యూహం!

హిందూ ఓట్లు సంఘటితం

న్యూఢిల్లీ, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): బిహార్‌లో హిందూ ఓట్లను సంఘటితం చేయడంతో పాటు ముస్లిం ఓట్లను చీల్చడానికి ఎన్డీయే చేసిన ప్రయత్నాలు ఫలించాయి. అధికార కూటమి వ్యూహాత్మకంగా వ్యవహరించడంతో భారీ విజయం సొంతం చేసుకుంది. మహాగఠ్‌బంధన్ (ఎంజీబీ) ఘోరంగా దెబ్బతిందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఎస్ఐఆర్ పేరుతో ఓట్లను చోరీ చేస్తున్నారని రాహుల్ గాంధీ చేసిన విస్తృత ప్రచారంకంటే.. బిహార్‌లోకి ముస్లింలు అక్రమంగా చొరబడ్డారనే అభిప్రాయమే ప్రజల్లోకి ఎక్కువగా వెళ్లిందని పేర్కొంటున్నారు. దేశవ్యాప్తంగా ఉగ్ర దాడులకు చేసిన కుట్రను పోలీసులు ఛేదించడం, భారీగా పేలుడు సామగ్రిని స్వాధీనం చేసుకోవడం.. రెండో విడత పోలింగ్‌కు ఒక రోజు ముందు ఢిల్లీలో కారు బాంబు పేలుడు జరగడం కూడా బిహార్ హిందూ ఓటర్లపై బాగా ప్రభావం చూపిందని అభిప్రాయపడుతున్నారు. బిహార్‌లో మహిళలు, ప్రధానంగా వారిలోనూ హిందువులు పెద్దఎత్తున ఎన్డీయేకు మద్దతిచ్చారు. అలాగే మిత్రపక్షాల మధ్య ఓట్ల బదిలీ కోసం క్షేత్రస్థాయిలో నేతలు కలిసికట్టుగా కృషి చేశారు. ప్రధాని మోదీ బిహార్‌లో అనేక సార్లు పర్యటించి, ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొన్నారు. అమిత్ షా రాష్ట్రంలో 19 రోజులు ఉండి.. ఎన్డీయేకు చెందిన 100 మంది తిరుగుబాటు అభ్యర్థులను పూర్తిగా శాంతింపజేయడంతో ఓట్లు ఏమాత్రం చీలిపోలేదు. జేడీయూ, లోక్ జనశక్తి (పాశ్వాన్) పోటీ చేసిన నియోజకవర్గాల్లో ముస్లింలు ఆ పార్టీ అభ్యర్థులకు ఓటేసేలా చూసుకున్నారు. దీంతో ముస్లింల ఆధిపత్యం ఉన్న 16 సీట్లు వారికి దక్కాయి. 2020లో ఆర్జేడీ గెలిచిన ఏడు ముస్లిం ఆధిపత్య సీట్లను ఈ సారి కోల్పోగా, కాంగ్రెస్ కూడా నాలుగు సీట్లు కోల్పోయింది. బిహార్‌లో 17.7 శాతం ఉన్న ముస్లింలలో 80 శాతం ఎంజీబీకే ఓటు వేయాల్సి ఉండగా జనసురాజ్ పార్టీ(జేఎస్పీ), మజ్లిస్‌లు ముస్లింల ఓట్లను చీల్చడంలో కీలక పాత్ర పోషించాయి. సీమాంచల్‌లో ముస్లింలు అత్యధికంగా మజ్లిస్‌కు ఓటు వేశారు. జేఎస్పీ, మజ్లిస్ ప్రధానంగా ఎన్డీయే ప్రభుత్వ వ్యతిరేక ఓటును చీల్చాయి. బీజేపీ అగ్రవర్ణాల హిందూ ఓట్లను సంఘటితం చేసుకోగా జేడీయూకు మహిళలతో పాటు అతి వెనకబడిన వర్గాలు, యాదవేతర ఓబీసీలు, దళితులు ఓట్లు వేశారు. లోక్ జనశక్తి (పాశ్వాన్) కూడా పాసీ, ఇతర దళితులను తమ వైపు తిప్పుకోగా.. రాష్ట్రీయ లోక్ మోర్చా, హిందూస్థాన్ అవామీ మోర్చా వంటి చిన్న పార్టీలు దళితులు, కొయిరీ వర్గాల మద్దతును కూడగట్టుకున్నాయి.

అన్ని కలిసినా ఎన్డీయేనే టాప్ !

న్యూఢిల్లీ, నంబరు 14: బిహార్‌లో రెండు కూటములకు దూరంగా ఉండి స్వతంత్రంగా పోటీచేసిన కొన్ని పార్టీలు మహా గఠ్‌బంధన్‌లో చేరి ఉంటే 'ఎన్డీయే'పై ఆ కూటమి ఆధిపత్యం సాధించేదా? అంటే.. సాధ్యం కాకపోయేది. ఈ విషయం పార్టీలవారీగా పోలైన ఓటింగ్ శాతాన్ని పరిశీలిస్తే స్పష్టమవుతోంది. ఎన్డీయేలోని అన్ని పార్టీలకు కలిపి 45.06% ఓట్లు వచ్చాయి. మహా గఠ్‌బంధన్‌లోని పార్టీలకు కలిపి 34.84% ఓట్లు వచ్చాయి. అయితే తటస్థంగా ఉన్న జేఎస్పీ (3.44%), మజ్లిస్(1.85%), బీఎస్పీ (1.61%), ఎన్సీపీ (0.03%), ఆప్ (0.30%) పార్టీలు చేతులు కలిపినా అదనంగా 7.23శాతంతో మహా కూటమి ఓట్ల శాతం 42.07శాతానికి పెరిగేదే. అయినా.. అప్పటికి కూడా ఎన్డీయే 45.06శాతంతో స్పష్టమైన ఆధిపత్యం కనబర్చేది!

రాహుల్ నాయకత్వానికి అగ్నిపరీక్ష

న్యూఢిల్లీ, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): రాహుల్ గాంధీ సారథ్యంలో కాంగ్రెస్ మరోసారి బిహార్‌లో ఘోరపరాజయం కావడంతో ఆయన నాయకత్వానికి తీవ్ర అగ్నిపరీక్ష ఎదురుకానుంది. పార్టీయే కాక ఇండియా కూటమి కూడా రాహుల్ నాయకత్వంలో విజయాలు సాధించలేదనే చర్చ జరుగుతోంది. నిజానికి కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే అయినప్పటికీ పార్టీలో అనేక కీలక నిర్ణయాలు రాహుల్ మాత్రమే తీసుకోవడం, ఆయన టీమ్ సభ్యులే అన్ని విషయాల్లో చక్రం తిప్పుతుండటం మూలంగా బిహార్‌లో ఓటమికి రాహుల్ నైతిక బాధ్యత వహించక తప్పదన్న చర్చ జరుగుతోంది. బిహార్‌లో సీట్ల పంపిణీ, పొత్తు నుంచి ప్రచార సరళి వరకు రాహుల్ నిర్ణయించారని, అన్ని నిర్ణయాలు ఆయన నియమించిన ఇన్‌చార్జి కృష్ణ అల్లవారు, పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ తీసుకున్నారని పార్టీ నేతలు బావిస్తున్నారు. సీట్ల పొత్తు విషయంలో చివరి వరకు కృష్ణ అల్లవారు నాన్చడం, దానికి వేణుగోపాల్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో అనేక మంది మాజీ ఎమ్మెల్యేలకు, సీనియర్లకు టికెట్లు దక్కలేదు. మరోవైపు 9 నియోజకవర్గాల్లో మిత్రపక్షాలతోనే పోటీ పడాల్సి రావడం, తేజస్వీ యాదవ్‌ను ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించేందుకు చివరి నిమిషం వరకు వెనుకాడటం మూలంగా మహాగట్‌బంధన్ విఫల ప్రయోగంగా మిగిలిపోయింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ 'ఇండియా కూటమి' నాయకత్వాన్ని కూడా కోల్పోయే ప్రమాదం ఏర్పడింది. వయోభారంతో సతమతమవుతున్న ఖర్గేతో రాజీనామా చేయించి మరొకరికి నాయకత్వ బాధ్యతలు అప్పగించాలని చాలా రోజులుగా పార్టీలో చర్చ జరుగుతోంది. బహుశా ప్రియాంకాగాంధీ వాద్రాకు ఆ బాధ్యతలు అప్ప జెప్పి పార్టీని బలోపేతం చేసే బాధ్యతలు అప్పగించే అవకాశాలు లేకపోలేదని పార్టీ వర్గాల్లో చర్చసాగుతోంది.

ఉప పోరులో రెండుచోట్ల కాంగ్రెస్ గెలుపు

న్యూఢిల్లీ, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయాన్ని మూటగట్టుకున్న కాంగ్రెస్ ఉప ఎన్నికల్లో మాత్రం కొంత హవా కనబరిచింది. బిహార్‌తోపాటు దేశవ్యాప్తంగా 8 అసెంబ్లీ స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల్లో.. హస్తం పార్టీ రెండుచోట్ల విజయం సాధించింది. అయితే, ఆ రెండు స్థానాలు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలవి కావడం గమనార్హం. జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి, రాజస్థాన్‌లోని అంటాలో బీజేపీ అభ్యర్థిపై కాంగ్రెస్ విజయబావుటా ఎగురవేసింది.

19న పీఎం కిసాన్ నిధుల విడుదల

న్యూఢిల్లీ, నవంబరు 14: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం కిసాన్ పథకం కింద 21వ విడత నిధులను ఈ నెల 19న ప్రధాని మోదీ విడుదల చేయనున్నారు. అర్హులైన రైతుల ఖాతాల్లో ఏటా రూ.6,000 వంతున జమ చేయడం ఈ పథకం ఉద్దేశం. 2019 ఫిబ్రవరి 24న ప్రారంభమైన ఈ పథకం కింద ఇంతవరకు రూ.3.70 లక్షల కోట్లను కేంద్రం చెల్లించింది.

వృక్షమాత తిమ్మక్క కన్నుమూత


సాలుమరద తిమ్మక్క(ఫైల్)

బెంగళూరు, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): వృక్షమాతగా పేరొందిన సాలుమరద తిమ్మక్క(114) వయోసహజ ఆరోగ్య సమస్యలతో బెంగళూరులో శుక్రవారం కన్నుమూశారు. బెంగళూరు దక్షిణ (రామనగర) జిల్లా మాగడి తాలూకా హులికల్ గ్రామ వాసి తిమ్మక్క. బెంగళూరులో పెంపుడు కుమారుడు ఉమేశ్ బల్లూరతో కలసి ఉంటున్నారు. తీవ్రశ్వాస సమస్య తలెత్తడంతో 2 రోజుల క్రితం ఆమెను ఆస్పత్రిలో చేర్పించారు. చికిత్స ఫలించక ఆమె తుదిశ్వాస విడిచారు. తిమ్మక్క, చిక్కయ్య దంపతులకు పిల్లలు లేరు. ఆ బాధ నుంచి బయటపడేందుకు ఆమె హులికల్ గ్రామ రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటి, కన్న బిడ్డల తరహాలో పెంచారు. అటవీ శాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రె ఆస్పత్రికి వెళ్లి నివాళులు అర్పించారు. తిమ్మక్క మృతిపట్ల ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్, కేంద్రమంత్రి కుమారస్వామి, ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

ఢిల్లీ పేలుడు నిందితుడి ఇల్లు పేల్చివేత

న్యూఢిల్లీ, నవంబరు 14: ఢిల్లీ బాంబు పేలుడు ఘటనపై భద్రతా దళాలు దర్యాప్తు ముమ్మరం చేశాయి. నిందితుడు డాక్టర్ ఉమర్ నబీ ఇంటిని శుక్రవారం తెల్లవారు జామున పేల్చివేశాయి. జమ్మూకశ్మీర్‌లోని పుల్వామా జిల్లా కోలి గ్రామంలోని నివాసాన్ని కూల్చేసినట్లు అధికారులు తెలిపారు. సోమవారం ఎర్రకోట వద్ద జరిగిన కారు పేలుడులో 13 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. అయితే ఈ పేలుడుకు కారణమైన హ్యుందాయ్ ఐ20 కారును ఉమర్ నబీనే నడిపినట్లు పోలీసులు గుర్తించారు. కారులో సేకరించిన డీఎన్ఏ నమూనాలు.. నబీ తల్లి డీఎన్ఏతో సరిపోలినట్లు వెల్లడించారు. ఈ కేసులో కొత్తగా అరెస్టయిన ఐదుగురిలో ఫరీదాబాద్‌లోని అల్ ఫలాహ్ యూనివర్సిటీకి చెందిన ఇద్దరు వైద్యులు, ఇద్దరు సిబ్బంది ఉన్నారు. వీరిలో యూపీలో పనిచేస్తున్న జమ్మూ కశ్మీర్‌కు చెందిన కార్డియాలజిస్టు మహమ్మద్ ఆరిఫ్ మిర్ (32), గైనకాలజిస్టు ఫారుక్ ఉన్నారు. ఇటు మరో ఇద్దరు అనుమానితులతో కలిసి తుర్కియేను సందర్శించిన వైద్యుడి కోసం దర్యాప్తు అధికారులు గాలింపు మొదలుపెట్టారు. ఢిల్లీ పేలుళ్ల వెనకున్న జైషే మహమ్మద్ ఉగ్ర సంస్థతో సంబంధమున్న నలుగురు వైద్యులైన ముజఫర్ అహ్మద్, అదిల్ అహ్మద్ రాథర్, ముజామిల్ షకీల్, షాహీన్ షాహిద్‌ల రిజిస్ట్రేషన్లను రద్దు చేస్తున్నట్లు ఎన్ఎంసీ ప్రకటించింది.

మోదీపై బిహార్ ప్రజల నమ్మకానికి నిదర్శనం: సీఎం చంద్రబాబు



అమరావతి, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): బిహార్‌లో ఎన్డీయే సాధించిన భారీ, చారిత్రాత్మక విజయం ప్రజలకు, ప్రధాని నరేంద్ర మోదీ ప్రగతిశీల పాలనపై ఉన్న నమ్మకాన్ని ప్రతిఫలిస్తోందని సీఎం చంద్రబాబు అన్నారు. బిహార్ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయంపై ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. అపూర్వ విజయం సాధించిన ప్రియ మిత్రుడు నితీశ్ కుమార్‌కి అభినందనలు తెలిపారు. మంత్రి లోకేశ్ కూడా బిహార్‌లో ఎన్డీయే కూటమి విజయంపై అభినందనలు తెలిపారు. ఈ విజయం నమో(నరేంద్ర మోదీ- నితీశ్ కుమార్) మ్యాజిక్‌గా లోకేశ్ అభివర్ణించారు. విశాఖపట్నంలో సీఐఐ సదస్సులో ఉన్న సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రులు పియూష్ గోయల్, రామ్మోహన్‌నాయుడు, శ్రీనివాసవర్మ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ స్వీట్లు తినిపించుకుని అభినందనలు తెలుపుకొన్నారు.

మోదీతోనే సుస్థిర పాలన సాధ్యం: పవన్

ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోనే భారతదేశ సమగ్రాభివృద్ధి, సుస్థిర పాలన సాధ్యమని దేశ ప్రజలు విశ్వసిస్తున్నారని జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. బిహార్‌లో కూటమి విజయానికి కారకులైన కేంద్ర హోం మంత్రి అమిత్ షా, బిహార్ సీఎం నీతీశ్ కుమార్, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జె.పి.నడ్డాకి అభినందనలు తెలిపారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానం ఉప ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

'మూడ్ ఆఫ్ ది నేషన్'కు ప్రతిబింబం: సత్యకుమార్

బిహార్ ఎన్నికల్లో ప్రజల తీర్పు మూడ్ ఆఫ్ ది నేషన్‌కు ప్రతిబింబమని మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఎన్డీయే ప్రభుత్వాధినేత ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వానికి బిహార్ ప్రజలు తమ తీర్పు ద్వారా పూర్తి మద్దతు పలికారన్నారు.


ఎన్డీయే విజయంతో విజయవాడలోని బీజేపీ ఆఫీసులో సంబరాల్లో మునిగిపోయిన ఆ పార్టీ అధికార ప్రతినిధి సాదినేని యామినీ శర్మ

సారీ.. సర్!



ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణపై రాహుల్ గాంధీ పోరాటం ప్రభావం శూన్యం!

పట్నా, నవంబరు 14: బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆర్జేడీ, కాంగ్రెస్ మహాగట్‌బంధన్ కూటమి మహా గట్టి ఓటమిని మూటగట్టుకుంది. ఎగ్జిట్ పోల్స్ సర్వేలు కూడా అంచనా వేయని స్థాయిలో పరాజయం పాలైంది. బిహార్ ఎన్నికల వేదికగా రాహుల్ గాంధీ పేల్చిన ఓటు చోరీ 'హైడ్రోజన్ బాంబు' తుస్సుమంది. ఆయన 1,300 కిమీ మేర చేపట్టిన 'ఓటర్ అధికార యాత్ర' ఏమాత్రం ప్రభావం చూపలేదు. దానికితోడు కూటమిలో సీట్ల పంపకాల లుకలుకలు, అలవిమాలిన హామీలపై ప్రజల్లో అసంతృప్తి కనిపించింది. లాలూ 'జంగిల్ రాజ్' నేపథ్యంతోనూ దెబ్బపడింది. కూటమిలోని ఆర్జేడీ 25 సీట్లలో, కాంగ్రెస్ 6, సీపీఐఎంఎల్ 2, సీపీఐ ఒక స్థానంలోనే విజయం సాధించగలిగాయి.

గురి తప్పిన ఓటు చోరీ!

దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన రాహుల్ గాంధీ ఓటు చోరీ ఆరోపణలను బిహారీలు పట్టించుకోలేదు. మీడియాలో, సోషల్ మీడియాలో రాహుల్ ఆరోపణలు, ఓటర్ అధికార యాత్ర, ఎస్ఐఆర్ పేరిట ప్రతిపక్షాల ఓట్లను తొలగిస్తున్నారన్న ఆరోపణలకు ప్రచారం లభించడంతో.. మహాగట్‌బంధన్ కూటమి కూడా దీన్నే ప్రధాన ప్రచారాస్త్రంగా ఎంచుకుంది. కానీ క్షేత్రస్థాయిలో ఓటర్లపై ఈ అంశాలేవీ ప్రభావం చూపలేదు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ కొన్ని హామీలు మినహా స్థానిక అంశాలపై పెద్దగా దృష్టిపెట్టకపోవడం వంటివి ఓటర్లను ఆకట్టుకోలేకపోయాయి.

అలవిమాలిన హామీలతోనూ దెబ్బ

బిహార్‌లో ఎలాగైనా అధికారంలోకి రావాలని మహాగట్‌బంధన్ కూటమి ఇచ్చిన అలవిమాలిన హామీలు ఓటర్లను ఆకట్టుకోకపోగా, వ్యతిరేక ప్రభావం చూపాయి. తమ కూటమి అధికారంలోకి వచ్చిన 20 రోజుల్లోగా బిహార్‌లో ఇంటికొక ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని ఆర్జేడీ నేత తేజస్వియాదవ్ చేసిన ప్రకటన విస్మయం కలిగించింది. సుమారు 2.76 కోట్ల మందికి ఉద్యోగాలు ఎలా ఇస్తారనే చర్చ జరిగింది. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరినీ క్రమబద్ధీకరిస్తామన్న హామీపై యువతలో వ్యతిరేకత వ్యక్తమైంది.

కూటమిలో లుకలుకలు, స్నేహపూర్వక పోటీ..

బిహార్‌లో ఈసారి గెలిచే అవకాశం ఉందన్న భావనతో మహాగట్‌బంధన్ కూటమి పక్షాలన్నీ ఎక్కువ సీట్లలో పోటీ కోసం పట్టుబట్టాయి. ముఖ్యంగా కాంగ్రెస్ క్షేత్రస్థాయిలో ఉన్న బలం కన్నా ఎక్కువ సీట్లు అడిగింది. అభ్యర్థుల ఎంపిక, వనరుల పంపిణీ, ప్రచారంలో కూటమి పార్టీల మధ్య సమన్వయం కొరవడింది. కాంగ్రెస్ హైకమాండ్ పెద్దలు తరచూ కల్పించుకుని చర్చలు జరపాల్సి వచ్చింది. కూటమిగా పోటీ చేసినా.. 12 చోట్ల కాంగ్రెస్, ఆర్జేడీ అభ్యర్థులు స్నేహపూర్వక పోటీలో ఉండటం.. కూటమి లుకలుకలపై ప్రజల్లోకి వ్యతిరేక సంకేతాలు పంపింది. సీట్ల పంపిణీపై అసంతృప్తితో జేఎంఎం పార్టీ కూటమిని వీడటం కూడా ప్రభావం చూపింది.

> **రాహుల్ యాత్ర చేసిన అన్ని సీట్లలో ఓటమి**
>
> ఈ ఏడాది ఆగస్టులో బిహార్‌లో రాహుల్ గాంధీ చేపట్టిన 'ఓటరు అధికార యాత్ర' కొనసాగిన అన్ని స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు ఓటమి పాలయ్యారు. 25 జిల్లాల్లోని 110 స్థానాల్లో 1,300 కిమీ మేర రాహుల్ ఈ యాత్ర చేశారు. నిజానికి లోక్‌సభ ఎన్నికలకు ముందు ఆయన చేపట్టిన 'భారత్ జోడో' యాత్రలు పార్టీకి కొత్త ఊపిరినిచ్చాయి. రాహుల్ యాత్ర మార్గంలో 41 ఎంపీ సీట్లు కాంగ్రెస్ గెలుచుకుంది. తెలంగాణలో అధికారంలోకి వచ్చింది. ఆ విజయాలకు మరెన్నో కారణాలున్నా.. బిహార్‌లో యాత్రతోనూ సానుకూల ఫలితం ఉంటుందని కాంగ్రెస్ ఆశించింది. కానీ పరిస్థితి తలకిందులైంది.

కొన్ని వర్గాల ఓట్లపైనే దృష్టిపెట్టడం..

మహాగట్‌బంధన్ కూటమి ప్రధానంగా ముస్లింలు, యాదవ్‌ల ఓట్లనే నమ్ముకోవడమూ దెబ్బతీసింది. కూటమి తరఫున ఏకంగా 52 మందికిపైగా యాదవ్‌లకే టికెట్లివ్వడం ఇతర వర్గాల్లో వ్యతిరేకత వ్యక్తమైంది. తొలి నుంచీ ఆర్జేడీ వెంట ఉన్న దళితులు ఈసారి బీజేపీకి మద్దతునిచ్చారు. నితీశ్‌కు మద్దతుగా నిలుస్తూ వచ్చిన ఈబీసీలను ఆకట్టుకునేందుకు ఈ కూటమి ప్రయత్నించినా సఫలం కాలేదు. అదే టైంలో కాంగ్రెస్‌కు మద్దతుగా ఉంటూ వచ్చిన అగ్రవర్ణాల ఓట్లూ ఈసారి బీజేపీ వైపు మళ్లాయి.

రాహుల్ గాంధీకి.. నో సర్..

బిహార్ గత అసెంబ్లీ ఎన్నికల్లో 70 స్థానాల్లో పోటీ చేసి 19 సీట్లు గెలుచుకున్న కాంగ్రెస్.. ఈసారి 61 స్థానాల్లో పోటీ చేసి, కేవలం 6 సీట్లలోనే గెలిచింది. అంటే కేవలం 6% సీట్లలోనే విజయం సాధించింది. కాంగ్రెస్‌కు కాసింత బలమున్న సీమాంచల్, మిథిల, మగధ ప్రాంతాల్లోనూ దారుణంగా దెబ్బ తగిలింది. ఓటు చోరీ ఆరోపణలు, హైడ్రోజన్ బాంబు వంటి ప్రకటనలతో విశేష ప్రచారం లభించినా.. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్ - సర్)ను తప్పుబడుతూ ఓటరు అధికార యాత్ర పేరిట బిహార్‌లో రాహుల్ గాంధీ కాలికి బలపం కట్టుకుని తిరిగినా ఓటర్లు ఆదరించలేదు. కాంగ్రెస్ పార్టీకి బలమైన రాష్ట్ర నేత లేకపోవడం కూడా ఇబ్బందిగా మారింది. కాంగ్రెస్ దెబ్బవల్ల మొత్తంగా కూటమి సీట్లూ దారుణంగా తగ్గాయి

తేజస్విని వీడని 'జంగిల్ రాజ్'!

గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎక్కువ సీట్లు సాధించి బిహార్ భావి సీఎం అన్న స్థాయిలో ప్రచారం పొందిన తేజస్వియాదవ్‌కు తాజా ఫలితాలు చుక్కలు చూపించాయి. 143 సీట్లలో పోటీ చేసిన ఆర్జేడీ కేవలం 25 సీట్లే.. అంటే 20శాతమే గెలుచుకుంది. ఎన్డీయే కూటమి హవాకు తోడు లాలూ కుటుంబ పాలన సమయంలో బిహార్‌లో అరాచకాలకు పేరుపడిన 'జంగిల్ రాజ్' కూడా గట్టి ప్రభావమే చూపింది. ఎన్డీయే కూటమి తమ ప్రచారంలో నితీశ్ చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రస్తావిస్తూనే.. ఆర్జేడీ, కాంగ్రెస్ కూటమి గెలిస్తే బిహార్ మళ్లీ 'జంగిల్ రాజ్'లోకి వెళ్లిపోతుందన్న ఆరోపణలు తీవ్రస్థాయిలో గుప్పించింది. ప్రధాని మోదీ కూడా స్వయంగా జంగిల్ రాజ్ ఆరోపణలు చేశారు. 2020 బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో 75 సీట్లతో అతిపెద్ద పార్టీగా నిలిచిన ఆర్జేడీ ఈసారి 25 సీట్లకు పడిపోవడం గమనార్హం.

ఎంఐఎం సత్తా!



25 స్థానాల్లో పోటీ.. ఐదింట విజయం

- గత అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇదే స్కోరు
- నాడు గెలిచిన నాలుగు మళ్లీ కైవసం

బిహార్‌లో ఎంఐఎం మరోసారి తన ఉనికిని చాటుకుంది. ఐదు స్థానాల్లో విజయం సాధించింది. 25 స్థానాల్లో పోటీ చేసిన ఆ పార్టీ.. ముస్లింలు అధికంగా ఉండే సీమాంచల్ ప్రాంతంలో ఉన్న మొత్తం 24 నియోజకవర్గాల్లో బరిలో దిగి ఐదు స్థానాలు గెలుచుకుంది. అన్నింటా 20 వేలకుపైగా మెజారిటీ సాధించింది. అమోర్ స్థానంలోనైతే ఏకంగా 38,928 ఓట్ల మెజారిటీ దక్కటం గమనార్హం. 2020 అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఐదు స్థానాల్లో విజయం సాధించటం గమనార్హం.

పదేళ్ల కిందట తొలిసారి

బిహార్ రాజకీయాల్లోకి ఎంఐఎం పదేళ్ల కిందట ప్రవేశించింది. 2015 అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు స్థానాలకు పోటీ చేసి ఓడిపోయింది. 2019లో కిషన్‌గంజ్‌లో జరిగిన ఉప ఎన్నిక ఎంఐఎంకు మరో అవకాశం ఇచ్చింది. ఆ ఎన్నికలో బీజేపీ అభ్యర్థిపై 10 వేలకుపైగా ఓట్ల మెజారిటీతో విజయం సాధించి బిహార్ అసెంబ్లీకి పార్టీ నుంచి తొలిసారిగా ఎమ్మెల్యేను పంపించింది. ఈ తొలి విజయం అందించిన ఊపుతో మరుసటి ఏడాది 2020లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఎస్పీ, ఆర్ఎల్ఎస్పీతో పొత్తు పెట్టుకొని 20 స్థానాల్లో పోటీ చేసి ఐదు స్థానాల్లో విజయం సాధించి.. రాజకీయ విశ్లేషకుల దృష్టిని తన వైపునకు తిప్పుకొంది. ఈ ఐదింటిలో నాలుగు ఆర్జేడీ-కాంగ్రెస్ కూటమికి చెందిన సిట్టింగ్ స్థానాలు కావటం విశేషం. తద్వారా, సెక్యులర్ పార్టీల ఓట్లను ఎంఐఎం కొల్లగొట్టి వాటికి నష్టం చేకూరుస్తుందన్న వాదనలు బయల్దేరాయి. తదనంతర కాలంలో, ఆ ఐదుగురు ఎమ్మెల్యేల్లో నలుగురు పార్టీని వీడి ఆర్జేడీలో చేరారు. దీంతో, అసెంబ్లీలో ఎంఐఎంకు ఒక్క ఎమ్మెల్యే మాత్రమే మిగిలారు. 2022లో గోపాల్‌గంజ్ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో పోటీ చేసిన ఎంఐఎం 12,214 ఓట్లను సాధించి మూడోస్థానంలో నిలిచింది. ఈ ఎన్నికలో ఆర్జేడీ అభ్యర్థిపై గెలిచిన బీజేపీ అభ్యర్థి మెజారిటీ దాదాపు 2 వేలు మాత్రమే. అంటే, ఎంఐఎం ఓట్ల చీలికతోనే బీజేపీ గెలిచిందని, తద్వారా ఆ పార్టీకి పరోక్షంగా సాయపడుతోందన్న సందేహాలు పెద్ద ఎత్తున వ్యక్తమయ్యాయి. మరోవైపు, రాష్ట్ర రాజకీయాల్లో ఎంఐఎం ప్రాధాన్యం కూడా పెరిగింది.

ఎంఐఎంతో పొత్తుకు లాలూ యోచన

ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల ముందు జరిగిన కసరత్తులో భాగంగా.. ఎంఐఎంను మహాగట్‌బంధన్‌లోకి తీసుకోవటానికి ఆర్జేడీ అధినేత లాలూప్రసాద్ యోచించారు. అంతకుముందు ఆర్జేడీ తమ ఎమ్మెల్యేలను లాక్కుందనే ఆగ్రహం ఉన్నా.. అసదుద్దీన్ ఒవైసీ కూడా ఈ ప్రతిపాదనకు సానుకూలంగానే స్పందించారు. కానీ, కాంగ్రెస్ అడ్డుపుల్ల వేసిందని సమాచారం. ఈసారి, మైనారిటీ ఓట్లు గంపగుత్తగా తమకే పడతాయని ఆ పార్టీ.. ఎంఐఎంను కూడా కలుపుకొంటే కొన్ని సీట్లను వారికి ఇవ్వటానికి తిరస్కరించినట్లు రాజకీయ వర్గాలు పేర్కొన్నాయి. 2024లో జరిగిన లోక్‌సభ ఎన్నికల సమయంలోనూ ఇండియా కూటమితో కలిసి పని చేయటానికి అసదుద్దీన్ సిద్ధం కాగా, ఆర్జేడీ అంగీకరించలేదు. అప్పుడు ఆర్జేడీ, ఇప్పుడు కాంగ్రెస్ ఎంఐఎంను కూటమిలోకి రాకుండా అడ్డుకున్నాయి. కొన్ని చిన్నపార్టీలతో కలిసి పోటీకి దిగిన ఎంఐఎం అధినేత అసదుద్దీన్.. ఏకంగా వంద స్థానాల్లో పోటీ చేస్తామని ప్రకటించినా 25 స్థానాలకే పరిమితమయ్యారు. తాము ముస్లింలకు పరిమితం కాదని చెప్పుకోవడానికి రెండింటిలో హిందువులకు అసదుద్దీన్ టికెట్లు ఇచ్చారు. బిహార్‌లో ముస్లిం ఓటు కీలకం. రాష్ట్ర జనాభాలో వారి వాటా 17.7%. మొత్తం 243 అసెంబ్లీ స్థానాల్లో సీమాంచల్‌లోని 24 సీట్లతో కలిపి 110 స్థానాల్లో ముస్లింల ప్రభావం ఉంది.

ఎంఐఎం విజయం

నియోజకవర్గం	మెజారిటీ
అమోర్	38,928
జోకిహాట్	28,803
బహదూర్‌గంజ్	28,726
బైసీ	27,251
కొచాధామన్	23,021

చిరాగ్ కమాల్!

'యువ బిహారీ'గా అవతరణ

- ఫలితాల్లో అనూహ్య దూకుడు
- సీట్లలో 67% స్ట్రైకింగ్ రేట్



న్యూఢిల్లీ, నవంబరు 14 : బిహార్‌లో ఎన్డీయే ఘన విజయం సొంతం చేసుకుంది. ఎన్డీయే పక్షాలు ఐక్యంగా పని చేసి మరోసారి అధికారం నిలబెట్టుకున్నాయి. ఎన్డీయేలోని పార్టీలు బీజేపీ, జేడీయూ గత ఎన్నికల కంటే మెరుగైన ఫలితాలను సొంతం చేసుకోగా, మరో భాగస్వామి చిరాగ్ పాసవాన్ నేతృత్వంలోని లోక్‌జనశక్తి పార్టీ (రామ్ విలాస్) అనూహ్యంగా దూసుకొచ్చింది. పోటీచేసిన 28 స్థానాల్లో 19 చోట్ల.. 67 శాతం స్ట్రైకింగ్ రేట్‌తో సత్తా చాటి 'యువ బిహారీ'గా చిరాగ్ అవతరించారు. రామ్ విలాస్ నాయకత్వంలో లోక్‌జనశక్తి పార్టీ 2005లో 29 చోట్ల విజయం సాధించింది. ఆ పార్టీ ఏర్పాటయ్యాక అదే అత్యున్నత ప్రదర్శన.

ప్రతి దశలోనూ ఎదురీతే..

2020లో ఎన్డీయే సీఎం నితీశ్‌కుమార్‌ను బహిరంగంగా ఆయన వ్యతిరేకించి, బీజేపీతోనే పొత్తు పెట్టుకున్నారు. 137 చోట్ల పోటీచేసి ఒక్క స్థానమే చిరాగ్ గెలిచారు. ఆ వెంటనే పార్టీలో సంక్షోభంతో తండ్రి రామ్ విలాస్ పాసవాన్ అధికార నివాసాన్ని, ఆయన పార్టీనీ.. రెండింటినీ కోల్పోయి.. చిరాగ్ వేరే పార్టీని పెట్టుకున్నారు. మోదీకి తాను హనుమంతుడినని చెప్పుకొనేవారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో 5కు 5 సీట్లూ గెలిచారు. రామ్ విలాస్‌కు చిరాగ్ తగిన వారసుడని బీజేపీ సరిగ్గానే గుర్తించింది. గత ఏడాది కేంద్ర మంత్రి పదవిని ఇచ్చి రాజకీయంగా ఆయన ఎదుగుదలకు తోడ్పడింది. సీఎం పదవిని కోరుకుంటున్నట్టు దాపరికం లేకుండా చెప్పేవారు.

బెంగాల్‌పై 'బిహార్' వార్!

కోల్‌కతా, నవంబరు 14 : వచ్చే ఏడాది ఎన్నికలు జరగనున్న పశ్చిమ బెంగాల్‌లోని బీజేపీ శ్రేణులకు బిహార్ ఘన విజయం గొప్ప ఊపును తెచ్చింది. బెంగాల్‌ను గెలుచుకోవాలనే చిరకాల వాంఛను ఈసారి సాధించి తీరాలన్న పట్టుదల వారిలో కనిపిస్తోంది. అయితే, అది ఈజీ అంత కాదని విశ్లేషకులంటున్నారు. ఓ 3 అంశాలు ఈసారి బెంగాల్ ఫలితాలను ప్రభావితం చేస్తాయంటున్నారు. అవి 1. సర్ (ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ) 2. తాయిలాల రాజకీయం 3. మహిళా ఓటు. బిహార్ ఎన్నికల్లో మహిళలే కీలక భూమిక పోషించారని అందరూ అంగీకరిస్తున్నారు. మహిళల ఖాతాల్లో రూ.10 వేలు చొప్పున నితీశ్‌కుమార్ సర్కారు వేయడం గేమ్ చేంజర్‌గా మారిందని, మమతా దీదీ కూడా నితీశ్ బాటలో నడిచి.. బెంగాల్‌లో తాయిలాల రాజకీయం చేసే అవకాశాన్ని కొట్టిపడేయలేమని ఆయన తెలిపారు.

బిహార్‌లో తొలిసారి శాంతి మంత్రం

న్యూఢిల్లీ, నవంబరు 14: బిహార్‌లో ఎన్నికలు అంటేనే పోలింగ్ బూత్‌ల వద్ద హింస, రక్తపాతం, మరణాలు ఆపై రీపోలింగ్.. గుర్తు వస్తాయి. అలాంటి బిహార్‌లో 2025 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా శాంతిమంత్రం కనిపించింది. పోలింగ్ 2 విడతల్లో జరిగినా.. ఈసారి ఒక్క ప్రాణం కూడా పోలేదు. ఏ పోలింగ్ బూత్‌లోనూ రీపోలింగ్ నిర్వహించలేదు. ఓ మరణం, రీపోలింగ్ లేకుండా బిహార్‌లో పూర్తయిన తొలి ఎన్నికలు ఇవే కావడం విశేషం. బిహార్ గతాన్ని చూస్తే.. 1985 ఎన్నికల సందర్భంగా జరిగిన ఘటనల్లో 63 మంది ప్రాణాలు కోల్పోగా 156 బూత్‌ల్లో రీపోలింగ్ జరిగింది. 1990 ఎన్నికల సందర్భంగా జరిగిన హింసలో 87 మంది చనిపోయారు. ఇక, 1995లో అయితే మితిమీరిన హింస, పోలింగ్ బూత్‌ల వద్ద జరిగిన అవాంఛనీయ ఘటనల వల్ల నాటి చీఫ్ ఎలక్షన్ కమిషనర్ టీఎన్ శేషన్ ఎన్నికలను ఏకంగా 4 సార్లు వాయిదా వేశారు. 2005 ఎన్నికల్లో 660 బూత్‌ల్లో రీపోలింగ్ నిర్వహించారు. ఇక, 2025కు వచ్చేనరికి ఎస్ఐఆర్, ఓట్ చోరీ అంటూ ప్రతిపక్షాల ఆరోపణలతో ఎప్పుడేం జరుగుతుందోనని అంతా భయపడ్డా బిహార్ ఎన్నికలు చరిత్రలో తొలిసారి ప్రశాంతంగా ముగిశాయి.

ఆ స్వరమే.. భాస్వరమై..

- ఎమ్మెల్యేగా ఎన్నికైన గాయని మైథిలి
- అతిపిన్న వయస్కురాలిగా రికార్డు



పట్నా, నవంబరు 14: బిహార్ రాజకీయాల్లో సరికొత్త సంచలనం..! బీజేపీ తరఫున బరిలో దిగిన ప్రముఖ గాయని మైథిలి ఠాకూర్ అలీనగర్ నియోజకవర్గం నుంచి గెలుపొందారు! 2008లో ఏర్పడిన ఈ నియోజకవర్గంలో దాదాపు 50 శాతం ముస్లిం ఓటర్లే ఉన్నారు. ఇక్కడ ఇప్పటి వరకు బీజేపీ గెలవనేలేదు. అలాంటి స్థానం నుంచి పోటీ చేసిన 25 ఏళ్ల మైథిలి ఠాకూర్.. ఘన విజయం సాధించారు! గాయనిగా దేశవ్యాప్తంగా పేరుప్రతిష్ఠలు సంపాదించుకున్న మైథిలి.. బిహార్ ఎన్నిలకు కొద్దివారాల ముందే బీజేపీలో చేరారు. అయినా ఆమెను అలీనగర్ ప్రజలు ఆదరించారు. హిందీ, భోజ్‌పురిల్లో ప్రత్యేక ప్రదర్శనలు ఇవ్వడం ద్వారా మైథిలి ఠాకూర్ జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. అలాగే ప్రధాని మోదీ కూడా ఆమెను పలుమార్లు ప్రశంసించారు. తాజా ఎన్నికల్లో మైథిలి తన సమీప ప్రత్యర్థి, ఆర్జేడీ సీనియర్ నేత వినోద్ మిశ్రాపై 11,730 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. బిహార్‌లో అత్యంత పిన్నవయస్కురాలైన ఎమ్మెల్యేగా నిలిచారు. ఎన్నికల ప్రచారంలో మైథిలికి కుటుంబ సభ్యులు ఎంతగానో సహకరించారు. 2000 జూలై 25న జన్మించిన మైథిలి.. 11 ఏళ్ల వయసులోనే సరిగమప లిటిల్ చాంప్స్ రియాలిటీ షోకు వెళ్లారు. ఇండియన్ ఐడల్ జూనియర్ పోటీల్లోనూ పాల్గొన్నారు. 2017లో రైజింగ్ స్టార్ కార్యక్రమంలో రన్నరప్‌గా నిలిచారు. అక్కడి నుంచి ఆమెకు ప్రజాదరణ పెరిగింది.

అందరికీ శకునాలు చెప్పిన పీకే..



- బిహార్‌లో ప్రభావం చూపని ప్రశాంత్ కిషోర్ పార్టీ
- 200 స్థానాల్లో పోటీ చేసినా ఒక్కసీటూ దక్కలే..

న్యూఢిల్లీ, నవంబరు 14: 'అందరికీ శకునాలు చెప్పే బల్లి తాను కుడితిలో పడ్డట్టు..'గా బిహార్ అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంత్ కిషోర్‌కు చేదు అనుభవాన్ని మిగిల్చాయి అత్యంత విజయవంతమైన రాజకీయ వ్యూహకర్త (పొలిటికల్ స్ట్రాటజిస్ట్)గా జాతీయ స్థాయిలో ఓ వెలుగు వెలిగిన పీకే, రాజకీయ నేతగా ఏ మాత్రం ప్రభావం చూపలేకపోయారు. రాజకీయ వ్యూహకర్తగా బీజేపీ, జేడీ(యూ), కాంగ్రెస్, ఆప్, వైసీపీ, డీఎంకే, టీఎంసీ పార్టీలను విజయపథంలో నడిపించి.. అధికార పీఠంపై కూర్చోబెట్టిన పీకే, ఓ పార్టీ అధినేతగా బిహార్ ఎన్నికల్లో ఒక్కటంటే ఒక్కసీటూ గెలవలేకపోయారు. జన్‌సురాజ్ (జేఎస్పీ) పేరుతో ఏడాదిన్నర క్రితం పార్టీని స్థాపించి.. పాదయాత్రతో బిహార్‌ను చుట్టేశారాయన. రాష్ట్రంలో వేళ్లూనుకున్న కుల ఆధారిత రాజకీయాలకు ప్రత్యామ్నాయం జేఎస్పీ అని గొంతెత్తారు. ఏకబిగిన 3 వేల కిలోమీటర్ల పాదయాత్ర చేశారు. పీకేను చూసేందుకు, ఆయన మాటలు వినేందుకు జనం తండోపతండాలుగా వచ్చినా ఓట్లు మాత్రం పడలేదు. ఎందుకు? అనంటే.. విశ్లేషకులు అనేక కారణాలు చెబుతున్నారు. మార్పు తెస్తా, మిగతా పార్టీలకు జేఎస్పీనే ప్రత్యామ్నాయమంటూ తన ప్రసంగాల్లో ఊదరగొట్టిన పీకే.. మిగతా పార్టీల మాదిరిగా మేనిఫెస్టోతో రాకపోవడం, ఎన్నికల తర్వాత ఆయన వ్యూహం ఏమిటి? ఏ పార్టీతో పొత్తు పెట్టుకుంటారు? అనేవి చెప్పకపోవడం ఓటర్లను గందరగోళపరిచింది. పైగా పీకే 200 పైచిలుకు స్థానాల్లో అభ్యర్థులను నిలబెట్టారు. అలాకాకుండా... తమ పార్టీ ప్రభావం చూపే కొన్ని స్థానాలను గుర్తించి, అక్కడే అభ్యర్థులను నిలబెట్టి ఉంటే ఎంతో కొంత ప్రభావం ఉండేదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పైపెచ్చు.. జిల్లా, మండల, గ్రామ, బూత్ స్థాయి కమిటీలతో మిగతా పార్టీల మాదిరిగా జేఎస్పీ క్షేత్రస్థాయిలో బలంగా లేకపోవడం అతిపెద్ద మైనస్ అయింది. ఇక గతంలో తాను వ్యూహకర్తగా బీజేపీ, జేడీయూల తరఫున పనిచేసి, తాజాగా ఆయా పార్టీల నేతలకు వ్యతిరేకంగా ఆయన ప్రచారం చేయడం వెనుక ఔచిత్యం ఓటర్లకు బోధపడలేదు. అన్నింటికీ మించి.. ఎన్నికల్లో పీకే పోటీ చేయలేదు. దీన్నే చాలామంది ఓటర్లు అర్థం చేసుకోలేకపోయారు. దీంతో ఎన్నికల్లో జేఎస్పీ 3.44శాతం ఓట్లకే పరిమితమైంది.

పెట్టుబడిదారులకు ఏపీ భరోసా: పెమ్మసాని



విశాఖపట్నం, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): పెట్టుబడులు పెట్టేందుకు వచ్చేవారికి ఏపీ ప్రభుత్వం భరోసా కల్పిస్తుందని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు. విశాఖ పెట్టుబడిదారుల సదస్సులో ఆయన మాట్లాడుతూ... టెలికాం రంగంలో 25 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టేందుకు అవకాశాలున్నాయన్నారు. కొత్త కంపెనీలు, పరిశ్రమలు పెట్టుబడి పెట్టేందుకు ముందుకొస్తే అవసరమైన అనుమతులను వేగంగా మంజూరు చేయడానికి కమ్యూనికేషన్స్ మంత్రిత్వశాఖ సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. దేశంలో అత్యంత వేగంగా ఎదుగుతున్న పెట్టుబడి గమ్యస్థానాల్లో ఏపీ ఒకటన్నారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం బలమైన పారిశ్రామిక వాతావరణాన్ని నిర్మించిందన్నారు. విశాఖపట్నం ఇండస్ట్రీ అండ్ ఫిన్‌టెక్, అనంతపురం ఆటోమొబైల్స్, తిరుపతి ఎలక్ట్రానిక్స్ రంగాలకు కేంద్రాలుగా మారనున్నాయన్నారు. తిరుపతి ఎలక్ట్రానిక్స్ రంగాలకు కేంద్రాలుగా మారనున్నాయన్నారు. యువ మంత్రులు లోకేశ్, టీజీ భరత్ వంటివారి నాయకత్వంలో ఏపీ పెట్టుబడులకు స్వర్గధామంగా ఉందన్నారు.



ఏపీలో ముక్కోణపు అభివృద్ధి

» ప్రతి ఒప్పందం ఒక విజయగాథగా మారుతుంది

» కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు



విశాఖపట్నం, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్‌లో.. అమరావతి, రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాల్లో ముక్కోణపు అభివృద్ధి జరుగుతోందని కేంద్ర మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు అన్నారు. విశాఖలో శుక్రవారం మొదలైన పెట్టుబడిదారుల సదస్సులో ఆయన మాట్లాడుతూ... ఏపీలో పెట్టుబడి పెట్టడమంటే ఒక రాష్ట్రంలో పెట్టడం కాదని, మైండ్‌సెట్‌పై పెట్టడం వంటిదని అభివర్ణించారు. ఇక్కడ జరిగే ప్రతి అవగాహన ఒప్పందం ఒక విజయ గాథగా మారుతుందన్నారు. 'సమయమే చివరికి అసలైన ధనం'గా నిలుస్తుందన్నారు. ఏపీ ప్రజలు కష్టపడి పనిచేసేతత్వం కలిగిన వారని, అందుకే వారికి విజయాలు సొంతం అవుతాయని అన్నారు. దేశంలో, రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ నడుస్తోందని, యూనిటీ, క్లారిటీతో పరిపాలన జరుగుతోందని చెప్పారు. ఏపీలో ఫ్లైట్ ట్రైనింగ్ సెంటర్, స్కిల్ యూనివర్సిటీ, డ్రోన్ సిటీ, స్పేస్ సిటీ ఇలా అనేకం ఏర్పాటు చేయబోతున్నామన్నారు.

ప్రత్యేక ఆకర్షణగా 'ప్రజా రాజధాని' స్టాల్



ఏపీ సీఆర్‌డీఏ స్టాల్ వెలుపల కమ్యూనికేషన్ మేనేజర్ రుచి

విశాఖపట్నం, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): సీఐఐ పెట్టుబడిదారుల సదస్సు ప్రాంగణంలో ప్రజారాజధాని అమరావతి విశిష్టతపై ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ స్టాల్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఏపీఐఐసీ ఆధ్వర్యంలో ఏపీసీఆర్‌డీఏ దీనిని ఏర్పాటు చేసింది. సదస్సుకు హాజరైన రాష్ట్ర, దేశ విదేశాల నుంచి వచ్చిన ప్రతినిధులకు రాజధాని అమరావతి విశిష్టత, ప్రత్యేకతలను సీఆర్‌డీఏ కమ్యూనికేషన్ మేనేజర్ రుచి వివరించడం ఆకట్టుకుంది. స్టాల్‌ను సందర్శించే వారికి అమరావతికి సంబంధించిన

ఏపీలో ప్రపంచస్థాయి కన్వెన్షన్ సెంటర్

» విశాఖ సీఐఐ సదస్సులో కేంద్ర వాణిజ్యమంత్రి పీయూష్ గోయల్

విశాఖపట్నం, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): వాణిజ్య ప్రదర్శనలు, ఎగ్జిబిషన్లు, సదస్సులకు వీలుగా ఢిల్లీలో ఉన్న భారత్ మండపంలాగా ఆంధ్రప్రదేశ్‌లో కూడా ప్రపంచస్థాయి కన్వెన్షన్ సెంటర్ 'ఆంధ్రా మండపం' నిర్మించేందుకు సిద్ధంగా ఉన్నామని కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ ప్రకటించారు. సీఎం చంద్రబాబు కేవలం ఆంధ్రప్రదేశ్ గురించే కాకుండా యావత్ దేశం అభివృద్ధి గురించి ఆలోచిస్తారని ప్రశంసించారు. విశాఖ సీఐఐ భాగస్వామ్య సదస్సులో పీయూష్ గోయల్ మాట్లాడారు. "గ్లోబల్ ట్రేడ్ గేట్‌వేగా విశాఖ నిలుస్తోంది. 2047 స్వర్ణాంధ్ర విజన్‌తో ఏపీ ఆర్థికంగా, సాంకేతికంగా బలోపేతమవుతుంది. స్వేచ్ఛా వాణిజ్యం కోసం వివిధ దేశాలతో ఒప్పందాలు చేసుకుని దానికనుగుణంగా వాణిజ్య బంధాలను బలోపేతం చేస్తున్నాం. దీనికోసం ప్రస్తుతం అమెరికా, యూరోపియన్ యూనియన్, న్యూజిలాండ్, ఒమన్, పెరు, చిలీ తదితర దేశాలతో సంప్రదింపులు జరుపుతున్నాం. ఈజ్‌ఆఫ్ డూయింగ్‌ను ప్రోత్సహించడానికి 42వేల సమ్మతి నిబంధనలు కేంద్రం తొలగించింది. 1500 చట్టాలను రద్దు చేసింది. దేశవ్యాప్తంగా 30 బిలియన్ డాలర్ల విలువైన పెట్టుబడులతో సెమీ కండక్టర్ పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నాం. సీఐఐ సదస్సులతో సరికొత్త పెట్టుబడులు, ఆలోచనలు, ఆవిష్కరణలు రావడం అభినందనీయం. ప్రధాని మోదీపై ప్రజలు విశ్వాసంగా ఉన్నారనడానికి బిహార్ ఎన్నికలే నిదర్శనం' అని గోయల్ పేర్కొన్నారు. ప్రపంచస్థాయి కన్వెన్షన్ సెంటర్ నిర్మాణానికి భూమి కేటాయిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు.

అలా ఒప్పందాలు.. ఇలా ఉత్తర్వులు



సీఐఐ భాగస్వామ్య సదస్సులో ఎలక్ట్రానిక్స్ కంపెనీలతో ఒప్పందం చేసుకుంటున్న దృశ్యం

ఇదీ స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్.. లోకేశ్ సమక్షంలో 17 సంస్థలతో ఎంవోయూలు

» 27,900 కోట్ల పెట్టుబడులు.. 53,879 ఉద్యోగాలు

» విశాఖ వేదికగా స్పష్టమైన ప్రభుత్వ పారిశ్రామిక విధానం

విశాఖపట్నం, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వానిది స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానమంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఐటీ శాఖ మంత్రి లోకేశ్ ధీమాగా చెబుతుంటారు. ఇవి మాటలు కావని విశాఖ వేదికగా జరుగుతున్న సీఐఐ పారిశ్రామిక భాగస్వామ్య సదస్సులో నిరూపించారు. శుక్రవారం లోకేశ్ సమక్షంలో 17 ప్రముఖ సంస్థలతో రూ.27,900కోట్ల పెట్టుబడుల ఒప్పందాలు జరిగాయి. వీటివల్ల 53,879 మందికి ఉద్యోగాలు రానున్నాయి. అవగాహనా ఒప్పందాలు జరిగిన వెంటనే అక్కడికక్కడే స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పాలసీ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసి, సంబంధిత సంస్థల యాజమాన్యాలకు అందజేసింది. దీంతో ఆంధ్రప్రదేశ్‌లో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం మరీ ఇంత స్పీడుగా ఉంటుందని అనుకోలేదని పారిశ్రామికవేత్తలు ఆశ్చర్యపోయారు.

లోకేశ్ సమక్షంలో జరిగిన ఎంఓయూలు

- ఎస్విబిసీ వెంచర్స్ ఎల్ఎల్‌పీ సంస్థ తిరుపతి జిల్లాలో రూ.1704 కోట్లతో మాన్యుఫాక్చరింగ్ ఆఫ్ ఐటీ అండ్ క్లోజర్స్ పీసీబీఏ అండ్ సీసీటీ బేర్ బోర్డ్స్ ద్వారా 2,630 మందికి ఉపాధి కల్పించనున్నారు. రాష్ట్ర ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్ ఉత్తర్వు జారీ చేశారు. ఈ ఉత్తర్వును సంస్థ డైరెక్టర్ అన్నమన్ ఎన్నిగళ్లకు లోకేశ్ అందజేశారు.
- సిర్మా ఎస్జీఎస్ లిమిటెడ్ సంస్థ తిరుపతి జిల్లాలో రూ.1595 కోట్లతో మాన్యుఫాక్చరింగ్ ఆఫ్ పీసీబీ అండ్ కాపర్ గ్లాడ్ లామినేట్ ప్రాజెక్టు ద్వారా 1894 మందికి ఉపాధి కల్పించనుంది. ఐటీ శాఖ ఈ ఒప్పందం ఉత్తర్వు జారీ చేసింది.
- ఎపిటోమ్ కాంపోనెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ తిరుపతి జిల్లాలో రూ.700 కోట్లతో మాన్యుఫాక్చరింగ్ ఆఫ్ మల్టీలేయర్ పీసీబీ ప్రాజెక్టు స్థాపించేందుకు ఒప్పందం చేసుకుంది.
- చిత్తూరు జిల్లాలో హిందాల్కో ఇండస్ట్రీస్ లిమిటెడ్ రూ.586 కోట్లతో మాన్యుఫాక్చరింగ్ ఆఫ్ మొబైల్ చాసిస్ ప్రాజెక్టును స్థాపించేందుకు ఒప్పందం కుదుర్చుకుంది.
- తిరుపతి జిల్లాలో సోలం ఇండియా హైటెక్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.268 కోట్లతో మాన్యుఫాక్చరింగ్ ఆఫ్ ఈవీ కాంపోనెంట్స్ ప్రాజెక్టు ఏర్పాటుకు ఒప్పందం చేసుకుంది.
- తిరుపతి జిల్లాలో ఈమాక్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ.11,000 కోట్లతో మాన్యుఫాక్చరింగ్ ఆఫ్ కన్స్యూమర్ అండ్ ఆటోమేటిక్ ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్, పారిశ్రామిక పార్కుల అభివృద్ధి చేపట్టేందుకు ఒప్పందం కుదుర్చుకుంది.
- తిరుపతి జిల్లాలో డైకిన్ ఎయిర్ కండీషనింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ రూ.2500 కోట్లతో మాన్యుఫాక్చరింగ్ ఆఫ్ ఏసీ అండ్ ఇట్స్ కాంపోనెంట్స్ విస్తరణకు ఒప్పందం.
- ఎన్‌పీఎస్‌పీఎల్ స్పెషాలిటీ కెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ రాష్ట్ర వ్యాప్తంగా 2400 కోట్లతో మాన్యుఫాక్చరింగ్ ఆఫ్ క్యాథోడ్ మెటీరియల్ ఇన్ బ్యాటరీ సెట్ ఏర్పాటుకు ఒప్పంది.
- తిరుపతి జిల్లాలో ఎపాక్ గ్రూప్ సంస్థ రూ.4,116 కోట్లతో మాన్యుఫాక్చరింగ్ ఆఫ్ కన్స్యూమర్ ద్యూరబుల్స్ ఏసీ అండ్ ఇట్స్ కాంపోనెంట్స్ అండ్ ప్రీఫాబ్ మెటీరియల్స్ ఏర్పాటుకు ఒప్పందం.
- తిరుపతి జిల్లాలో నియో లింక్ డిజైన్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.1150 కోట్లతో ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్స్ తయారీ, కెమెరా కాంపోనెంట్స్, మొబైల్ ఎన్‌క్లోజర్స్ అండ్ ఎలక్ట్రో మెకానికల్ ఐటమ్స్ సంస్థల ఏర్పాటుకు ఒప్పందం.
- తిరుపతి జిల్లాలో సీస్టాటిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ రూ.1400 కోట్లతో పీసీబీ ప్రాజెక్టు స్థాపించేందుకు ఒప్పందం.
- రాష్ట్రవ్యాప్తంగా సంవర్ధన మదర్ సన్ ఇంటర్నేషనల్ రూ.1100 కోట్లతో ఆటోమోటివ్ కాంపోనెంట్స్ తయారీ యూనిట్ల ఏర్పాటుకు ఒప్పందం.
- తిరుపతి జిల్లాలో డిక్సన్ టెక్నాలజీస్ ఇండియా రూ.1000 కోట్లతో ఎలక్ట్రానిక్స్ మాన్యుఫాక్చరింగ్ గూడ్స్ తయారీ సంస్థ ఏర్పాటుకు ఒప్పందం.
- తిరుపతి జిల్లాలో అంబర్ ఎంటర్‌ప్రైజెస్ ఇండియా రూ.400 కోట్లతో ఏసీ అండ్ ఇట్స్ కాంపోనెంట్స్ తయారీ పరిశ్రమ ఏర్పాటు.
- తిరుపతి జిల్లాలో మీనా సర్క్యూట్ ప్రైవేట్ లిమిటెడ్ స్థాపించే పీసీబీ ప్రాజెక్టులో 819 మందికి ఉద్యోగాలు లభిస్తాయి.
- విశాఖలో రిఫైట్స్ ఇన్నోవేషన్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.350 కోట్లతో ప్రాసెసింగ్ ఆఫ్ క్రిటికల్ మెటీరియల్స్ ఫ్రమ్ ఈవేస్ట్ ప్రాజెక్టు ఏర్పాటు.
- ఎన్టీఆర్ జిల్లాలో టైటాన్ ఇంటెక్ లిమిటెడ్ రూ.250 కోట్లతో ఏర్పాటు చేసే డిస్‌ప్లే ప్యానల్ తయారీ సంస్థలో 200 మందికి ఉద్యోగాలు లభిస్తాయి.

పారిశ్రామికవేత్తలకు అండగా ఉంటాం

» ప్రోత్సాహకాలు వేగంగా విడుదల చేస్తాం: లోకేశ్

విశాఖపట్నం, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖల మంత్రి లోకేశ్ అన్నారు. వ్యాపారాల అభివృద్ధికి అతివేగంగా అనుమతులివ్వడమే రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తోందని చెప్పారు. కంపెనీల కంటే ప్రభుత్వమే వేగంగా స్పందిస్తోందన్నారు. విశాఖ పెట్టుబడిదారుల సదస్సులో ఆయన మాట్లాడుతూ.. పారిశ్రామికవేత్తలు పెట్టే పెట్టుబడులను ప్రభుత్వ పెట్టుబడులుగా భావించి అన్నివిధాలా సహకరిస్తామన్నారు. పారిశ్రామికవేత్తలకు అన్ని విధాలా అండగా ఉండేందుకు వీలుగా త్వరితగతిన ప్రోత్సాహకాలు విడుదల చేస్తున్నామన్నారు. దేశానికి ఏపీ గ్రోత్ ఇంజన్‌లా, ఏపీకి విశాఖ గ్రోత్ కారిడార్‌లా తయారవుతాయని చెప్పారు. రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులకు అనుమతులు, భూములు కేటాయించి త్వరితగతిన ఉత్పత్తి దశకు చేరుకునేలా చేయూతనిస్తామని హామీ ఇచ్చారు. 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఏపీ అభివృద్ధి చెందడానికి కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్ సహకరిస్తున్నారని లోకేశ్ అన్నారు. కేంద్ర ఉక్కు సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ మాట్లాడుతూ.. రాష్ట్రానికి పలు ప్రాజెక్టులు మంజూరుచేస్తున్న కేంద్రం, వాటి అమలుకు అన్ని విధాలా సాయపడుతుందన్నారు. చంద్రబాబు బ్రాండ్‌తో ఏపీలో అభివృద్ధి పరుగులు పెడుతోందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. ఏపీలో పరిశ్రమల కోసం 550 పారిశ్రామిక పార్కులు సిద్ధంగా ఉన్నాయన్నారు.

అపోలో గ్రూపును విస్తరిస్తాం: శోభనా కామినేని

అపోలో గ్రూపు వైస్ చైర్మన్ శోభనా కామినేని మాట్లాడుతూ.. హెల్త్ కేర్ రంగంలో 25 వేల మందికి ఉపాధి కల్పించామని, ఇంకా తమ గ్రూపును విస్తరిస్తామని చెప్పారు. ఈ రంగంలో ఉన్న అవకాశాల మేరకు మరిన్ని పెట్టుబడులు రావాలని కోరారు. టీవీఎస్ మోటార్స్ ఎండీ సుదర్శన్ వేణు మాట్లాడుతూ.. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. సీఐఐ అధ్యక్షుడు రాజీవ్ మోమాని మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు పారిశ్రామికవేత్తలతో స్నేహపూర్వక సంబంధాలు కొనసాగిస్తారన్నారు. సీఐఐ డైరెక్టర్ జనరల్ బెనర్జీ సదస్సు నిర్వహణ, తదితర అంశాలను నివేదించారు.



విశాఖలోని ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ మైదానంలో శుక్రవారం ప్రారంభమైన సీఐఐ పెట్టుబడిదారుల భాగస్వామ్య సదస్సు-2025 వేదికపై ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్, రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, శ్రీనివాసవర్మ, రాష్ట్ర మంత్రులు లోకేశ్, టీజీ భరత్, నాదెండ్ల మనోహర్, సీఐఐ అధ్యక్షుడు రాజేంద్ర మోమాని, ఉపాధ్యక్షురాలు సుచిత్ర ఎల్లా, డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ, జీఎంఆర్ గ్రూపు చైర్మన్ గ్రంధి మల్లికార్జునరావు తదితరులు

అతిథులకు పసందైన విందు

» ఆంధ్ర, ఇండియన్, విదేశీ వంటకాలు.. మెనూలో 50 రకాలు



భోజనాలు చేస్తున్న ప్రతినిధులు

విశాఖపట్నం, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): 'ఆహా ఏమి రుచి తినరా మైమరచి..' అన్నట్టు సీఐఐ సదస్సుకు వివిధ రాష్ట్రాలతోపాటు విదేశాల నుంచి వచ్చిన ప్రతినిధులు పసందైన ఆంధ్ర వంటకాలను ఆరగిస్తూ ఆస్వాదించారు. సదస్సులో పాల్గొన్న ప్రముఖులతోపాటు ప్రతినిధులందరికీ శుక్రవారం 50 రకాల వంటకాలతో విందు ఏర్పాటు చేశారు. ఆంధ్రా ప్రత్యేక వంటకాలైన ఆవకాయ పప్పు, పులిహార, కోడి మిల్లెట్ కిచిడీ, కొత్తిమీర వంకాయ, పెరుగన్నం, ఉలవచారు, పెరుగుపులుసు, సాంబారు, ఫ్రైడ్‌దాల్, పన్నీరు కూర, గుంటూరు మిరపాయ కోడికూర, హైదరాబాద్ మటన్ దమ్ బిర్యానీ, ఫిష్‌ఫ్రై వంటి వంటకాలను ప్రతినిధులు ఇష్టంగా ఆరగించారు. ఇతర రాష్ట్రాలు, విదేశీ ప్రతినిధుల కోసం రోటీ, పాస్తా, వెజిటబుల్ థాయ్ బాసిల్ నూడిల్స్, స్టఫ్‌ఫ్రైడ్ వెజిటెబుల్స్, కబాబ్, జీరా పలావ్, డ్రై చికెన్ కర్రీ, గ్రిల్డ్ ఫిష్ విత్ లెమన్‌క్రీమీసాస్ వంటి వెరైటీలు అందుబాటులో ఉంచారు. అయినప్పటికీ ఆంధ్రా వంటకాలను ఆరగించడానికే ప్రతినిధులు ఆసక్తిచూపడం విశేషం. సదస్సుకు మొదటి రోజు 4వేల మందికి 50 రకాల వంటకాలను సిద్ధం చేయాలని పేర్కొంటూ మెనూ అందజేశారు. వంద మంది చెఫ్‌లు, 150 మంది సహాయకులు 24 గంటల ముందు నుంచే వంటలు ప్రారంభించారు. ఉద్యోగుల నుంచి వీఐపీల వరకు అందరికీ ఒకే మెనూ అందుబాటులో ఉంచడం విశేషం.

యూరప్ పరిశ్రమల చూపు భారత్ వైపు

విశాఖపట్నం, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): యూరోపియన్ యూనియన్ పరిశ్రమలు తమ పెట్టుబడులకు భద్రత కల్పించే ప్రాంతంగా భారతదేశాన్ని గుర్తించాయని, ఈ అవకాశాన్ని ఏపీ వంటి రాష్ట్రాలు అందిపుచ్చుకోవాలని ప్రముఖ అంతర్జాతీయ పారిశ్రామిక సంఘం ఆమ్‌ఫోరి దక్షిణాసియా డైరెక్టర్ నటాషా మజుందార్ అన్నారు. సీఐఐ సదస్సులో 'వృద్ధికి ముఖద్వారం.. వాణిజ్యం.. ఆవిష్కరణల గమ్యం' అనే అంశంపై శుక్రవారం నిర్వహించిన ప్లీనరీ సెషన్-6లో ఆమె మాట్లాడారు. భారత్, యూరోపియన్ యూనియన్‌ల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ఖరారయ్యే దశలో ఉందన్నారు. ఆ తర్వాత భారీగా పెట్టుబడులు పెట్టేందుకు యూరప్ పరిశ్రమలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.

రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములవుతాం

యువతలో నైపుణ్యాలు పెంచుతాం.. ఉపాధి అవకాశాలు కల్పిస్తాం.. విశాఖ సదస్సులో పారిశ్రామిక దిగ్గజాల ప్రకటన

విశాఖపట్నం, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): ఏపీ అభివృద్ధిలో భాగస్వాములవుతామని అంతర్జాతీయ ప్రముఖ పారిశ్రామిక సంస్థలు పేర్కొన్నాయి. సీఎం చంద్రబాబు ముందుచూపు అద్భుతమని.. రాష్ట్ర యువతలో నైపుణ్యాలను పెంచి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ప్రకటించాయి. విశాఖలో శుక్రవారం ప్రారంభమైన రెండ్రోజుల భాగస్వామ్య సదస్సుకు జాతీయ, అంతర్జాతీయ సంస్థల అధినేతలు, సీఈవోలు హాజరయ్యారు. పారిశ్రామిక, వాణిజ్యాభివృద్ధి కోసం ప్రభుత్వం తెచ్చిన పాలసీలు, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం బాగున్నాయని వారు తెలిపారు. ఎవరెవరు ఏమన్నారంటే..

ఆంధ్ర.. స్టార్టప్ స్టేట్



స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో ఏపీ ఆధునికంగా మారుతోంది. దేశంలో వేగంగా ఎదుగుతున్న స్టార్టప్ స్టేట్‌గా నిలిచింది. సీఎం చంద్రబాబు మార్గనిర్దేశం చేస్తున్నారు. రాష్ట్రాభివృద్ధిలోను, డేటా సెంటర్లు, ఓడ రేవులు, సిమెంట్ ఉత్పత్తి తదితర రంగాల్లోను అదానీ సంస్థ భాగస్వామిగా ఉంటుంది. పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా నైపుణ్యం ఉన్న యువతతో రాష్ట్రాన్ని మంత్రి లోకేశ్ తీర్చిదిద్దుతున్నారు. ఏపీకి అసలైన సీఈవో చంద్రబాబే. పోర్టులు, లాజిస్టిక్స్, సిమెంట్, ఇన్‌ఫ్రా, రెన్యువబుల్ ఎనర్జీ రంగాల్లో రూ.40వేల కోట్ల పెట్టుబడులు పెడుతున్నాం. వీటితో కలిపి మేం లక్ష కోట్ల రూపాయలు పెట్టినట్టు అవుతుంది. వైజాగ్ టెక్ పార్క్ లిమిటెడ్ పేరుతో విశాఖలో హైపర్ స్కేల్ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తాం.

\- కరణ్ అదానీ, అదానీ పోర్ట్స్-సెజ్ ఎండీ

ఆ హిస్టరీ ఏపీలో రిపీట్ అవుతుంది



హైదరాబాద్‌లో శంషాబాద్ విమానాశ్రయం నిర్మించాక.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న జీసీసీలన్నీ అటు వైపు చూస్తున్నాయి. ఇప్పుడు భోగాపురం విమానాశ్రయం ప్రారంభమైన తరువాత ఆ హిస్టరీ ఇక్కడ రిపీట్ అవుతుంది. ఏవియేషన్ రంగంలో అపార అవకాశాలు ఉన్నాయని తొలుత గుర్తించింది చంద్రబాబే. భోగాపురంలో 500ఎకరాల్లో ఏరోస్పేస్ సిటీ, ఎంఆర్‌వో, ఆర్‌అండ్‌డీ, ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటుతో రక్షణ ఉత్పత్తుల తయారీ ప్రారంభిస్తాం.

\- గ్రంధి మల్లికార్జునరావు, జీఎంఆర్ గ్రూపు చైర్మన్

జినోమ్ వ్యాలీ నుంచే కొవిడ్ టీకాలు

చంద్రబాబు ఉమ్మడి రాష్ట్ర సీఎంగా ఉన్నప్పుడు హైదరాబాద్‌లో జినోమ్ వ్యాలీ ఏర్పాటుచేశారు. ఇలాంటి ఎకోసిస్టమ్ తయారు కావడం వల్లే భారత్ బయోటెక్ కొవిడ్ టీకాలు తయారు చేసింది. భాగస్వామ్యం, ఆవిష్కరణలు, విలువ ఆధారిత ఉత్పత్తులతో ఆత్మనిర్భర్ భారత్ ఆవిష్కృతమవుతోంది.

\- సుచిత్రా కె. ఎల్లా, భారత్ బయోటెక్ ఎండీ, సీఐఐ ఉపాధ్యక్షురాలు

ఏపీ.. గ్రోత్ సెంటర్

భారతదేశానికి గ్రోత్ సెంటర్‌గా ఏపీ ముందుంది. యువతకు అండగా ఉండేలా విజయవాడ, విశాఖ, రాజమండ్రి, శ్రీసిటీ, తిరుపతిలో రాహుల్ బజాజ్ స్కిల్లింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తాం.

\- సంజీవ్ బజాజ్, బజాజ్ ఫిన్ సర్వ్ సీఎండీ

ఏఐ, డేటాలో ఏపీ ముందడుగు

ప్రపంచవ్యాప్తంగా ఏఐ, డేటా యుగం నడుస్తోంది. చంద్రబాబు నేతృత్వంలో ఏపీ ఈ రంగాల్లో ముందడుగు వేస్తోంది. రాష్ట్రాభివృద్ధిలో భారత్ ఫోర్జ్ భాగస్వామ్యం వహిస్తుంది. నౌకా నిర్మాణం, పర్యాటకం వంటి రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని భారత్ ఫోర్జ్ నిర్ణయించింది. రాష్ట్రంలో ఇప్పటికే రక్షణ రంగంలో పెట్టుబడులు పెట్టాం. రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా యువతకు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ ఇస్తాం.

\- అమిత్ కల్యాణి, -భారత్ ఫోర్జ్ జాయింట్ ఎండీ

బాబు ఆకాంక్షలకు అనుగుణంగా..



రాష్ట్ర సీఈవో చంద్రబాబు, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. విశాఖలో లులూ షాపింగ్ మాల్‌కు వారం రోజుల్లో శంకుస్థాపన చేసి.. మూడేళ్లలో నిర్మాణం పూర్తి చేస్తాం. వెంకయ్యనాయుడు కేంద్ర మంత్రిగా, సీఎంగా చంద్రబాబు ఉన్నప్పుడు వరల్డ్ ఎకనామిక్ ఫోరంలో కలుసుకున్నాం. దేశంలో అతిపెద్ద షాపింగ్ మాల్ (కొచ్చిన్ కంటే) విశాఖలో నిర్మించాల్సిందిగా వారు కోరగా అంగీకరించాను. అందుకు స్థలాన్ని చంద్రబాబే సమకూర్చారు. 2018 ఫిబ్రవరి 24న శంకుస్థాపన చేశాం. తర్వాత వచ్చిన ప్రభుత్వం భూమిని వెనక్కి తీసుకోవడంతో ఆ ప్రాజెక్టు ఆగిపోయింది. ఈ విషయంలో క్షమించాలని కోరుతూ వెంకయ్యకు క్షమాపణ లేఖ రాశా. ఇప్పుడు చంద్రబాబు సీఎం కావడం, అదే స్థలం ఖాళీగా ఉండడంతో మమ్మల్ని ఆహ్వానించి అదే షాపింగ్‌మాల్ నిర్మించాలని కోరడం సంతోషం కలిగించింది. ఈ మాల్‌తో నేరుగా 5 వేల మందికి, పరోక్షంగా 12వేల మందికి ఉపాధి లభిస్తుంది. మామిడి, జామ గుజ్జును ఎగుమతి చేసే ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు కూడా ఏర్పాటు చేస్తున్నాం.

\- యూసఫ్ అలీ, లులూ గ్రూప్ చైర్మన్.



లులూ మాల్ బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న సీఎం చంద్రబాబు, లులూ గ్రూపు చైర్మన్ యూసుఫ్ అలీ

విశాఖలో మాల్, రాయలసీమలో లాజిస్టిక్స్ కేంద్రం

» ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ కూడా ఏర్పాటు

» సీఎం సమక్షంలో లులూ ఒప్పందాలు

విశాఖపట్నం, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో వివిధ ప్రాజెక్టుల ఏర్పాటుకు సంబంధించి విశాఖ భాగస్వామ్య సదస్సులో లులూ ఇంటర్నేషనల్ సంస్థ ప్రభుత్వంతో శుక్రవారం ఒప్పందం చేసుకుంది. సీఎం చంద్రబాబు, లులూ గ్రూప్ చైర్మన్, ఎండీ యూసుఫ్ అలీ సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, ఆ సంస్థ ప్రతినిధులు అంగీకారపత్రాలు మార్చుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా 300కుపైగా మాల్స్ నిర్వహిస్తున్న లులూ.. వారికి కావాల్సిన వ్యవసాయ ఉత్పత్తులను రాష్ట్రంలోని రైతుల వద్ద కొనుగోలు చేయాలని చంద్రబాబు కోరారు. మామిడి, జామ పల్ప్‌తో పాటు మసాలా దినుసులు రాష్ట్రం నుంచి సేకరించి వచ్చే జనవరి నుంచి ఎగుమతులు ప్రారంభించనున్నట్టు లులు తెలిపింది. త్వరలో లాజిస్టిక్ ప్రొక్యూర్‌మెంట్ ఎక్స్‌పోర్ట్ కేంద్రాన్ని రాయలసీమలో ఏర్పాటు చేయనున్నట్టు యూసుఫ్ అలీ ప్రకటించారు. విశాఖలో 13.83 ఎకరాల విస్తీర్ణంలో రూ. 1,066 కోట్లతో నిర్మించే ఇంటిగ్రేటెడ్ వరల్డ్ క్లాస్ మాల్‌లో 5వేల మందికి ఉద్యోగాలు దక్కనున్నాయి.



సీఎం చంద్రబాబుతో జపాన్ రాయబారి ఒనో కేయిచ్చి

ఉక్కులో పెట్టుబడులకు జపాన్ ఆసక్తి

సీఎం చంద్రబాబుతో భేటీలో జపాన్ రాయబారి ఒనో కేయిచ్చి

విశాఖపట్నం, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్‌లో ఉక్కు రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు జపాన్ ఆసక్తిగా ఉందని ఆ దేశ రాయబారి ఒనో కేయిచ్చి తెలిపారు. భాగస్వామ్య సదస్సు సందర్భంగా సీఎం చంద్రబాబుతో శుక్రవారం ఆయన భేటీ అయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై ఇరువురూ చర్చించారు. జపాన్‌లో ఫార్మా రాజధాని కోయామా మాదిరిగా ఏపీని ఔషధ రంగంలో అగ్రగామిగా నిలిపేందుకు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. జపాన్ పనితీరు తనకెంతో ఇష్టమని, ఈ సదస్సులో జపాన్‌కు చెందిన 20 కంపెనీలు పాల్గొనడం ఎంతో సంతోషమని అన్నారు.



పెట్టుబడుల పండగ

త్వరలో ఘుమఘుమలాడే రోబో కాఫీ

బీన్ బోర్డ్ ఆధ్వర్యంలో రోబోటిక్ కెఫేలు

విశాఖలో తయారీ కేంద్రం ఏర్పాటుకు ఒప్పందం

విశాఖపట్నం, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): కాఫీని తయారు చేసే రోబోల తయారీకి విశాఖ వేదిక కాబోతోంది. విశాఖలో జరుగుతున్న పెట్టుబడిదారుల సదస్సులో ఈ రోబోను ప్రదర్శనకు ఉంచారు. రష్యాకు చెందిన 'బీన్ బోర్డ్' కంపెనీ ఈ రోబోటిక్ కెఫేలను విశాఖలోనే తయారు చేయడానికి ముందుకు వచ్చింది. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. బీన్ బోర్డ్ కంపెనీ ప్రతినిధి వై ఐజాక్ మాట్లాడుతూ.. 'ముందుగా ఈ కెఫేలను విశాఖ, హైదరాబాద్, ఢిల్లీ, బెంగళూరు ఎయిర్‌పోర్టుల్లో ఏర్పాటు చేస్తున్నాం. రెండో దశలో అన్ని మెట్రో రైల్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లకు విస్తరించాలని భావిస్తున్నాం' అని తెలిపారు.



స్టాల్‌లో రోబోటిక్ కెఫే



బ్రూక్‌ఫీల్డ్ సంస్థ ప్రతినిధులతో ఒప్పందం చేసుకుంటున్న సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్, సీఎస్ విజయానంద్ తదితరులు

రాష్ట్రంలో బ్రూక్‌ఫీల్డ్ భారీ పెట్టుబడులు

లక్ష కోట్ల పెట్టుబడి.. 3 గిగావాట్ల డేటా సెంటర్

సీఎం చంద్రబాబు వెల్లడి

విశాఖపట్నం, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్‌లో సుమారు రూ. లక్ష కోట్ల భారీ పెట్టుబడి పెట్టడానికి బ్రూక్‌ఫీల్డ్ సంస్థతో ఒప్పందం జరిగిందని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు. "మన రాష్ట్రంలో 12 బిలియన్ డాలర్ల వరకు పెట్టుబడుల కోసం బ్రూక్‌ఫీల్డ్‌తో అవగాహన ఒప్పందం జరిగింది. ఇందులో క్లీన్ ఎనర్జీ ఇంధనాన్ని వినియోగించే 3 గిగావాట్ల డేటా సెంటర్‌తో పాటు అదనంగా రాష్ట్ర వ్యాప్తంగా క్లీన్ ఎనర్జీ ప్లాంటులు ఉంటాయి. అలాగే రాష్ట్రంలో మాడ్యూల్ మాన్యుఫ్యాక్చరింగ్, సప్లయ్ చైన్, గ్రీన్ మాలిక్యూల్స్, ఆతిథ్యం, జీసీసీ, కమర్షియల్ రియల్ ఎస్టేట్, మౌలిక సదుపాయాలు, పోర్టులు, మొబిలిటీ, లాజిస్టిక్స్ హబ్స్, పారిశ్రామిక టౌన్‌షిప్స్‌లో ఉన్న అవకాశాలను కూడా బ్రూక్‌ఫీల్డ్ అన్వేషిస్తుంది. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా వారికి అవసరమైనవి సమకూర్చుతాం" అంటూ సీఎం పేర్కొన్నారు.

ప్రైవేటు భాగస్వామ్యంతోనే సంపద సృష్టి సాధ్యం. అన్ని అవసరాలకు, ప్రాజెక్టులకు ఖర్చుపెట్టేంత శక్తి ప్రభుత్వానికి ఉండదు. రాష్ట్రాభివృద్ధికి అవసరమైన ప్రాజెక్టులకు ప్రత్యామ్నాయ మార్గాల్లో నిధులు సమకూర్చుకోవడానికి పెట్టుబడుల సదస్సు నిర్వహించడం సంతోషంగా ఉంది. ప్రభుత్వం పరిశ్రమలకు ఇచ్చే రాయితీలను ఇకపై నేరుగా వాటి ఖాతాల్లోనే జమ చేసేందుకు కొత్తగా ఎస్క్రో ఖాతాను తెరుస్తాం. దాని నుంచి ప్రోత్సాహకాలు అందాల్సిన సమయంలో ఆ ఖాతాల్లో అవి పడిపోతాయి. ఆక్వా, హార్టికల్చర్‌లో రాష్ట్రం చాలా బలంగా ఉంది. దేశం నుంచి ఎగుమతి అయ్యే ఆక్వా ఉత్పత్తుల్లో 65 శాతం ఏపీ నుంచే జరుగుతున్నాయి. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలోనూ అనేక అవకాశాలున్నాయి. వాటిని అందిపుచ్చుకోవడానికి పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలి. విశాఖ సదస్సుకు 522 మంది అంతర్జాతీయ ప్రతినిధులు, వివిధ దేశాల నుంచి 72 మంది మంత్రులు, ప్రతినిధులు, 600 మంది బ్యూరోక్రాట్లు, 1,500 మంది ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు.. మొత్తం 2,500 మంది హాజరయ్యారు.

\- సీఎం చంద్రబాబు



విశాఖలోని ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ మైదానంలో ప్రారంభమైన సీఐఐ భాగస్వామ్య సదస్సు-2025 వేదికపై ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్రమంత్రులు

ఒక్కసారి ఎంవోయూ జరిగితే..

ఆ పరిశ్రమ ఇక మాదే!

పదేళ్లలో ట్రిలియన్ డాలర్లు తేవడమే లక్ష్యం

- రెండేళ్లలో క్వాంటమ్ కంప్యూటర్ల ఉత్పత్తి
- విశాఖ కొండపై అతి పెద్ద కన్వెన్షన్ సెంటర్
- సదస్సులో సీఎం ప్రారంభోపన్యాసం

విశాఖపట్నం, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): పరిశ్రమ ఏర్పాటుకు ఒక్కసారి ఎంవోయూ జరిగితే.. ఆపై దానిని తమదిగానే భావించి ముందుకు తీసుకెళ్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. దానిని రియల్ టైమ్‌లో ప్రారంభించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. పదేళ్లలో ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులు సాధించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని చెప్పారు. గత 17 నెలల్లో రూ.20 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులు తీసుకొచ్చామన్నారు. విశాఖలోని ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ మైదానంలో శుక్రవారం ఘనంగా ప్రారంభమైన సీఐఐ పెట్టుబడిదారుల భాగస్వామ్య సదస్సు-2025లో ఆయన ప్రారంభోపన్యాసం చేశారు. రాష్ట్రంలో మినరల్స్, మైనింగ్, పోర్టులు, లాజిస్టిక్, ఏరోస్పేస్, ఆక్వా, పునరుత్పాదక ఇంధనం.. ఇలా అనేక రంగాల్లో పెట్టుబడులకు విస్తృత అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఎప్పుడూ నంబర్‌వన్‌గా ఉంటోందని, ఇప్పుడే స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు మారామన్నారు. 'రాష్ట్రంలో స్పేస్, డ్రోన్, రోబోటిక్స్, డిఫెన్స్ ఉత్పత్తులు, క్వాంటమ్ వ్యాలీ అభివృద్ధి చేస్తున్నాం. రెండేళ్లలో క్వాంటమ్ కంప్యూటర్లను ఉత్పత్తి చేసి ఎగుమతులు చేస్తాం' అని తెలిపారు. ఆయన ఇంకా ఏం చెప్పారంటే..

వేగంగా అనుమతులు..

ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌గా మార్చాం. అనుమతులు

రియల్ టైమ్‌లో ప్రారంభింపజేస్తాం: చంద్రబాబు

వేగంగా ఇస్తున్నాం. ఆర్సెలార్ మిట్టల్ రూ.1,35,000 కోట్ల పెట్టుబడులతో రాష్ట్రానికి వచ్చింది. రికార్డు సమయంలో భూసేకరణ చేశాం. అదే సమయంలో పర్యావరణ అనుమతులూ ఇచ్చేశాం. మూడేళ్లలో ఆ పరిశ్రమ మొదటి దశ పూర్తి చేయబోతోంది. గూగుల్ విశాఖకు వచ్చింది. 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టనుంది. కేంద్రం ఇచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకుని శ్రీహరికోట లాంచింగ్ ప్యాడ్ కి దగ్గర్లో స్పేస్‌సిటీ మొదలుపెట్టాం. అక్కడ పెట్టుబడులు పెట్టేందుకు కంపెనీలు క్యూ కడుతున్నాయి. రాష్ట్రంలో డ్రోన్‌సిటీ ప్రారంభించాం. ఆపరేషన్ సిందూర్‌లో వాడిన డ్రోన్ కర్నూలులో తయారుచేసిందని ఇటీవల ప్రధాని మోదీ చెప్పారు. రెండేళ్లలో డ్రోన్ ట్యాక్సీ/కారు తయారుచేయబోతున్నాం. ఏటీసీ లాగా డీటీసీ పెట్టి నియంత్రించాలనేది ఆలోచన. జనవరి నాటికి దేశంలోనే మొట్టమొదటి క్వాంటమ్ కంప్యూటర్ ఏపీలో అందుబాటులోకి వస్తుంది. అమరావతిని క్వాంటమ్ వ్యాలీగా మారుస్తాం.

సంస్కరణలకు ఎప్పుడైనా సై..

గతంలో ఎవరైనా సంస్కరణల గురించి మాట్లాడితే ధనికులకు అండగా ఉన్నారంటూ ప్రచారం చేసేవారు. ఎన్నికల్లో ఓట్లు పడవని.. ఎవరూ మాట్లాడేవారు కాదు. కానీ నేను సంస్కరణల గురించి గట్టిగా మాట్లాడాను. పెట్టుబడుల కోసం రెగ్యులర్‌గా దావోస్ వెళ్లడం మొదలుపెట్టాను. సీఐఐతో కలిసి పెట్టుబడుల సదస్సులు నిర్వహించాను. దేశంలో ఇప్పటివరకు 30 సీఐఐ సదస్సులు జరిగితే అందులో ఏడు ఏపీనే నిర్వహించింది. అప్పటి ప్రధాని వాజపేయిని ఒప్పించి టెలికమ్యూనికేషన్ రంగాన్ని డీ రెగ్యులేట్ చేయడం వల్ల ఐటీ బూమ్ వచ్చింది. అనుకూల పరిస్థితులు కల్పిస్తే ఫలితాలు వాటంతట అవే వస్తాయి. వైసీపీ చెత్త పాలన కారణంగా ఏపీ ఎకానమీ వెంటిలేటర్‌పై ఉండడంతో కేంద్రం అండగా నిలుస్తోంది. అమరావతి కోసం ఒక దారి చూపించారు. పోలవరానికి సాయం చేశారు. వైజాగ్ స్టీల్ పునరుద్ధరించారు. రూ.12,000 కోట్ల ప్యాకేజీ ఇచ్చారు. ఇవన్నీ కొంత ఉపశమనం కలిగించాయి. బిహార్లో జరిగిన ఎన్నికల్లో నేనిప్పుడు ప్రసంగిస్తున్న సమయానికి ఎన్డీఏకి 181 సీట్లు వచ్చాయి. మొత్తం 200 సీట్లు వస్తాయి. వచ్చే ఎన్నికల్లో కూడా ప్రధానిగా నరేంద్రమోదీయే గెలుస్తారు. భారతదేశం పెట్టుబడులకు అనువైన ప్రాంతం. గతంలో ఆర్థికంగా 11వ స్థానంలో ఉండేది. ఇప్పుడు నాలుగో స్థానానికి వచ్చింది. వచ్చే ఏడాది మూడో స్థానంలోకి వెళ్తుంది. 2047 నాటికి ప్రపంచంలో నంబర్‌వన్ స్థానంలో నిలుస్తుంది.

స్టార్టప్ ఎకో సిస్టమ్ అభివృద్ధి..

డేటా సెంటర్లను పెద్దఎత్తున ప్రోత్సహిస్తున్నాం. రాబోయే 2-3 రోజుల్లో మరో 5 గిగావాట్ల డేటా సెంటర్లకు ఎంవోయూలు జరుగుతాయి. స్టార్టప్ ఎకో సిస్టమ్ అభివృద్ధి చేస్తున్నాం. మెడ్‌టెక్, ఈవీ టెక్, డీప్ టెక్‌లలో అవకాశాలు ఉన్నాయి. పర్యాటక రంగంలోను పెట్టుబడులు పెట్టేందుకు ముందుకురావాలి. విశాఖలో అతి పెద్ద కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటు కోసం ఐడీపీఎల్‌తో జాయింట్ వెంచర్ చేయబోతున్నాం. దీనికి సముద్రానికి ఎదురుగా కొండను కేటాయిస్తాం. అరకు కాఫీ ఇప్పుడు గ్లోబల్ బ్రాండ్‌గా మారింది.

పది సూత్రాలే ముఖ్యం

రాష్ట్ర ప్రభుత్వం పది సూత్రాలను లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తోంది. పేదరిక నిర్మూలన, ఉపాధి అవకాశాల పెంపు, నీటి భద్రత, సాంకేతికతతో వ్యవసాయం, రైలు, రోడ్డు, విమానాలతో గ్లోబల్ లాజిస్టిక్స్, ఇంధన వనరులు, డీప్ టెక్నాలజీ, నైపుణ్య శిక్షణ, స్వచ్ఛాంధ్ర ఉత్పత్తి పెంపులపై దృష్టి పెట్టాం. రాష్ట్రంలో భూమికి కొదవ లేదు. పారిశ్రామిక అవసరాలకు 50 వేల ఎకరాలు కేటాయించాం. ఇప్పటికే 25 పాలసీలు తీసుకొచ్చాం. అవసరమైతే మరిన్ని అమల్లోకి తెస్తాం.

ఎన్నింటికో ఏపీ హబ్

ఐటీ, ఉత్పాదక రంగం, గ్రీన్ హైడ్రోజన్, క్వాంటమ్ టెక్నాలజీ, డీప్ టెక్నాలజీస్, డేటా కేంద్రాలు, ఏఐ, వ్యవసాయం, ఉద్యానరంగాలు, అరుదైన ఖనిజాలు, పర్యాటకం తదితర రంగాలకు ఆంధ్రప్రదేశ్ హబ్‌గా అభివృద్ధి చెందుతోంది. దేశాభివృద్ధిలో ప్రముఖ పాత్ర పోషిస్తోంది. రియల్ టైమ్‌లో అనుమతులు, ప్రోత్సాహకాలతో ఇన్వెస్టర్లకు భరోసా ఇస్తున్నాం. రాష్ట్ర విభజనతో సేవా రంగం, అర్బన్ జనాభా ఎక్కువగా తెలంగాణకు వెళ్లిపోయి, వ్యవసాయం మాత్రమే ఏపీకి రావడంతో ఆదాయం తగ్గింది. వైసీపీ హయాంలో ఐదేళ్లు ఆర్థిక రంగం కుదేలైంది. కానీ, రాష్ట్రానికి సారవంతమైన భూములు, నైపుణ్యాలు కలిగిన ప్రజలు, 1000 కిలోమీటర్ల తీరప్రాంతం ఉంది. వీటిని వాడుకుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి విజన్-2047 రూపొందించాం. 2047 నాటికి 2.4 ట్రిలియన్ యూఎస్ డాలర్ ఎకానమీని, 42,000 డాలర్ల తలసరి ఆదాయాన్ని లక్ష్యంగా పెట్టుకున్నాం. ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక తలసరి ఆదాయం భారతీయులే సంపాదిస్తున్నారు. అందులో 33% మంది తెలుగు వారే. విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్న ప్రతి నలుగురు నిపుణుల్లో ఒకరు ఏపీ నుంచే ఉన్నారు.

తిరుపతి వద్ద స్పేస్ సిటీ, ఓర్వకల్లులో డ్రోన్ సిటీ

దేశంలోనే తొలి సిటీలకు సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి గోయల్ వర్చువల్‌గా శంకుస్థాపన

విశాఖపట్నం, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): స్పేస్, డ్రోన్ల తయారీ రంగాల్లో రాబోయే పదేళ్లలో రూ.25 వేల కోట్ల పెట్టుబడులను సాధించి, 35 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. దేశంలోనే తొలి స్పేస్ సిటీ, డ్రోన్ సిటీలకు విశాఖపట్నంలోని సీఐఐ పెట్టుబడిదారుల సదస్సులో వర్చువల్‌గా కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్‌తో కలసి సీఎం శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్పేస్ టెక్నాలజీలో స్టార్టప్‌లకు రూ.100 కోట్లతో ఫండ్ ఏర్పాటు చేస్తున్నామని, అది చాలకపోతే ఇంకా కేంద్రం నుంచి తీసుకువస్తామని చెప్పారు. శ్రీహరికోటకు, తిరుపతికి సమీపాన 2,350 ఎకరాల్లో స్పేస్ సిటీ నిర్మించనున్నామని తెలిపారు. బెంగళూరుకు సమీపాన సత్యసాయి జిల్లాలో రీసెర్చ్ డెవలప్‌మెంట్ సెంటర్ వస్తుందన్నారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లులో 300 ఎకరాల్లో డ్రోన్ సిటీని నిర్మిస్తామన్నారు. దీనికి అవసరమైతే మరింత భూమి కేటాయిస్తామన్నారు. రెండేళ్లలో డ్రోన్ ట్యాక్సీలను కూడా అందుబాటులోకి తెస్తామన్నారు.



సీఎం చంద్రబాబుతో ఒప్పంద పత్రాలు మార్చుకుంటున్న ఎస్ఈఐఎల్, ఎస్ఈఐఎల్ ఇన్‌ఫ్రా ప్రతినిధులు రమేశ్, మోహిత్ సాయికుమార్, బస్పీధర్ బండి

4,650 కోట్లతో విజయనగరం జిల్లాలో రెండు భారీ పరిశ్రమలు

ప్రభుత్వంతో ఎస్ఈఐఎల్, ఎస్ఈఐఎల్ ఇన్‌ఫ్రా సంస్థల ఒప్పందం

విశాఖపట్నం, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): విజయనగరం జిల్లాలో రూ. 4,650 కోట్లతో రెండు భారీ పరిశ్రమలను స్థాపించేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో పెట్టుబడుల సదస్సులో స్టీల్ ఎక్స్ఛేంజ్ ఇండియా లిమిటెడ్ (ఎస్ఈఐఎల్), ఎస్ఈఐఎల్ ఇన్‌ఫ్రా సంస్థలు అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబుతో ఎస్ఈఐఎల్, ఎస్ఈఐఎల్ ఇన్‌ఫ్రా డైరెక్టర్లు మోహిత్ సాయికుమార్, బస్పీధర్ బండి ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. ఎస్ఈఐఎల్ విజయనగరం జిల్లాలో సమగ్ర ఉక్కు కర్మాగారాన్ని రూ. 3,450 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేయనుందని మోహిత్ వెల్లడించారు. దీని అనుబంధ సంస్థ ఎస్ఈఐఎల్ ఇన్‌ఫ్రా లాజిస్టిక్స్ లిమిటెడ్ రూ. 1,200 కోట్లతో ఆధునిక మల్టీమోడల్ లాజిస్టిక్స్ పార్కు, కార్గో టెర్మినల్‌ను అదే జిల్లాలో అభివృద్ధి చేయనున్నట్టు సంస్థ డైరెక్టర్ బస్పీధర్ బండి వెల్లడించారు.

గడువు తీరిన శాటిలైట్లను వెనక్కి తెస్తాం

'తారామండల్' స్టార్టప్ వెల్లడి



ప్రొఫెసర్ మల్లికార్జునతో తారామండల్ ప్రతినిధి నీలకంఠేశ్వరరెడ్డి

విశాఖపట్నం, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): గడువు ముగిసిన తర్వాత శాటిలైట్లు అంతరిక్షంలోనే ఉండిపోయి అక్కడ ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోంది. అలాంటి వాటిని వెనక్కి రప్పించి, తిరిగి ఉపయోగించుకునేలా చేసేందుకు ఓ విద్యార్థి బృందం ముందుకు వచ్చింది. ఆంధ్రా యూనివర్సిటీకి చెందిన పూర్వ విద్యార్థుల బృందం 'తారామండల్' స్టార్టప్‌గా ఏర్పడింది. తమకు అవకాశం కల్పిస్తే పాత శాటిలైట్లను తిరిగి ఉపయోగించుకునే 'రీ యూజబుల్ టెక్నాలజీ' అందిస్తామంటూ వారి ప్రొఫెసర్ మల్లికార్జునతో పాటు సీఐఐ సదస్సులో ప్రభుత్వ ప్రతినిధులను కలిసి కోరింది. ఈ సందర్భంగా వారిని 'ఆంధ్రజ్యోతి' పలకరించగా.. 'శత్రుదేశాల శాటిలైట్లను నిర్వీర్యం చేస్తే వారి శక్తులన్నీ నశించిపోతాయి. వీటిపై అగ్రదేశాలు పని చేస్తున్నాయి. మనకూ అవసరం ఉంది. దీనికోసం స్పేస్-డిఫెన్స్ పాలసీలు రూపొందించాలి. ప్రభుత్వ పెద్దలతో చర్చించాలని యత్నిస్తున్నాం. రీయూజబుల్ టెక్నాలజీకి 5 సబ్ యూనిట్లు అవసరం. 3 రూపొందించాం. మిగతా రెంటికి ప్రభుత్వ సహకారం కావాలి' అని అన్నారు.



క్వాంటమ్ వ్యాలీ మినీయేచర్ ప్రదర్శన

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమరావతిలో ఏర్పాటుచేస్తున్న క్వాంటమ్ వ్యాలీ నిర్మాణాలకు సంబంధించిన మినీయేచర్ మాడ్యూల్‌ను ఏపీ పెవిలియన్‌లో మోడల్స్ ఇండియా సంస్థ ప్రదర్శించింది. ఈ సంస్థ అమరావతి నిర్మాణాలకు సంబంధించిన మోడల్స్‌ను అందించింది. ప్రస్తుతం క్వాంటమ్ వ్యాలీని సుమారు 20 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఎనిమిది భవనాలుగా నిర్మిస్తున్నారు.

సింగపూర్ కంపెనీలతో కలిసి పనిచేసేందుకు సిద్ధం: సీఎం

విశాఖపట్నం, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): వినూత్న ఆలోచనలతో ముందుకుసాగే సింగపూర్ కంపెనీలతో కలిసి పనిచేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఆయన, సింగపూర్ హోం మంత్రి షణ్ముగం సమక్షంలో అర్బన్ గవర్నెన్స్, రియల్ టైమ్, డిజిటల్ గవర్నెన్స్ ట్రాన్స్‌ఫర్మేషన్, సుస్థిరాభివృద్ధి అంశాలపై సింగపూర్ ప్రభుత్వంతో ఏపీ ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. మంత్రి లోకేశ్, సింగపూర్ విదేశీ వ్యవహారాలు, ట్రేడ్ ఇండస్ట్రీ మంత్రి గాన్ సో హంగ్ ఒప్పంద పత్రాలను ఇచ్చి పుచ్చుకున్నారు. లోకేశ్ మాట్లాడుతూ.. రెండో చాన్స్ ఇచ్చినందుకు సింగపూర్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

సత్యసాయి, తిరుపతిల్లో వికాస్ లాంచ్ స్టేషన్

విశాఖపట్నం, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): ప్రైవేటు రంగానికి అవసరమైన చిన్న, పెద్ద సైజు రాకెట్లు ప్రయోగించడానికి వీలుగా ఏపీలో వికాస్ లాంచ్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు ఇస్రో సలహాదారు డాక్టర్ సోమనాథ్ తెలిపారు. దీనికోసం శ్రీసత్యసాయి, తిరుపతి జిల్లాల్లో కారిడార్ ప్రాంతాలను గుర్తించామని, అక్కడ అంతరిక్ష పర్యావరణ వ్యవస్థను సృష్టిస్తామని విశాఖ సదస్సులో చెప్పారు. ఏపీ స్పేస్ సిటీ కాన్సెప్ట్ ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యసాధనలో కీలక పాత్ర పోషిస్తుందని డీఆర్‌డీవో శాస్త్రవేత్త డాక్టర్ చంద్రిక కౌశిక్ అన్నారు. దేశ రక్షణ, అంతరిక్ష రంగానికి పరికరాల తయారీ హబ్‌గా ఏపీని తీర్చిదిద్దడమే లక్ష్యమని మంత్రి టీజీ భరత్ చెప్పారు. రూ.1,400 కోట్ల పెట్టుబడితో రక్షణ తయారీ కేంద్రానికి అనుమతులొచ్చాయని హెచ్ఎఫ్‌సీఎల్ కార్యనిర్వాహక అధ్యక్షుడు సంపత్‌కుమార్ అన్నారు.

ఏపీలో రిలయన్స్ డేటా సెంటర్

సోలార్ పవర్‌ప్లాంటు, ఫుడ్ పార్క్ ఏర్పాటుకూ సిద్ధం

సీఎం చంద్రబాబుతో రిలయన్స్ ప్రతినిధుల భేటీ

విశాఖపట్నం, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): ఏపీలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు రిలయన్స్ ఇండస్ట్రీస్ ముందుకువచ్చింది. విశాఖ సీఐఐ సదస్సు ప్రాంగణంలో సీఎం చంద్రబాబుతో రిలయన్స్ ఇండస్ట్రీస్ ఈడీ ఎం.ఎస్.ప్రసాద్, సౌతిండియా మెంటార్ మాధవరావు సమావేశమై పెట్టుబడులపై చర్చించారు. ప్రధానంగా ఏఐ డేటా సెంటర్, సోలార్ పవర్‌ప్లాంటు, గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ ఫుడ్ పార్క్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. జామ్‌నగర్‌లో ఉన్న రిలయన్స్ గిగావాట్ స్థాయి ఏఐ డేటా సెంటర్‌కు అనుబంధంగా ఏపీలో ఏఐ డేటా సెంటర్ ఏర్పాటుకు రిలయన్స్ రెడీ అవుతోంది. ఇందుకోసం సౌర విద్యుత్ ప్రాజెక్టును కూడా ఏర్పాటు చేయనుంది. కర్నూలులో 170 ఎకరాల్లో గ్రీన్ ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ ఫుడ్ పార్క్‌ను ప్రపంచ స్థాయి ఆటోమేటెడ్ సౌకర్యాలతో నిర్మించడానికి అంగీకరించింది.

గ్రీన్ ఎనర్జీలో 5.22 లక్షల కోట్ల పెట్టుబడులు

విశాఖపట్నం, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): రెన్యూవబుల్ ఎనర్జీ రంగంలో 48 ఒప్పందాలతో రూ.5,22,471 కోట్ల పెట్టుబడులు రానున్నాయని ఇంధన మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెల్లడించారు. విశాఖ సదస్సులో శుక్రవారం మాట్లాడుతూ, ఆ పెట్టుబడుల ద్వారా 2,67,239 మందికి ఉపాధి లభిస్తుందన్నారు. గ్రీన్ హైడ్రోజన్, పంప్డ్ స్టోరేజీ, బయోఫ్యూయల్స్, మాన్యుఫ్యాక్చరింగ్, హైబ్రిడ్ ఆర్ఈ ప్రాజెక్టులపై గురు, శుక్రవారాల్లో ఈ పెట్టుబడులు వచ్చాయన్నారు. వీటిలో శుక్రవారం జరిగిన రూ. 2,27,684 కోట్ల పెట్టుబడులకు 1,97,439 ఉద్యోగాలు వస్తాయని వివరించారు. వీటి ద్వారా గ్రీన్ ఎనర్జీ రంగంలో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో నిలిచిందన్నారు. ఎకోరెన్, ఫస్ట్ ఎలిమెంట్, హిందూజ, జీఎంఆర్, సాయిల్, ఏఎం గ్రీన్ తదితర సంస్థలు ఒప్పందాలు చేశాయన్నారు.

డ్రోన్ ట్రాఫిక్‌పై 21 ఏళ్ల యువతి ఎంవోయూ



ధవళ సాయి

విశాఖపట్నం, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): విజయవాడకు చెందిన 21 ఏళ్ల తెలుగు అమ్మాయి ధవళ సాయి అందర్నీ ఆశ్చర్యపరిచింది. కర్నూలులో ప్రభుత్వం ఏర్పాటుచేసే డ్రోన్ సిటీలో తమ ప్రాజెక్టు ఏర్పాటు కోసం విశాఖ సదస్సులో ప్రభుత్వంతో ఆమె ఒప్పందం చేసుకుంది. ఆమె బిజినెస్ ఫైనాన్స్‌లో డిగ్రీ చేసి బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌లో ఇంటర్న్‌షిప్ పూర్తి చేసింది. అక్కడి ప్రొఫెసర్ల ప్రోత్సాహంతో టెక్నాలజీపై ఆసక్తి పెంచుకుని డ్రోన్ల తయారీ, వినియోగంపై దృష్టిసారించింది. డ్రోన్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్‌కు సంబంధించి తాను ప్రొఫెసర్లతో కలిసి పనిచేస్తున్న అల్గోబొటిక్స్ తరఫున సీఎం సమక్షంలో శుక్రవారం ఎంఓయూ పత్రాలు మార్చుకుంది. 'ఆంధ్రజ్యోతి'తో తన ఆలోచనలు పంచుకుంది. "ఏపీలో డ్రోన్లను ప్రస్తుతం వ్యవసాయ రంగంలో వినియోగిస్తున్నారు. హెల్త్ ఎమర్జెన్సీ, సరుకుల డెలివరీ తదితర వాటికి కూడా డ్రోన్లను ఉపయోగించే రోజులు త్వరలో వస్తాయి. ఒక్కో డ్రోన్‌ను ఒక్కో పైలట్ కంట్రోల్ చేయడం అంటే చాలా ఎక్కువ పని. ఒక్క డివైజ్‌తో వందకు పైగా డ్రోన్లను కంట్రోల్‌చేసే టెక్నాలజీ వస్తోంది. అందులోనే మా కంపెనీ పనిచేస్తోంది. ప్రముఖ సైంటిస్ట్ ఘోష్, కో-ఫౌండర్ ఓంకార్ చేప్రాతో కలిసి ప్రాజెక్ట్ చేపట్టాం' అని వివరించింది.



భారత్‌లో పెట్టుబడులకు ఇదే సరైన సమయం

» విశాఖ సదస్సులో ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్

విశాఖపట్నం, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఇదే సరైన సమయమని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ విశాఖ పెట్టుబడుల సదస్సులో పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అన్ని రంగాల్లోనూ సంస్కరణలు తీసుకొస్తోందని చెప్పారు. ఇక్కడ అమలుచేస్తున్న ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం ప్రపంచంలోనే అత్యుత్తమంగా నిలుస్తోందన్నారు. కార్మిక రంగం, పన్నుల రంగం, మౌలిక సదుపాయాల విభాగాల్లో కేంద్రం తీసుకొచ్చిన సంస్కరణలు ఇందుకు దోహదపడ్డాయన్నారు. టెక్నాలజీని వాణిజ్య కార్యకలాపాలతో అనుసంధానించడం ఆర్థిక వ్యవస్థకు మెరుగైన ఫలితాలిస్తోందన్నారు. త్వరలోనే భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందన్నారు. క్లీన్ టెక్నాలజీ ఎగుమతులకు దేశం హబ్‌గా మారిందన్నారు.



మేకిన్ ఇండియానే పునాది: గవర్నర్



ప్రపంచం చూపు భారత్ వైపు మళ్లడానికి మేకిన్ ఇండియానే పునాదిగా నిలిచిందని గవర్నర్ అబ్దుల్ నజీర్ అన్నారు. సీఎం చంద్రబాబు ఏపీని ఫ్యూచర్ ఇన్నోవేషన్ రాష్ట్రంగా తీర్చిదిద్దుతున్నారని ప్రశంసించారు. విశాఖ భాగస్వామ్య సదస్సులో ఆయన మాట్లాడుతూ.. ఈ సదస్సు ద్వారా వచ్చిన ప్రతి ఆలోచనా, ప్రతి పెట్టుబడి భవిష్యత్తు తరాలకు సంపదగా మారాలని కోరారు.

ఆకట్టుకుంటున్న రోబోలు

పెట్టుబడిదారుల సదస్సులోని ఏపీ పెవిలియన్‌లో ఏర్పాటు చేసిన రోబోలు ఆకట్టుకున్నాయి. ఎవెంచర్స్ సంస్థ నాలుగు రకాలైన రోబోలను సమ్మిట్‌లో ప్రదర్శించింది. సేత అనే రోబో రాష్ట్రంలోని డేటా సెంటర్ల సమాచారాన్ని, సిలికా అనే రోబో ఎలక్ట్రానిక్స్ వివరాలను, అనంత అనే రోబో క్వాంటమ్ టెక్నాలజీ సమాచారాన్ని, యుక్తి అనే రోబో ఇన్సర్జేషన్ టెక్నాలజీ డేటాను సదస్సుకు వచ్చిన ప్రతినిధులకు తెలియజేశాయి. అలాగే, అభ్యుదయ సంస్థ పర్సనల్ వాయిస్ అసిస్ట్ రోబోను ఏర్పాటుచేసింది.

తొలి కన్స్యూమర్ కో పైలట్

వినియోగదారుల సమస్యలను ఒక్క క్లిక్‌తో పరిష్కరించే తొలి ఏఐ కన్స్యూమర్ కో పైలట్‌ను అభివృద్ధి చేశాం. బ్యాంకింగ్ ఫీజులు, ఈ కామర్స్ రిఫండ్లు, టెలికాం బిల్లింగ్, ఇన్సూరెన్స్ తిరస్కరణలు, రియల్ ఎస్టేట్ సమస్యల్లో క్లిష్ట ప్రశ్నలకు ఈ ఏఐ కొన్ని సెకన్లలోనే తెలుగు, హిందీ, ఇంగ్లిష్ భాషల్లో స్పష్టమైన న్యాయ సలహా అందిస్తుంది. ప్రతి పౌరుడిని హక్కుల గురించి అవగాహన కల్పించడమే లక్ష్యం. ఇది ప్రతి ఇంటికీ డిజిటల్ న్యాయ సలహాదారుగా ఉంటుంది. స్టార్టప్ తరహాలో డిజిటల్ సేవలు అందించేందుకు ప్రభుత్వంతో ఎంవోయూ చేసుకోబోతున్నాం.

- ఏపీకి చెందిన యువ టెక్ ఇన్నోవేటర్, న్యాయవాది మహ్మద్ బాజీ

గోద్రెజ్ ఆగ్రో వెట్ కేంద్రాలు

సిరిపురం (విశాఖపట్నం), నవంబరు 14(ఆంధ్రజ్యోతి): పాడి పరిశ్రమ ప్రాసెసింగ్ సామర్థ్యాన్ని విస్తరించడంతో పాటు ఆయిల్‌పామ్ రైతులకు మేలు కలిగేలా రాష్ట్రంలో ఐదు సమాధాన్ కేంద్రాల ఏర్పాటుకు గోద్రెజ్ ఆగ్రో వెట్ సంస్థ ముందుకువచ్చింది. ఇందుకోసం రూ. 70 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు పెట్టుబడుల సదస్సులో సీఎం చంద్రబాబు సమక్షంలో సంస్థ ప్రతినిధులు ఒప్పందం చేసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి సంస్థ సీఈవో, ఎండీ సునీల్ కటారియా కృతజ్ఞతలు తెలిపారు.

ఏఎం గ్రీన్ సంస్థ ఒప్పందం

40 వేల కోట్లతో ఉప్పాడలో పరిశ్రమ ఏర్పాటు

విశాఖపట్నం, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): ఏపీ ప్రభుత్వంతో ఏఎం గ్రీన్ సంస్థ కీలక ఒప్పందాన్ని చేసుకుంది. తొలిరోజు సదస్సులో సీఎం చంద్రబాబునాయుడు, కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ సమక్షంలో గ్రీన్ అల్యూమినియం కాంప్లెక్స్ నిర్మాణంపై సంస్థ ఒప్పందం చేసుకుంది. రూ.40 వేల కోట్లతో కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం ఉప్పాడలో పరిశ్రమను పెట్టనుంది.



విశాఖ సదస్సుకు హాజరైన విదేశీ ప్రతినిధులు



సదస్సు ముఖద్వారం ముందు సెల్ఫీ తీసుకుంటున్న విదేశీ ప్రతినిధులు

పెట్టుబడుల ధమాకా!

తొలి రోజు రూ. 8,26,668 కోట్ల ఎంవోయూలపై సంతకాలు

(మొదటి పేజీ తరువాయి)

12.05 లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ముందురోజు గురువారం కుదిరిన ఒప్పందాలను కూడా కలుపుకొంటే 400కిపైగా కంపెనీలు మొత్తం రూ.11,91,972 కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదుర్చుకోవడం విశేషం. వీటి ద్వారా 13,32,445 లక్షల మంది యువతకు ఉద్యోగాలు లభిస్తాయని అంచనా. వీటిలో ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో 41 ఒప్పందాలు జరుగగా.. మంత్రుల ఆధ్వర్యంలో మరో 324 ఒప్పందాలు కుదిరాయి. శుక్రవారం కుదిరిన ఎంవోయూల్లో అత్యధికం 121 వాణిజ్యం, పరిశ్రమలకు చెందినవే. తర్వాతి స్థానంలో ఐటీ ఈ అండ్ సీ 95, విద్యుత్ రంగానికి సంబంధించి 44 ఒప్పందాలు జరిగాయి. ఈ సదస్సులో శుక్ర, శనివారాల్లో కలిపి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని అధికారులు అంచనా వేయగా.. సదస్సుకు ముందే పలు ఒప్పందాలు చేసుకోవడంతో శుక్రవారం నాటికే పెట్టుబడులు రూ.11.91 లక్షల కోట్లు దాటిపోయాయి. సీఎం సమక్షంలో ఎంవోయూలు కుదుర్చుకున్న సంస్థల్లో ఏఎం గ్రీన్ మెటల్స్ అండ్ మెటీరియల్స్, ఎకోరెన్ ఎనర్జీ, జాక్సన్ గ్రీన్, జీఎంఆర్ ఎనర్జీ, ఎస్సార్ రెన్యువబుల్స్, జెఎం బక్సీ రిలయన్స్, టాటా పవర్, శ్రీ సిమెంట్, హెచ్‌ఎస్ఎల్, పతంజలి ఫుడ్స్ వంటివి ఉన్నాయి. ఇవి పెట్టే పెట్టుబడులు రూ.3,50,186 కోట్లు కాగా.. లభించే ఉద్యోగావకాశాలు 4,16,290 వరకు ఉంటాయి. కార్యక్రమంలో కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర మంత్రులు గొట్టిపాటి రవికుమార్, టీసీ జనార్దనరెడ్డి, సీఎస్ విజయానంద్ పాల్గొన్నారు. సీఆర్‌డీఏలో రూ.36,648 కోట్లు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్‌లో రూ.1,680 కోట్లు, మున్సిపల్ డైరెక్టరేట్‌కు రూ.1,800 కోట్లకు ఎంవోయూలు జరిగాయి. కార్యక్రమంలో సీఆర్‌డీఏ కమిషనర్ కన్నబాబు, అదనపు కమిషనర్ భార్గవ తేజస్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండీ అనిల్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏ రంగంలో ఎన్ని పెట్టుబడులు?

రంగం	పెట్టుబడులు (రూ.కోట్లలో)	ఉద్యోగాలు
విద్యుత్	5,11,502	2,45,222
ఐటీ ఈ అండ్ సీ	2,05,008	3,05,574
సీఆర్‌డీఏ	50,511	42,225
మునిసిపల్	4,944	12,150
ఫుడ్ ప్రాసెసింగ్	13,009	47,390
పరిశ్రమలు, వాణిజ్యం	2,68,248	4,23,869
ఐటీఈఎస్	1,38,752	2,56,015

1,140 కోట్లతో ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డుల పరిశ్రమ

రాష్ట్రంలో ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డుల తయారీ పరిశ్రమను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వంతో ఎంవోయూ చేసుకున్నాం. రూ. 1,140 కోట్లతో తిరుపతికి దగ్గరలో ఈ పరిశ్రమ ఏర్పాటు చేయబోతున్నాం. 1500 మందికి ప్రత్యక్షంగా, మరో 2,500 మందికి పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం. ఈ మదర్ బోర్డులను కారు, కంప్యూటర్, సెల్‌ఫోన్, వందేభారత్ ట్రైన్స్, ఎనర్జీ మోటార్స్ వంటి వాటిల్లో వినియోగిస్తారు. ప్రస్తుతం కర్ణాటకలోని తుమకూరులో యూనిట్ ఉంది. రాష్ట్రంలో రెండో యూనిట్ పెట్టబోతున్నాం. 2027 నాటికి ఉత్పత్తి ప్రారంభించాలని లక్ష్యంగా ముందుకుసాగుతున్నాం.

- ఎల్.నందకుమార్, సిప్సా టెక్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్

వ్యాపారానికి కచ్చితమైన భరోసా

» నాదెండ్ల మనోహర్



విశాఖపట్నం, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): వ్యాపార, వాణిజ్య కార్యకలాపాలకు ఏపీ కచ్చితమైన భరోసా ఇస్తోందని అన్నారు. విశాఖ సదస్సులో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని యువతకు సరైన అవకాశాలు, గుర్తింపు, గౌరవం కల్పిస్తామని పేర్కొన్నారు. కాగా, దేశంలోనే మొట్టమొదటి గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టును చంద్రబాబే ప్రారంభించారని, దానివల్ల హైదరాబాద్ ఆర్థిక వ్యవస్థ ముఖచిత్రమే మారిపోయిందని జీఎంఆర్ గ్రూప్ చైర్మన్ జీఎం రావు అన్నారు. ఇప్పుడు చరిత్ర పునరావృతమవుతోందని, తూర్పు ప్రాంతానికి ఆర్థిక రాజధానిగా వైజాగ్ రూపుదిద్దుకుంటోందని చెప్పారు. బజాజ్ ఫిన్‌సర్వ్ లిమిటెడ్ సీఎండీ సంజీవ్ బజాజ్ మాట్లాడుతూ.. దాదాపు 1000 కిలోమీటర్ల తీరప్రాంతం ఉండడం వల్ల భారత్‌కి ఏపీ గ్రోత్ ఇంజన్‌లా మారిందన్నారు. భారత్ ఫోర్జ్ లిమిటెడ్ వైస్ చైర్మన్ అమిత్ కళ్యాణి మాట్లాడుతూ ఏపీలోని నౌకా నిర్మాణ రంగంతో పాటు, మిగతా ఉత్పాదక రంగం అభివృద్ధి వల్ల భారత్ ఉత్పాదక రంగం ఊపందుకుంటుందన్నారు.

భాగస్వామ్య సదస్సుకు మంత్రులు, ప్రజాప్రతినిధులు

» పవన్ ప్రతినిధిగా మంత్రి నాదెండ్ల హాజరు

విశాఖలో ప్రారంభమైన భాగస్వామ్య సదస్సుకు కూటమి పార్టీలకు చెందిన మంత్రులు, ప్రజాప్రతినిధులు భారీగా హాజరయ్యారు. సీఎం చంద్రబాబుతో పాటు ప్రారంభ వేదికపై మంత్రులు లోకేశ్, టీజీ భరత్, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ తరఫున మంత్రి నాదెండ్ల మనోహర్ ఆసీనులయ్యారు. మిగిలిన మంత్రులు, ప్రజాప్రతినిధులు వేదిక ముందు వరుసలో కూర్చున్నారు. మంత్రులు పయ్యావుల కేశవ్, కింజరాపు అచ్చెన్నాయుడు, డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి, కొండపల్లి శ్రీనివాస్, గుమ్మడి సంధ్యారాణి, వంగలపూడి అనిత, కందుల దుర్గేశ్, వాసంశెట్టి సుభాష్, సవిత, కొలుసు పార్థసారథి, టీసీ జనార్దనరెడ్డి, రాంప్రసాద్‌రెడ్డి, గొట్టిపాటి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. వీరిలో కొందరు పలు షీసెషన్లలో ప్రసంగించారు. జిల్లా కలెక్టర్ హరేంధిరప్రసాద్, సీపీ శంఖబ్రత బాగ్చి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

జూబ్లీహిల్స్‌పై కాంగ్రెస్ జెండా

» ఉప ఎన్నికలో హస్తం విజయభేరి

» 24,729 ఓట్ల మెజారిటీతో గెలుపొందిన నవీన్ యాదవ్

మొత్తం ఓట్లు	4,01,635
పోలైన ఓట్లు	1,94,631
నవీన్ యాదవ్	98,988
మాగంటి సునీత	74,259
లంకల దీపక్ రెడ్డి	17,061
మెజారిటీ	24,729

హైదరాబాద్ సిటీ, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయభేరి మోగించింది! రెండు దశాబ్దాల తర్వాత మళ్లీ ఇక్కడ మూడు రంగుల జెండా ఎగిరింది! ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖాతాలో మరో ఉప ఎన్నిక విజయం నమోదైంది! ఇక్కడ గెలిచి హ్యాట్రిక్ సాధించాలనుకున్న గులాబీ పార్టీ ఆశలు గల్లంతై.. కాంగ్రెస్‌కు కొత్త ఊపిరి వచ్చింది. ఇక్కడ హోరాహోరీ పోరు ఉంటుందన్న ఎగ్జిట్ పోల్స్, రాజకీయ విశ్లేషకుల అంచనాలను తలకిందులు చేస్తూ ఏకపక్ష విజయం నమోదు చేసింది. కాంగ్రెస్ అభ్యర్థి వల్లాల నవీన్‌కుమార్ యాదవ్ తన సమీప బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతా గోపీనాథ్‌పై 24 వేల పైచిలుకు ఓట్ల భారీ ఆధిక్యంతో గెలుపొందారు. ఒకసారి మజ్లిస్ అభ్యర్థిగా.. మరోసారి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి ఓటమిపాలైన నవీన్ యాదవ్.. ముచ్చటగా మూడోసారి ఈ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగి విజయం సాధించారు. తమ కుటుంబం నుంచి ఒకరు శాసనసభలో అడుగు పెట్టాలన్న తన తండ్రి చిన్న శ్రీశైలం యాదవ్ ఆకాంక్షను నెరవేర్చి గెలుపును బహుమతిగా ఇచ్చారు. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ సిటింగ్ స్థానాన్ని కోల్పోగా.. బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డికి డిపాజిట్ కూడా దక్కలేదు. డిపాజిట్ దక్కించుకోవడానికి కావాల్సిన ఓట్లలోనూ సగం దూరంలోనే ఆయన నిలిచిపోయారు. నియోజకవర్గంలో 4.01 లక్షలకుపైగా ఓట్లు ఉండగా.. 1.94 లక్షలకు పైగా ఓట్లు (48.49 శాతం) పోలయ్యాయి. మొత్తంగా 58 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. ఇందులో కాంగ్రెస్ అభ్యర్థికి 98,988, బీఆర్ఎస్ అభ్యర్థికి 74,259 ఓట్లు వచ్చాయి. 17,061 ఓట్లతో బీజేపీ డిపాజిట్ దక్కించుకుంది. మిగిలిన అభ్యర్థులెవరికీ కనీసం 240 ఓట్లు కూడా దాటలేదు. మెజారిటీ అభ్యర్థులు రెండంకెల ఓట్లకే పరిమితమయ్యారు. నోటాకు 924 ఓట్లు పోలవడం విశేషం. ఈనెల 11న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక జరగగా.. శుక్రవారం యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియంలో ఓట్ల లెక్కింపు చేపట్టారు. షేక్‌పేట డివిజన్‌కు సంబంధించిన ఓట్లు లెక్కించిన మొదటి రౌండ్‌లో కాంగ్రెస్‌కు కేవలం 47 ఓట్ల మెజారిటీ మాత్రమే వచ్చింది. ఈ రౌండ్‌లో నవీన్‌కు 8,911 ఓట్లు, సునీతకు 8,864 ఓట్లు వచ్చాయి. దీంతో, పోరు హోరాహోరీగా ఉంటుందని భావించారు. కానీ, రెండో రౌండ్ నుంచి హస్తం హవా కొనసాగింది. రెండో రౌండ్‌లో 2,948 ఓట్ల ఆధిక్యం రాగా.. అక్కడి నుంచి ఏడో రౌండ్ వరకూ కాంగ్రెస్ అభ్యర్థి ఆధిక్యం పెరుగుతూ వచ్చింది. ఆ రౌండ్లో అత్యధికంగా 4000 ఓట్ల ఆధిక్యం వచ్చింది. చివరకు, హోం ఓటింగ్‌తో కలిపి నవీన్ యాదవ్ 24,729 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. విజేత నవీన్ యాదవ్‌కు ఆర్వో సాయిరాం గెలుపు ధ్రువీకరణ పత్రం అందజేశారు.



నవీన్ యాదవ్‌ను గజమాలతో సత్కరిస్తున్న పార్టీకార్యకర్తలు

హోం ఓటింగ్‌లోనూ..

85ఏళ్లు దాటిన వయోధికులు, దివ్యాంగులకు ఇంటి నుంచే ఓటు వేసే అవకాశాన్ని ఎన్నికల సంఘం కల్పించింది. ఇందులో భాగంగా 103 మందికి హోం ఓటింగ్ అవకాశం కల్పించింది. దరఖాస్తు చేసిన తర్వాత ఇద్దరు మరణించగా.. 101 ఓట్లు పోలయ్యాయి. వీటిలో ఐదు చెల్లుబాటు కాలేదు. మిగిలిన వాటిలో కాంగ్రెస్‌కు 43, బీఆర్ఎస్‌కు 25, బీజేపీకి 20 ఓట్లు పడ్డాయి. స్వతంత్ర అభ్యర్థులకు ఆరు ఓట్లు పడగా.. నోటాకు ఇద్దరు ఓటు వేశారు.

తెలియదు... సంబంధం లేదు!

» పరకామణి కేసులో టీటీడీ అధికారుల సమాధానాలు

» విచారణకు హాజరైన జేఈవో, ఎఫ్అండ్‌సీఏవో, మాజీ వీజీవో

తిరుపతి(నేరవిభాగం), నవంబరు 14(ఆంధ్రజ్యోతి): తిరుమల పరకామణి చోరీ కేసులో శుక్రవారం పలువురు టీటీడీ అధికారులను డీజీ రవిశంకర్ అయ్యనార్ నేతృత్వంలోని సీఐడీ బృందం విచారించింది. తిరుపతి పద్మావతి అతిథిగృహంలో టీటీడీ జేఈవో వీరబ్రహ్మం, ఆర్థిక సలహాదారు, ముఖ్య గణాంకాధికారి అయిన బాలాజీ, అప్పటి వీజీవో బాలిరెడ్డి, అప్పటి తిరుమల సీఐ చంద్రశేఖర్‌ను విచారించారు. అలాగే ఈ కేసులో నిందితుడు రవికుమార్‌ను పట్టుకున్న రోజు (2023 ఏప్రిల్ 29న) విధుల్లో ఉన్న ఐదుగురు పరకామణి సిబ్బందిని, పెద్దజీయర్ మఠంలోని ముగ్గురు స్వాములతో కలిపి మొత్తం 12 మందిని అధికారులు విచారించారు. విశ్వసనీయ వర్గాలు తెలిపిన మేరకు.. తొలుత జేఈవో వీరబ్రహ్మంతో జరిగిన విచారణలో 'పరకామణి లెక్కింపునకు ప్రైవేట్ మఠాలైన పెద్ద జీయర్, చిన్న జీయర్ మఠం ఉద్యోగులను ఎలా అనుమతించారు? రవికుమార్ ఆస్తులను స్వాధీనం చేసుకునే అంశాన్ని పాలక మండలి సమావేశంలో ఎవరు పెట్టమన్నారు? టేబుల్ అజెండా పెట్టడానికి టీటీడీలో ఉండే నిబంధనలేంటి?' అని ప్రశ్నించినట్టు తెలిసింది. ఈ వివాదంలో తనకు ఎలాంటి సంబంధం లేదని, తాను తిరుపతి పరిపాలన భవనంలో ఉంటానని, అజెండాను ప్రొసీజర్ ప్రకారం సిద్ధం చేస్తారని ఆయన చెప్పినట్టు తెలిసింది. ఇక బాలిరెడ్డిని విచారిస్తూ 'మీ సబ్‌ఆర్డినేట్, అప్పటి ఏవీఎస్వో సతీశ్ కుమార్ ఫిర్యాదు ఇచ్చిన తర్వాత రవికుమార్‌ను విచారించారా? రాజీ విషయంలో అప్పటి సీవీఎస్వో పాత్ర ఉందా? టీటీడీకి డిప్యూటేషన్‌పై వచ్చేందుకు ఎవరు సపోర్ట్ చేశారు?" అని ప్రశ్నలు వేసినట్టు తెలిసింది. తనకు తెలియదని ఎక్కువ ప్రశ్నలకు ఆయన సమాధానం ఇస్తుండటంతో.. కొండపై కీలక స్థానంలో ఉండి, తెలియదంటే ఎలా అంటూ, మళ్లీ పిలిచినప్పుడు రావాలని విచారణాధికారి చెప్పినట్టు సమాచారం. పరకామణి కేసు ఫిర్యాదుదారుడు, మాజీ ఏవీఎస్వో సతీష్ కుమార్ అనుమానాస్పద స్థితిలో మృతిచెందడంతో సీఐడీ డీజీ రవిశంకర్ అయ్యనార్ శుక్రవారం సాయంత్రం హుటాహుటిన అనంతపురం బయలుదేరి వెళ్లారు.



విచారణ ముగిశాక బయటకు వస్తున్న పెద్ద జీయర్ మఠం స్వాములు, వీజీవో బాలిరెడ్డి

చిత్రజ్యోతి

SINCE 1965


అఖండ శివతాండవం



'సనాతన హిందూ ధర్మం శక్తి, పరాక్రమం 'అఖండ 2' చిత్రంలో చూస్తారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలకి ఈ సినిమా చూపించాలి' అని నందమూరి బాలకృష్ణ అన్నారు. ఆయన కథానాయకుడిగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'అఖండ 2: తాండవం'. ఎం. తేజస్విని నందమూరి సమర్పణలో రామ్ ఆచంట, గోపీ ఆచంట సంయుక్తంగా నిర్మిస్తున్నారు. డిసెంబర్ 5న ప్రేక్షకుల ముందుకొస్తోంది. శుక్రవారం ముంబైలో జరిగిన ఈవెంట్‌లో ఫస్ట్ సింగిల్ 'ది తాండవం' పూర్తి పాటను మేకర్స్ విడుదల చేశారు. కల్యాణ్ చక్రవర్తి సాహిత్యం అందించారు. కైలాశ్ ఖేర్, శంకర్ మహదేవన్ ఆలపించగా, తమన్ స్వరపరిచారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ 'బోయపాటి గారితో మూడు సినిమాలు చేశా. అవన్నీ సూపర్‌హిట్. ఈ సినిమా కూడా అంతకుమించి ప్రేక్షకులను అలరిస్తుంది' అని చెప్పారు. ఈ చిత్రంలో ఆది పినిశెట్టి, సంయుక్త, హర్షాలీ మల్హోత్రా కీలకపాత్రలు పోషించారు.

అన్నయ్య ఆశయాన్ని కొనసాగిస్తున్న మహేశ్

ఆదిశేషగిరిరావు



'శంషాబాద్‌లో ఉన్న పద్మాలయా స్టూడియోస్‌లో సూపర్‌స్టార్ కృష్ణ విగ్రహం ఏర్పాటు చేయబోతున్నామని, అక్కడే ఒక ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్‌ను కూడా ఏర్పాటు చేస్తామని సీనియర్ నిర్మాత, హీరో కృష్ణ సోదరుడు ఆదిశేషగిరిరావు వెల్లడించారు. కృష్ణ వర్ధంతి సందర్భంగా ఆయన 'చిత్రజ్యోతి'తో మాట్లాడారు. 'పద్మాలయాలో పనిచేసిన వాళ్లు సంస్థ గురించి గొప్పగా చెబుతూ ఉంటారు. నేను ఏర్పాటు చేయబోయే ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్‌లో శిక్షణ పొందేవారు కూడా భవిష్యత్తులో అలాగే చెప్పుకోవాలని మేము ఆశిస్తున్నాం' అని ఆయన అన్నారు. భారత ప్రేక్షకులనే కాకుండా లోకల్ ఆడియన్స్‌ని అలరించే విధంగా రాజమౌళి- మహేశ్ బాబు కాంబినేషన్‌లో వస్తోన్న సినిమా విజయవంతం అవుతుందని ఆయన పేర్కొన్నారు. 'కొత్త ప్రయోగాలు చేయడానికి అన్నయ్య ఉత్సాహం చూపించేవారు. ఈ చిత్రానికి సంబంధించి గ్లోబల్ ట్రాటర్ పేరుతో రాజమౌళి నిర్వహిస్తోన్న భారీ ఈవెంట్ పట్ల అందరూ ఆసక్తి చూపుతున్నారు. హాలీవుడ్ చిత్ర నిర్మాణ సంస్థలు మాత్రమే ఇలాంటి వేడుకలు నిర్వహించేవి. మన తెలుగులో ఒక సినిమా ప్రమోషన్‌ను ఇంత భారీగా నిర్వహించడం, అదీ కృష్ణ గారి వర్ధంతి రోజు కావడం మా అందరికీ ఎంతగానో ఆనందం కలిగిస్తోంది. అన్నయ్య ఆశయాలను మహేశ్ ముందుకు తీసుకెళ్తున్నాడు' అని ఆదిశేషగిరి రావు అన్నారు.



మూడో తరం వస్తోంది

'మా వంశం నుంచి మూడో తరం హీరోగా జయకృష్ణ ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. అతను న్యూయార్క్ ఫిల్మ్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో మూడేళ్ల కోర్సు పూర్తి చేశాడు. ఒక కొత్త హీరోకి ఏయే లక్షణాలు, అర్హతలు ఉండాలో అవన్నీ సంపాదించుకున్నాడు. ఆ తర్వాతే ఎంట్రీ ఇస్తున్నాడు. తనతో సినిమా తీస్తున్న అశ్వనీదత్‌తో మాకు మంచి సంబంధాలు ఉన్నాయి. అన్నయ్యతో 'అగ్నిపర్వతం', మహేశ్‌తో 'రాజకుమారుడు' సినిమాలు తీశారు. ఇప్పుడు మూడో తరాన్ని కూడా పరిచయం చేస్తున్నారు' అని ఆదిశేషగిరిరావు చెప్పారు.

యువతకు సందేశం



రాజేంద్ర ప్రసాద్, పృథ్వీరాజ్, కేదార్ శంకర్, మణిచందన ప్రధాన పాత్రధారులుగా మహేశ్ చంద్ర దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'పిఠాపురంలో'. 'అలా మొదలైంది' దీని ఉపశీర్షిక. మహేశ్ చంద్ర సినిమా టీమ్ పతాకంపై దుండిగల్ల బాలకృష్ణ, ఆకుల సురేశ్ పటేల్, ఎస్ఎం మురళీ(గోదారి కిట్టయ్య) నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమా టైటిల్ పోస్టర్‌ని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'కుటుంబ సమేతంగా యువతరం ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలి. ఎలా ఎదగాలనే సందేశం ఈ సినిమాలో ఉంది. ఈ చిత్రాన్ని అందరూ ఆదరించాలి' అని కోరారు. రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ "ఆ నలుగురు', 'మీ శ్రేయోభిలాషి', 'ఓనమాలు' చిత్రాల తరహాలోనే సందేశాన్ని ఇస్తూనే యువతరాన్ని ఆకట్టుకునే అంశాలున్న సినిమా ఇది' అని అన్నారు. కార్యక్రమంలో నటుడు పృథ్వీరాజ్, చిత్ర దర్శకుడు మహేశ్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

అలనాటి నటి కామిని కౌశల్ కన్నుమూత



బాలీవుడ్ నటి కామిని కౌశల్(98) కన్నుమూశారు. కొంత కాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆమె గురువారం అర్ధరాత్రి ముంబైలోని తన స్వగృహంలో తుదిశ్వాస విడిచారు. 1927 ఫిబ్రవరి 24న లాహోర్‌లో కామిని జన్మించారు. ఆమె అసలు పేరు ఉమా కశ్యప్. దర్శకుడు చేతన్ ఆనంద్ ఆమెకు కామిని కౌశల్ అనే పేరుపెట్టారు. చిన్ననాటి నుంచే కామిని కళల పట్ల ఆసక్తిని కనబరిచేవారు. 1946లో 'నీచా నగర్' చిత్రం ద్వారా సినీరంగ ప్రవేశం చేశారు. 1940- 50 దశకాల్లో బాలీవుడ్‌లో ఓ వెలుగు వెలిగారు. దిలీప్ కుమార్, దేవ్ ఆనంద్, రాజ్ కపూర్ వంటి సినీ దిగ్గజాల సరసన కథానాయికగా నటించారు. దో భాయ్(1947), జిద్ది(1948), షబ్నం(1949), పరాస్(1949), ఆర్జూ(1950), బిరాజ్ బహూ(1954), గోదాన్(1963) చిత్రాలు ఆమెకు మంచి పేరు తెచ్చిపెట్టాయి. 1960 నుంచి ఆమె పూర్తిగా క్యారెక్టర్ పాత్రలకే పరిమితమయ్యారు. షారుక్ ఖాన్- దీపికా పదుకొణె నటించిన 'చెన్నై ఎక్స్‌ప్రెస్'లో అమ్మమ్మ పాత్ర పోషించి అందర్నీ ఆకట్టుకున్నారు.

Printed and Published by **Koganti Venkata Seshagiri Rao** on behalf of Aamoda Publications Pvt. Ltd., Printed and Published at Aamoda Press, Andhra Jyothi Buildings, Survey No: 70/1 & 2, Vedurupavuluru Village, Mustabad Gramapanchayathi, Gannavaram Mandal, Krishna District, PIN : 521 107, **Editor : N.Rahul Kumar**, RNI No:3470/1960, **Managing Director : Vemuri Radha Krishna, Founder :** K.L.N. Prasad.